# దేవుడు కాపరుల నుండి ఏమి ఆశిస్తున్నాడు

"మీ మధ్యనున్న దేవుని మందను
పై విచారణ చేయుచు దానిని కాయుడి"
(1 పేతురు 5:2)

"ఆయన కొందరిని అపొస్తులులనుగాను,
కొందరిని ప్రవక్తలను గాను,
కొందరిని సువార్తీకులనుగాను,
కొందరిని కాపరులనుగాను,
ఉపదేశకులుగాను నియమించెను" (ఎఫెసీ 4:11-13)


**రెవ. డా॥ జెర్రీ స్కోయర్**


అనువాదం

**డా॥ దేవ కుమార్ సర్వేపల్లి**

# **దేవుడు కాపరుల నుండి ఏమి ఆశిస్తున్నాడు**

**రెవ. డా॥ జెర్రీ స్మోయర్**

*అనువాదం:* డా॥ దేవకుమార్ సర్వేపల్లి

మొదటి ప్రచురణ 2011

© **All Rights are reserved**

*సర్వహక్కులు రచయితవి*

*కాపీలు: 5000*

వెల రూ. 50-00

ముద్రణ

స్ఫూర్తి డిజిటల్ గ్రాఫిక్స్

హైదరాబాదు

ప్రతులకు :

**బేతేల్ ప్రార్థన సహవాసము**

ఇంటి నెం. 8-2-293/128, రోడ్ నెం. 14

వెంకటేశ్వరనగర్, బంజారాహిల్స్

హైదరాబాద్ - 34, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

ఫోన్ నెం. 9866543468

# విషయసూచిక


**1. ఆయన ఇచ్చే వరాలను వాడాలని దేవుడు ఆశిస్తున్నాడు** **9-26**

- ❖ మనం ఎన్నుకోబడ్డాం
- ❖ మనం పిలువబడ్డాం
- ❖ మనం అర్హత పొందాలి
- ❖ మనం నింపబడ్డాము
- ❖ మనం వరాలను పొందాం
- ❖ దేవుడేమి ఆశిస్తున్నాడు.?

**2. ఆధ్యాత్మికంగా ఎదుగుతూ ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు** **27-46**

- ❖ దేవుడు ఏమి ఆశిస్తున్నాడు?
- ❖ దేవుడు దానిని ఎందుకు ఆశిస్తున్నాడు?
- ❖ ఎలా ఎదుగుతూ ఉండాలి?
- ❖ ఎదుగుదలను ఎలా కొలవాలి?

**3. తన గొఱ్ఱెలను నడిపించాలని దేవుడు ఆశిస్తున్నాడు** **47-64**

- ❖ కాపరి ఒక పెద్దగా
- ❖ కాపరి ఒక పర్యవేక్షకునిగా
- ❖ కాపరి ఒక నాయకునిగా
- ❖ మన సంఘంనుండి దేవుడేమి ఆశిస్తున్నాడు?

**4. తన గొఱ్ఱెలను సంరక్షించాలని దేవుడు ఆశిస్తున్నాడు** **65-88**

- ❖ కాపరి ఒక గొఱ్ఱెల కాపరిగా
- ❖ గొఱ్ఱెలు దేవునికి చెందినవి
- ❖ కాపరి తన గొఱ్ఱెలను సంరక్షించును

**5. మనకు మనం పోషించుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు** **89-107**

ఎ. మనకు మనమే ఎందుకు పోషించుకోవాలి?

బి. దేనితో పోషించుకోవాలి?

సి. ఎప్పుడు పోషించుకోవాలి?

డి. మనకు మనమే ఎలా పోషించుకోవాలి?

**6. తన గొఱ్ఱెలను పోషించాలని దేవుడు ఆశిస్తున్నాడు** **108-120**

ఎ. ఆయన గొఱ్ఱెలను ఎందుకు పోషించాలి?

బి. దేనితో పోషించాలి?

సి. ఎప్పుడు పోషించాలి?

డి. ఎలా పోషించాలి?

ఇ. ప్రసంగాన్ని ఎలా సిద్ధపరచుకోవాలి?

**7. ఇతరులకు పరిచర్యకై శిక్షణ ఇవ్వాలని దేవుడు ఆశిస్తున్నాడు** **121-140**

ఎ. ఇతరులకు శిక్షణ ఇవ్వమని ఆజ్ఞాపిస్తున్నాడు

బి. ఇతరులకు శిక్షణ ఇచ్చుటకు కారణాలు

సి ఇతరులకు శిక్షణ ఇచ్చే విధానం

**8. ఆయన గొఱ్ఱెలకు సేవ చేయాలని ఆశిస్తున్నాడు** **141-153**

ఎ. కాపరి ఒక సేవకుడు

బి. కాపరి సేవ చేయుట ద్వారా నడిపిస్తాడు

సి. మంచి నాయకుడు సేవక నాయకుడు

డి. కాపరి దీన మనస్కుడై ఉండాలి

ఇ. సాత్వీకత నేర్చుకోవడం తేలిక కాదు

**9. మొదట తమ తమ కుటుంబాలకు సేవ చేయుమని దేవుడు ఆశిస్తున్నాడు** **154-176**

ఎ. నీ భార్య నీ మొదటి గొఱ్ఱె


బి. నీ సంఘం కంటె ముందు నీ బిడ్డలు

సి. భర్తలనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు?

డి. భార్యలనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు?

ముగింపు

# గ్రంథ పరిచయం



*రెవ. డా॥ జెర్రీ స్క్వాయర్*

***కాపరుల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు?***

"భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని అతనితో చెప్పెను" (మత్తయి 25:23). నా జీవితం ఈ భూమి మీద ముగించబడినప్పుడు ప్రభువు యెదుట నిలువబడినప్పుడు నేను వినుటకు ఇష్టపడే మాటలు ఇవి. "మంచి పోరాటము పోరాడితిని. నా పరుగు కడ ముట్టించితిని. విశ్వాసమును కాపాడుకొంటిని" (2 తిమోతి 4:7, 8) అని పౌలుతో పాటు నేను చెప్పగల్గి ఉండాలని నా కోరిక. మీకు కూడా ఇలాంటి కోరికే ఉంటుందని నాకు కచ్చితంగా తెలుసు. కాపరిగా ఇన్నియేండ్ల సేవలో దేవుడు నాకు ఏ విషయాలను బోధిస్తున్నాడో వాటిని మీతో పంచుకోవాలనే ఈ గ్రంథాన్ని వ్రాస్తున్నాను. నీకు దేవుడు అప్పగించిన పనిని నమ్మకంగా నెరవేర్చుటకు నీ జీవితాన్ని, పరిచర్యను నడిపించే ఉద్దేశంతో ఈ గ్రంథం వ్రాయబడింది.

కాపరిగా ఉండడం గొప్ప ఆధిక్యత, విశేషమైన ఘనత (1 తిమోతి 3:1). ఆధ్యాత్మికంగా ప్రజలు ఎదిగేలా సహాయపడడం ఎంతో సంతోషదాయకం– దేవుడే అంటున్నాడు మీరు ధన్యులు అని–"ఉత్తమమైన వాటిని గూర్చి సువార్త ప్రకటించువారి పాదము లెంతో సుందరమైనవి" (రోమా 10:15; యెషయా 52:7). కాపరిగా ఉండడం అద్భుతం.

అయితే కాపరిగా ఉండడం అంత తేలిక కాదు – సుదీర్ఘమైన కఠినమైన పని అది. మనం ఎంత సాధించిన ఇంకా సాధించవలసింది ఎంతో మిగిలి ఉంటుంది.

మనం చేస్తున్న దానికంటే అధికంగా ప్రజలు మననుండి ఆశిస్తారు. తరచుగా మన గురించి కూడా ఎంతో ఉన్నతమైన లక్ష్యాలను కలిగి ఉంటారు. ఇతర పాస్టర్ల వంక చూసి వారు చేస్తున్నట్లు మనం చేయాలనుకుంటారు. దీనివలన మనమీద వత్తిడి పెరుగుతుంది లేదా దేవునికే అంత ముఖ్యము కాని పని మీదే ఎక్కువ శ్రద్ధను చూపిస్తాము. కాపరిగా తీరిక లేకుండా ఉండడం తేలికే గాని అతి ప్రాముఖ్యమైన దానిని మనం చేస్తున్నామా? కాపరి చేయవలసిన అతి ప్రాముఖ్యమైన విధులు ఏవి? మన మందరం ఆశ్చర్యపడే ప్రశ్నలు ఇవి. ఒకని కొరకు మరొకడు పని జేయుటకు కూలికి పిలువబడినప్పుడు యజమాని ఆశించిన విధంగా పనిచేయాలి. కాపరుల విషయంలో కూడా ఇది నిజము. దేవుడు మనం ఏమి చేయాలని ఆశిస్తున్నాడో బైబిలులో తేటపరచాడు. అయినా చాలామంది కాపరుల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో తెలియక దేవుడు ఆశించని వాటిని చేస్తూ, చేయుమని ఆశించే వాటిని చేయుట లేదు.

ఈ గ్రంథం కాపరులు ఏమి చేయాలని దేవుడు ఆశిస్తున్నాడో తెలియజేస్తుంది. మనం సేవించేది ఆయననే; మనం సంతోషపరచేది ఆయననే. మనం ఆయన ప్రతినిధులం. మన సంఘంలోని ప్రజలు ఆయన గొఱ్ఱెలు, ఆయన కొరకు వాటిని సంరక్షిస్తున్నాం. కాబట్టి ఆయన మనం ఏమి చేయాలని ఆశిస్తున్నాడో వాటినే చేయాలి.

నేను గత నలభై సంవత్సరాలుగా కాపరిగా పని చేస్తున్నాను. దేవుడు కాపరిగా నన్నేమి చేయాలని ఆశిస్తున్నాడో నాకు బోధిస్తూనే ఉన్నాడు. నేను అనేక పొరపాట్లు చేశాను గాని దేవుడు ఎంతో ఓపికతో భరించాడు. నేను భారతదేశం వచ్చినప్పుడు వీటిని నేను కాపరుల సమావేశాల్లో బోధిస్తాను. నేను నేర్చుకున్న వాటిని మీరు కూడా నేర్చుకునేలా ఆ విషయాలనే వ్రాసి గ్రంథ రూపంలో మీ ముందుంచాలని ఆశించి ప్రచురిస్తున్నాను. ఈ గ్రంథం విశేషంగా మీ కొరకే వ్రాయబడింది. ఈ లోకంలో మీరు చేయవలసిన పని అతి ప్రాముఖ్యమైనది, దానిని నేను శ్లాఘిస్తున్నాను. మిమ్మును ఆశీర్వదించుటకు ఆయన సేవలో నిన్ను సన్నద్ధుని చేయుటకు దేవుడు ఈ గ్రంథాన్ని వాడుకొంటాడని ప్రార్థిస్తున్నాను.

# పీఠిక

*డా॥ దేవ కుమార్ సర్వేపల్లి*

*డైరెక్టర్, లోగోస్ బ్యూరో ఆఫ్ ట్రాన్స్‌లేషన్స్*

*పబ్లికేషన్స్ & లైఫ్ మినిస్ట్రీస్, హైదరాబాదు.*




*రెవ. డా॥ జెర్రీ స్మోయర్ కలం నుండి వెలువడిన మరో ఆణిముత్యం* ***"దేవుడు కాపరుల నుండి ఏమి ఆశిస్తున్నాడు"*** *అనే గ్రంథం. గతంలో ప్రచురించబడిన* ***"ఆధ్యాత్మిక పోరాటం"*** *అనే గ్రంథం ప్రభువు సేవలో కొనసాగుతున్న విశ్వాసులను, సంఘ కాపరులను ఎంతగానో ప్రభావితం చేసింది. ఈ గ్రంథం, విశేషంగా కాపరులను ఉద్దేశించి వ్రాయబడింది.*

*"దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేని యందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" అని పౌలు కాపరులను ఉద్దేశించి చెబుతున్నాడు (అపొ.కా 20:28). తనది కాని మందను కాయుటకు దేవునిచేత నియమించబడిన వ్యక్తి కాపరి. అయితే ఉచితంగా సేవ చేయమని చెప్పుట లేదు. దానికి తగిన ప్రతిఫలాన్ని కూడా పొందుతాడు. "మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి ఇంకను ఉపచారము చేయుచుండుట చేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు దేవుడు అన్యాయస్థుడు కాడు" (హెబ్రీ 6:10). అంతేగాక, "ప్రధానకాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు" (1 పేతురు 5:4) అని లేఖనభాగం చెబుతుంది.*

*ఇక ఈ గ్రంథంలోని విశేషమేమంటే, మొదటిగా, నీ భార్యే నీ మొదటి గొఱ్ఱె, నీ కుటుంబ సంక్షేమం మరియు నీ సంఘ సంక్షేమం కంటె ముఖ్యం అని రచయిత చెబుతున్నాడు. సంఘాన్ని సమాజాన్ని ఉద్ధరించుటకు పూనుకొని తన స్వంత కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడం వలన ఆ కుటుంబం విచ్ఛిన్నమవుతుంది. కాబట్టి మన ప్రాధాన్యతలను ఎరిగి నడుచుకోవాలి అని రచయిత నొక్కి చెబుతున్నాడు.*

*రెండవదిగా, బోధ చేసినా, సేవ చేసిన మన ప్రభువైన యేసుక్రీస్తు నామమే ఘనపరచబడాలి, మహిమపరచబడాలి, అంతేగాని మన వ్యక్తిగత కీర్తి ప్రతిష్ఠల కోసం దేవుని సేవను వాడుకోకూడదు. దేవుని సేవను ఆయన మీద ఆధారపడి చేసినప్పుడు ఏ కొదువ, కొరత వుండదు. అంతేగాక విస్తారమైన అద్భుతాల పంటను కోస్తాము అని ఈ గ్రంథం ద్వారా వివరించిన రచయిత ఎంతో అభినందనీయులు.*

# పరిచయం



*రెవ. పోలిశెట్టి కరుణాకర్ మోజెస్*
సంఘ కాపరి, బేతేల్ ప్రార్థన సహవాసము,
బంజరాహిల్స్, హైదరాబాదు.

రెవ. డా॥ జెర్రీ స్మోయర్ గారు రచించిన రెండవ పుస్తకము "దేవుడు కాపరుల నుండి ఏమి ఆశిస్తున్నాడు?" కాపరులు నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో క్రియా రూపకముగా వ్రాసినారు. దేవుని కాపరిగా ఆయన ఇచ్చిన వరాలను వాడాలని, ఇతరులకు శిక్షణ ఇవ్వాలని, ఆధ్యాత్మికంగా ఎదుగుతూ వుండాలని, తనకు ఇచ్చిన సంఘమును సత్యవాక్యము చేత బోధించాలని, సంఘ కాపరులు వాక్యముచే పోషించబడాలని, తన కుటుంబానికి, సంఘానికి దేవునికి ఇష్టమైన సేవను అందించాలని సంఘ కాపరిగా తన 40సం॥రాల సంఘ అనుభవాల ద్వారా తెలియజేసారు.

దేవుని సేవ చేసే భాగ్యము మన అధికృత, సామర్థ్యం మరియు ఆయన ఉచితమైన కృపే. కాబట్టి సేవ బాధ్యతను మనలను మనం హెచ్చించుకొనుటకు గానీ, దాని ద్వారా లబ్ధిపొందుటకుగాని వినియోగించకూడదని స్పష్టంగా చెప్పబడింది. కాపరుల పిలుపు, ఏర్పాటు, సమకూర్పు, బాధ్యతలు, ఆధికృతలు, ప్రతిఫలాలు మరియు ప్రాధాన్యతలు మున్నగు ప్రాముఖ్యమైన విషయాలను స్పష్టంగా రచయిత వివరించారు.

కావున సంఘ కాపరులు, సువార్తికులు, బోధకులు "దేవుడు కాపరుల నుండి ఏమి ఆశిస్తున్నాడు?" అనే ఈ గ్రంథము ద్వారా ఆశీర్వదించబడతారని ఆశిస్తూ మీకు దీనిని అందిస్తున్నాం.

# 1. ఆయన ఇచ్చే వరాలను వాడుకోవాలని దేవుడు మననుండి ఆశిస్తున్నాడు

**ఈ అధ్యాయంలో ముఖ్య ఆలోచన:** నిన్ను కాపరిగా దేవుడు పిలిస్తే కాపరి పని చేసేందుకు వీలుగా ఆయన వరాలను కూడా ఇస్తాడు. మనలో ప్రతి ఒక్కరికి భిన్నమైన వరాలను ఇస్తాడు. మరొకరిలా ఉండుటకు మనం ప్రయత్నించకూడదు. దేవుడు మనకిచ్చిన వరాలను తెలుసుకొని, వాడుకోవడం ప్రాముఖ్యమైన అంశం. నీవు పిలువబడినచో వరాలు కూడా పొందావు.

దేవుడు మమ్ములను కాపరులుగా ఉండుటకు పిలిచాడని ఎలాగు తెలసు కోగలమని కొన్నిసార్లు యువకులు నన్ను అడుగుతూ ఉంటారు. నేను పరిచర్య చేయడం ఆరంభించినప్పుడు, నన్ను దేవుడు చేయమన్నది ఈ పనే, అంతేగాని నేను చేయాలను కున్నది ఇది కాదు అని కచ్చితంగా తెలుసుకోవాలనుకున్నాను. ఎలాంటి అనుమానపు నీడ లేకుండా దేవుడు కచ్చితంగా నన్ను కాపరిగా ఉండుటకే పిలిచాడని ఎరిగి వుండాలి. జీవితం కఠినంగా మారినప్పుడు మనం కాపరులుగా ఉండాల్సి వచ్చి నప్పుడు ఈ నిశ్చయత మరి విశేషంగా అవసరం. కచ్చితంగా ఎలాగు తెలుసుకోగలం? దేవుడు మనలను ఎలాగు పిలుస్తాడో అర్థం చేసుకొనుట ద్వారా, ఆయన మనలను ఎక్కడ వుండమన్నాడో, మనం ఎక్కడ వున్నామో కచ్చితంగా ఎరుగగలం. ఆయన ఎలాగు వరాలనిస్తాడో తెలుసుకొనుట ద్వారా మనం ఏవిధంగా పరిచర్య చేయాలను కోంటాడో మనం చూడగలం.

**ఎ. మనం ఎంపిక చేయబడ్డాం:** రక్షణ నిమిత్తము ఎవరైతే ఆయన యందు నమ్మిక ఉంచుతారో వారినే దేవుడు ఎంచుకుంటాడు (యోహాను 6:37-46; 15: 16,19, ఎఫెసీ 1:3-6, యోహాను 6:37-46;15:16,19; ఎఫెసీ 1:3-6, 11; రోమా 9:23). ఆయన సృష్టిని చేయక ముందే మనలను ఎంచుకున్నాడు (ఎఫెసీ 1:4; యిర్మీయా 1:5). మన జీవితంలో కొన్నిసార్లు పరిశుద్ధాత్మ ఆయన క్షమాపణ అవసరాన్ని మనకు చూపిస్తాడు (యోహాను 16: 8-11). ఆయన రక్షణ వరాన్ని అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మనకు స్వేచ్ఛ వుంది.

మనలో కొందరు దేవుని రక్షణ ఉచిత వరాన్ని అంగీకరించారు. రెండవ ఎంపికగా ఆయన గొఱ్ఱెలకు కాపరిగా ఉండుటకు ఎంచుకున్నారు. పాతనిబంధనలో యాజకులు

(హెబ్రీ 5:4) మరియు ప్రవక్తలు (యెషయా6:9) దేవుని చేత ఎంపిక చేయబడేవారు. పౌలు దేవునిచే ఎంపిక చేయ బడినవాడు. అలాగే మనం కూడాను (ఎఫెసీ 3:7-9; 4:11). లోకం సృష్టింపబడక ముందే మనం ఎంపిక చేయబడ్డాం. దేవుడు పరిచర్యకు పిలిచినప్పుడు మనం ఎంపిక చేయబడ్డాం అని తెలుసుకునేలా చేస్తాడు. మనం పిలువబడ్డాం అని కచ్చితంగా ఎలాగు తెలుసుకోగలం?

**బి. మనం పిలువబడ్డాం:** ఇతరులు ఆధ్యాత్మికంగా ఎదుగుటలో సహాయపడుట ద్వారా దేవుని సేవించాలనే భారం మరియు అభిలాషను అంతరంగంలో మనం అనుభూతి చెందినప్పుడు మనం పరిచర్యకొరకు పిలువబడ్డాం అని మొదట మనం గ్రహిస్తాం.

పరిశుద్ధాత్మడు దీనిని మనలో పెడతాడు (అపో.కా. 20:28). అది ఎంత ప్రాముఖ్యమైన దౌతుందంటే, మనం దానిని వెంటనే చేయాలని భావిస్తాం. ఆయన ప్రజలు ఎదిగేలా సహాయపడుట ద్వారా ఆయనను సేవించేదాక మనం సంతృప్తి చెందం. “సువార్తను ప్రకటింపవలసిన భారము నామీద మోపబడి యున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ” (1 కొరింథీ 9:16) అని పౌలు చెబుతున్నాడు. స్త్రీలు కూడా ఇతర స్త్రీలకు, పిల్లలకు పరిచర్య చేయుటకు ఈ కోరికను కలిగివుండాలి.

నాలో ఈ కోరిక కలిగినప్పుడు నేను యుక్తవయస్సులో వుంటిని. అది దేవుని నుండి కలిగింది గనుక దానిని దూరం చేసుకోవాలనుకోలేదు. ఇతర వృత్తులను చేయాలని ప్రయత్నించాను గాని పరిచర్య చేస్తేనే తప్ప సంతృప్తి లేదని తెలుసుకున్నాను. వారి విశ్వాసంలో ఇతరులు ఎదిగేలా సహాయపడుటలో సంతృప్తిని కనుగొన్నాను. దేవుడు నాలో కాపరి హృదయాన్ని అభివృద్ధి చేస్తూ వుండెను. దేవుని సత్యాన్ని విస్తరించాలని, క్రైస్తవులు వారి విశ్వాసంలో ఎదిగేలా సహాయపడాలనే అంతరంగ కోరిక ఇంకా నాలో వుంది. యేసును గురించి ఎక్కువగా తెలుసుకునేలా ఒకరికి సహాయపడుటను బట్టి నేనెంతో అధికంగా ఆశీర్వదింపబడతాను.

**బయటనుండి:** నేను బైబిలును బోధిస్తూ, చిన్న, చిన్న గ్రూపుల మధ్య సేవచేయడం ఆరంభించినప్పుడు మరింతగా బోధించమని, సేవ చేయుమని ప్రజలు అడగడం కనుగొంటిని. మరికొందరు సహాయం కొరకు, సలహాకొరకు నా యెద్దకు వచ్చిరి. నేను వారికి బైబిలునుండి సలహాలు ఇచ్చాను. నేను వారికి చెప్పింది చేసేవారు. యువత

మధ్య పరిచర్య చేయడం ఆరంభించాను. నేను ఎదుగుతున్న కొద్దీ అన్ని వయస్సుల క్రైస్తవులకు పరిచర్య చేయడం ఆరంభించితిని. ఇది నన్నెంతో ప్రోత్సహించింది, నా నిర్ణయాన్ని స్థిరపరచింది. కాపరిగా ఉండాలనే కోరికను దేవుడే ఇస్తాడు మరియు మనం సేవిస్తూ ఉండగా మనం చేసే దానిని ఆయన ఆశీర్వదిస్తాడు.

దేవుని సేవించుటకు అనేక మార్గాలు గలవు. వివిధ రకాలుగా సహాయపడుటకు ఆయన ప్రజలను పిలుస్తాడు. కాపరులుగా ఉన్నవారికి, బోధిస్తూ, నడిపిస్తూ వారి విశ్వాసంలో ఎదుగుటకు క్రైస్తవులకు సహాయపడాలనే కోరికను ఆయన కలిగిస్తాడు. తన బిడ్డలపట్ల తండ్రి ప్రేమను, బాధ్యతను కలిగివున్న విధంగా దేవుడిచ్చిన గొఱ్ఱెల పట్ల కాపరి కలిగి వుంటాడు. తమను జాగ్రత్తగా చూసుకునే తల్లిదండ్రులను గుర్తించి, సహాయం కొరకు వారిని ఆశ్రయించినట్లు, క్రైస్తవులు కూడా (దేవుడు పిలిచిన కాపరులను) శ్రద్ధ చూపి నడిపించే కాపరులను గుర్తిస్తారు. తల్లిదండ్రులుగా మన ఆధ్యాత్మిక బిడ్డలు ఎదిగి వర్ధిల్లుచున్నప్పుడు మనం ఎంతో సంతోషిస్తాము గాని వారు అవిధేయులై తిరుగుబాటు చేసినప్పుడు దు:ఖిస్తాం. మన హృదయం ఎలాగు అనుభూతి చెందుతుందో అలాగే యేసు కూడా స్పందిస్తాడు.

**సి. మనం అర్హులం కావాలి:** దేవుడు మనలను ఎన్నుకుంటాడు, పిలుస్తాడు. క్రైస్తవులను నడిపించాలనే అంతరంగ కోరికను మనం కలిగి వున్నాము గనుక కాపరులుగా ఉన్నామని మనకు తెలుసు. మనలో వున్న ఆ కోరికను వారు గుర్తించి, మనలను అనుసరిస్తారు. ఆయనకు విధేయత చూపుటకు అన్నివేళల అందుబాటులో వుండాలనే మన నుండి ఆయన ఆశించేది, అనగా మనం పరిశుద్ధమైన, ఆయనకు లోబడిన జీవితాన్ని జీవించాలి. మనం యేసుకు మంచి ప్రతినిధులం కాకపోతే, మనం పిలువబడినప్పటికీ, ఎంపిక చేయబడినప్పటికీ మనం కాపరులుగా ఉండకూడదు. ఇతరులకు మాదిరికరమైన పరిశుద్ధ జీవితాన్ని జీవించాలనే దేవుడు మననుండి ఆశిస్తున్నాడు.

ఈ అర్హతలను 1 తిమోతి 3:1-7 మరియు తీతు 1:5-9లో చూస్తాం. అవి అర్హతలు, సూచనలు కావు. గతంలో వున్నట్లుగా కాపరి వుండకూడదు. గత జీవితాన్ని చూస్తే గర్వించదగినవి ఏమిలేవు. పౌలు సహితం క్రైస్తవులను హత్య చేసిన దోషాన్ని మూటగట్టుకున్నాడు. అయితే దేవునిచే క్షమించబడి, వాడబడినాడు. ముందు ఎలా గున్నామో అని కాదు ఇప్పుడు మనమెలాగు ఉండాలో ఈ లక్షణాలు సూచిస్తాయి. అంతేగాక, మన విద్య, శిక్షణలతో వీటికి పని లేదు. అయితే యేసు జీవించినట్లు మంచి మాదిరికరమైన జీవితంతో పని వుంది. వాటిని ఈ విధంగా సారాంశీకరించ వచ్చును.

**దేవుని సేవలో కాపరికి కావలసిన లక్షణాలు**

**1. నూతన విశ్వాసి కాకూడదు:** ఎదుగుదల, పరిపక్వత లేకుంటే గర్వం, పొరపాటుకు ఒక వ్యక్తి గురికాగలడు. యేసు కొరకు జీవిస్తూ క్రైస్తవునిగా ఎదుగుతూ ఉండుట ప్రాముఖ్యమైనది. ఇతరులు ఏ సమస్యను ఎదుర్కొంటున్నారో అర్థం చేసుకొనుటకు కావలసిన జ్ఞానాన్ని ఇది ఇస్తుంది.

**2. భక్తిపరుడై ఉండాలి:** పరిపూర్ణులం లేదా పాపరహితంగా ఉండాల్సిన అవసరం లేదు గాని ఎలాంటి పరిస్థితిలోనైనా దేవుని కొరకు జీవించే సమర్పణ కలిగి వుండాలి. దీనిని పరిశుద్ధ జీవితంలో చూస్తాం. మనం పాపం చేసినప్పుడు దేవునితో ఒప్పుకొంటాం మరియు ఇతరులను క్షమించమని కోరుతాం, దానిని నుండి మన గుణపాఠాన్ని నేర్చుకొని మరోసారి అలాంటి పొరపాటు జరుగకుండా జాగ్రత్త పడతాం.

**3. నేర్చుకునేవాడై వుండాలి:** దేవునినుండి ఇతరులనుండి నేర్చుకొనుటకు ఇష్టపడాలి. మాకు అంతా తెలుసు అని అనుకోకుండా ఇతరుల సలహాలను కూడా తీసుకొనుటకు ఇష్టపడాలి. దేవుని నడిపింపు మరియు దిద్దుబాటుకు సిద్ధంగా ఉండాలి. దేవుని వాక్యాన్ని నేర్చుకొనుటకు, దానిని జీవితానికి అన్వయించుకొనుటకు ఆకలి దప్పులను కలిగి వుండాలి.

**4. మంచివాటిని ప్రేమించాలి :** మంచిని చేయడం కష్టమే, అంతకంటె కష్టమైనవి మంచిని ప్రేమించుట. ఎందుకంటే అది మన లోపల ఆరంభమగును. లోపల ఉబలాటపడి కాపరిగా నటించడం మనం చేయకూడదు. ఇది వేషధారణ; దేవుడు దీనిని ద్వేషిస్తాడు (మత్తయి 22:18, 23:13-29). మరికొందరు ఇతరులపట్ల శ్రద్ధ కలిగి వున్నామని నటిస్తారు. ఎందుకంటే వారికి అధికారం మరియు నాయకత్వం, గౌరవం కావాలి. దేవుడు దీనిని కూడా ద్వేషిస్తాడు. (2 తిమో 2:22-23). ఏది మంచిదో దానిని చేయాలనే అంతరంగ కోరికను కలిగి వుండాలి.

**అంతరంగ లక్షణాలు**

**స్వస్థబుద్ధి:** మన నిర్ణయాలలో, తీర్పులలో ఇంగిత జ్ఞానాన్ని వాడాలి. మనమిచ్చే సలహాలు కూడా హితంగాను, అర్థవంతంగాను ఉండాలి. మన నాయకత్వం తెలివితోను, భక్తితోను నిండినదై ఉండాలి.

**ఆశానిగ్రహం:** సమస్త విషయాలలో మనం సమతుల్యత కలిగి వుండాలి మరియు ఆశా నిగ్రహాన్ని కలిగి వుండాలి. మద్యము లేదా మాదక ద్రవ్యాలచే నియంత్రించ బడకూడదు.

**న్యాయం:** మన వ్యవహారాలలో న్యాయబద్ధత మరియు యథార్థత స్పష్టంగా ఉండాలి. ఇతరులతో మన సంబంధాలలో సరైన అంచనా వేసే విధంగా, తీర్పు తీర్చే విధంగా పరిపక్వత కలిగి ఉండాలి.

**లోకాశ ఉండకూడదు:** డబ్బు వ్యామోహం, సంపద వ్యామోహం ఉండకూడదు. కాపరులుగా మనకు డబ్బు ఎక్కువగా లేకపోవచ్చునుగాని, డబ్బును ఆశించి దానిని పొందాలనే దురాశ ఉండకూడదు. డబ్బున్నవారు మనమీద ప్రభావం చూపకుండా చూసుకోవాలి. లేదా వారు మనలను ప్రలోభ పెట్టకుండా చూసుకోవాలి(యాకోబు 2:1-4).

**కుటుంబ జీవన లక్షణాలు**

**ఏక పత్నీవ్రతుడు:** మన జీవిత భాగస్వామికి నమ్మకంగా ఉండి వారి అవసరతలను తీర్చాలి. సంఘంకంటే ముందు భార్యకు ప్రాధాన్యతనివ్వాలి (9వ అధ్యాయాన్ని చూడుము). క్రీస్తు మనపట్ల ఎలాంటి షరతుల్లేని ప్రేమను చూపించాడో అలాంటి ప్రేమను భార్యలపట్ల చూపించాలి(ఎఫెసీ 5:25-32).

**మంచి తండ్రి:** తన కుటుంబాన్ని నియంత్రించలేని వాడు దేవుని కుటుంబమైన సంఘాన్ని నియంత్రించలేడు(1 తిమోతి 3:4-5). మన కుటుంబాలు పరిపూర్ణమైనవి కాకపోవచ్చును గాని కుటుంబంలో క్రమము, ప్రేమతో కూడిన క్రమశిక్షణ మరియు మార్గ దర్శకత ఉండాలి. విశ్వాసులపట్ల మనము ప్రేమ చూపేవారిగా, నిలకడ కలవారముగా, సాత్వికమైన నాయకులుగా ఉండాలి. గుంపును సేవించక ముందు కుటుంబాన్ని సేవించే వారిగా ఉండవలెను (9వ అధ్యాయాన్ని చూడుము).

**ఇతరులతో వ్యవహార లక్షణాలు**

**ముక్కోపి కాకూడదు:** మనం ముక్కుమీద కోపం గలవారముగాను, ఇతరులకు హాని చేసే వారిమిగాను ఉండకూడదు. యేసువలె మన మాటలు, క్రియలు ఉండాలి. సహనం, సాత్వికం, ప్రేమ అనే ఆత్మ ఫలాన్ని మనం చూపించాలి. అసహనుడు, కోపిష్టియైన కాపరి వలన గొర్రెలకు మేలు కలుగదు.

**స్వార్థపరుడు కాకూడదు:** మన పంతాన్నే నెగ్గించుకునేవారముగా ఉండకూడదు. సేవాదృక్పథంతో మనం నాయకత్వం వహించాలి.

**సాత్వీకంగా ఉండాలి:** ముక్కోపితనానికి ఇది విరుద్ధం. ఇతరుల భావాలను కూడ మన్నించే వారముగా ఉండాలి. ఇతరులను దయతోను, ప్రేమతోను, గౌరవంతోను, దేవుడు మనలను ఎలాగు చూస్తాడో ఆ విధంగా చూడాలి.

**అతిథి ప్రియత్వం:** అవసరంలో వున్న వారికి సహాయపడేటప్పుడు దారాళముగా వ్యవహరించాలి. ఇతరులకు సహాయము చేసే గృహాలుగా మన గృహాలు ఉండాలి. వ్యక్తిగత జీవితాన్ని జీవించే హక్కు మనకుంది. అయినా యేసు చేసిన మాదిరి, అవసరంలో వున్న వారికి మనకున్న దాంట్లో సహాయపడాల్సిన అవసరం వుంది. ఈ లక్షణం కాపరుల భార్యల మీద ఆధారపడి పనిచేస్తుంది. నేను కలుసుకున్న చాలామంది కాపరుల భార్యలు అతిథి ప్రియులు కారు.

**నిందారాహిత్యము:** మిగతా లక్షణాల సారం ఇది. దీని ప్రాముఖ్యత ఎంతో చూపించుటకు పట్టిక వరుసలో ముందు, చివర పేర్కొనబడిన లక్షణాలు. మనం పరిపూర్ణులుగా ఉండాలని దీని అర్థం కాదు గాని మన సంబంధాలలో యథార్థత ఉండాలి. మనం తప్పు చేసినప్పుడు ఒప్పుకొని, క్షమాపణను అడగాలి. ఇతరులను కృపాసహితంగా క్షమించాలి. క్రైస్తవ లక్షణం గల వ్యక్తిగా ఉండాలి. అప్పుడు ఈ విధంగా ఇతరులు మనలను గౌరవిస్తారు మరియు మనం సేవించే దేవుని గౌరవిస్తారు.

దేవుడు మనలను పరిచర్య కొరకు ఎంపిక చేసుకొని పిలుస్తుండగా, ఈ లక్షణాలను అలవరచుకొని ఆయన కొరకు మంచి మాదిరిగా ఉండాల్సిన అవసరం ఉంది. ఆయన మననుండి ఖచ్చితంగా ఆశించేది ఇదే. వాటన్నింటిలో మనం పరిపూర్ణులం కాము అయినా ఆ మార్గంలో మనం ఎదిగేవారంగా, కదిలేవారంగా ఉండాలి. ఆయన పరిశుద్ధాత్మతో నింపుతూ మనకు దేవుడు సహాయం చేస్తాడు.

**డి. మనం నింపబడ్డాం:** మనలో ఆయన పరిశుద్ధాత్మ లేకపోతే ఆయన అర్హతలను మనం సరితూగలేము లేదా ఆయన ప్రజలకు కాపరిగా ఉండజాలము. పరిశుద్ధాత్ముడు ఆయన కొరకు మనం జీవించేలా దోహదం చేస్తాడు. ఆయన ప్రజల అవసరాలను తీర్చే పరిశుద్ధాత్మ గురించి, మన కొరకు ఆయన ఏమి చేస్తాడో ఇప్పుడు మాట్లాడుకుందాం.

ముగ్గురు వ్యక్తులుగా వున్న ఏక దేవుని మనం కలిగివున్నాం. త్రిత్వము: తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు; పరిశుద్ధాత్మ దేవుడు (మత్తయి 28:19; 2 కొరింథీ 13:14; 1 పేతురు 1:1-2). మనలను ప్రేమించి, సమస్తాన్ని నియంత్రించే సార్వభౌముడు తండ్రియైన దేవుడు; సిలువ మీద మన పాపాల నిమిత్తం ప్రాయశ్చితం చేయుటకు భూమి మీదకి వచ్చినవాడు, ఇప్పుడు పరలోకాన్ని ఏలుతూ తన సంఘాన్ని పర్యవేక్షిస్తున్నవాడు కుమారుడైన దేవుడు; పరిశుద్ధాత్ముడైన దేవుడు ఈ భూమి మీద మనకు పరిచర్య చేస్తున్నాడు. పరిశుద్ధాత్ముని పనులలో కొన్ని ఇవి.

**రక్షణకు ముందు:** లోకం చెడు తనము పెచ్చుపెరగకుండా నియంత్రణలో వుంచేవాడు పరిశుద్ధాత్ముడు (2థెస్స) 2:7). దేవుని యెదుట వారి దోషాన్ని వుంచి, వారికి రక్షణ అవసరాన్ని చూపుటకు అవిశ్వాసుల హృదయాలలో ఆయన పనిచేస్తాడు (యోహాను16:6-11).

**రక్షణ పొందు సమయంలో:** రక్షణ కొరకు యేసు వైపు తిరిగేలా పరిశుద్ధాత్మడు మనలను నడిపిస్తాడు (తీతు 3:5). రక్షణ పొందే సమయంలో ఆయన మన హృదయంలోకి వస్తాడు మరియు నూతన జీవాన్ని తెస్తాడు (2 కొరింథీ 5:17; యోహా ను 14:17). నూతన సృష్టి జరుగుతుంది (రోమా 5:17; యోహాను 14:17) మరియు ఆయన మనలో నివాసం చేస్తాడు (1 కొరింథీ 6:19). ఆయన మనకు ముద్ర వేసి మనకు రక్షణ నిశ్చయతను కలిగిస్తాడు (ఎఫెసీ 4:30; యోహాను 10:28-29). ప్రతి విశ్వాసికి విశిష్టమైన కృపావరాలను కూడా అనుగ్రహిస్తాడు (1కొరింథీ 12:1-11, 14:1-18,37., రోమా 12:1-8; ఎఫెసీ 4:11).

రక్షణ కొరకు మనం ఆయన యొద్దకు వచ్చినప్పుడు దేవుడు అనేక ఆశ్చర్య కార్యాలను చేస్తాడు. మనకు ఆయన తండ్రి అవుతాడు. మనం ఆయన బిడ్డలమౌతాం (1 యోహాను 3:1-2; యోహాను 1:12), పాప బానిసత్యం నుండి ఆయన మనలను విమోచించాడు (గలతీ 4:4-7); తన కుమారుడైన యేసుతో సమాన వారసత్వాన్ని మనకు ఇచ్చాడు (రోమా 8:14-17). ఆయన దృష్టిలో మనం పరిశుద్ధలముగా చూడబడినాము (రోమా 1:7). మనం మరణంనుండి జీవంలోకి దాటబడినవారం (యోహాను 5:24; 1 యోహాను 3:14), మన పాపాలన్నియు నిత్యము క్షమించబడినవి (ఎఫెసీ 1:7; కొలొ 1:14), మనం దేవునితో సమాధానపరచబడినాము (2 కొరింథీ 5:18-19; కొలొ 1:20); మనం యేసుకు రక్తముచే విమోచించబడ్డాము (ఎఫెసీ 2:13), పాపం విషములో మనమెన్నటికి తీర్పు తీర్చబడం (యోహా 5:21); రోమా 8:1), ప్రతి ఆధ్యాత్మిక ఆశీర్వాదం మనదే (ఎఫెసీ 1:37), క్రీస్తులో మనం నూతన సృష్టిగా మారాము (2 కొరింథీ 5:17, ఎఫెసీ 2:10; 4:24; కొలొ 3:10). ఆయనతో మనం నిత్యం ఏలుతాము (ప్రకటన 1:6, 5:10, 20:6); మనం క్రీస్తులో వున్నాము, ఆయన మనలో వున్నాడు (యోహాను 14:20). పాప నియంత్రణ నుండి మనం స్వేచ్ఛను పొందాం (రోమా 6:7, 18-22), మనం పరలోక పౌరులం (ఫిలి 3:20) మరియు దేవుడు మనలను తన స్నేహితులు అని పిలుస్తున్నాడు (యోహాను 16:15-16). ఇంకా ఎన్నో విషయాలు వున్నవి. వాటన్నింటిని పేర్కొనడం కష్టం. దేవుని రక్షణ అద్భుతమై వరాలను

ప్రశంసించుటకు కొన్నింటిని మాత్రమే పేర్కొన్నాను. మనం ప్రత్యేకమైన, దీవించబడిన వారం. నీ కొరకు దేవుడు చేసిన దాన్నంతటిని ఎల్లప్పుడు జ్ఞాపకం చేసుకొనుము. ఆయనను సేవించుట ఎంత గొప్ప ఆధిక్యతో. దేవుడు మన కొరకు చేసిన దానిని బట్టి మనం సంపన్నులం.

మనం ఆశీర్వాదాలన్నింటిని అనుభవించాలనే దేవుడు కోరుతున్నాడు. మనమేలా వుండాలని ఆయన సృష్టించాడో ఆ విధంగా ఉండాలనుకుంటున్నాడు. మన వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయాలనుకుంటున్నాడు. దైవిక నిర్ణయాలు చేసేలా నేర్చుకోమంటున్నాడు. ఇతరులను చేరుకునేలా స్వేచ్ఛ గలిగి ఉండాలని కోరుతున్నాడు. సాధ్యమైనంత మట్టుకు జీవితంలో పురోగమించమని కోరుతున్నాడు. జగత్తు పునాది వేయబడకముందే ఏ విధంగా మన కొరకు సంకల్పించి, రూపొందించాడో, ఆయన మనస్సులో వున్న ప్రకారం మనం ఎదగాలని ఆయన మనలను ప్రేమించి కోరుతున్నాడు.

**రక్షణ అనంతరం:** పరిశుద్ధాత్ముడు నింపుతూనే ఉంటాడు (ఎఫెసీ 5:16). పాపం మీద, సాతాను మీద విజయాన్ని సాధించుటకు ఆయన మనకు శక్తిని, అధికారాన్ని ఇస్తాడు (లూకా 9:1). ఆయన దేవుని సత్యాన్ని బోధిస్తాడు (యోహాను 14:26) మరియు మనం చేసే వాటన్నింటిలో మనలను నడిపిస్తాడు (యోహాను 14:16).

కాపరిగా పనిచేయుట అంటే, ఆయన శక్తి చేతనే తప్ప మన శక్తితో చేయుట కాదు. ఆయన పరిశుద్ధాత్మ నడిపింపు లేకుండా, ఆయన వాడుక లేకుండా, ఆయన చేయమన్న పనులను మనం చేయలేము. కాబట్టి ఎఫీ 5:18లో ఆజ్ఞాపించినట్లుగా మనం ఆత్మచేత నింపబడుతూ ఉండాలి. పరిశుద్ధాత్మచే నింపబడుట అనగా, ఆయన మనలను సంపూర్ణంగా నడిపించకుండా, వాడుకోకుండా మన జీవితంలో అడ్డంకి ఉండకూడదని అర్థం. 'నింపబడుట' అనగా నియంత్రణలో ఉండుట. మనం ఎంతగా ఆయనను మనలో పనిచేయుటకు అనుమతినిస్తే, అంతగా ఆయన మనలను నింపుతాడు. ఎలీషా కాలంలో విధవరాలు ఖాళీ పాత్రలను నింపాడు (2 రాజు 4:6) ఆయన మనలను కూడా నింపుతాడు.

పాపం, అవిధేయత దేవుని గాయపరుస్తాయి. ఆయనను దు:ఖ పరుస్తాయి (ఎఫెసీ 4:30). ఆత్మ చెప్పినట్లు వినకపోతే, ఆయన ఇష్టము చొప్పున స్వేచ్ఛగా మనలో ఆయన పనిచేయలేడు 1 థెస్స 5:16). మన జీవితంలో అనుక్షణం ఆయనకు లోబడి జీవించాలని, ఆత్మ చెప్పే దానికి, లేదా చూపించే దానిని గ్రహించే సున్నితత్వాన్ని కలిగి వుండాలని

దేవుడు కోరుతున్నాడు (గలతీ 5:16). అలాగు చేస్తే పరిశుద్ధాత్ముడు మనలో ఆత్మఫలాన్ని పుట్టిస్తాడు, మనలను యేసులా మార్చేస్తాడు–" ఆత్మఫల మేమనగా, "ప్రేమ, సంతోషము, సమాధానం, దీర్ఘశాంతము, దయాళత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహేము" (గలతీ 5:23). ప్రతి క్రైస్తవుని విషయంలో ఇది సత్యం. అయితే కాపరులుగా సేవించే వారికి మరి విశేషంగా ముఖ్యమైనవి.

**ఇ. మనం వరాలను పొందిన వారం: (వర గ్రాహకులం):** ఇతర విశ్వాసులకు చేసినట్లే పరిశుద్ధాడు మనలను నింపి, సహాయపడుటేగాక, ఆయన మనల నుండి ఏమి ఆశిస్తున్నాడో ఆ విధంగా చేయుట కాపరులుగా పిలువబడిన వారికి సామర్థ్యన్నిచ్చే వరాలను అనుగ్రహిస్తాడు. రక్షణ పొందిన క్షణంలో ప్రతి ఒక్కరికి దేవుడు కృపావరాలను ఇస్తాడు (1 కొరింథీ 12:1–11; రోమా 12:1–8; ఎఫెసీ 4:11). ప్రజలందరికీ దేవుడు ఇచ్చే మౌలిక వరాల పట్టికను చూద్దాం!

**ఎ. పంపే వరాలు – అపొస్తలులు:** అపొస్తులుడు అనగా, "పంపబడినవాడు, సందేశకుడు' యేసు పునరుత్థానానికి ప్రత్యక్ష సాక్షిగా ఉన్నవాడు అపొస్తలుడు. వ్యక్తిగతంగా వారు యేసుచే ఎన్నుకోబడి, ఆరంభ సంఘాన్ని స్థాపించుటకు ప్రత్యేక అధికారాన్ని, సామార్థ్యాన్ని పొందిన వారు. ఆ మొదటి తరం తరువాత అపొస్తలత్వపు వరం కొనసాగించ బడలేదు.

**మిషనరీ:** క్రీస్తు శరీరమైన సంఘంలోని కొంతమంది సభ్యులకు దేవుడిచ్చే ప్రత్యేకమైన సామార్థ్యము మిషనరీ వరం, వారు పుట్టి పెరిగిన సంస్కృతికి భిన్నమైన సంస్కృతిలో వారికున్న ఇతర కృపావరాలను వాడుకొని పరిచర్య చేసే వరం ఇది.

**సౌవార్తీకరణ:** వ్యక్తులు లేదా గుంపులు క్రీస్తుతానేమై వున్నాడని ప్రకటించుకున్నాడో దానికి స్పందిస్తూ మారు మనస్సు పొంది, శిష్యత్వాన్ని ప్రభావ బరితంగా కొనసాగించేలా రక్షణను సువార్తను చాటించే విధంగా క్రీస్తు శరీరమైన సంఘంలో కొంతమంది సభ్యుల కివ్వబడిన విశేషమైన సామార్థ్యమే సౌవార్తీకరణ.

**సువార్తికుడు:** స్త్రీ పురుషులు యేసు శిష్యులుగా మారే విధంగా అవిశ్వాసులకు సువార్తను పంచుకునే విశేషమైన సామర్థ్యాన్ని క్రీస్తు శరీరమైన సంఘంలో వున్న కొంతమంది సభ్యులకు ఇవ్వబడినది. వారిని సువార్తీకులు అంటారు.

**బి. మాట్లాడే వరాలు–జ్ఞానము:** క్రీస్తు శరీరమైన సంఘంలో వున్న కొంతమంది సభ్యులకు దేవుడిచ్చే (బైబిలు వాస్తవాలను గమనించి సిద్ధాంతీకరించే) విశేషమైన సామర్థ్యం–జ్ఞానవరం.

**వివేకం:** క్రీస్తు సంఘంలో ఉత్పన్నమయ్యే ప్రత్యేకమైన అవసరాలకు ఇవ్వబడిన జ్ఞానాన్ని ఏ విధంగా అన్వయించాలో తెలియజెప్పే పరిశుద్ధాత్మని మనస్సును తెలుసుకోగలిగిన సామార్థ్యం.

**బోధించుట:** సంఘంలో వున్న సభ్యులందరూ వారి జీవితాలకు అన్వయించుకుని తగిన విధంగా, సమాచారాన్ని నేర్చుకునేలా సంఘ పరిచర్య ఆరోగ్యానికి, సంఘసభ్యుల ఆరోగ్యానికి తగిన విధంగా వాక్యాన్ని బోధించగల విశేష సామార్థ్యం, బోధించే వరం.

**ప్రవక్త-ప్రవచనవరం:** సరిదిద్దుట లేక కట్టుటకు సంఘం ఎదుర్కొంటున్న పరిస్థితికి అన్వయించుకునే విధంగా లిఖితమైన వాక్యాన్ని చాటించే విశేష సామార్థ్యమే ఈ వరం.

**సి. సేవించే వరాలు-సేవ:** దేవుని పనికి సంబంధించి అవసరాలను తీర్చుటకు అందుబాటులో వున్న వనరులను సత్ఫలితాలు ఇచ్చే విధంగా వాటిని గుర్తించి వాడే సామార్థ్యం.

**కారుణ్యత:** శారీరక, మానసిక, ఉద్వేగమైన సంకట స్థితులను ఎదుర్కొంటున్న వారికి సహాయం చేయుటకు, క్రీస్తు ప్రేమను కనబరుస్తూ, వారి ఇబ్బందులలో ఆదుకునే విశేషమైన సామార్థ్యం.

**సహాయం:** వారికివ్వబడిన తలాంతులను వాడి, వారి కృపావరాల ప్రభావాన్ని విస్తరించేందుకు క్రీస్తు శరీరంలో వున్న సభ్యుల జీవితాలలో మార్పును తీసుకొని వచ్చే సామార్థ్యం.

**ఇచ్చుట:** క్రీస్తు సంఘాన్ని కొంతమంది సభ్యులకు దేవుడిచ్చే విశేషమైన సామర్థ్యం- దారాళాలోను, సంతోషంతోను, ప్రభువు పని నిమిత్తము భౌతిక వనరులను సమకూర్చుట.

**ఆశ్రయం:** ఆహారం, నివాసం అవసరంలో వున్న వారికి ఆశ్రమం కలిగించుటకు ముందుకు రాగలిగే విశేషమైన సామార్థ్యం-అవసరంలో వున్న వారికి మన వస్తువులను వాడుకునేలా వీలు కల్పించుట.

**ప్రోత్సాహం:** ఆదరణ మాటలతో ఇబ్బందులలో వున్న వారిని ఓదార్చి, ప్రొత్సాహించి, బలపరచుటకు, ప్రేరేపించుటకు సలహాలిచ్చే విశేషమైన సామర్థ్యం.

**డి. విశేషమైన వరాలు: విశ్వాసము:** దేవుని విశ్వసించుటకు ఇవ్వబడిన సహజాతీత సామార్థ్యం. భక్తసింగ్ గారికి ఈ వరం ఇవ్వబడింది.

**విజ్ఞాపన:** క్రమంగా, సుదీర్ఘంగా, నిర్దిష్టమైన జవాబులను పొందే విధంగా ప్రార్థించగల విశేషమైన సామర్థ్యం. సగటు క్రైస్తవుడు ప్రార్థించే దానికంటే అధికంగా ప్రార్థించే సామర్థ్యం.

**వివేచన:** దేవుని వలన కలిగిందని చెప్పుకునే ఒక ప్రవర్తన లేదా సత్యం నిజంగా వాస్తవమా కాదా? దైవికమైనదా? మానవపరమైనదా? లేదా సాతాను నుండి వచ్చిందా?

**దయ్యాలను వెళ్లగొట్టుట:** సాతాను కార్యాలను అర్థం చేసుకొని ప్రజల జీవితాలలో అపవిత్రాత్మలను ఎలా వెళ్ళగొట్టాలో, వాటి పనిని ఎలా ఆపాలో తెలుసుకునే సామర్థ్యం.

**బ్రహ్మచర్యము:** ఎలాంటి ఒంటరితనాన్ని గాని లైంగికపరమైన శోధనలను గాని ఎదుర్కోకుండా వివాహం చేసుకోకుండా ఉండే విశేషమైన సామర్థ్యం.

**స్వచ్ఛంద పేదరికం:** సామార్థ్యాన్ని, విలాసాలను త్యజించి, వారు ఎవరికి పరిచర్య చేస్తున్నారో వారి జీవనశైలిని అలవరచుకొని వారికి ప్రభావభరితంగా సేవించే విశేషమైన సామర్థ్యం.

**ఇ. కాపరి వరాలు-కాపరి:** విశ్వాసుల గుంపు యొక్క ఆధ్యాత్మిక సంక్షేమం కొరకు కాపరి బాధ్యతలను సుదీర్ఘకాలం పాటు నిర్వహించగల విశేష సామర్థ్యం.

**నాయకత్వం:** భవిష్యత్ కొరకు దేవుని ఉద్దేశ ప్రకారం లక్ష్యాలను నిర్దేశించి, దేవుని మహిమార్థం అందరూ కలిసికట్టుగా స్వచ్ఛందంగా వాటిని సాధించునట్లు, ఇతరులను నడిపించే విశేష సామర్థ్యం.

**పరిపాలన:** క్రీస్తు సంఘంలోని ఒక అంగం యొక్క ప్రస్తుతపు మరియు భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా గ్రహించి, వాటిని సాధించుటకు, సరైన ప్రణాళికను సిద్ధంచేసి, ఆ ప్రకారం పని చేసుకుపోగల సామార్థ్యం.

**యఫ్: సూచక క్రియల వరాలు-అద్భుతాలు:** అపొస్తలులకు, అపొస్తలేతరులకు సాతాను మీద, ప్రకృతిమీద దేవుడను గ్రహించిన విశేషమైన శక్తి – ఆ వ్యక్తిని, అతని సందేశాన్ని దేవుడు ఆమోదించాడని పరిశీలించేవారు తెలుసుకోగలుగునట్లు. దేవుడు ఇప్పటికి అద్భుతాలు చేస్తాడు గాని ఎప్పుడైనా, ఏదైనా కోరుకున్న విధంగా చేసే సామార్థ్యం ఎవరికి లేదు.

**స్వస్థత:** శారీరక అపొస్తలులకు, అపొస్తలేతరులకు రుగ్మతల మీద లేదా మరణం మీద దేవుని శక్తిని వాడుకునే విశేషమైన సామర్థ్యం. దేవుడు దైవజనుని, అతని సందేశాన్ని ఆధికృతం చేస్తున్నట్లు పరిశీలకులు తెలుసుకొనునట్లు దేవుడు ఇంకా నేరుగా స్వస్థపరుస్తాడు గాని ఎవరికైనా, ప్రతి ఒక్కరిని స్వస్థపరిచే వరం ఎవరికి లేదు.

**భాషలు:** క్రీస్తు శరీరములో వున్నవారికి దేవునిచే ఇవ్వబడిన విశేష సామర్థ్యం భాషలు మాట్లాడడం. ఇంతకు ముందు మాట్లాడని పరభాషను మాట్లాడే సామార్థ్యం, యూదుల మీద రాబోయే తీర్పుకు సూచనగా వుంది (అది క్రీ.శ. 70లో వచ్చింది, ఆ వరం యొక్క అవసరం కూడా అప్పుడే అంతం అయింది.

**భాషలకు అర్థం చెప్పుట:** క్రీస్తు శరీరంలో వున్న కొందరికి దేవుడు భాషలకు అర్థం చెప్పే సామార్థ్యాన్నిచ్చాడు. అన్య భాషలో మాట్లాడేవాడు చెప్పేదేమిటో అర్థం చెప్పగల సామార్థ్యం విశ్వాసుల ప్రయోజనం నిమిత్తం దేవుడనుగ్రహించిన కృపగా వరించే ప్రక్రియ. యూదుల మీద రాబోయే తీర్పుకు సూచనగా ఇది ఇవ్వబడినది. (ఈ వరం యొక్క అవసరం క్రీ.శ. 70లోనే ముగియబడింది).

ప్రతి విశ్వాసి, విశిష్ఠ వరాలను కలిగివున్నాడు. బైబిలో పేర్కొనబడిన మౌలిక కృపావరాలు ఇవి (కొరింథీ 12:1-11; 14:1-18, 37: రోమా 12:1-8; ఎఫెసీ 4:11). రక్షింపబడే సమయంలో ప్రతి విశ్వాసి ఈ కృపావరాలను పొందుకుంటాడు. ఆకుపచ్చ, ఎరుపు, నీలంతో వివిధ మిశ్రమంతో కలిపి వేలాది రంగులను ఎలా తయారు చేస్తారో అలాగే ఈ వరాలు వివిధ మిశ్రమ క్రమంలో కలిపి ఒక్కొక్క విశ్వాసికి అనుగ్రహించబడతాయి. మనలో ఏ ఇద్దరు ఒకే రకమైన వరాలను పొందరు.

ఇతర కాపరులవలె కూడ కాపరి వరాన్ని అనుగ్రహించాడు. దీనిని చేయుటకై బోధించే, సలహాలిచ్చే (జ్ఞానము, వివేకము) వరాలను కూడా ఇచ్చాడు. దయ్యాలను వెళ్లగొట్టే వరాన్ని కూడా దేవుడు నాకిచ్చాడు. అలాగే కొన్ని పథకాలను ఏర్పాటు చేసి వాటిని సాధించేందుకు వీలుగా పరిపాలన వరాన్ని కూడా ఇచ్చాడు. నా భార్యకు సౌవార్తీకరణ, సహాయం, ఇచ్చుట, అతిథ్యం ఇచ్చుట అనే వరాలను అనుగ్రహించాడు.

నీకివ్వబడిన కృపావరాలను ఎలాగు తెలుసుకోగలవు. ఏ పరిచర్యనుబట్టి నీవు సంతోషించి చక్కగా చేయగలుగుచున్నావో ఆ పరిచర్యే దేవుడు నీకిచ్చిన కృపావరం. కొన్నిసార్లు నీకు తెలిసినదానికంటే ఇతరులకే నీకున్న కృపావరాలను గురించి బాగా తెలుస్తుంది. ఏ పరిచర్య అంటే నీకు బాగా ఇష్టమో, దేన్నైతే బాగా చేస్తావో అదే దేవుడు నీకిచ్చిన కృపావరం.

**జి. మన నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు:** దేవుడు రక్షణ మరియు పరిచర్యకై మనలను ఎంచుకుంటాడు. దేవుని సేవించుటకు మరియు క్రైస్తవులు ఆధ్యాత్మికంగా ఎదిగేలా తన ప్రజలకు సహాయపడే అభిలాషను ఆయనే మన హృదయంలో పెడతాడు. మనం

ఇతరులకు పరిచర్య చేయుటకు ఆరంభించగానే వారు మనలను గుర్తించి, మన పరిచర్య కృషికి స్పందిస్తారు. యేసుకు మహిమను, గౌరవాన్ని తెచ్చేవిధంగా మనం జీవించవలెను, ఆయన కొరకు మంచి మాదిరిని ఉంచాలి. అయితే మన స్వంత బలంతో ఈ పని చేయలేము. మనకు సామర్థ్యాన్నిచ్చి, నడిపించుటకు ఆయన పరిశుద్ధాత్మతో నింపుతాడు. మనం ఎవరికైతే సహాయకులంగా ఉండాలో వారి కొరకు 'కాపరి హృదయం' మనకిస్తాడు. కాపరి కృపావరం ఇది. ఆయన కోరిన విధంగా కాపరిగా మన బాధ్యతలను నెరవేర్చుటకు సహాయపడగల నిమిత్తము ఆయన ఆదనపు వరాలను కూడా ఇస్తాడు.

నీ కివ్వబడిన వరాలేవో తెలుసుకోవడం అతి ప్రాముఖ్యం. దేవుడు నీకే వరాలను ఇచ్చాడో నీవు తెలుసుకోకపోతే ఆయన చేయమన్న పనిని నీవు చేయుట లేదని అర్థం. నేను కాపరిగా వున్న తొలి రోజుల్లో, నేను మెచ్చుకుని గౌరవించే అనుభవం గల కాపరి ఒకరు ఉండేవారు ఆయనవలె నేనుండాలని కోరుకునే వాడ్ని. స్నేహపూర్వకంగా, ఉన్నది ఉన్నట్లుగా, అనర్గళంగా మాట్లాడే వ్యక్తి అతను. తెలియని వారి యొద్దకు వెళ్లి యేసును గురించి చెప్పడంలో దిట్ట. అలాగే నేను ప్రయత్నించి చూశాను గాని అది చాలా కఠినమనిపించింది. నేను బిడియస్థుడను. క్రొత్తవారి దగ్గరకు వెళ్ళి రక్షణ గురించి చెప్పడం అంటే నాకు ఇబ్బందికరంగా ఉండేది. అలా చేసినప్పటికీ ఫలితం ఉండేది కాదు. నేను అభిమానించే కాపరిలా నేను లేనందుకు వైఫల్యం చెందానని భావించేవాడిని. అయితే, ఒకరిలా ఉండేందుకు దేవుడు నాకు వరం అనుగ్రహించలేదు, నాకు మరో విధంగా ఉండేందుకు వరాలను అనుగ్రహించాడని దేవుడు నాకు చూపించాడు. బైబిలు అధ్యయనం చేసి, ఇతరులకు బోధించుట అంటే నాకు ఇష్టం. నా బోధకు స్పందన ఎల్లప్పుడు సానుకూలంగా ఉండెను. నేను ఇతరులకు మంచి సలహాలను ఇచ్చి సహాయపడాలని కనుగొన్నాను. అనేకులు సలహాల కొరకు నా యొద్దకు వచ్చేవారు. ఆ విషయాల్లోనే దేవుడు నాకు వరాలనిచ్చాడు.

ఆ విధంగా నన్ను నేను ఇతరులలో పోల్చుకోకూడదని నేర్చుకోవలసి వచ్చింది. మరొకరి వరాలను బట్టి లేదా సంఘ పరిచర్యను బట్టి నేను అసూయ చెందకూడదు. నా భార్య సువార్త జెప్పడంలో దిట్ట, అయితే అది నాకు ఇప్పటికి కష్టమైన పనే. అంత మాత్రానా,  నేను సువార్తికుని కాదని కాదు, వారి విశ్వాసాన్ని గూర్చి, అవకాశం దొరికినప్పుడెల్లా మాట్లాడుతూనే ఉంటాను. అయితే ఆ పనిమీదే ఎక్కువ సమయాన్ని గడపను. కాపరిగా చేయవలసిన పనులన్నింటిని చేయాలి. నేనేపనైతే బాగా చేస్తానో

దాని మీదే దృష్టిని నిలుపుతాను. దేవుని వాక్యాన్ని నేర్చుకుని, ఎదగాలని ఇష్టపడే చిన్న క్రైస్తవ గుంపుల మధ్య పని చేసే వరాన్ని దేవుడిచ్చాడు. నేను కాపరిగా పనిచేసే సంఘం అలాంటిదే. ప్రతి కాపరి విశిష్టమైనవాడు–కొంతమంది కాపరులు పెద్ద పెద్ద సంఘాలను నడిపించుటకు, మరికొంతమంది ప్రార్థనలో ఎక్కువ సమయం నడుపుటకు, మరికొంతమంది సంగీత, ఆరాధన కార్యక్రమాలను చక్కగా నడుపుటకు వరాలను కలిగి వుంటారు. కొందరు అవసరంలో వున్న వారిని నడిపించుటకు, మరికొందరు సంఘాలను బలపరచుటకు వరాలను కలిగివున్నారు. కొందరు మంచి బోధకులు, మరికొందరు వ్యక్తిగతంగా పరిచర్యలో ప్రవీణులు. ప్రతి ఒక్కరు విశిష్టమైనవారు. కాపరులుగా మన నుండి దేవుడు ఏమికోరుతున్నాడంటే ఇచ్చిన వరాలను వాడుకోవాలని. మనం ఇతరులతో పోల్చుకుంటే నిరాశపడిపోయి ప్రభావాన్ని కోల్పోతాము. మరో వ్యక్తిలా నీవు ఉండాలని దేవుడు కోరడం లేదు. నిన్ను ఏ విధంగా ఆయన సృష్టించాడో ఆ విధంగా నీవు ఉండాలని ఆశిస్తున్నాడు.

**ప్రతి సంఘము భిన్నమైనది:** కొంతమంది కాపరులు ఫలబరితమైన పరిచర్యలకు పిలువబడ్డారు, త్వరగా విస్తరించే సంఘాలను నడిపించుటకు పిలువబడ్డారు. మరికొంతమంది అదే చిన్న గుంపుతో అనేక సంవత్సరాలుగా పోరాడుతూ వున్నారు.

ఆయన ఎక్కడ కోరుకుంటే అక్కడ మనలను వాడుకుంటాడు. మరి కొంతమంది తమ అనంతరం వచ్చే కాపరుల కొరకు పంటను సిద్ధం చేస్తూ ఉంటారు. నేలను సిద్ధం చేసేవారు కొందరు, విత్తనం విత్తేవారు కొందరు, నీళ్లు పోసేవారు కొందరు, పంటను కోసేవారు కొందరు (1 కొరింథీ 3:5–9). ఒకవేళ నీ పరిచర్య నేలను సిద్ధపరచడమో లేదా విత్తనం విత్తుటయో అయితే ఆ ఆధిక్యతకై దేవునికి వందనాలు చెల్లించు. నీ సంఘం నెమ్మదిగా ఎదుగుతున్నందున నీవు విఫలమైయ్యావని అనుకోకు. ఒక వేళ నీ సంఘం వేగంగా విస్తరిస్తూ వుంటే దానికి కారణం నీవనుకోవద్దు. నేలను సిద్ధం చేసిన వారిని బట్టి, విత్తనం విత్తన వారిని బట్టి దేవునికి వందనాలు చెల్లించుము. దేవుడు పెట్టిన చోట నేలను సిద్దపరచుటకు శ్రమపడుతున్న ఇతర కాపరులకు నీవు సహాయపడుటకు, వారిని ప్రోత్సహించుటకు నీవు చేయగల్గినంత చేయుము.

అమెరికాలో సంఘం పరిమాణము మరియు సభ్యుల సంఖ్య మీదే ఎక్కువ నొక్కి చెప్పడం జరుగుతుంది. అయితే బైబిలులో ఏ సంఘంయొక్క పరిమాణము గూర్చి మనం చదువము. వారు ఆధ్యాత్మికంగా ఎంత ఆరోగ్యవంతులో మనకు తెలుసు

ఎందుకంటే దేవునికి కావలసిందదే. అయితే ఆ సంఘాల పరిమాణము మనకు తెలియదు ఎందుకంటే అది దేవుని దృష్టిలో ముఖ్యంకాదు. నేను కాపరిగా ఉన్న సంఘం చాలా చిన్నది. ఇప్పటికీ చిన్నదే. నేను 31 సంవత్సరాలుగా కాపరిగా ఉన్నాను. అప్పుడెంత మంది వున్నారో ఇప్పుడు కూడా అంతే మంది ఉన్నారు. అంతమాత్రాన దేవుడు ఈ సంఘాన్ని దాని పరిచర్యలను తన ఉద్దేశం కొరకు వాడుకోలేదని కాదు అర్థం. అనేకమంది శిక్షణనొందారు, ఈ విశ్వాసుల చిన్న గుంపు ద్వారానే రాజ్యము కొరకు అనేక గొప్ప విషయాలు సాధించడం జరిగింది. చిన్నగుంపుగా ఉండుట మా విషయంలో ఆయన పరిపూర్ణ చిత్తమని నేను గ్రహించాను. మొదటి కొన్ని సంవత్సరాలు చాలా కఠినంగా కనిపించాయి, నేను కాపరిగా విఫలమైయ్యానని భావించాను, అంతేకాక పరిచర్యనే విడిచి పెట్టాలనుకున్నాను. ప్రతి పాస్టరు భిన్నమైనవాడని, ప్రతి సంఘము భిన్నమైందని దేవుడు నాకు నేర్పించాడు. నేను ఓపికతో కొనసాగించుటకు నేర్చుకున్నాను.

అనుభవంవున్న కాపరి దగ్గరనుండి నేర్చుకోవడం ఎంతో సహాయకారిగా ఉంటుంది. అయితే నీకున్న వరాలను, పరిచర్యను కలిగివున్న వాడిని ఎంచుకొనుము. అప్పటికీ ఆయనలా వుండాలని ప్రయత్నించకు గాని అతనినుండి ఏమి నేర్చుకొని నీ పరిచర్యకు అన్వయించుకోగలవో చూడుము.

**వరాలు, కేవలం వరాలే అని గుర్తించుకొనుము:** దేవుడు నాకనుగ్రహించిన వరాలను వాడుకునే సామర్థ్యాన్ని బట్టి నా ఎదుగుదలను లేదా నా విలువను లెక్కకట్టకూడదని నేను నేర్చుకున్నాను. ఈ సత్యాన్ని గ్రహించడం నాకెంతో ముఖ్యం. ఎందుకంటె నేను చేస్తున్న దాన్ని బట్టి వ్యక్తిగా నేను మంచివాడినే అనుకోకుండుట కొరకు. మనమేమైవున్నామో అని గాక మనం ఏమి చేస్తున్నామో అనే దానిమీద మనకు మనం విలువ కట్టుకోవడం మనకు అనగా పురుషులకు చాలా తేలిక. వ్యక్తిగా నేనెవరిని అది దేవుడు నాకిచ్చిన వరాలను వాడుట నేను నేర్చుకున్నది ఎంతో భిన్నంగా ఉంటుంది. నేను ఉత్పత్తిచేసే దాన్నిబట్టి నేనెవరినో నిర్వచించబడాలి. నా పరిచర్య బాధ్యతలను ఎలాగు నిర్వహిస్తున్నానో అది నిర్వచనాన్ని వేరు చేస్తుంది.

దేవుడు నా వంక చూసినప్పుడు నా చివరి సందేశం లేదా సలహాను బట్టి ప్రసన్నుడు కాడు. ఆయన నా హృదయం వంక చూస్తాడు, నేను వాస్తవంగా ఏమై వున్నానో దానిని చూస్తాడు. యూదా పరిచర్యలో నిపుణుడు, ఎంతగా అంటే డబ్బు సంచిని అతనికి అప్పగించేంత. ఎవరో ఒకరు నన్ను అప్పగించబోతున్నారని యేసు

అన్నప్పుడు, ఎవరూ ఇస్కరియోతు యూదాను అనుమానించ లేదు. యూదా నిపుణుడును వ్యక్తిగతంగా అనుభవం వున్న శిష్యులలో ఒకడు. చక్కగా అప్పజెప్పిన పనిని చేసేవాడు అయినా, అవేవియు పరిగణలోకి తీసుకొని రాబడలేదు. అవునా? నేను పరిచర్య చేయగల్గుతున్నానంటే ఆయనే సామార్థ్యాన్ని దేవుడే ఇచ్చాడు. సమస్తం ఆయన మూలంగానే, ఆయన సహాయం లేకుండా నేనేమి చేయలేను (1 కొరింథీ 15:10). దేవుడు చేసిన దానికి నేను మెప్పుపొందను. అలాగైతే ఆయన మహిమను దొంగిలించిన వాడన గుదును (రోమా 15: 17). ఇతరుల లేదా నన్ను నేను లేదా దేవుని మెప్పు పొందుటకు నేను వరాలను వాడుకోదల్చుకోను. ఆయన నాకిచ్చిన దానిని బట్టి నేను నా ద్వారా ఆయన చేయుదానిని బట్టి నేను సంతోషించగలను గాని నేను వాటిని చేశానని చెప్పుకోను. కాపరిగా నేనేమి చేయగలనో దానిని బట్టి మానవమాత్రునిగా నన్ను నేను వెలకట్టలేను.

నీవు కూడా అలా చేయలేవు. కాబట్టి దేవుడిచ్చిన వరాలను తలాంతులను వాడుకొనుటలో నైపుణ్యాన్ని ప్రదర్శించగల్గితే గొప్పే! అయితే దానికి నీవే కారణం అనుకోకూడదు. నీవు చేసేదానిని బట్టి నీవు మంచివాడవని అనుకోకూడదు. నీ విలువను లేదా ఆధ్యాత్మిక ఎదుగుదలను విలువకట్టుటకు దానిని వాడుకోవద్దు. నిన్ను వాడుకుంటున్నందుకు, నీ ద్వారా గొప్ప కార్యాలను చేస్తున్నందుకు దేవునికి వందనాలు చెల్లించుము. అయితే నీ గొప్పే అనుకోకూడదు. అవన్నియు నీవు చేసేవి (దేవుని కృపను బట్టి) అంతేగాని నీవు ఏమై వున్నావని కాదు!

**నా అభిషేకం పద్యం** – నేను కాపరిగా అభిషేకించబడినప్పుడు, నేను ఈ పద్యాన్ని వాడాను, ఎందుకంటే కాపరిగా ఉండుట అంటే ఏమిటో ఇదీ సారాంశీకరిస్తుంది. నీకు ప్రోత్సాహం కలుగుటకై దీనిని కూడ వ్రాస్తున్నాను.

***నేను సందేశాన్ని వినిపించినప్పుడు,***
***జన సమూహాలు దేవాలయానికి కదిలి రావాలనుకోను***
***నిలుచుండే గది నిండిపోవాలనుకోనుగాని***
***నేను సందేశాన్నిచ్చినపుడు వారు క్రీస్తును చూడాలని కోరుకుంటాను !***

**నేను సంఘ ఆడంబరాన్ని గాని**
**సంపద మాత్రమే కొనగల సంగీతాన్ని గాని**
**కావాలని అడగను, నేను సందేశాన్ని వినిపించినప్పుడు**
**ప్రభువు వారికి సమీపంగా వస్తేచాలు!**

**మనుష్యులు నన్ను పొగడాలని లేదా**
**విదేశాలలో నా పేరు పతాక శీర్షికలో ప్రచురించబడాలని**
**కోరుకోనుగాని, నేను సందేశాన్ని వినిపించినప్పుడు**
**హృదయాలు దేవుని కనుగొంటే చాలు అనేది నా ప్రార్థన !**

**నేను భూలోకంలో ఉన్నతమైన స్థానాన్ని లేదా**
**పొగడ్తలను లేదా లోకరీత్యా ఘనతను కోరనుగాని**
**నేను సందేశాన్ని వినిపించినప్పుడు**
**నా రక్షకుని హృదయాన్ని కనబరుస్తేచాలు!**

**దేవుడు ఏమి ఆశిస్తున్నాడు**? వారికియ్యబడిన వరాలను వాడుకొని ఇతరులతో తమను పోల్చుకోవద్దని లేదా మరొకరిలా ఉండేందుకు ప్రయత్నించకూడదని ప్రతి కాపరినుండి ఆశిస్తున్నాడు. నీవు విశిష్టమైన వ్యక్తిగా ఉండాలనే దేవుని కోరిక. పెద్ద సంఘాన్నే కలిగి వుండాలి అని దేవుడు కోరడం లేదు. మరో సంఘంలా నీ సంఘం ఉండాలని ఆశించడం లేదు గాని ఇవ్వబడిన వాటిని సరిగా వాడు కోవాలని కోరుతున్నాడు. కాబట్టి నీకు ఏయే వరాలు అను గ్రహింప బడ్డావో వాటిని కనుగొని ఆ రంగంలో నీ పరిచర్యను కేంద్రీ కరించుము.

### దీనిని గురించి ఆలోచించుము

- ❖ నీకు దేవుడు ఎలాంటి ఆధ్యాత్మిక వరాలను ఇచ్చాడు?
- ❖ నీ సామర్థ్యం కొలది వాటిని వాడుటకు నీవేమి చేయబోతున్నావు?
- ❖ నీ వరాలను సద్వినియోగపరచుకొనుటకు నీవేమి చేస్తావు!
- ❖ నిన్ను నీవు పోల్చుకొనుటకు లేదా అసూయపడుటకు ఏ వ్యక్తియైన లేదా సంఘమైనా ఉందా?
- ❖ వారిని బట్టి ఎందుకు అసూయపడతావు, వారి నుండి ఏమి నేర్చుకోగలవు?

నీ అసూయ దేవుడు నిన్ను పెట్టిన స్థానాన్ని బట్టి నీవు అసంతృప్తిని కలిగిస్తుందా? అయితే 2 తిమో 2:3-7 చదువుము- 'సహించుట' అనగా-'చెడ్డ ప్రవర్తనను సహించుట' కాపరులు తరచుగా ఎంతో కఠిన సమస్యలు మరియు కష్టాల గుండా వెళ్తూ ఉంటారు. దేవుడు ఎందుకు సమస్యలన్నింటిని తొలిగించి, జీవితాన్ని సుఖమయం చేయదు?

***కాపరిగా ఉండుట అంటే సైనికునిలా ఉండడంతో పౌలు పోల్చి చెబుతున్నాడు. పోలికలేవి?***

- ❖ కాపరుల కొరకు సైనికుని నుండి పౌలు ఎలాంటి పాఠాలను నేర్పిస్తున్నాడు (4వ)
- ❖ కాపరిగా ఉండడం అంటే క్రీడాకారునిగా ఉండుట. కొన్ని పోలికలేవి? (5వ)
- ❖ కాపరుల కొరకు క్రీడాకారుని నుండి పౌలు ఎలాంటి పాఠాన్ని నేర్పిస్తున్నాడు.
- ❖ కాపరిగా ఉండడమంటే వ్యవసాయదారునిగా ఉండడంతో పౌలు పోల్చి చూపుతున్నాడు (6వ). కొన్ని పోలికలేవి?
- ❖ కాపరుల కొరకు పౌలు వ్యవసాయదారుని నుండి ఎలాంటి పాఠాన్ని నేర్పిస్తున్నాడు? (6వ).
- ❖ *7వ వచనాన్ని చదివి, ఈ భాగాన్ని గురించి ప్రార్థించుటకు, ఆలోచించుటకు కొంత సమయాన్ని కేటాయించుము. దానిలోని భావాన్ని గ్రహించేలా చేయుమని దేవుని అడుగుము. ఆయన ఏమి చూపిస్తాడో వాటిని వ్రాయుము. దేవుడు ఈ వచనాల ద్వారా ఏమి నేర్పించాలనుకుంటున్నాడో వీటిని గురించి ఆలోచించుము.*

  ఆయన నీకిచ్చిన వరాల కొరకు దేవునికి ప్రార్థించి వందనాలు చెల్లించుము. నీవు చేసేదానన్నింతటిలో నమ్మకంగా ఆయనను సేవించేలా సహాయం చేయుమని అడుగుము.

# 2. ఆధ్యాత్మికంగా నిరంతరం ఎదగాలనే దేవుడు మననుండి ఆశిస్తున్నాడు

**ఈ అధ్యాయంలో ముఖ్య ఆలోచన:** ప్రతి కాపరి వారి విశ్వాసంలో నిరంతరం ఎదుగుతూ వారి ఆలోచనలోను, క్రియలలోను యేసువలె మారాలనే దేవుని ఆకాంక్ష.

పుట్టిన పాపలు నిస్సహాయులు, పసివారు. అయితే, అదే స్థితిలో ఎక్కువ కాలం ఉండరు. వారు క్రమంగా ఎదుగుతూనే ఉంటారు. వారు తింటారు, మోకాళ్ళతో ప్రాకుతారు, ఆ తరువాత నడక నేర్చుకుంటారు. ప్రతి సంవత్సరం అలా వారు ఎదుగుతూనే ఉంటారు. ఒకవేళ వారు ఎదుగకపోతే, ఏదో పొరపాటు వున్నట్లు. ఎందుకంటే పుట్టిన తరువాత ఎదుగదల సహజంగా జరిగేది. ఇది జంతువుల విషయంలోను, వృక్షాల విషయంలోను సత్యమే. క్రైస్తవుల విషయంలో కూడా ఇది సత్యం. ఒకవేళ నూతన క్రైస్తవుడు ఎదుగకుండా, బలహీనంగా, నిస్సహాయంగా ఉంటే, ఏదో లోపం వుందని అర్థం. వాస్తవానికి ముప్పదియేండ్లు పై బడినవాడు చిన్నపిల్లవానిలా ప్రవర్తిస్తే ఎలాగుంటుందో ఒకసారి ఊహించగలవా? ఏదో పొరపాటు జరిగిందని వెంటనే గ్రహిస్తావు. అయినా, అనేక సంవత్సరాలుగా క్రైస్తవులుగా ఉండి కూడా వారి విశ్వాసంలో ఎదగని వారు వున్నారు. దేవుడు అలా వుండాలని ఆశించడం లేదు. విశేషంగా కాపరులుగా ప్రతి క్రైస్తవుడు ఎదగాలని దేవుడు ఆశిస్తున్నాడు.

**ఎ. దేవుడు ఏమి ఆశిస్తున్నాడు: ఆధ్యాత్మికంగా మనం ఎదగాలని దేవుడు ఆశిస్తున్నాడు.** దేవుడు ఎంచుకొని, పిలిచి, వరాలిచ్చి, పరిచర్యకై మనలను నింపుతాడని మొదట అధ్యాయంలో చూశాము. కాపరిగా సేవచేయడం ప్రత్యేకమైన ఆధిక్యత మరియు గౌరవము. కొన్నిసార్లు, ఇతరులకంటే అధికంగా ఆధ్యాత్మిక పరిపక్వతకు చేరామని, ఇక ఎదగాల్సిన అవసరం లేదని, ఇతరులు ఎదిగేలా సహాయం చేయాల్సిన అవసరం లేదనుకునే శోధన కలుగుతుంది. అది నిజంకాదు. మనం ఎదుగుతూనే ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు (1 పేతురు 2:1-3).

మనం పూర్తిగా ఎదిగామని ఆయన మనలను పరిచర్యకు పిలువలేదు. వాస్తవానికి, మన విశ్వాసాన్ని విస్తరించుటకు, మరింత ఆధ్యాత్మక ఎదుగుదలను తెచ్చుటకు ఆయన తరచుగా పరిచర్యను వాడుతాడు. మరి కొంతమందికి అది ఆరోగ్య సమస్య కావచ్చును లేదా ఆర్థికపరమైన ఇబ్బంది కావచ్చును లేదా కష్టతరమైన సంబంధాలు కావొచ్చును.

అయినా కాపరులుగా వున్నవారికి  కాపరి పనినే దేవుడు వారు యేసులా మారేందుకు సాధనంగా వాడుతాడు. నన్ను ఎదిగింపజేయుటకు నా సంఘాన్ని దేవుడు వాడుతాడు గాని సంఘాన్ని పరిపక్వతలోకి తీసుకొని వచ్చుటకు నన్ను వాడుకుంటాడని అని నేను అనుకుంటాను! కాపరిపనిలో కష్టాలు, బాధలు, సవాళ్లు, నిరుత్సాహాలు (నా జీవితంలో, సంఘంలో పనిచేయుటకు ఆయన మీదే నమ్మకం పెట్టుకునేలా) ఆయన మీద ఆధారపడుటకు అవకాశాలను కల్గిస్తాయి.

నా ఆధ్యాత్మిక వరాలులో బోధించడం, సలహాలివ్వడం వున్నాయి. నా సంఘంలో వున్న ప్రజలకు బోధించడం, సహాయపడడం నాకెంతో ఇష్టం. మాది చాలా చిన్న సంఘం. ఒకరినొకరు బాగా ఎరిగిన సంఘం, నాకు తెలియని గుంపుతో మాట్లాడడం నాకెంతో కష్టమైన పని. నేను ఎంతో ఇబ్బందికి గురౌతాను, అలాంటి పనిచేయాలంటే దేవుని కృప మీదే నేను వాస్తవంగా ఆధారపడాల్సి వస్తుంది. అలాగే ప్రయాణించడం కూడా నాకు ఇష్టము వుండదు. నేను ఎప్పుడు ప్రయాణం చేయలేదు. నా ఇంట్లో లేదా మా చిన్నపట్టణంలో వుండుటే నాకిష్టం. అక్కడ నుండి దూరంగా వెళ్లడం నాకు నచ్చదు. అయితే కాపరుల మధ్య పనిచేయుటకు, భారతదేశానికి పంపుటకు దేవుడు ఒకరికొరకు చూస్తున్నప్పుడు, ఆయన నన్ను ఎంచుకున్నాడు! నన్నెందుకు? ప్రయాణాలు చేయడం ఇష్టం వున్న వ్యక్తిని, క్రొత్త గ్రూపులలో మాట్లాడేందుకు ఇష్టపడే వ్యక్తిని కాదని నన్నెందుకు ఎంచుకున్నాడు? ఇతరులకంటే నేను బాగా చేస్తానని కాదు గాని నా విశ్వాసంలో విస్తరించుటకు, సాగదీయబడుటకే అని ఆయనకు తెలుసు. ఆయనయందే మరింత అధికారికంగా నమ్మకం ఉంచాలని ఆయనకు తెలుసు గనుకే ఇంత వరకు నాలుగుసార్లు భారతదేశానికి రాగలిగాను. భారతదేశంలో నాకు తెలియని అనేక గుంపులతో మాట్లాడుతాను. అది నాకు అంత తేలిక కాదు, అదిఎంతో కష్టమైన పని గాని నా కృప నీకు చాలును అని దేవుడు నాకు బోధిస్తూ వున్నాడు (2 కొరింథీ 12:9).

మనందరికి కష్టమైన కాపరి పనులు కొన్ని వున్నవి. నాకు తేలికయైనవి మరొకరికి కఠినమైనవి కావొచ్చును. నీకు తేలికైనవి ఇతరులకు కష్టం కావొచ్చును. దేవుడు కఠినమైన వాటిని మన విశ్వాసాన్ని అధికం చేయుటకు వాడుతాడు. ఆయన బలం మీద మరింతగా ఆధారపడుటకు నేర్చుకొని ఆయన యందు నమ్మిక యుంచుటకై సిద్ధం చేస్తాడు. మన స్వశక్తితో ఏదైనా చేయగలిగితే, ఏదైనా కఠినమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు, ఆయన సహాయాన్ని కోరుతాము. నేనెప్పుడు బలహీనుడనో (తన బలం విషయంలో) అప్పుడే నేను బలవంతుడను (దేవుని బలం విషయంలో) అని పౌలు చెప్పుటలో అర్థం అదే (2 కొరింథీ 12:10).

ఇతరులకు కాపరిగా వుండడం అంటే అర్థం మన ఆధ్యాత్మిక ఎదుగుదలను నిర్లక్ష్యం చేయడం కాదు. భిన్నంగా, మన విశ్వాసాన్ని అధికం చేసుకోవడం, దేవుని మీద ఆధారపడడం మరింత ప్రాముఖ్యమైనది. మన ప్రజల ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి శ్రద్ధ చూపించుటకు ముందు మనం దేవునితో సత్సంబంధాన్ని కలిగి వున్నామని ఆ సంబంధం అన్యోన్యంగా మారుతుందని కచ్చితంగా తెలుసుకోవచ్చు.

**ఆయనను గౌరవించి, ఆయనకు విధేయత చూపాలని దేవుడు ఆశిస్తున్నాడు:** ప్రజలతో మన సంబంధం కంటే దేవునితో మన సంబంధం ముఖ్యమైనది, మన కుటుంబాలకన్న కూడాను. మనం సేవించేది ఆయననే. మనం ఆలోచించి, చేసే వాటన్నింటి ద్వారా సంతోషపరచాల్సినది ఆయననే. అదే మన ప్రథమ కర్తవ్యం (ప్రసంగి 12:13). మనకు మనం ఆపని చేయకపోతే, మన సంఘం చేయాలని ఆశించలేము. వారికి ముందు ఆ మార్గంలో మనం నడువకుండా వారు ఎలా ఎదగాలో చూపించలేము.

**ఆయనను మరియు ఇతరులను ప్రేమించాలని దేవుడు ఆశిస్తున్నాడు:** ఈ గౌరవము మరియు విధేయత కేవలం బాహ్యమైన చర్య కాదు. ఆ పనిని ఏ వేషధారియైన చేయగలడు. అది మన హృదయంలో నుండి రావాలి. ఆయన పట్ల, ఇతరులపట్ల మన ప్రేమనుండి వచ్చేది అది (మత్తయి 22:36-40). అనుదినము దేవునితో మాట్లాడుతూ, వింటూవుంటే ప్రేమ అభివృద్ధి చెందుతుంది. అనుదినం ఆయనతో ప్రత్యేకంగా గడపలేనంత పని వత్తిడిలో దేవుడు మనలను ఉంచడు. ఆయన మనలను ప్రేమించాడు గనుక సృష్టించాడు.

మనతో సంబంధాన్ని కలిగి వుండాలనే ఆయన కోరిక ఆయన మనలను ఆయన కొరకు తీరిక లేనంతగా పనిని మనకు అప్పగించడు. దేవుడు రోజుకు 24గంటలు, వారానికి 7రోజులు ఇచ్చాడు. మనకు సమయం ఉన్నదానికంటే అధికంగా పనిచేయమని చెప్పడు. దేవునితో గడపలేనంత పని వత్తిడిని నీవు కలిగివుంటే, ఆయన ఆశించని పనిని చేస్తున్నామని, ఆయన ఆశించే పనిని నిర్లక్ష్యం చేస్తున్నామని అర్థం. ఆయనతో సమయాన్ని గడపాలని అంతేగాక మన కుటుంబంతో గడపాలని ఆశిస్తున్నాడు.

**ఆయనకు నమ్మకంగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు:** కాపరిగా పనిచేయడం తేలికైన పని కాదు అది పోరాటంలాంటిది (1 తిమోతి 1:18-19) అని పౌలు తిమోతిని హెచ్చరించాడు. నమ్మకంగా ఉండాలని పౌలు ప్రోత్సహించాడు. పౌలు(1 తిమోతి 6:11-16) క్రీస్తు నిమిత్తం సమస్తం అర్పించుకొని, నమ్మకంగా, ఉండి తానే ఒక మాదిరిగా నిలువబెట్టుకున్నాడు (2 తిమోతి 4:6-8). నా జీవితం చివరిలో పౌలులా చెప్పుకోవాలన్నదే

నా కోరిక, మీ కోరిక కూడా అదే అయి వుంటుందని నాకు కచ్చితంగా తెలుసు. మనం ఎల్లప్పుడు పరిపూర్ణులం కాదు, మన జీవితంలో ఘర్షణలు అపజయాలు ఎన్నో ఎదురౌతుంటాయి గాని మనం మన పాపాలను ఒప్పుకొనిన ప్రతిసారి దేవుడు మనలను క్షమించి పునరుద్ధరిస్తాడు (1 యోహాను 1:9). మనం నమ్మకంగా ఆయన కొరకు జీవించినప్పుడు ఇప్పుడును, నిత్యత్వములోను ఆశీర్వదిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు (2 తిమో 4:6-8).

జీవితంలో ఇతరులు ఎదుర్కొంటువున్న సమస్యలనుండి కష్టాలనుండి కాపరులమైన మన మినహాయింపు ఉంటే బాగుండునని కొన్నిసార్లు అనుకుంటాం. అది సత్యం కాదు. మనం ఇతరులకు మాదిరికరంగా ఉండుటకు వారికంటె అధికమైన కఠిన పరిస్థితులను ఎదుర్కొవలసి వస్తుంది. ఆయన కృపచాలును అని అనుభవ పూర్వకంగా మనం ఆవిధంగా తెలుసుకోగలం. దాసుడు తన యజమానికంటె శ్రేష్ఠుడు కాదు, యజమాని నడిచిన కఠిన శ్రమల గుండా దాసుడు నడుచుటకు మినహాయింపు ఉండదు (యోహాను13:16; 15: 20; లూకా 6:40). వీటన్నింటిలో నుండి సమస్తం సమకూడి మేలు జరుగుతుందని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు (రోమా 8:28). అంతేగాక క్రీస్తువలె ఉండుటకు ఆయన మనలో పనిచేస్తాడు (ఫిలి1:5-6).

నీ జీవితాన్ని ఒకసారి వెనక్కి తిరిగి చూసుకొని దేవుడు ఏ విధంగా పనిచేస్తున్నాడో చూడుము. జీవితంలో ఎన్నో వడిదుడుకులు ఎదురైనప్పటికీ నీ విశ్వాసంలో ఎదుగుదల ఉందని నీవు గుర్తిస్తావు?

సంపూర్ణమైన సంఘంలో సుఖవంతమైన జీవితాన్ని నీకు నాకు ఇచ్చుట దేవుని లక్ష్యం కాదు. ఆయన ఉద్దేశం-యేసువలె మనలను మార్చుట. మన సంఘాలకు కాపరిగా మనం ఆయనకు అవసరం లేదు. మనం లేకుండా ఆయన నడిపించుకోగలడు. ఆయనవలె ఎదుగుటకు మనకు సంఘాలు కావలెను. మన సంఘంలోని సభ్యుల సంఖ్యకంటె ఎక్కువగా ఆయనతో మన సంబంధంతో అన్యోన్యత పెరగాలనే ఆయన ఇష్టపడుచున్నాడు.

**బి. దేవుడు ఎందుకు దానిని ఆశిస్తున్నాడు ఆయనతో అన్యోన్యతలో ఎదగాలని దేవుడు ఆశిస్తున్నాడు**: (ఫిలి 3:7-14) నాకెంతో ఇష్టమైన భాగము. నేను నా పరిచర్యను ప్రారంభించినప్పుటి నుండి దేవునితో అన్యోన్యతలో ఎదగాలనేది నా కోరిక. ఆయనను ఎంత బాగా తెలుసుకోవాలని కోరుకుంటాను. ఆయనను గురించిగాక ఆయననే ఎక్కువగా తెలుసుకోవాలనుకున్నాను (ఫిలి 3:8-10). దేవుని గురించి అధికంగా తెలుసుకోవడం

కష్టం కాదు గాని ఆయనతో మన సంబంధంలో ఎదుగుట, ఆయనను అధికంగా తెలుసుకొనుటకు సమయాన్ని తీసుకొనుట కష్టం. ఆయన మనలను సృష్టించిందందుకే. మనకు మనమే కష్టపడాల్సిన పనిలేదు; మన సహాయం లేకుండానే ఆయన ఏమైనా చేయగలడు. ఆయనకు కావలసిందల్లా మన స్నేహం, ప్రేమ మరియు ఆయనతో సన్నిహితం.

అన్యోన్యత సహజంగా రాదు. నేను తీరిక లేకుండా పని కల్పించుకొని దాగి ఉండ వచ్చును. అయితే నాహృదయంతరాలలో దేవుని ఎరగాలని, లోతుగా తెలుసు కోవాలని ఎప్పుడూ నాలో కోరిక వుంటుంది. సాధ్యమైనంత వరకు పరిపూర్ణంగా ఆయనలో సంబంధాన్ని కలిగి ఉండాలని నా పరిచర్య ఆరంభంలో దేవునితో అన్యోన్యంగా ఉండుటే ప్రాధాన్యతాంశంగా పెట్టుకొంటిని. యేసును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానం, పౌలు ఫిలిప్పీ పత్రికలో వ్రాసిన విధంగా (ఫిలి 3:7-14) నా హృదయవాంఛయై వుండెను. నేను ఆయనను తెలుసుకోవాలి, ఆయనను గురించి కాదు! నీవు కూడా అలాగే చేస్తావని అనుకుంటాను!

నేను నా జీవితాన్ని ఒకసారి వెనక్కి చూస్తే దేవుడు నెమ్మదిగా, అయినా, కచ్చితంగా ఆ ప్రార్థనకు జవాబిస్తున్నాడని తెలుస్తుంది. ఉద్వేగపరమైన అన్యోన్యతను నాకు బోధించుటకు దేవుడు నా భార్యను నా పిల్లలను వాడాడు. నిజమైన అన్యోన్యతను అభివృద్ధి చేసుకొనుటకు నాణ్యమైన, అధికమైన సమయం పడుతుంది. ప్రతి సంబంధాలలో, దేవునిలో మన సంబంధం విషయంలో కూడా ఇది నిజమే. అది అంతతేలిక కాదు. మనం సాత్వీకంతోను, నమ్మకంతోను విశాల దృక్పథంతోను వ్యవహరించాల్సి ఉంటుంది.

దేవునితో వ్యక్తిగత సమయాన్ని నిర్లక్ష్యం చేసేటంతగా సంఘ కార్యక్రమంలో పాస్టరు తీరిక లేకుండా ఉండడం చాలా తేలిక. మనం చేసే పనిని బట్టి దేవుడు మనలను ఎంతో మెచ్చుకుంటాడని మనం అనుకుంటాం గాని అది అలా కాదు ఆయనకు మనం కావాలి అని కూడా ఆయనకు తెలుసు.

దేవునిలో అన్యోన్యతకు మరేదియు ప్రత్యామ్నాయం కాదని నేను కనుగొన్నాను. ప్రార్థనలో ఆరాధనలో గడిపిన సమయం, ఆయన ఆత్మ మనకు పరిచర్య చేసినప్పుడు, సమస్తానికంటే అత్యధికంగా కోరుకోదగిన మధురమైన సహవాసంగా ఆ సమయం మారగలదు. ఆయనతో నేను గడిపిన సమయం అది పనికి సంబంధించిన విషయం కాకూడదు (ఎప్పుడు, ఎలా ఏమి చేయాలి మున్నగున్నవి). అది సంబంధం గురించినది-

ఆయనను గూర్చిన మన అవసరం, ఆయన కొరకైన మన ప్రేమ, మన ఆరాధన. వివాహంలో కూడా ఇది నిజం. ఒక సాధారణ లక్ష్యాన్ని సాధించేందుకు ఎంత సమర్థవంతంగా పనిచేస్తే బాగుంటుందో ఒకరినొకరు చర్చించుకొని ముందుకు సాగినప్పుడు సంబంధాలు మెరుగుపడతాయి. ఇతరులు చెప్పేది మనం విన్నప్పుడు, హృదయం విప్పి మాట్లాడినప్పుడు, మన ప్రేమను పంచుకున్నప్పుడు, వారిని మెచ్చుకొని, ప్రేమకు స్పందించినప్పుడు అన్యోన్యత అభివృద్ధి చెందుతుంది.

అన్యోన్యత సహజంగా పెరుగదు–దాని కొరకు కృషి చేయాలి. దానికి ప్రాధాన్యత నిచ్చి, మిగతా వాటిని ప్రక్కనపెట్టి సాధన చేయాలి. అన్యోన్యత లేకుంటే జీవితం శూన్యం. అన్యోన్యత లేకుంటే పాప భూయిష్టమైన ప్రత్యమ్నాయాలను చేపడుతున్నామని మనం కనుగొంటాం.

దేవునితో సన్నిహితంగా ఉండుటకు సులువైన సూత్రం ఏదీ లేదు. అన్నింటికంటే ఎక్కువగా దానిని అపేక్షిస్తే తప్ప అది సాధ్యం కాదు. దానికి సమయం పడుతుంది, భంగపాటుకు గురైయ్యే ప్రమాదం ఉంది, అవమానపరచబడ వచ్చును. అయితే వీటన్నింటిని సహించుటకు వెనుకాడ వద్దు. పరలోకం అంతా అన్యోన్యతమయమే. భూమి మీద స్వర్గాన్ని రుచి చూడడమే అన్యోన్యతకు అనుభూతి. కచ్చితంగా మనం దేవుని పరలోకంలో సేవిస్తాము గాని, ఆయనతో మనకున్న నిజమైన అన్యోన్యతను బట్టి సేవిస్తాం. ఇప్పుడే అలాంటి చక్కని అనుమతిని పొందేందుకు అవకాశముండగా అప్పటిదాకా ఎందుకు ఎదురుచూడడం?

ఆధ్యాత్మికంగా ఎదగాలని దేవుడు మననుండి ఆశిస్తున్నాడు. మనం బలంగా, ఆరోగ్యంగా లేకపోతే మన గొఱ్ఱెలను బలంగా, ఆరోగ్యంగా ఉంచలేము. దేవునికి సమీపంగా ఉంటూ, ఆయనలో సమయాన్ని గడపుటకు శ్రద్ధ తీసుకోవాలి. దేవుడు తన ప్రజలకు ఉన్నతమైన ప్రమాణాలను కలిగి వున్నాడు, విశేషంగా ఆయన నాయకులకు (1 పేతురు 4:17). ఆయన సమకూర్చుగలడని మనకు చూపించుటకు ఆయన మన ఆర్థిక స్థితిగతులను వాడతాడు. స్వస్థత కొరకు మనం ఆయన యొద్దకు వెళ్లేందుకు ఆయన మనం విమర్శించబడుటకు, అపార్థం చేసుకోబడుటకు, గాయపరచబడుటకు అనుమతిస్తాడు. మనకు మించిన సమస్యలు మనకు ఎదురౌతాయి, ఆయనమీద మనం ఆధారపడులాగున. ఆయన మనం ఎదుగుతూ ఉండాలని ఆశిస్తున్నాడు గనుక వీటన్నింటి వెనుక ఆయన ఉన్నాడు.

**సి. ఎలా ఎదుగుతూ ఉండాలి–దేవుని కృపమీద ఆధారపడుము:** మనంతట మనమే ఎదుగుదలను సాధించలేము. మనం ఆయనకు లోబడుచూ ఉండగా ఆయన ఆత్మ మనకు పరిచర్య చేస్తున్నప్పుడు కలిగేది ఎదుగుదల. సమస్తాన్ని తీసుకొని వచ్చేది ఆయన కృపయే (2 కొరింథీ 12: 9–11). మనవల్లే జరిగిందని చెప్పుకొనుటకు ఏమిలేదు.

**దేవుని వాక్యాన్ని నేర్చుకొనుము:** ఆయన వాక్యాన్ని ఎంత ఎక్కువగా నేర్చుకుంటే అంత ప్రయోజనం కలుగును. మన అవసరాలన్నింటికీ జవాబు బైబిలే (కీర్త 19:7–11). దేవుని వాక్యమే కాపరులకు పరికరం, ఆధ్యాత్మక ఆహారం మరియు సమస్తం.

**దేవునితో మాట్లాడుట:** పరిచర్య చేయకముందు చేసేది కాదు ప్రార్థన, పరిచర్యలో అతి ప్రాముఖ్యమైన భాగము ప్రార్థన, యుద్ధాలు గెలిచేది, ఓడిపోయేది ప్రార్థనతోనే. ప్రార్థనలో సమయం గడుపుటకు యేసు తరచుగా ప్రజల నుండి ఏకాంతంగా వెళ్లేవాడు. ప్రాతః కాలాన్నే లేచేవాడు. కొన్నిసార్లు రాత్రంతయు ప్రార్థించేవాడు. ఆయనకే దేవునితో అంతగా మాట్లాడాల్సి వస్తే, మనకు కూడ కచ్చితంగా అవసరమే.

ఆయన మనకేమి చేయాల్సివుందో దానిని దేవునికి తెలియజేయుట కాదు ప్రార్థన. అంతకంటె మరెంతో ఎక్కువైనది. ఆయనతో ముచ్చటించే సమయమది. ఆయన సన్నిధిని ఆస్వాదించి, సమయాన్ని గడపడం. ఆయనతో మనం సమయాన్ని గడిపినప్పుడు మన సంబంధాలు మెరుగుపడతాయి. అంతేగాక అన్యోన్యతలు కూడా అధికమగును. ఒకరి గురించి తెలుసుకోవాలంటే సమయం పడుతుంది. అలాగే దేవుని బాగా తెలుసుకోవాలంటే మనం సమయాన్ని ఆయనతో నడపాలి. మనం అడుగుట లేదు గనుక పొందలేక పోవు చున్నాము అని బైబిలు చెబుతుంది (యాకోబు 4:2–3). మనం అడిగితే పొందుతాము(లూకా 11:9–10).

**దేవుని మాటలు వినుట:** ప్రార్థన మీద అనేక గ్రంథాలు లభ్యమగుచున్నవి గనుక ఇక్కడ దానికి గురించి అధికంగా చెప్పను. అయితే ప్రార్థన గురించి ఒక అంశం ఉంది, దానిని విపులముగా చెప్పబోవుచున్నాను. అదేమిటంటే– దేవుని మాటలు వినుట. ఆయన మాట్లాడుచూ వుండగా దేవుని స్వరాన్ని వినుట ఎలాగో వ్యక్తిగతంగా అనేక యేండ్లు అధ్యయనం చేశాను.

కాపరులకు అతి ప్రాముఖ్యమైనవని భావించి నేను నేర్చుకున్న వాటిని మీతో పంచుకోవాలని నాకుంది.

ప్రార్థన ఉద్దేశం, మన అవసరాలను దేవునికి తెలియజేయడం కాదు–ఎలాగో మనం అవసరాలన్నింటిని ఆయన ఎరిగి యున్నాడు. ఏమి చేయాలో దేవునికి చెప్పడం కాదు, ఏది మంచిదో ఆయనకు తెలుసు. ప్రార్థన ఉద్దేశం, దేవుని కలుసుకోవడం, ఆయనతో మన సంబంధంలో ఎదగడం, ఏ సమంబంధంలోనైనా మాట్లాడాలి, వినాలి. నేను నా భార్యతో అస్తమానం మాట్లాడుతూనే వుంటూ, ఆమె చెప్పేది వినకపోతే మా సంబంధం మెరుగుపడదు. భర్తలకు, కాపరులకు వినగల్గిన స్వభావం ఉండుట మంచిది. మనవాళ్లు మాట్లాడుతూ వుంటే మనం వినాలి, అంతకంటే ఎక్కువగా దేవుడు మాట్లాడునప్పుడు మనం వినాలి. వాస్తవానికి, ప్రార్థనలో దేవునితో మాట్లాడేదానికంటే, వినడమే అతి ప్రాముఖ్యమైనది. దేవుడు మనతో చెప్పేది వినడం మంచిదా? లేదా మనం చెప్పేది దేవుడు వినుట మంచిదా? చెప్పండి?

భక్తసింగ్ గారంటే నాకెంతో గౌరవం. నా మీద ఆయన జీవితం ఎంతో ప్రభావాన్ని చూపించింది ఆయన జీవితంలో ముఖ్యమైన పాఠం ప్రార్థన ప్రాముఖ్యత. ప్రార్థనలో ఆయన గంటలు, రోజులు గడిపేవాడు. రాత్రంతయు తరచుగా ప్రార్థనలో గడిపేవాడు. తనకు కావలసింది చేయుమని దేవునితో చెప్పుటకు ఆయనకు అంత సమయం అక్కర్లేదు. దేవుడు చెప్పేది వినుటకు ఆయనకు సమయం కావాలసి నచ్చింది. దేవుడు తననేమి చేయాలనుకుంటున్నాడో లేదా ప్రకటించాలకుంటున్నాడో ఆయన తెలుసుకోవాలని కోరుకున్నాడు. అందుకే ఆయన చేసిన దాని వెనుక దేవుని శక్తి వుండెను. దేవుని మాటలు వినుటకు, దేవుడు చెప్పింది చేయుటకు ఎక్కువ సమయాన్ని ఇచ్చాడు గనుకే అది సాధ్యమైంది.

దేవుని మాటలు వినాలంటే, ఆయన స్వర ఎలాగుంటుందో ఎరిగి వుండాలి. కొన్నిసార్లు దేవుని సన్నిధి, ప్రత్యక్షతను గొప్ప ఉద్వేగపు సంఘటనతో పోల్చి చూస్తాం. 1 రాజులు 19:11–13లో దేవుడు తన స్వరం ఎలాగుంటుందో బలమైన పెనుగాలిలో, ఏలియాకు బోధించాడు. ఆయన భూకంపంలో మెరుపులా ఉండదు. దేవుడు మెల్లని నిమ్మళమైన స్వరంతో మాట్లాడుతాడు. మెల్లని స్వరంతో దేవుడు మనతో మాట్లాడుతాడు. అదేవిధంగా నేను నా చెవులతో వినేదిగాదు గాని నా ఆత్మతో వినేది దేవుని స్వరం. నా ఆత్మలో లోతైన ప్రభావం, అది దేవుని నుండి వచ్చిన ఆలోచన అని నేనెరుగుదును. అది ఉద్వేగభరితంతో లేదా గొప్ప కదిలించే అనుభవంతో గుర్తిస్తాం. నేను ఇంతకు ముందు దానిని పట్టించుకునేవాడ్నికాదు లేదా నా స్వంత ఆలోచనగా భావించేవాడ్ని అయితే,

దేవుడు నాతో మాట్లాడుచున్నాడని నేను నేర్చుకున్నాను గనుక నేను వినాలి, లోబడాలి. నీవు ఇంకా గుర్తించనిది కావొచ్చును గాని జాగ్రత్తగా విని, ఆయన నీతో ఏమి మాట్లాడుచున్నాడో చూపించుమని దేవుని అడుగుము. ఏ సంబంధంలోనైన ఒకరి స్వరాన్ని గుర్తించుటకు కొంత సమయం పడుతుంది. నా భార్య స్వరాన్ని ఇట్టే గుర్తుపట్టగలను, ఆమె మాటను బట్టి ఆమె ఆలోచనను, భావాన్ని గుర్తు పట్టగలను. దేవుని స్వరాన్ని గుర్తుపట్టడంలో కూడ ఇది వాస్తవం.

కొన్ని సంవత్సరాల క్రితం ఒక రోజున, దంపతులకు నేను కౌన్సిలింగ్ చేస్తున్నాను. భర్త తన జీవితంలో పాపంతో పోరాడుచున్నాడు. తాను ఆ పాపం మీద విజయం సాధించాను అని అనుకున్నాడు. వివాహానికి ఒకరోజు ముందు అదే పాపంలో పడిపోయాడు. వివాహం ఘనంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేయబడినది, అయినా పెండ్లి కుమార్తె పెండ్లి చేసుకునేందుకే నిర్ణయించుకుంది. అయితే నా అంతరంగంలో మాత్రం వారికి పెండ్లి జరిపించవద్దని దేవుడు చెప్పడం విన్నాను. ఆ మాటకు విధేయుడనై పెండ్లి జరిపించుటకు నేను ఒప్పుకోలేదు. దాంతో వారు నా మీద అలిగి, మరో పాస్టర్‌చే పెండ్లి జరిగించుకున్నారు. అయితే వారి వివాహం ఎంతో కాలం నిలువలేదు, కొద్దిరోజుల్లోనే విడాకులు తీసుకున్నారు. దేవుని స్వరానికి విధేయత చూపడం ఎప్పుడూ అంత తేలికకాదు. అయితే అది ఎల్లప్పుడు ముఖ్యమైనది.

కొన్నిసార్లు **దేవుని స్వరము మన మనస్సులో ఆలోచనను పెడుతుంది.** నీకు ఎప్పుడైన అకస్మత్తుగా మంచి ఆలోచన వచ్చిందా? అది సరైనదిగా అనిపిస్తుంది, అది నీకు కావలసిన ఆలోచనగా లేదా నీవు ఎదురు చూస్తున్న పరిష్కారంగా వచ్చిందని నీవు తెలుసుకుంటావు. దేవుడు నీతో మాట్లాడుచున్నాడని దాని అర్థం. మన మనస్సులోకి దేవుడే ఆలోచనలను పెడతాడు (యోహాను 2:22; 14:26).

సందేశాన్ని సిద్ధపరచు కునేటప్పుడు లేదా కౌన్సిలింగ్ ఇచ్చేటప్పుడు నాకు దేవుని జ్ఞానం కావాలి. నేను భారతదేశానికి వచ్చినప్పుడు దేవుని స్వరం వినుచూ సమయాన్ని గడపాల్సి వుంది, నేను దేని గురించి మాట్లాడాలో ఆయన నడిపింపుకై వెదకాల్సి వుంది. నాకు నేనే కాపర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి నడిపించజాలను. నేనెవరిని? అమెరికా దేశంలో ఒక కాపరిని, తమ పరిచర్యలో సమస్యలను ఎదు ర్కొంటున్న భారత దేశంలో వున్న కాపరులతో నేను మాట్లాడాలి. నేను ఎదురీదని సమస్యలకు నేనెలా పరిష్కారం

చూపగలను? నేను చెప్పేది వినుటకు విచ్చేసిన వారికి వారి సమయాన్ని ఏ విధంగా సద్వినియోగ పరచగలను? నేనేమి చేయజాలను, అయితే దేవుడు వారి అవసరాన్ని ఎరిగి వున్నాడు గనుక ఆయన ఏమి చెప్పాలో, ఎలా చెప్పాలో నన్ను నడిపిస్తాడు. నేను మాట్లాడుచుండగా, ఆయన సత్యాన్ని మాట్లాడుటకు సరైన మాటలను ఇస్తాడు. భారత దేశంలోని సంఘంలో మాట్లాడుటకు నేను ఆహ్యానించబడినప్పుడు, ఆదివారం ఆరాధనలో లేదా సాయం కాలపు కూడికల్లో, ఏ సందేశాన్ని ద్వారా, దేని గురించి మాట్లాడాలో నేను దేవుని అడగాల్సి వుంది. ప్రజల అవసరమేమిటో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తాను. అప్పుడు నేను ప్రార్థించి ఆయన నడిపింపుకు నేను సున్నితంగా ఉంటాను. ఆయన నాకు ఆలోచనలను ఇస్తుండగా ఆయన స్వరాన్ని వింటాను, ఆ కార్యక్రమంలో ఏమి మాట్లాడాలో ఆయనే సెలవిస్తాడు. నా సందేశం శ్రోతలలో ప్రభావాన్ని చూపిందనుటకు కారణం, ఏమి మాట్లాడాలో, ఆయన సత్యాన్ని ఎలా వ్యక్తం చేయాలో నాకు సహాయం చేస్తూ దేవుడు నన్ను నడిపించినందు వలననే. మన మనస్సుతో దేవుని మృదువైన నిమ్మళమైన స్వరం మాట్లాడమేగాదు గాని **మన హృదయాలలో ఉద్వేగాలను కూడా కలిగిస్తాడు**. అది ఒక ఆలోచన కాకుండా అదో బలమైన కోరిక లేదా మన హృదయంలో ఒక భారంగా పెడతాడు (లూకా 24: 32; కీర్తన 39:1-3). అది కేవలం ఒక ఉద్వేగబరిత భావన కాదు, అది మన అంతరంగంలో ఒక స్పందన, ఏదో చేయాలనే లోతైన కోరిక. అది ఒక విషయాన్ని గురించి ప్రార్థించాలనో లేదా ఎవరితోనైనా మాట్లాడాలనే కోరికై వుండొచ్చును లేదా సువార్తతో క్రొత్తవారిని కలుసుకోవడమో లేదా నీ పరిచర్యలో ఒక క్రొత్తదానిని ప్రారంభించడమో కావొచ్చును.

మొదటి అధ్యాయంలో నేను చెప్పినట్లు, నేను ప్రయోగాలు చేయడం ఇష్టపడను. నేను ఇంటిపట్టునే వుంటూ నా సంఘస్తులకు బోధించడం ఇష్టపడతాను. ప్రతి సంవత్సరము మేము మా సంఘం తరపున సహాయం చేసే (ఒక మిషనరీ) భారతదేశం నుండి వచ్చి మాకు నివేదికనిస్తాడు. ప్రతిసారి భారతదేశంలో నున్న కాపర్లతో మాట్లాడాలని నన్ను ఆహ్వానిస్తూ ఉంటాడు. ప్రతి ఒక్కరిని అడిగాడో లేదా నన్నొక్కడినే అడుగుచున్నాడో నాకు తెలియదు. అయితే ప్రతిసారి నేను రాలేను అని చెప్పేవాడ్ని. భారతదేశం వచ్చి కాపర్ల సమావేశంలో మాట్లాడం నాకు ఇష్టం లేదు. ఒక్క సంవత్సరం, జనవరి 2005, స్పష్టంగా నాకు గుర్తుంది; మళ్లీ ఆ మిషనరీ నన్ను అడిగాడు, రాలేను అని చెప్పాలనుకున్నాను గాని చెప్పలేకపోయాను. భారతదేశాన్ని దర్శించుటకు దేవుడు నా

హృదయంలో  భారాన్ని పెట్టడం ఆరంభించెను. నాకు చేతనైంత మట్టుకు భారతదేశంలోని కాపరులకు సహాయం చేయాలనే భారాన్ని నేను అనుభూతి చెందాను. ప్రయాణాలు అంటే ఇష్టపడని మనస్తత్వం గలవాడిని మరియు నాకు తెలియని వారిలో మాట్లాడలేని గుణాన్ని గలవాడిని నాకు చేతనైనంత భారతదేశంలోని కాపరులకు సహాయపడాలి అనే భారాన్ని మాత్రం దేవుడు నా హృదయంలో ఉంచాడు.

నా హృదయంతో మాట్లాడి భారతదేశం రావడానికి నన్ను ప్రేరేపించాడు. అందువలన నేను భారతదేశం గురించి ప్రార్థించేలా ఈ దేశాన్ని గురించి ఎక్కువగా నేర్చుకునేలా, హింది భాషను కూడా నేర్చుకునేలా చేసింది. సంవత్సరం మొత్తం భారతదేశంలో వివిధ పరిచర్యలో నిమగ్నుడనయ్యేలా చేసింది. నేను కాపరిగా వున్న సంఘం చాలా చిన్నది, మా దగ్గర ఎక్కువ డబ్బు లేదు గాని తన ప్రజలిచ్చే బహుమతులు ద్వారా పరిచర్యకు కావలసిన ద్రవ్యాన్ని దేవుడు సమకూర్చాడు.

దేవుడు ప్రతి ఒక్కరితో మెల్లగా, నిమ్మలంగా మాట్లాడుతాడు, కొన్నిసార్లు మన మనస్సులతో మాట్లాడుతాడు, కొన్నిసార్లు మన ఉద్వేగాలతో, హృదయాలతో మాట్లాడుతాడు. ఎలాంటి విషయాలను దేవుడు మనతో మాట్లాడుతాడు? బహుశా, మొట్టమొదటిసారి ఆయన మనతో మాట్లాడేమాట పాపాన్ని ఒప్పించేదై వుంటుంది, మన రక్షణ అవసరతను గురించినదై ఉంటుంది (యోహాను 16:7-11; 1 థెస్స 1:4-5). రక్షణ అనంతరం కూడా పాపాన్ని ఒప్పింపజేస్తూనే ఉంటాడు లేదా మనం పాపం చేయబోవుచున్నప్పుడు ఆయన హెచ్చరిస్తూనే ఉంటాడు (కీర్తనలు 139: 23-24).

ఆయన గొఱ్ఱెలను నడిపించే కాపరులుగా ఆయన మనకు మార్గదర్శకాన్ని, నడిపింపునిస్తాడు. ఆయన కోరిన విధంగా నడిపించుటకు సమాచారాన్ని ఇస్తాడు (అపొ.కా 20:20-23; లూకా 2:25-28మార్కు 2:8; అపొ,కా 9:11-15; యోహాను 10:4, 16, 27). నా సంఘాన్ని ఏ మార్గంలో నడిపించాలో ఏ కార్యక్రమాన్ని ఆరంభించాలని కోరుతున్నాడో దానిని తెలుసుకొనుటకు దేవుడు ఏమి ప్రకటించాలో ఏమి బోధించాలో చెప్పేదాన్ని  వినాల్సిన అవసరం వుంది.

కాపరులతో ఆయన మాట్లాడే మరో విధానం ఆయన **మనకు సమాధానాన్ని, ప్రోత్సాహాన్ని ఇస్తాడు** (ఫిలి 4: 6-7). అవసరమున్నప్పుడు ఆయన బలాన్ని, ఆదరణను సమకూర్చుతాడు. సంఘర్షణలను ఎదుర్కొంటున్న నా చిన్న సంఘాన్ని మూసి వేయాలనే తలంపును నేను అనేకసార్లు కలిగివుంటిని, అయితే ప్రతిసారి దేవుడు నాకు సమాధానాన్ని, ప్రోత్సాహాన్నిచ్చి కొనసాగేందుకు నడిపించారు. అంతగా సంఖ్యబలం, డబ్బు లేకపోయినా ఆయన మహిమలో మమ్ములను దీవిస్తూ  వాడుకొంటూనే ఉన్నాడు.

మొదటి అధ్యాయంలో చూసిన విధంగా, **అవసరమైన జ్ఞానాన్నిస్తూ దేవుడు కాపరులను వారికప్పగించిన బాధ్యతలను నెరవేర్చేలా చేస్తాడు.** భారతదేశంలో లేదా అమెరికాలో ఏమి చెప్పాలో, ఎలా చెప్పాలో ఆయన నాకు సహాయం చేస్తాడు. ప్రజలతో మాట్లాడుచుండగా అవసరమైనప్పుడు ఆయన లేఖన వచనాలను నా మనస్సులో పెడతాడు. సవాళ్లతో కూడిన అపాయకరమైన పరిస్థితులను ఎదుర్కొనుటకు ఆయన నాకు ధైర్యాన్నిస్తాడు. ఎంతో దూరం ప్రయాణించాల్సి వచ్చినప్పుడు, భిన్నమైన పరిస్థితుల్లో జీవించాల్సి వచ్చినప్పుడు ఆయన నాకు బలాన్నిస్తాడు.

ఆయన మనతో మాట్లాడే ఆఖరు విధానం **మనం ఆయనను ఆరాధించినప్పుడు, ఆయన తన్నుతాను ప్రత్యక్షపరచుకుంటాడు.** ఆయన గొప్పతనాన్ని, యేసు మహాత్యాన్ని ఆయన మనకు చూపిస్తాడు. దానిని బట్టి ఆయనను మనం స్తుతించి ఆరాధిస్తాం. దేవుని పట్ల నీ ప్రేమ, ప్రశంస నీవు ఎదుగుచున్న ఆ సమయాన్ని గురించి ఆలోచించుము. ఆ సమయంలో నీతో మాట్లాడుచున్నది ఆయనే.

ఆయన మెల్లని స్వరాన్ని వినుటే ప్రాముఖ్యమైనది. ఆయన స్వరాన్ని గుర్తించుటకు నేర్చుకొనుము. ఆయన చెప్పేదానికి లోబడుము. క్రైస్తవులుగా ఎదుగుతూ ఉండుటకు అది ముఖ్యం. గుర్తుంచుకొనుము, దేవుడు నీతో చెప్పేది అతి ప్రాముఖ్యమైనది గాని నీవు దేవునితో చెప్పేది కాదు!

**విధేయత:** ఎదుగుతూ ఉండాలి అంటే దేవునికి విధేయత చూపుతూ ఉండాలి. అనగా పాపపు ప్రాంతాలకు దూరంగా ఉంటూ ఆయనన నడిపించినట్లు ఆయనను సేవించాలి. పడవలోనుండి బయటికిరమ్మని పిలవగానే పేతురు విధేయుడై బయటికి వచ్చెను (మత్తయి 14:29). పడవలోంచి బయటికి వచ్చి నీటిమీద నడవడం సాహసంతో కూడినపనే గాని, యేసు చేయుమని చెబితే, మనం విధేయత చూపాలి. మనకు అసాధ్యమైన దాని చేయుటకు యేసు పిలిస్తే, మనం మన దృష్టినీ ఆయన మీద నిలుపునట్లు, ఆయన యందు మరింత అధికంగా నమ్మకం వుంచునట్లు ఆయన మనలను పిలుస్తాడు. మన విశ్వాసాన్ని ఇది విస్తరింపజేసి మనలను ఎదిగేలా చేస్తుంది. పేతురు ఎప్పుడైతే యేసు మీదినుండి, దృష్టిని మరల్చినాడో, మునిగిపోవడం ఆరంభించాడు. అయితే యేసువైపు తేరి చూసినప్పుడు, యేసు అతని చేయి పట్టుకొనుటకు ప్రక్కనే ఉండెను. పేతురు విధేయత చూపినప్పుడు యేసు అతనికి సహాయం చేసెను.

**ఆరాధన:** దేవుడెవరో ఎలాంటివాడో అని నా జ్ఞానము, అవగాహన అధికమగుచుండగా, ఆవిధంగానే ఆయనను ఆరాధించే నా స్పందనలో కూడా నేను ఎదిగాను. వ్యక్తిగతంగా నా పట్ల దేవుని ప్రేమను నేను గ్రహించాను. ఆయనను తిరిగి ప్రేమిస్తూ ఆయన చేసిన దానికి తగిన విధంగా స్పందించగలగడాన్ని నేను కనుగొన్నాను. నిజమైన ఆరాధనలో అది ప్రాముఖ్యమైనవి.

ఆరాధనంటే ఆయనను గురించినదే. నా గురించి కాదు, నేనీలాంటి అనుభూతిని కలిగివున్నానా అని కాదు– కేవలం ఆయనను గురించే. వాస్తవానికి బైబిలులో మొదటి రెండుసార్లు ఆరాధన అనే మాట వాడబడింది ఎప్పుడంటే, బలివ్వడానికి అబ్రాహాము ఇస్సాకును పర్వతం మీదికి తీసుకొని వెళ్లినప్పుడు (ఆది 22:5), యోబు తన బిడ్డలను సమాధి చేసినప్పుడు (యోబు 1:20). వారిద్దరికి ఆ సమయంలో ఉద్వేగపరంగా ఆహ్లాదకరమైన పరిస్థితులు కావు. అయినా, దేవుడెవరో, దేవుడంటే ఏమిటో వాటి మీదే వారి దృష్టిని నిలిపిరి. ఆరాధన అంటే అదే. ఆయనతో నా సంబంధంలో నేను ఎదుగుచూ వుండగా, ఆయనను మరింతగా తెలుసుకొనుచున్నప్పుడు నా ఆరాధన కూడా మెరుగైంది. ఆయనకు చక్కగా కృతజ్ఞతలు చెల్లించ గలుగుచున్నాను, స్తుతించగలుగు చున్నాను మరియు ఆయనను ప్రేమించగలుగుచున్నాను.

దేవునికి కృతజ్ఞతలు చెల్లించడం మంచిదే గాని దేవుడు నాకేమి చేశాడో, దానికి నా ఆమోదానికి నా అవగాహన మీద ఆధారపడి అది సాధారణంగా ఉంటుంది. యోబు, అబ్రాహాము వలే దానిని గ్రహించినప్పుడు, ఆమోదించనప్పుడు ఏమి జరుగుతుంది, వాటి సంగతేమిటి? అప్పుడు స్తుతి, ఆరాధన ఆరంభమగును. మన జీవిత పరిస్థితులు ఏవైనప్పటికి, దేవుని మంచితనాన్ని గట్టిగా నమ్మడం. అలాంటి నమ్మకం దేవుని హృదయాన్ని తాకుతుంది, మనకు అర్థం కానప్పుడు లేదా, జరుగుచున్న వాటిని మనం ఇష్టపడనప్పుడు ఆయనను ప్రేమించడం.

ఆరాధన సమయాన్ని, కృషిని తీసుకుంటుంది. నేను ఆరాధించేలా సమాయాన్ని తీసుకుంటాను. దేవుని మంచితనానికి, గొప్పతనానికి నేను స్పందిస్తుండగా సంగీతం నాకు సహాయపడుతుంది. నేను తొందరలో వున్నప్పుడు ఆరాధించుటకు ప్రయత్నించను. ఎందుకంటే ఆరాధనకు సమయం కావాలి. ఏ సంబంధమైన అభివృద్ధి చెందాలంటే సమయం కావాలి, మరి విశేషంగా అన్యోన్య సంబంధం విషయంలో తొందరపడి ఆరాధన చేయకూడదు. మనం పని వత్తిడిలో తల్లడిల్లి పోవడం దేవునికి ఇష్టం లేదు. ఆయనకు మన శ్రేష్ఠమైన సమయం, శక్తి కావాలి. ఆయనకు వాటిని నీవు ఇస్తావా?

**డి. ఎదుగుదలను ఎలా కొలవాలి?** నేడు ఒక కంపెనీ లేదా వ్యాపారం యొక్క విజయాన్ని కొలుచుటకు మనం వాడే ప్రమాణం, ఆ కంపెనీ ఎంత లాభాన్ని అర్జించింది దురదృష్టవశాత్తు, అదే ప్రమాణాన్ని సంఘాన్ని కొలుచుటకు కూడా వాడుతున్నాము. ఎంత మంది సంఘానికి హాజరైతే, సంఘ వార్షిక బడ్జెట్ ఎంత ఎక్కువగా ఉంటే, అది అంత గొప్ప సంఘము. అయితే దేవుడు అంచనావేసే విధానం అది కాదు.

నేను గత ముప్పది సంవత్సరాలుగా అదే చిన్న సంఘానికి కాపరిగా ఉన్నాను. సంఘం ఎదుగుట లేదు గనుక నేను మంచి కాపరిని కాదు అని భావించేవాడిని. దేవుడు సంఘాన్ని అంచనావేసే విధానం, సంఘంలో వున్న సభ్యుల సంఖ్యనుబట్టి, డబ్బునుబట్టి కాదని దేవుడు బోధించాడు. ఎందుకంటే బైబిలులో ఏ సంఘం ఎంత పెద్దదనే విషయాన్ని చూడము. వారు ఆధ్యాత్మికంగా ఆరోగ్యంగా వున్నారా? ఎదుగుతూ వున్నారా? లేదనేదే మనకు తెలుసు, దాని సైజును గురించి మనకు తెలియదు. ఎందుకంటే దేవునికి అది ముఖ్యం కాదు. పెద్ద సంఖ్యలో సభ్యులు ఉండడంలో తప్పులేదు. ప్రతి ఒక్కరు ఆయన యొద్దకు రావాలని, వారందరికి  మనం చక్కగా పరిచర్య చేయ వచ్చునని దేవుని కోరిక. అయితే కేవలం సంఖ్య ఒకటే దేవుని మెప్పును పొందుటకు కొలబద్ద కాదు.

అయితే ఆరోగ్యకరమైన సంఘంనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు? ఒక సంఘం ఆరోగ్యంగా ఉందని, ఎదుగుతూ వుందని ఎలా చెప్పగలం? వ్యక్తులముగా మనం ఆరోగ్యంగా వున్నామని, ఎదుగుతూ వున్నామని మనకు ఎలా తెలుస్తుంది? మనం ఎదగాలని ఆజ్ఞాపించ బడ్డాము (2 పేతురు 3:18). అయితే దాని అర్థం ఏమి? మన ఎదుగుదలను ఎలా కొలువగలము?

మా పిల్లలు చిన్నగా వున్నప్పుడు ప్రతి ఆరు మాసాలకోసారి వారి పొడుగును కొలిచేవారము. గోడమీద టేపుతో గుర్తులు పెట్టి పొడవును కొలిచేవారం. వారు గతంకంటె ఎంత ఎదిగారో ఆ విధంగా తెలుసుకునే వారం. మన సంఘం ఎదుగుతూ వుందా లేదా తెలుసుకొనుటకు అలాంటి కొలబద్దమనకు లేదు గాని, ఎదుగుదలను కొలుచుటకు మనకు సహాయపడే కొలత దేవుని వాక్యపు ప్రమాణం మనకుంది. వాటిలో పదింటిని మీ ముందుంచుతాను. వాటికి పోల్చుకుని చూస్తే నీవు, నీ సంఘం ఎలా ఎదుగుతూ ఉందో తెలుసుకోగలం.

**1. ఇంతకు ముందుకంటే ఎక్కువగా పరలోకం గురించి పరలోకం వెళ్లాలని ఆలోచిస్తున్నావా?** లేఖన భాగం: ఫిలి 1:21-24; తీతు2:11-13.

నీవు ఆధ్యాత్మికంగా ఎదుగుతూ ఉండగా, నీవు పరలోకం గురించి అధికంగా ఆలోచిస్తున్నావా? అక్కడికి వెళ్లేందుకు ఉబలాటపడుచున్నావా? క్రొత్తగా క్రైస్తవ్యాన్ని స్వీకరించినప్పుడు పరలోకం మంచిగా అనిపిస్తుంది గాని ఎక్కడో ఉంటుందనిపిస్తుంది. అయితే దేవునికి మనం సమీపంగా వస్తున్నకొద్దీ, ఆయనతో పరలోకంలో ఉండాలని ఉబలాటపడతాం.

మనం యేసులో మారినప్పుడు ఈ లోకం మరియు దానిలోని వస్తువులు అంత ప్రాముఖ్యమైనదిగా అనిపించవు, పాపం మనకు మరింతగా అసహ్యమేస్తుంది. తరచుగా పరలోకాన్ని గురించి, నిత్యాత్వంతో దేవునితో పరిపూర్ణంగా ఉండాలనుకుంటాం. ఈ భూలోక విషయాలు అనాసక్తిగా మారుతాయి గాని పరలోక నివాసం మరింత వాస్తవంగా మారుతుంది. ఇంతకు ముందుకంటె నీవు పరలోకాన్ని ఎక్కువగా ఆపేక్షిస్తున్నావా? నీవు ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నావనుటకు ఇది సూచిక.

**2 . ఇతరులతో వ్యవహరించే విషయంలో నీవు ఎక్కువగా ప్రేమపూర్వకంగా ఉంటున్నావా?**
**లేఖనభాగం:** మత్తయి 22:36-40, 1 యోహాను 4:20-21

నీవు ప్రజలతో దయతో వ్యవహారిస్తున్నావా? ఉంటున్నావా? ఇతరుల అవసరాలకు, శ్రమలకు సున్నితంగా ఉంటున్నావా? ఇతరులు ఎదుర్కొంటున్న శ్రమలను, కష్టాల నుండి చూసి నీ హృదయం రోదిస్తుందా? ఇతరుల పట్ల యథార్థత శ్రద్ధ కలిగి వున్నావని నీవు కనుగొంటున్నావా ?

మనం యేసువలె మారినప్పుడు ఆయన ప్రేమిస్తున్న ప్రకారం, సంపూర్ణంగా, బేషరతుగా మనం ఇతరులను ప్రేమిస్తాము. ఆయన మనలను ప్రేమించేది అలాగే. మనం ఆయనవలె ఎదుగుతూవుంటే ఆయనవలె మనం కూడా ఇతరులను ప్రేమించడం చూస్తాము. ఇది సహజం. నీవు ఆధ్యాత్మికంగా ఎదుగుతూ వున్నావనుటకు ఇది మరో సూచిక.

**3. నీ జీవితంలో దేవుని పనిపట్ల అధికమైనన అవగాహన కలిగివున్నావా?** లేఖనభాగం: ఫిలి 3:10; గలతీ 2:20

మనం ఎదుగుతూ ఉండగా మన జీవితంలో దేవుని హస్తాన్ని మరింతగా గుర్తిస్తాం. మొదట ఆయన చేసే గొప్ప విషయాలను చూస్తాం గాని ఆయనకు సమీపంగా ఎదుగుతున్నప్పుడు, మన జీవితంలో సంభవించే ప్రతిదీ ఆయనను బట్టి జరుగుచున్నావని గుర్తించడం ఆరంభిస్తాం.

నీ జీవితంలో సంభవించే గొప్ప, చిన్న విషయాలన్నింటికి నీవు ఆయనకు మహిమ చెల్లిస్తావా ! కష్టమైనవి, మంచివి సమస్తం ఆయన నియంత్రణలో జరుగుచున్నావనే అవగాహన నీ కుందా? నీవు సాధించినవి  నీ వలన సాధింపబడినవి కావని దేవుని కృపనుబట్టే జరిగినవని ఒప్పుకుంటావా? ఒకవేళ దేవుడు కృపను, సహాయాన్ని నీకు లభించకుండ చేస్తే, అదేలాగు ఉంటుంది? ఆయన సహాయం లేకుండా నీవేమి సాధించగలవు? నీ జీవితంలో అన్ని విషయాలలో దేవుడు పనిచేస్తున్నాడనే అవగాహనను నీవు కలిగి వున్నావా?

**4. ఇంతకు ముందుకంటె నీ జీవింలో దేవుని వాక్యానికి ప్రాధాన్యత నిస్తున్నావా?** లేఖనభాగం: 1 పేతురు 2:2-3, కీర్తనలు 119-9-11, హెబ్రీ 4:12

బైబిలు నీకు ఎంతో ప్రాముఖ్యమైనదని కనుగొంటావా? ఇంతకు ముందు కంటే అధికంగా బైబిలును ప్రశంసించి, అధికంగా అధ్యయనం చేయుటకు సమయాన్ని కేటాయిస్నున్నావా? దేవుని వాగ్ధానాలను గుర్తించుకొని రోజంతా వాటిని గురించి ఆలోచిస్తున్నావా? కష్టకాలంలో నెమరువేయుటకు నీ కిష్టమైన లేఖన భాగాలను అధికంగా సేకరించుచున్నావా?

బైబిలును పఠించుటకు నీవు ఇస్తున్న సమయం నీకెంతో ప్రశస్తమైనదా? బైబిలులో నీవు చదివే సత్యాలు నీ జీవితం మొత్తం మీద అధిక ప్రభావాన్ని కలిగివున్నాయా? ఆయన వాక్యంలో దేవుడు ఏమి చెబుతున్నాడో ఆ విధంగా నీ జీవితం మార్చబడడాన్ని చూస్తున్నావా?

మనం ఎదుగుతూ వున్న కొద్ది ఆకలి కూడా అధికమగును. బిడ్డల విషయంలో ఇది సత్యము. క్రైస్తవుల విషయంలో కూడా ఇది సత్యమే. ఎదుగుచున్న ప్రతి జీవికి ఆహారం అవసరం బైబిలు మన ఆత్మకు ఆహారం. బైబిలుపట్ల నీ ప్రేమ అధికమగుచున్నదా? ఇంతకు ముందు కంటే బైబిలు ప్రభావం నీమీద అధికంగా ఉందా? అలాగైతే ఆధ్యాత్మిక ఎదుగుదలకు అది సూచిక.

**5. (తరచుగా) నీ ఆరాధన దైవ కేంద్రికంగాను ఉందా** ? లేఖన భాగం:యోబు 1:20-21; కీర్తనలు 100

ఇంతకు ముందు కంటే అధికంగా ఆరాధిస్తున్నావా? రోజంతా దేవుని స్తుతిస్తున్నావా? నీవు ఆరాధిస్తున్నప్పుడు దేవునికి సమీపంగా ఉన్నట్లు అనిపిస్తుందా?

నూతన క్రైస్తవులుగా ఉన్నప్పుడు మనం ఆరాధనలో సంతోషిస్తాం. ఎందుకంటే మంచిగా అనిపిస్తుంది. దేవుని స్తుతించడం గొప్ప విషయం అది మనకెంతో ఆనందాన్నిస్తుంది. అయితే ఆరాధన ఉద్దేశం మనకు మంచిగా అనిపించడం కాదు. దేవునికి మంచిగా అనిపించాలి. ఆరాధన దేవుడేమై వున్నాడో అనేది ముఖ్యం గాని మనమేమై ఉన్నామని కాదు. మనం ఎదుగుతూ ఉండగా, దేవుడెవరు? ఆయనేమై వున్నాడో దాని మీదే దృష్టి కేంద్రీకరించబడుతుంది. నడిచేటప్పుడు, కూర్చున్నప్పడు, పడుకొన్నప్పుడు ప్రతిచోట, అన్నివేళలా ఆయనను ఆరాధిస్తాం, మన అనుదిన జీవితంలో ఆరాధన ఒక భాగమై పోతుంది. కేవలం ఆదివారం ఆరాధనలో మనం కీర్తనలు పాడేటప్పుడు చేసేది కాదు ఆరాధన.

ఇంతకు ముందుకంటె అధికంగా దేవుని గొప్పతనాన్ని గురించి ఆలోచిస్తున్నావా? నీ కొరకు ఆయన ప్రేమను గూర్చి ఆయన ఇచ్చిన సమస్తాన్ని గురించి నీవు ఆలోచించినప్పుడు రోజంతా ఆరాధన సహజంగా నీలోనుండి ప్రవహిస్తుందా? నీవు ఆరాధిస్తున్నప్పుడు దేవునిలో నీ సంబంధం అన్యోన్యంగా మారడాన్ని చూస్తున్నావా? నీవు ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నావనుటకు ఇదొక మంచి సూచిక.

### 6. ఇంతకు ముందుకంటె పాపం విషయంలో సున్నితంగా ఉన్నావా?

లేఖనభాగం: రోమా 12: 1-2; 7:14-19.

యవ్వన క్రైస్తవులుగా ఏదీ పాపమో, మనం ఆలోచించ కూడినివి, చేయకూడినవి యేవో మనకు తెలుసు. అయితే మనం దేవునికి సమీపంగా ఎదుగుతూ వున్నప్పుడు మన వివిధ కోణాలలో పాపాన్ని గుర్తించగలుగుతాము.

మన స్వార్థపూరిత ప్రేరకాలను, గర్వంతో కూడిన వైఖరులను పాపంగా గుర్తిస్తాం. దేవుని పరిపూర్ణతలో మనం ఎంత తక్కువగా ఉన్నామో గుర్తించుటకు ఆరాధిస్తాం. పౌలు నూతనంగా క్రైస్తవునిగా మారినప్పుడు అపొస్తులులందరికంటే నేను అధముడను అని ఆ తరువాత వ్రాశాడు. తన జీవితము ముగింపులో ప్రజలందరికంటె అల్పుడను అని వ్రాశాడు. ఎలా ఎదిగాడో మీరు చూస్తున్నారా ? ఆయన ఎదుగుతున్నా కొద్దీ తన పాపం మరియు అపజయాలను గురించి అవగాహన అధికమగుచుండెను.

ఇంతకు ముందుకన్న నీ జీవితంలో పాపంపట్ల సున్నితత్వం అధికమగుచున్నదా? పాపం చేసినప్పుడు దానిని బట్టి దు:ఖిస్తున్నావా ? నీవు చేసే వాటిని బట్టి నిన్ను నీవే గొప్పలు చెప్పుకుంటున్నావా? నీ జీవితంలో ఆయన కృపకై దేవునికి కృతజ్ఞతలు తెలుపుచున్నావా? ఆయన ఉచితమైన క్షమాపణను గ్రహిస్తున్నావా?

**7. నిన్ను గాయపరిచే వారిని క్షమించుటకు త్వరపడుచున్నావా?** లేఖన భాగము: మత్తయి 6:14-15, మార్కు 11:25, కొలొ 3:13 ఇంతకు ముందుకంటె ఇప్పుడు ఇతరులను క్షమించుటలో వేగిరపడుచున్నావని కనుగొన్నావా? నిన్ను గాయపరిచిన వారిపట్ల పగ తీర్చుకునేందుకు అయిష్టత చూపు చున్నావా? ఎవరైనా నిన్ను గాయపరిచిన వెంటనే, వారు క్షమాపణ చెప్పేంత వరకు ఆగక క్షమించేందుకు సిద్దపడుచున్నావా? నేరము జరిగిన వెంటనే క్షమిస్తున్నావా?

క్షమాపణ విషయంలో యేసే మన మాదిరి ఆయన మనలను వెంటనే సంపూర్ణంగా క్షమిస్తాడు, ఆయనను క్షమించమని అడగకముందే ఆయనలా మనం క్షమించ గలుగుచున్నామా? ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా లేదా ప్రమాదవశాత్తు గాయపరచ వచ్చును గాని మన మొదట స్పందన, వెంటనే వారిని క్షమించడం గతంలో కంటే ఆధ్యాత్మిక ఎదుగుదల నీలో వేగంగా కలుగుచున్నదనుటకు అదొక మంచి సూచిక.

**8. దేవుడు ఎంత గొప్పవాడో, శక్తిమంతుడో నీవు గ్రహించగలుగుచున్నావా?**

లేఖనభాగం: కీర్తనలు 19:1; యెషయా 64:8, 2 కొరింథీ 12:10, ఫిలి 4:13

నీ జీవితంలో దేవుడు ఎదుగుచూ వున్నాడా? దేవుడు ఎదగడని, ఆయన పెద్దవాడు కాడని మనం ఎరుగుదము. ఆయన పరిపూర్ణుడు, మార్పులేనివాడు, అయితే మన విశ్వాసంలో మనం ఎదుగుతూ వుంటే ఆయన ఎంత భయంకరుడో, ఎంత ఆశ్చర్యకరుడో, ఎంత శక్తిమంతుడైన దేవుడో గ్రహించగలుగుతాం. మన జీవింలో ఆయన సార్వభౌమ నియంత్రణను మనం చూస్తున్నకొద్దీ ఆయన ఎలాంటివాడో మనకు అర్థమౌవుతూ వుంటుంది.

గతంలోకన్న దేవుడు గొప్పవాడుగా కనిపిస్తున్నాడా? సమస్తాన్ని ఆయన నియంత్రిస్తున్నాడని నీవు నిరంతరం చూస్తున్నావా? దేవుడు నీ దృష్టిలో గొప్ప వాడౌతున్నాకొద్దీ నీ విశ్వాసం, నమ్మకం కూడా పెద్దదగును. గొప్ప దేవునియందు గొప్ప విశ్వాసాన్ని నీవు కలిగి వుంటావు. చిన్న దేవునియందు చిన్న విశ్వాసాన్ని కలిగి వుంటావు. నీ విశ్వాసం, దేవుని యందు నీ నమ్మకం ఆ విధంగా ఎదుగుతూ వుందా? అలాగైతే నీ జీవితంలో దేవుడు గొప్పగా మారుచున్నాడని అర్థం. దేవుడు ఎంత గొప్పవాడో నీకు అవగాహన అధికమగుచున్నకొద్దీ నీవు ఆధ్యాత్మికంగా ఎదుగుతూ వున్నావు.

**9. నీ ప్రార్థనా జీవితం బలంగాను మరింత వ్యక్తిగతంగా మారుచున్నదా?**

లేఖనభాగం: యాకోబు 5:16; యిర్మీయా 29: 12:13, మత్తయి 7:7-8

ఇంతకు ముందుకంటె ఎక్కువగా నీవు దేవునిలో మాట్లాడుచున్నావా? ప్రార్థన ఎంతో సహజంగా, కొన్నిసార్లు ప్రార్థన చేస్తున్నట్లు గ్రహించకుండానే, రోజంత చేస్తున్నావా? దేవునితో మాట్లాడేది తనంతటతానే సహజంగా జరుగుచున్నదా? నీ మొదటి ఆలోచనలు దేవుని జ్ఞాన మిమ్మని అడుగుచున్నవా లేదా నీవు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చెబుతున్నావా? అన్ని విషయాల గురించి దేవుని అడుగుచున్నావా లేదా నీకు కావలసి వాటినే చేసి పెట్టమని అడుగుచున్నావా? నీ ప్రార్థన దేవుని మీద కేంద్రీకృతమౌతుందా లేదా నీకు కావలసిన వాటి మీదనా, ఇంతకు ముందు కంటె ప్రార్థించుట యందు సంతోషిస్తున్నావా? సంబంధాలు మెరుగైవుతూ ఉంటే సంభాషించుట తేలికగాను బలంగాను మారడాన్ని చూస్తున్నావా? అలాగైతే నీవు ఆధ్మాత్మికంగా ఎదుగుతూ వున్నావు!

**10. ఆయన మాట్లాడినప్పుడు ఆయన స్వరాన్ని చక్కగా గుర్తించగలుగుచున్నావా?**

లేఖనభాగం: యోహాను 14:26; 10:4, 16, 27, అ.కా 9:11-15.

నీకొరకు ఆయన ఏమి చేయాలో చెప్పుటకన్న దేవుని మాటలు వినుటకు నీవు ఎక్కువ శ్రద్ధ చూపుతున్నావా? నీవు ఆయనతో చెప్పేదానికంటే ఆయన నీకు చెప్పేది ప్రాముఖ్యమైనదని నీవు గుర్తించావా? దేవుడు నీతో మాట్లాడినప్పుడు నీవు గుర్తించ గలుగుచున్నావా? నీ స్వంత ఆలోచనలు మరియు సాతాను నకిలీ ఆలోచనల నుండి దేవుని ఆలోచనలను పసిగట్టగలుగుచున్నావా? ఆయన మాటలు వినుటకు ఆయన చెప్పే వాటికి చెవి యొగ్గుటకు బలమైన కోరికను కలిగివున్నావా? అనుదినము మన ఆలోచనలకు జ్ఞానానికి, నడిపింపుకు, ఒప్పింపుకు మరియు ఆదరణకు దేవుడే కారకుడు అని భావిస్తున్నావా! దేవుడు మాట్లాడునప్పుడు నీవు గుర్తించ గలుగుచున్నావంటే నీవు ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నావని అర్థం.

ఈ పది ప్రమాణాలు నీవు ఎలా, ఎక్కడ ఎదుగుచున్నావో చూపిస్తాయి. ప్రతి ప్రమాణాన్ని జాగ్రత్తగా గమనించి, నీవు ఎక్కడ వున్నావో, ఏ ప్రాంతాలలో ఎదుగుచున్నావో ప్రార్థన పూర్వకంగా గమనించుము. ఎదుగవలసినంతగా ఎదుగట లేదని నీవు ఒకవేళ గమనించితే, ఆ విషయంలో ఎదుగు నిమిత్తం దృష్టిని కేంద్రీకరించుము. నీ సంఘం ఏ

విషయంలో బలహీనముగా ఉందని నీవు గమనించనచో ఆ విషయంలో సందేశాన్ని అందించాలి. ప్రతి ప్రశ్నకు నేనిచ్చిన వచనాలను వాడుము. నీ స్వంత జీవితాన్ని మాదిరిగా తీర్చిదిద్దుకొనుము.

గుర్తుంచుకొనుము, ఆయన ఆత్మను మనలో పనిచేయుటకు అనుమంతించినంత మట్టుకు మనలో దేవుడు అభివృద్ధిని తెస్తాడు (యోహాను 15:1-8) మరియు మనలో ఆయన ఫలాన్ని పండిస్తాడు (గలతీ : 22-26). తల్లిదండ్రులు తమ బిడ్డల ఎదుగుదలను పర్యవేక్షిస్తూ వుంటారు. యేసువలె మారుటకు మనం నిరంతరం ఎదుగునట్లు మనం భూమిమీద ఉన్నంత వరకు మనలో ఆయన పనిచేస్తాడు అనేది ఆయన వాగ్దానం (ఫిలి 1:6). అది ఎంత ఆశీర్వాదమో, అధిక్యతో, దేవుడు మనం ఎదగాలని ఆశిస్తాడు గాని మనంతట మనమే ఎదగాలని కాదు. మనం ఆయనను వెంబడిస్తూ ఉండగా ఆయన ఎదుగుదలను మనలో తీసుకొని వస్తాడు.

**దేవుడు ఏమి ఆశిస్తాడు?** ప్రతి కాపరి వారి విశ్వాసంలో నిరంతరం ఎదుగుతూ యేసులా ఉండాలని దేవుడు ఆశిస్తాడు.

**దీని గురించి ఆలోచించుము.** నీవు ఆధ్యాత్మికంగా ఎదుగుట ఎంత ప్రాముఖ్యం? ఎదుగుదల కొనసాగుటకు నీవేమి చేస్తున్నావు? నీవు ఆధ్యాత్మికంగా సహాయపడే దానిని నీవు చేయకుండా ఉన్నావా? ఫలిప్పీ 1:5-6 చదువుము.

- *నీలో ఎదుగుదలను తెచ్చుటకు ఇప్పుడు దేవుడు ఎక్కడ పనిచేస్తున్నాడు?*
- *నీలో ఏ ప్రవర్తనైనా మార్పు చేయుటకు ఆయన ప్రయత్నిస్తున్నాడా? అదేమిటి?*
- *నీవు యేసువలె ఎదుగు నిమిత్తము దేవుడు నీకు దేనినైనా బోధిస్తున్నాడా? అదేమిటి?*
- *యేసువలె మారుటకు ఆయన నీ జీవితంలో పని చేయాలని అనుకుంటే ఏ విషయంలో?* నీవు ఎదుగుటకు ఆయన ఏవిధంగా సహాయం చేస్తున్నాడో దానిని బట్టి ప్రార్థించి దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ నీవు ఏఏ విషయాలలో బలహీనుడవో ఆ విషయాల్లో నీకు సహాయం చేయుమని అడుగుము.

# 3. ఆయన గొఱ్ఱెలను నడిపించమని దేవుడు మనలను ఆశిస్తున్నాడు

**ఈ అధ్యాయంలో ముఖ్య ఆలోచన:** తన సంఘంలోని ప్రజలను నడపించి, వారి ఎదుగుదలను పర్యవేక్షించాలని దేవుడు కాపరులనుండి ఆశిస్తున్నాడు.

వియత్నంలో యుద్ధం జరుగుచున్నప్పుడు నేను అమెరికా సైన్యంలో రెండు సంవత్సరాలు పనిచేశాను. అనుసరించుటకు మాకు నాయకుడు ఉండేవాడు. మమ్ములను నడిపించుటకు తగినంత శిక్షణ మరియు అనుభవం గల వ్యక్తినే నాయకునిగా నియమిస్తారు. మాకు మేమే ఏమిచేయాలో తెలుసుకునేవారం కాము, గ్రూపుగా కలిసి పనిచేసే వారం కాము. నాయకుడు లేకుండా గ్రూపు సైనికులు గెలుపుకోసం పోరాడలేరు, వారి బాధ్యతలను నెరవేర్చలేరు. వాస్తవానికి, తమ నాయకుడు మంచిగా ఉంటేనే సైనికులు మంచిగా ఉంటారు. కాబట్టి మంచి నాయకత్వం అత్యవసరం. సంఘం విషయంలో కూడ ఇది సత్యమే. పాపానికి సాతానుకు వ్యతిరేకంగా పోరాడే దేవుని సైన్యం మనం. నాయకులు ఎంత బలంగా ఉంటే సంఘం అంత బలంగా ఉంటుంది. దేవుడు మనలను నాయకుడుగా ఉండేందుకు పిలిచాడు. మరియు తన ప్రజలను నడిపించాలని ఆశిస్తున్నాడు. సంఘాన్ని నడిపించుట అంటే ఏమిటి?

**ఎ. పెద్దగా కాపరి**: ఆయన మనకిచ్చిన వరాలను వాడాలని దేవుడు మననుండి ఆశిస్తున్నాడని మరియు ఇతర కాపరుల వలె ఉండేందుకు ప్రయత్నించకూడదని దేవుడు మననుండి ఆశిస్తున్నాడని మనం చూశాం. ఇప్పుడు మన సంఘాన్ని నడిపిస్తుండగా ఆయన మననుండి ఏమి ఆశిస్తున్నాడో చూద్దాం:

**కాపరులకు అనేక పేర్లు వాడబడినాయి:** దేవుడు కాపరులకు అనేక నామాలు ఇచ్చాడు, మన నుండి ఏమి ఆశిస్తున్నాడో ప్రతి పేరు సూచిస్తుంది.

**కాపరి** (పాస్టరు) గ్రీకు భాషలో (పోయిమెన్)–(ఎఫెసీ 4:11; 1 పేతురు 5:1–4) **గొఱ్ఱెల కాపరి.** తన గొఱ్ఱెలను నడిపించుటకు, సంరక్షించుట మరియు పోషించుటకు ఇవ్వబడిన దేవుని వరం.

**పెద్ద –** ఎల్డర్ గ్రీకు భాషలో ప్రెస్‌బ్యూటరస్ 1 పేతురు 5:1–4, 1 తిమో 5:1, 17, 19), పెద్ద, కమాండింగ్ ఆఫీసర్, సమాజ మందిరపు అధికారికి మనం చేసే వర్ణన.

**ఓవర్‌సీయర్–ఎపిస్కోపస్ –** గ్రీకు భాషలో – (1 తిమో 3: 1–7, 1 పేతురు 5:1–4) నాయకుడు, నిర్వహకుడు ఒక గ్రూపును నడిపించే వానికి అన్యజనులిచ్చే వర్ణన ఇది.
**మినిష్టర్– గ్రీకు** భాషలో డైయాకోనస్– (1 తిమో 4:6; 2 తిమోతి 4:5) సేవకుడు

మన హృదయవైఖరీ, కాపరిగా, పెద్దగా పర్యవేక్షకునిగా మనం ఉన్నాం అనే దానిని వివరిస్తుంది. దేవుడు మననుండి ఆశించే భిన్నమైన విధులను తరువాత అధ్యాయంలో దానిని గురించి మనం చూడబోతున్నాము.

**పెద్దలు–(ఎల్డర్స్)**–1 పేతురు 5:1–4లో పేతురు సంఘంలోని పెద్దలను గురించి వ్రాస్తూ తాను కూడా ఒక పెద్దనే అని చెబుతున్నాడు. వారి జీవితాంతం వరకు సమాజ మందిరాలకు వెళ్లిన యూదులకు నియమింపబడిన వ్యక్తి ఏమి చేస్తాడో వారికి విశిదితమే. వారి కాపరిని గురించి వర్ణిస్తూ పౌలు ఈ పదాన్నే వాడుతున్నాడు (1 తిమోతి 5:1, 17, 19; తీతు 1:5–6). సమాజ మందిరపు నాయకుని 'ఎల్డర్' – పెద్ద అని పిలుస్తారు. నూతన నిబంధన గ్రంథం వ్రాయబడిన గ్రీకు భాషలో పెద్దలకు వాడబడిన పదం–'ప్రెస్‌బ్యూటరిస్' ఈ పదం నుండే 'ప్రెస్‌బ్యూటరియన్ అనే మాట వచ్చింది. ఒక గ్రూపును నడిపించుటకు నాయకుడు కావాలసి వచ్చింది. ఒక గ్రూపును నడిపించుటకు కావాలసినంత పరిపక్వత, గౌరవం, సామార్థ్యంగలవాడని అర్థం. ఏమి జరుగుతుందో దానిని నిర్వహించుటకు, ప్రణాళిక వేయుటకు నియమించబడిన వ్యక్తి. ఇతను సంకల్పించిన ప్రకారం సాధించేందుకు దర్శకత్వం వహించి నడిపించే బాధ్యత ఇతనిది.

పెద్దలు–(ఎల్డర్స్) అనేది వ్యక్తిని గురించి వాడబడిన పదం కాదు గాని బహువచనం. సంఘంలోని పెద్దలు సంఘం యొక్క ఆధ్యాత్మిక అవసరాలను తీర్చుటకు బాధ్యులు: బోధించుట, ప్రకటించుట, సలహాలిచ్చుట, సంఘానికి మార్గదర్శకానిచ్చుట, ప్రజల ఆధ్యాత్మిక ఎదుగుదలను పర్యవేక్షించుట. సంఘము క్రొత్తది, చిన్నదైతే తప్ప ఒక్కడు పెద్దగా–(ఎల్డరు)గా పనిచేయకూడదు. సంఘాన్ని ఆధ్యాత్మికంగా నడిపించే కాపరి మరియు ఇతర విశ్వాసంలో పరిపక్వతగల వారిని పెద్దలుగా–(ఎల్డర్స్)గా పిలుస్తారు.

ఆయన మనకిచ్చే గొఱ్ఱెలను నడిపించాలని దేవుడు మననుండి ఆశిస్తున్నాడని పెద్ద అనే పదం సూచిస్తుంది. సంఘం సరిగా నడవాలన్న, ప్రజలు ఆధ్యాత్మికంగా ఎదగాలన్నా మనం ( సరిగా) పథకం ప్రకారం పనిచేయాలి.

**బి. పర్యవేక్షకునిగా కాపరి:** కాపరులకు ఇవ్వబడిన మరో పేరు– 'పర్యవేక్షకుడు'. పేతురు (1పే 5:1–4) మరియు పౌలు (అపో.కా. 20: 28; 1తిమో 3: 1–7–9 తీతు 1:79)లచే

ఈ మాట వాడబడింది. బైబిలులో వాడబడిన పదం–'ఎపిస్కోపోస్'. ఈ మాట నుండి 'బిషప్' అనే మాట వచ్చింది. అయితే పర్యవేక్షకుడు, పెద్ద రెండింటి అర్థం ఒక్కటే. పెద్ద అనే యూదులు వాడే పదం, పర్యవేక్షకుడు అన్యులు వాడే పదం– ఆరంభ సంఘంలో కొందరు యూదులు ఉండేవారు గనుక వారీ పదాన్ని గ్రహించుతారు. అన్యులు పర్యవేక్షకుడు అనేది మాటను గ్రహించగలుగుతారు. ఒక గ్రూపుకు నాయకుడు అనే అర్థాన్ని ఇది ఇస్తుంది. కాపరుల పై కాపరిగా ఉన్నవాడు అనే అర్థంతో నేడు 'బిషప్' అనేది పదాన్ని వాడుతున్నారు. అయితే బైబిలు అర్థం ఇది కాదు. కాపరి అనేది అత్యున్నతమైన స్థాయి.

ఒక స్కూల్ ప్రిన్సిపాల్ ఎలాగో అలాగే సంఘంలో పర్యవేక్షకుని పనియై వుంది. స్కూలు ప్రిన్సిపాలు ప్రణాళికలు వేస్తాడు, నిర్ణయాలు చేస్తాడు, ఆవిధంగా నిర్వహిస్తాడు, మార్గదర్శకత్వాన్ని వహిస్తారు, తనంతట తానే ప్రిన్సిపాల్ ఏమి చేయడు గాని పథకం వేస్తాడు, శిక్షణ ఇస్తాడు మరియు అవసరమైన సామాగ్రిని అందజేస్తాడు. కాపరులుగా మననుండి దేవుడు ఆశించేది ఇదే.

అపొ.కా. 20:28–29లో దేవుని గొఱ్ఱెలను కాయువాడిని పర్యవేక్షకునిగా అభివర్ణిస్తుంది. రాత్రంతా మేల్కొని వుండి పట్టణాన్ని కాపాడే వాచ్‌మెన్‌ను అది సూచిస్తుంది. సమస్తం నియంత్రణలో వుండేలా, అందరు సురక్షితంగా ఉండేలా కాపరులు తమ ప్రజలను కనిపెడుతూ ఉండాలి.

**సి. నాయకునిగా కాపరి:** పాస్టర్, పెద్ద, పర్యవేక్షకుడు–ఇలాంటి మాటలు నాయకుని పాత్రను గురించి తెలియజేస్తాయి. పాస్టర్ అనగా కాపరి అనే మాటకు అర్థం కూడా నాయకుడనే. కాపరులు నాయకులుగా ఉండాలనే దేవుడు ఆశిస్తున్నాడు.

నేను సహజ నాయకుని కాదు. నేను నెమ్మదస్థుడను, బిడియపడే వ్యక్తిని, నలుగురితో కలిసిపోయి సంతోషించే వ్యక్తిని కాదు. అయితే ఎప్పుడైతే దేవుడు నా హృదయంలో కాపరిగా ఉండాలనే భారాన్ని పెట్టాడో, అప్పుడే ఆయన నాకనుగ్రహించిన ప్రజలను నడిపించాలనే కోరికను నాకు కలిగించాడు. నేను అందరిని కలుపుకుపోయే స్వభావం గలవాడిని, బాగా మాట్లాడే వ్యక్తిని, ధైర్యంగా ఉండు వాడిని అని నేను ఇతరులను నడిపించుట లేదు, అలాంటి గుణాలు నాయకత్వాన్ని తేలిక చేస్తాయి గాని మంచి నాయకుని చేయలేవు. ఆయన సహాయంతో నా శక్తి సామర్థ్యాలకొద్దీ ఆ పనిని నెరవేర్చేలాగున దేవుడు కాపరి స్థానంలో నన్ను ఉంచాడు. నడిపించుట అంటే ఏమిటో నేను నేర్చుకొనుటకు ప్రయత్నించాను, వాటినే నేను మీతో పంచుకోవాలనుకుంటున్నాను.

**తానెక్కడకి వెళ్తున్నాడో నాయకుడు తెలుసుకొని వుండాలి:** మొట్టమొదటిగా జీవితంలో దర్శనం కలవాడే నాయకుడు, లక్ష్యాన్ని, నా జీవింలో అన్నింటికంటే ముందు యేసువుండేలా చూసుకొని ఇతరులను కూడా ఆ మార్గంలో నడిపించుట నా కిష్టం. వారి విశ్వాసంలో ఎదుగుటకు క్రైస్తవేతరులకు క్రీస్తు వారి కొరకు ఏమి చేశాడో చూపించి, ఆయనతో వారు సంబంధాన్ని ఎలా కలిగి వుండాలో చూపించాలన్నదే నా అభిలాష. ఈ పనులను నన్ను చేయుమని దేవుడు కోరుతున్నాడని నేనెరుగుదును. వాటిని నెరవేర్చుటకు ఆయనను అనుసరించాల్సిన అవసరం ఉంది. నా జీవితంలో ఏమి సాధించాలో నాకు తెలుసు, నా జీవితాన్ని ఏ విధంగా నడిపించాలో నాకు తెలుసు.

**నాయకుడు తానెక్కడి వెళ్తున్నాడో తెలుసుకొని వుండాలి:** లేనిచో అక్కడికి అతను చేరలేదు. నీవు ఒక గురిని కలిగి బాణం వేస్తున్నవంటే నీ గురి స్పష్టంగా కనబడాలి. నీవు కోరుకున్నది కాక దేవుడు కోరుకున్నదై ఉండాలి. నేను కాపరిగా పనిచేస్తున్న సంఘానికి దేవుడు ఇచ్చిన దర్శనమేదనగా జీవితంలో కఠినమైన సమస్యలను ఎదుర్కొంటూ ఇబ్బంది పడుతున్నవారిని చేరుకోవాలన్నదే. వారికి అధికమైన ప్రేమను అందిస్తూ, సలహాలిస్తూ, బోధిస్తూ ప్రోత్సాహిస్తూ, వారు ఆధ్యాత్మకంగా ఆరోగ్యవంతులను చేసి విశ్వాసంలో ఎదిగేలా సహాయపడుట. మా సంఘాన్ని నేను బోధించే ఆసుపత్రిగా చూస్తాను. మానసిక గాయాలతో బాధపడే ప్రజలు మన యొద్దకు వచ్చినప్పుడు దేవుని సహాయంతో వారిని స్వస్థపరుస్తాం. వారు ఇతరులకు సహాయపడేలా శిక్షణ ఇస్తాం. మాది చిన్న సంఘం కాబట్టి మన మా యొద్దకు వచ్చే ప్రతి ఒక్క వ్యక్తిని బాగా ఎరిగిన వారమై సహాయపడగలం, ఇతరులకు సహాయపడుటలో, సేవ చేయడంలో నా వాళ్లు ప్రేమ గలవారు, వరాలు గలవారు. నా బోధన వరం మరియు సలహాలిచ్చే వరం మా వరాలకు బలాన్ని చేకూర్చుతుంది. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి మేము కలిసి పనిచేస్తాం.

అనేక సంవత్సరాలుగా నా లక్ష్య మేదనగా 'పెద్ద సంఘాన్ని' ఏర్పాటు చేయడం, గాని అలా జరుగలేదు. అందునుబట్టి నేను నిరుత్సాహపడ్డాను. ఆ తరువాత సంఘం చిన్నదైనా, పెద్దదైనా ప్రతి సంఘానికి దేవుడు భిన్నమైన సంకల్పాలను కలిగి వున్నాడని నేను గ్రహించాను. నేను కాపరిగా పనిచేసే సంఘం కొన్నింటిని బాగా చేయగలదు, జీవితంలో పోరాటాన్ని ఎదుర్కొంటున్న వారికి సహాయపడడం, విశ్వాసంలో ఎదిగేలా వారికి బోధించడం. అయితే సౌవార్తీకరణలాంటి విషయంలో మేము వెనుకబడివున్నాం. నేను నా సంఘం కొరకైన దేవుని ప్రణాళికను వెదికినప్పుడు, ఆయన కోరిన దానిమీద దృష్టిని పెట్టగలిగాను.

మా పథకం సంఘాన్ని విస్తరించడం కాక విశ్వాసులు ఎదిగేలా చేయడం. ఎదుగుచున్న సంఘం, దాని కార్యక్రమాలు ద్వారా దేవుడు కోరిన వాటిని సాధించే విధానం కావోచ్చునుగాని అవే అంతిమ లక్ష్యాలు కావు. అనేకమంది గల పెద్ద సంఘము గొప్పే ఎందుకనగా అనేకులను మనం చేరవచ్చును, యేసు అవసరం వున్న వారెందరో వున్నారు. అయితే అనేక సంఘాలు పెద్ద సంఘాలుగా ఎదగవు మరియు వాటి కొరకు కూడా దేవుడు సంకల్పాన్ని, ఉద్దేశాన్ని కలిగి వున్నాడు. మన సమావేశాలకు అనేకమంది హాజరు కావడం బైబిలు లక్ష్యం కాదు గాని ప్రజలను యేసు నొద్దకు తెచ్చి, వారు ఆధ్యాత్మికంగా ఎదిగేలా సహాయపడడం దేవుని సంకల్పం.

మన సంఘంనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో కాపరులు తెలుసుకోవాలి. తరచుగా కాపరి మరో సంఘాన్ని చూసి వారిలా చేస్తే బాగుండునని లేదా తానేమి బాగు చేయాలని ఇష్టపడుతున్నాడో దానిని నెరవేర్చాలని అనుకుంటూ వుంటాడు, అప్పుడు ఆ పని చేయుటకు దేవుని ప్రార్థిస్తాడు. అయితే అనుకున్న ప్రకారం జరుగకపోతే ఎందుకిలా జరగిందని ఆశ్చర్యపడతాడు, కాపరులముగా మనం దేవుని గొఱ్ఱెలను కాయుచున్నాం మరియు ఆయన మార్గంలో వారిని నడిపించాలి. ఆయన జ్ఞానాన్ని మనం వెదకిన యెడల ఆయన మనలను నడిపిస్తాడు. మన పరిచర్య ద్వారా దేవుడు ఏమి సాధించాలనుకుంటున్నాడో మనం తెలుసుకోవాలి మరియు ఆ లక్ష్యమే మనం చేసే ప్రతి పని యొక్క లక్ష్యంగా చేసుకొని పనిచేయాలి.

దేవుడు ఏమి ఆశిస్తున్నాడో తెలుసుకొనుటకు ప్రార్థనే కీలకము. దానియేలు, నెహెమ్యా, యేసు కూడా, దేవుని మార్గదర్శకత్వానికై ఎంతో కాలం ప్రార్థనలో గడిపారు, వారి మనస్సులో, హృదయాలలో దేవుని దర్శనాలను, మార్గాలను పెట్టేలా అనుమతించారు. ఆ విధంగా అనుసరించారు. అందుకే దేవుని స్వరాన్ని వినుట చాలా ప్రాముఖ్యమైనది. (దీని గురించి మరింత సమాచారాలకై 2 అధ్యాయాన్ని చూడుము).

**తాను వెళ్లుచున్నానని నాయకుడు తెలుసుకుంటే, అక్కడికి ఎలా వెళ్లాలో తెలుసు కోవాలి:** జీవితంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి మన సంఘం సహాయపడాలంటే, ఏమి చేస్తే బాగుంటుందో తెలుసుకోవాలి. వారు గ్రహించి, అనుసరించులాగున మనం దేవుని వాక్యాన్ని వారికి బోధించాలి. వారి వ్యక్తిగత అవసరాలను తీర్చేందుకు వారిని వ్యక్తిగతంగా క్రమశిక్షణలో పెట్టాలి. వారికి సాధ్యమైనంత వరకు ప్రజలు సహాయపడేలా, సంఘంలో వున్న వారు ప్రేమతో, స్నేహభావంతో వారిని చేరుకోవాలి. ఆ విధంగా చేయుటకు నేను ప్రజలను ప్రోత్సాహిస్తాను వారికి తగిన విధంగా శిక్షణ ఇస్తాను. తాను వెళ్లుచున్న చోటికి ఎలాగు వెళ్లాలో నాయకుడు తెలుసుకోవాలి.

ఆరంభించుటకు దర్శనాన్ని కలిగి వుండడం ప్రాముఖ్యమైన విషయమే అయితే కూడా నాయకుడు తెలుకొని వుండాలి. కూడికను ఏర్పాటు చేయుటకు సహాయాన్ని, స్థలాన్ని ఏర్పాటు చేసుకొని కార్యక్రమాన్ని నడిపించే వారికి తగిన శిక్షణ ఇవ్వాలి. ఆధ్యాత్మికంగా తమతో వున్నవారికి సహాయపడుటకు ఎలాగు కలిగి పనిచేయాలో నీవు తెలుసుకొని వుండాలి.

జ్ఞాపక ముంచుకొనుము, దేవుని దర్శనాన్ని కలిగి వున్నంత మాత్రానా, దాన్ని చేరుటకు ఎలాగో తెలుసుకున్నంత మాత్రాన అది అంత తేలిక కాదు. ముందుకు కొనసాగుటకు సమర్పణ, ఓరిమి ఎంతో అవసరము. దేవుడు అభ్యంతరాలన్నింటిని తొలగించడు. ఎందుకనగా మనము వాటిని ఎదుర్కొంటూ ఉండగా మనం పరిపక్వత పొందేలా అవి మనకు బోధిస్తాయి. మన ఎదుగుదలకు సహాయకారులుగా దేవుడు వాటిని వాడుతాడు. మనం మొదటి అధ్యాయంలో చూసినట్లుగా దైవిక నాయకునికి ఓరిమి అవసరము (హెబ్రీ 12:1-2). నేలను సిద్ధం చేసి, విత్తనాలు నాటి మొక్కలు ఎదిగేలా శ్రద్ధ చూసే వ్యవసాయదారునిలాంటివారము. ఫలితం వచ్చేదాక ఓపికతో, సహనంతో కనిపెట్టాలి, అయినా పంట మనం అనుకున్నంత ఆశాజనకంగా ఉండకపోవచ్చును.

**తనతో ఇతరులను ఎలాగు తీసుకెళ్లాలో నాయకుడు ఎరిగి ఉండాలి:** నాయకుడు ఎక్కడి కెళ్లాలో, ఏ విధంగా వెళ్లాలో తెలుసుకున్నాక, తనతో ఇతరులను కూడా ఎలా తీసుకెళ్లాలో ఎరిగి ఉండాలి. కొంతమంది నాయకులతో కలిసి పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే వారు తమతో వున్న వారిని ఎంతో వత్తిడికి గురి చేస్తారు. కఠినంగా ఉండి, ఇతరులను ఇబ్బంది పెట్టే నాయకుని ఎవరూ వెంబడించుటకు ఇష్టపడరు చాలామంది నమ్మకంలో దృఢ నమ్మకం గలవారు, దర్శనం గలిగిఉండి, ఎలా దర్శనాన్ని చేరుకోవాలో ఎరిగివుండి రాణించ లేక పోవుచున్నారు. ఎందుకనగా, వారు ఇతరులతో కలిసి పని చేయలేరు. వ్యాపారంలోను, సంఘంలోను ఇది నిజం.

మరికొందరు నాయకులు మరీ నెమ్మదస్థులు గనుక ప్రజలు వెంబడించుటకు వెనకాడుతారు. వారు ప్రజలలో నమ్మకాన్ని ఉంచలేరు. ఎందుకనగా బయటికి వచ్చి సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకోలేరు. నాయకుడు తనతో ఇతరులను కలుపుకొనిపోవాలి. తాను చెప్పేదాంట్లో, చేసేదాంట్లో ఇతరులకు ప్రవేశం కల్పించుట ద్వారా ఈ పనిని నెరవేర్చుతాడు. మనలను ఏ మార్గంలో దేవుడు నడిపిస్తున్నాడో ఆ

మార్గంలో ఇతరులను నడిపించుటకు మన బోధ మరియు మాదిరి ఉపయోగపడాలి. మనలను దేవుడేమి చేయాలని చెప్పాడో ఆ విషయంలో కచ్చితంగానూ, ధైర్యంగా ఉండాలి లేనిచో ఇతరులు మనలను అనుసరించలేరు (1 కొరింథీ 14:8).

మరి కొందరు సహజ నాయకులు, వారి వ్యక్తిత్వం అందుకు అనుగుణంగా ఉంటుంది. ఇతరులను వారు ఆకర్షిస్తారు, ఎక్కడికంటే అక్కడికి వారు నాయకుని వెంబడిస్తారు. దేవుని విధానంలో దేవుని చిత్తాన్ని చేయుటకు వారు సమర్పణ ఉండకపోతే, ఇతరుల శ్రద్ధ వారిలో గర్వాన్ని తీసుకొని వస్తుంది. వారి అహంభావాన్ని పెంచిపోషించుకునేందుకు వారు తమ నాయకత్వ నిపుణతను వాడుకుంటారు. నాయకత్వం తెచ్చే ఆ ప్రజాకర్షణను బట్టి వారు సంతోషిస్తారు. వారు అందరి మన్ననలు పొందాలని కోరుకుంటారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండుమని పౌలు తిమోతిని హెచ్చరిస్తూ ఉన్నాడు. ఇలాంటివి జరగకుండా నాయకుడు తగినంత అనుభవాన్ని కలిగి ఉండాలి అని చెబుతున్నాడు (1 తిమోతి 3:6). కొన్ని సార్లు పరిపక్వత లేనివారు నాయకుని వెంట పరుగెడుతూ ఉంటారు. తన గొఱ్ఱెలను ప్రేమించే కాపరికి ఇది ఎంతో బాధను కలిగిస్తుంది. వారికి కూడా ఇది అపాయకరమే. మంచి నాయకునిగా ఉండుటకు ఇతరులను ఆకర్షించగలగడమే ముఖ్యం కాదు దేవుడు నిర్దేశించిన ప్రకారం మనం నడిపించాల్సి వుంది.

**నాయకునికి నైపుణ్యత అవసరం ఉంది:** దేవుడు కోరిన విధంగా ప్రజలను నడిపించుటకు. నైపుణ్యత అవసరముంది. వారి వ్యక్తిత్వాన్ని బట్టి నాయకత్వం వహించే వారు తరచుగ ఏది ప్రసిద్ధి కెక్కిందో దానిని చేయుటకు శోధింపబడతారు గాని ఏది అవసరమైందో చేయరు. అదేవిధంగా, ప్రజలు దేవునికి సమర్పించుకొనకుండా నాయకునికి అంకితమౌతారు.

కాబట్టి నాయకత్వం సహజంగా నీకు లేకపోతే పర్వాలేదు.. దేవుడు ఏర్పాటు చేసుకున్న అనేకమంది నాయకులకు నాయకత్వ నిపుణత లేదు. నా విషయంలో కూడా ఇది సత్యం. మనం ఆయన మీదే ఆధారపడుతున్నట్లు, మన ద్వారా ఆయన చేసేది, ఆయనే తెలుసుకున్నట్లు దేవుడు ఆవిధంగా చేస్తాడు. నాయకుడు కొన్ని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. ఇతరులలో చక్కగా మాట్లాడగలగడం ఒక నైపుణ్యం. నాయకులందరు మాట్లాడగలరు గాని మనం వెళ్లే మార్గాన్ని సరైన పదాలతో సవరించగలగడం, ప్రజలు దానిని గ్రహించేలా చేసి, మనం చెప్పే దాంతో సమ్మతించేలా

చేయడం అదొక నిపుణత. అది క్రమంగా మనలో అభివృద్ధి చెందుతుంది. నీవు ఏమి చెప్పాలని దాంతో చెప్పేలా, సరైన క్రమంలో చెప్పేలా ఏ విషయాలు అర్థం కాలేదో ఆ విషయాలను ప్రశ్నించి తెలుసుకునేలా ప్రజలను అడిగి తెలుసుకోవాలి. ఎందుకనగా దేవుడు వారి ద్వారా కూడా మాట్లాడుతాడు.

మరొక నైపుణ్యత స్ఫూర్తినివ్వటం, ప్రతివ్యక్తిలోని శ్రేష్ఠమైన దానిని బయటకు తీయగల సామర్థ్యం. ప్రతి వ్యక్తి ముఖ్యమైనవాడే, అందరికి అవసరమైన విశిష్ఠమైన వాటిని ప్రతి ఒక్కరు అందజేస్తారు, ప్రతివ్యక్తి ప్రేమకు, ప్రశంసకు పాత్రుడని భావించాలి. నా సంఘంలో సభ్యులు నన్ను నమ్మి వెంబడించేలా చేసింది, నా ప్రజలు చేస్తున్న దానిని యథార్థంగా సమర్థించి, ప్రోత్సాహించి వారిని కట్టుట వలననే వారు నన్ను వెంబడించాలనుకుంటారు. ఎందుకంటే వారు ప్రేమించబడుచున్నారని, గౌరవించ బడుచున్నారని, వారి అవసరత ఉందని వారు తెలుసుకోవడం వలన. మనమందరము ఆ విషయాన్ని తెలుసుకోవాలి.

నాయకునికి అవసరమైన మరొక నైపుణ్యత, కార్యక్రమాలను ఏర్పాటు చేసి నిర్వహించగలగడం. మనం శిక్షణ ఇచ్చిన వారంత మన యొక్క భారాన్ని పంచుకోవాలసిన అవసరం ఉంది-(7వ అధ్యాయాన్ని చూడుము). మన లక్ష్యాన్ని చేరుటకు సాగుతుండగా, ఒక చోటు నుండి మరో చోటికి కదులుతూ ఉండగా, మనకు సహాయపడు నిమిత్తం పథకాలను తీసుకోవాల్సి వుంది. సవ్యంగా జరిగేలా చిన్న విషయాన్ని కూడా శ్రద్ధగా చూసుకోవల్సి వుంది. ఒకవేళ కాపరి ఈ విషయంలో వెనుకబడి వుంటే భార్యను లేదా మరో నాయకుని సహాయకునిగా, సహాయకారులుగా దేవుడు అనుగ్రహిస్తాడు. ప్రతి నాయకుడు, నిర్వహాకుడు నైపుణ్యతలను అభివృద్ధి చేసుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు.

**నాయకునికి శీలం అవసరం:** సరిగ్గా పనిచేయుటకు నైపుణ్యత కావాలి, గాని మనకు శీలం కూడా కావాలి. మనం చేసేది సరిగ్గా చేయుటకు నైపుణ్యత కావాలి గాని మనమేమై ఉన్నామో దానికై పరిపక్వత కల్గి దేవుని ఆధ్యాత్మిక ప్రజలమై ఉండాలి. నాయకత్వపు నైపుణ్యతలు నేర్చుకోవడం ముఖ్యం గాని మన అనుదిన జీవితంలో యేసువలె మనం మారకుండా ఉండే నైపుణ్యతల వల్ల లాభం లేదు. మొదటి అధ్యాయంలో, కాపరులుగా ఉంటే వారికి దేవుడు నిర్దేశించిన అర్హతలను చూశాము (1తిమో 3:1-7; తీతు 1:5-9). దేవుడిచ్చేది సామర్థ్యం గాని సేవ కొరకు అందుబాటులో ఉండుట మనకు ఎంపిక. మనం ఆధ్యాత్మికంగా ఎదుగుటకు ఇది ఎంతో ముఖ్యమైనదని మొదటి అధ్యాయంలో చూశాము.

ఏదైనా మంచి భవంతి కావాలంటే మంచి పునాది అవసరం వుంది. మన జీవితాలలో కూడా ఇది నిజం. బలమైన భక్తితో కూడిన జీవితం, దైవిక యథార్థత మన పరిచర్యకు గట్టి పునాది. కాపరులుగా మనం ఏమి చేయుటకు ఎదుగుతూ ఉన్నామో అది మనం ఏ విధంగా వున్నామో దానికంటే ముందుండాలి. యథార్థత, విశాల దృక్పథం లేని నాయకుడు, తనకంటే ముందు ఇతరులను గౌరవించని వాడు తప్పక విఫలం చెందుతాడు.

మన సంఘస్థులు, కుటుంబీకులు మనమెలాంటి వారమో చెబుతారు. మనకంటే వారికే మన గురించి బాగా తెలుసు, అందుకే ఒక సంఘానికి నాయకత్వం వహించే ముందు ఇంటి నాయకత్వం వహించడం అవసరం (1 తిమో 3:4–5). మనలను ప్రజలు అనుసరించాలంటే వారు మనలను నమ్మాలి. దేవుడు కోరే దానిని మంచి దానినే మనం చేస్తున్నామని వారు నమ్మాలి. ఒకవేళ మన స్వార్థం కొరకు చేస్తున్నామని వారనుకుంటే వారు మనలను వెంబడించరు.

మనం ఏమందనైతే కాయుచున్నామో వారిని దారాళంగా ప్రేమించాలి. తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రేమించినట్లు ప్రేమించాలి. మనం నడిపించే ప్రజల బలహీనతలను తెలుసుకోవాలి. వాటిని జయించుటకు సహాయపడాలి. అంతేగాక వారు బలాలను కూడా తెలుసుకొని వాటిని సరిగ్గా వాడే విధంగా ప్రోత్సహించాలి. కోపం, భయం, ద్వేషం, స్వార్థంతో నిండి వుంటే, ప్రజలు నిన్ను వెంబడించరు. మనం యేసును అనుసరిస్తున్నాము ఎందుకంటే మనం ఆయనను గౌరవిస్తున్నాం, మన జీవితంలో ఆయన నాయకత్వానికి స్పందిస్తున్నాం.

చాలామంది పడిపోవుటకు కారణం, గర్వం, వారు తప్పులు చేసినప్పుడు ఒప్పుకొని, వాటి నుండి గుణపాఠాన్ని నేర్చుకోకుండా, ఇతరులను నిందిస్తారు. వారు సరిదిద్దుకొనుటకు ఇష్టపడరు, నేర్చుకొనుటకు ఇష్టపడరు లెక్క చెప్పాల్సిన వ్యక్తి వారికి లేదు, వారిని నడిపించే పరిపక్వత చెందిన వ్యక్తి వారికి లేదు.

**నిజమైన నాయకత్వం సాత్వీకతను కోరుతుంది:** యేసు శిష్యులు పాదాలను కడిగాడు (యోహాను13), దావీదు యథార్థతో నడిపించాడు (కీర్తనలు 78:72). నాయకత్వంలో పైకి వెళ్తున్న కొద్దీ మన ప్రవర్తన ఎదుగుదలలో లోతుగా వెళ్లాలి మన పరిచర్య ఎదుగుతున్న కొద్దీ, మన హృదయాలు కూడా విశాలం కావాలి. మనం అనుకున్నట్లు మన పరిచర్య ఎదగకపోతే అది మనం దేవునివైపు మళ్లీ మన ప్రవర్తన పెంపొందించు కునేలా చేయాలి!

కాపరిగా, నాయకునిగా, మనం ఎదుగుచుండగా అందరూ చూసేలా ప్రజల ముందే ఉంటాం. వత్తిడిని మనం ఎలా ఎదుర్కొంటున్నామో, అపజయాన్ని అనుదిన సమస్యలను ఎలా ఎదుర్కొంటున్నామో చూస్తారు. దేవుని యందు నమ్మకం పెట్టుకొనుటకు ఇవి అవకాశాలు, మన మాదిరిని నుండి ప్రజలను నేర్చుకొనివ్వాలి. ఆయన కొరకు నాయకునిగా ఉండడం తేలికని దేవుడు వాగ్దానం చేయలేదు. ఆయన వెళ్లినట్లే మనం కఠిన శ్రమల గుండా వెళ్లాలి, ఏది ఏమైనా ఆయనకు నమ్మకంగా ఉండునట్లు తీర్మానించు కోవాలి.

నాయకునికి ప్రాధాన్యత తెలిసి ఉండాలి మనం చేయుటకు వున్న సమయం కంటే మరింత ఎక్కువగా మనం సమయాన్ని సద్వినియోగ చేసుకోవచ్చును. ఏఏ విషయాలు ప్రాముఖ్యమైనవో తెలుసుకుని వాటి మీదే దృష్టిని పెట్టేలా మంచి నాయకుడుని ఎంపిక చేయాలి. మనం ఏదో ఒకటి చేయగలం. గనుక, అది మంచిది గనుక దాని కొరకు సమయాన్ని కేటాయించడం కాకుండా, ఏది శ్రేష్ఠమైనదో తెలుసుకొనుటకు వాడుటకు జ్ఞానం మనకు కావాలి. డబ్బు వలె సమయం కూడా ఒక్కసారే వాడుటకు పనికొస్తుంది. కాబట్టి వాడాలి, తరచుగా ప్రజలకు, వారి మనవులకు – 'నో' అని చెప్పాల్సి ఉంటుంది. మనం ఏమి చేయాలని ఇతరులు అనుకుంటారో దానిని చేయకుండా ఉండడం ఎంతో కఠినం గాని, ఒక రోజున దేవుని యెదుట నిలబడి నీవు సమయాన్ని ప్రజలను ఎలాగు వాడావో లెక్క అప్ప చెప్పాల్సి వుంది. ఇతరులు ఇప్పుడు ఆలోచించే దానికంటే ఆయన ఏమనుకుంటున్నారో అది ముఖ్యమైనది–మంచి వాటికి 'నో' అని చెప్పుటకు నేర్చుకుంటే శ్రేష్ఠమైన వాటిమీద దృష్టిని పెట్టగలుగుతాం. అనగా దేవుడు ఆశించే వాటిమీద, మనం ఈ గ్రంథంలో మాట్లాడే వాటిమీద.

మంచి నాయకుడగుటకు సమయం పడుతుంది, అది జీవితాంతం కొనసాగే ప్రక్రియ. నాయకుడైన యేసువలే మారుటకు నాయకులుగా మన స్థానాన్ని దేవుడు వాడుకుంటారు (ఫిలిపీ 1:6).

**డి. మన సంఘం నుండి దేవుడేమి ఆశిస్తున్నాడు:** కాపరులుగా మన సంఘాన్ని పర్యవేక్షించి నడిపించాలని దేవుడు మననుండి ఆశిస్తున్నాడు. అయితే ఏ దిశలో? సంఘంనుండి దేవుడు ఏమి కోరుతున్నాడు? ఎక్కడికెళ్తున్నాడో నాయకునికి తెలుసు గాని, సంఘంలో దేవుడు ఎక్కడికి వెళ్లాలని కోరుతున్నాడు? సంఘం ఏవిధంగా ఉండాలి? మన సమయాల్లో ప్రాధాన్యకరమైనవి ఏమి ఆశిస్తున్నాడో తెలుసుకొనుటకు మన సంఘంనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో తెలుసుకోవాలసిన అవసరం ఉంది.


ప్రతి కాపరి ఎలాగు భిన్నమైన వాడో అలాగే సంఘాలు కూడా భిన్నమైనవి. అయితే ప్రతి సంఘానికి కొన్ని ప్రాథమిక విధులు ఉన్నవి. సంఘం నుండి దేవుడేమి ఆశిస్తున్నాడో చూద్దాం–**"సంఘం"–నిర్వచనం–** బైబిలులో 'సంఘం' అనే పదం రెండు అర్థాలుతో వాడబడింది–యేసు ఈ భూమి మీద వుండినప్పటి నుండి ఆయన తిరిగి వచ్చేంత వరకు దేవుని యొద్దకు వచ్చిన క్రైస్తవులను పేర్కొనుటకు వాడింది ఒకటి (ఎఫెసీ 5:25; కొలొ 1:18). దీనినే క్రీస్తు శరీరము అంటారు (1 కొరింథీ 12:27; ఎఫెసీ 4:12). ఇది సార్వత్రిక సంఘం. ఇందులో సర్వదేశాలకు చెందిన క్రైస్తవులు ఉంటారు. స్థానిక సంఘంలో వున్న క్రైస్తవుల గుంపును చర్చ్‌గా పిలువడం రెండో విధంగా వాడబడింది. ఉదా: రోమ్ సంఘం, కొరింథీ సంఘం, మనం మాట్లాడబోతున్నది స్థానిక విశ్వాసులు గుంపును గురించి. ఎక్కడ ఇద్దరు ముగ్గురు నా నామం పేరట కూడుతారో అక్కడ నేను మీ మధ్యలో ఉంటానని యేసు చెప్పెను (మత్తయి 18:20). సంఘం అని పిలుచుటకు ఇద్దరు లేదా ముగ్గురు క్రైస్తవులు ఉంటే చాలు. దేవుడే ఒక నాయకుని, కాపరిని మందను నడిపించుటకు కాపరిగా సమకూర్చుతాడు. క్రొత్త నిబంధనలో కొన్ని సంఘాలు సమాజ మందిరంలో కూడుకునేవి, అవి చాలా చిన్నవి. వారి మధ్య అధికమైనప్పుడు, ఇరవై ముప్పై మంది ఉంటే, గదిలో పట్టకపోతే రెండు గుంపులుగా విడిపోయేవారు.ఆ విధంగా విస్తరించే వారు.

**సంఘ యజమాని:** యేసే సంఘానికి యజమాని (ఎఫెసీ 1:22; 5:23; కొలొ1:18). ఆయనే నిజమైన నాయకుడు. ప్రణాళిక సిద్ధం చేసేవాడు. ఆయన గొఱ్ఱెలలో కొన్నింటిని కాసే సహాయ కాపరులం మనం, ఆయన ఏవిధంగా కాస్తాడో ఆ విధంగా కాసే ఆధిక్యత గలిగిన వారం. సంఘ నాయకులను లేవనెత్తే (అపో.కా20:28), సంఘానికి కృపా వరాలనిచ్చే (ఎఫెసీ 4:11), ప్రకటించుటకు శక్తినిచ్చే (1 థెస్స 1:5), సత్యంలోకి విశ్వాసులను నడిపించే (యోహా 16:13), ఆరాధనను స్ఫూర్తినిచ్చే (ఎఫెసీ 2:18), ప్రార్థనకు ప్రేరేపించే (రోమా 8:26–27) మరియు సమస్త విషయాలలో మనలను నడిపించే పరిశుద్ధాత్ముని ద్వారా యేసు సంఘాన్ని నడిపిస్తాడు.(అ.కా. 3:2,16:6–7)

**సంఘం యొక్క ఉద్దేశము:** దేవుడు మననుండి ఏమి ఆశిస్తున్నాడో! బైబిలు స్పష్టంగా చూపిస్తుంది. ఆరంభ సంఘం కూడుకున్నప్పుడు బోధన, ఆరాధన, సహవాసం ఉండేది (అ.కా. 2:42). నేడు కూడా దేవుడు ఆశించేది ఇదే.

సంఘం వాక్యాన్ని **బోధించాలి.** మనతో దేవుడు మాట్లాడే విధానం అదే. ఆయన వాక్యాన్ని బోధించమని యేసు మనకు ఆజ్ఞ ఇచ్చెను (మత్తయి 28:19-20). దేవుని వాక్యం పట్ల అజ్ఞానం చేతనే హవ్వ శోధింపబడెను. యేసు శోధనను బైబిలును ఎరిగి, వక్కానించుట ద్వారా ఎదిరించెను. ఎలా ఎదిరించాలి అనే విషయంలో విపులంగా అధ్యాయం -5లో చూద్దాం.

**లోపల:**




బయట: సౌవార్తీకరణ

దేవుడు మనతో బోధన ద్వారా మాట్లాడుతాడు అయితే మనం దేవునితో **ఆరాధన** మరియు **ప్రార్థన** ద్వారా మాట్లాడుతాం. మనం కూడినప్పుడు తన ప్రజల నుండి దేవుడు ఆశించేది ఇదే. మనం కూడినప్పుడు ఇది చాలా ప్రాముఖ్యమైన భాగము.

ఆయన చెప్పేది వినాలని, ఆయనతో మనం మాట్లాడాలని దేవుడు ఆశిస్తున్నాడు. అంతేగాక, ఒకరినొకరు మాట్లాడుకోవాలని కూడా - **సహవాసాన్ని** కూడా ఆయన ఆశిస్తున్నాడు. క్రైస్తవులు ఒకరునొకరు సహాయం చేసుకోవాలి, ప్రోత్సహించుకోవాలి మరియు బలపరచుకోవాలి (హెబ్రీ 10:25). తన శిష్యులతో సహవాసం యేసుకు అపారమైనదిగా ఉండెను. సంఘంగా కూడుట ద్వారా ఇతర క్రైస్తవులను గురించి తెలుసుకునే అవకాశం మనకు దొరుకుతుంది.

కాబట్టి మనం కూడినప్పుడు దేవుడు మననుండి బోధన (దేవుని మాట్లాడుట) మరియు సహవాసాలను (ఇతరులతో మాట్లాడుట) ఆశిస్తున్నాడు. అంతేగాక, మన గుంపులో ఇంకా చేరని వారిని కూడా చేరాలి, **దీనినే సౌవార్తీకరణ అంటారు** (మత్తయి 28:19-20; అపొ. 1:9).

**లోపల:** ప్రతి సంఘం ఈ నాలుగింటిని చేయాలి, అయితే అన్నింటిని చక్కగా చేయకపోవచ్చును. ఏదో ఒక దాంట్లో బలహీనపరచబడవచ్చును. కాపరి ఏ విషయంలో

బలంగా ఉంటాడో, తరచుగా సంఘం కూడా ఆ విషయంలో బలంగా ఉంటుంది. కాపరి ఏ విషయంలో బలహీనంగా ఉంటాడో, సంఘం కూడా విషయంలో బలహీనంగా ఉంటుంది. నేను కాపరిగా వున్న సంఘం, బోధన, సహవాసం ఆ విషయంలో బలంగా ఉంది. దేవుడు నాకిచ్చిన వరం – బోధన కాబట్టి దానినే నేను ఎక్కువగా చేస్తుంటాను. చాలామంది వరాలు ఏవనగా సహాయపడుట, సేవచేయుట, ఆతిథ్యమిచ్చుట కాబట్టి. అట్టివారు నిజమైన సహవాసాన్ని ఇతరులకు అందిస్తారు. ప్రార్థన, ఆరాధనలో మేము బలహీనులముగా ఉన్నాం. ఈ విషయంలో మేము ఎంతో కృషి చేసినప్పటికీ, సౌవార్తీకరణలో ఇంకా బలహీనులం. మేము సువార్త చాటించాలని ప్రయత్నిస్తాం గాని ఆ విషయంలో బలంగా లేము ఇతర సంఘాలు సౌవార్తీకరణలో బలంగా ఉన్నాయి. అయితే వారు శిష్యత్వం, సలహాలివ్వడంలో బలహీనంగా ఉంటారు. అట్టి వాటిలో మేము సహాయం చేయగలం.

కృపావరాలను మనం చూసినట్లయితే అనేక అవయవాలు గల శరీరం కలిసికట్టుగా వివిధ విధులను ఎలా నిర్వర్తిస్తుందో అలాగే ప్రతి సంఘం వైవిధ్యాలతో కూడిన ప్రజలను కలిగి వుంది (రోమా 12:3–9). వారు కలిసి పనిచేయులాగున, అందరి ప్రయోజనం నిమిత్తం వారి వరాలను పంచుకునేలా దేవుడు వివిధ వరాలను ప్రజలకు అనుగ్రహిస్తాడు. సమీపంగా వున్న సంఘాల విషయంలో కూడా ఇది వాస్తవం. కొందరు కొన్ని విషయంలో బలంగాను, మరికొందరు మరి కొన్ని విషయాల్లో బలంగాను ఉంటారు. అందరం కలిసి బోధన, ఆరాధన, ప్రార్థన మరియు సౌవార్తీకరణ అనే నాలుగు అంశాలను సాధించగలుగుతాము. అందుకే కాపరి ప్రతి ఒక్కరి గురించి తెలుసుకోవాలి, సంఘాలు కలిసి పనిచేయాలి, ఒకరు పోటీపడకుండా) (1 కొరింథీ 3:8–9). మనమంతా క్రీస్తు శరీరంలోని అవయవములం!

**సంఘ నాయకుడు:** స్థానిక సంఘంలో రెండు నాయకులు గ్రూపులను బైబిలు గుర్తిస్తుంది. కొందరు ఆధ్యాత్మిక నాయకత్వాన్ని అందిస్తారు. వారిని **పెద్దలు** అని పిలుస్తారు. ఇందులో బోధించేవారు, ప్రజల ఆధ్యాత్మిక అవసరాలతో సహాయపడే ఇతరులు మరియు కాపరి కూడా ఉంటారు. సంఘము యొక్క భౌతికావసరాలను తీర్చే గ్రూపును, **డీకెన్స్** అంటారు. వారు డబ్బు , బిల్డింగ్, ఆస్తిపాస్తుల వ్యవహారాలను చూసుకుంటారు (సంఘానికి ఇవి వుంటే) అవసరంలో వున్న వారికి ఆహారాన్ని వస్త్రాలను పంచిపెడతారు. సాధ్యనమైనంత వరకు ఇతరులకు సహాయపడతారు. ఈ స్థానాలన్నియు ఆధ్యాత్మికంగా బలంగా వున్న వారిచే భర్తీ చేయబడాలి(1 తిమోతి 2:11–15). స్త్రీలు కూడా ఈ వరాలను పొంది ఈ

స్థానాలలో బిడ్డలకు, స్త్రీలకు పరిచర్య చేయవచ్చును. పురుషులైన నాయకులకు వారు తగిన విధంగా సహాయపడవచ్చును. పురుషుడైన కాపరికంటే ఈ స్త్రీలు స్త్రీలకు, బిడ్డలకు ఎంతో ప్రభావబరితంగా సేవచేయగలరు. కాబట్టి వారు ఏ రంగంలో వరాలను కలిగి వున్నారో ఆ రంగంలో స్త్రీలకు, బిడ్డలకు పరిచర్య చేయగలుగునట్లు అనుమతినిచ్చి, తగిన శిక్షణను ఇవ్వాలి.

నాయకత్వపు స్థానంలో వున్నవారు క్రొత్త నాయకులకు శిక్షణ ఇచ్చి నియమించాలి. నాయకులకు ఓటు వేసి ఎన్నుకునే అవకాశం సంఘాలలో ఉంది. అయితే నూతన నిబంధనలో అలాంటి ఎన్నిక పద్దతి లేదు. అవసరం ఏముందో నాయకులకు తెలుసు. నూతన నాయకత్వపు స్థానాలలో దేవుడు ఉంచుతున్న వారిలో ఏమి చూడాలో వారికి తెలుసు. కాబట్టి ప్రస్తుతం వున్న నాయకులు క్రొత్తవారిని నియమిస్తే మంచిది. ఒక్కటి మాత్రం గుర్తించుకొనుము, పౌలు చెప్పినట్లు క్రొత్త విశ్వాసులకు నాయకత్వాన్ని అప్పగించవద్దు (1 తిమోతి 5:22) గాని విశ్వాసంలో ఎదుగుతూ పరిపక్వత చెందుచున్న వారిని నియమించాలి.

**సంఘం పరిపాలన:** నేడు అనేక సంఘ సంస్థలు ఉన్నవి. అన్ని సంఘాలకు ఒకే రకమైన విధానాన్ని బైబిలు స్పష్టం చేయలేదు. వారికి ఏది శ్రేష్టమో తెలుసుకొనుటకు ప్రతి ఒక్కరు దేవుని నడిపింపును వెదకాలి. కొన్ని ముఖ్యమైన సంఘ పరిపాలన విధానాలు ఇవి.

**1. ఏకవ్యక్తి పరిపాలన:** ఒకే వ్యక్తి ఒకటి లేదా అనేక సంఘాలను పాలిస్తాడు. ఎప్పిస్కోపిల్, రోమన్ కాథోలిక్, మెథెడిస్ట్ మరియు ఈస్టర్న్ ఆర్థోడక్స్ సంఘాలు ఇలాంటి పరిపాలన విధానాన్ని కలిగి ఉంటాయి.

**2. ప్రాతినిధ్య పరిపాలన విధానం:** సంఘ సభ్యులు కొంతమందిని ఎంపిక చేసి బోర్డ్‌గా ఏర్పాటు చేస్తారు, వారు పరిపాలన చేస్తారు. ప్రెస్‌బిటేరియన్స్ మరియు రిఫార్మ్డ్ సంఘాలు ఇలాంటి విధానాన్ని అవలంభిస్తాయి.

**3. కాంగ్రిగేషనల్ పరిపాలన:** సంఘ సభ్యులందరు కలిసి చేసే పాలన – ప్రతి సభ్యుడు సమాన అధికారాన్ని కలిగి వుండి, ప్రతి నిర్ణయంలో పాలు పొందే విధానం. బాప్టిస్టులు, క్రీస్తు శిష్యులు, కాంగ్రిగేషన్‌ల సంఘాలు ఈ విధానాన్ని పాటిస్తాయి.

**4. ఎలాంటి పరిపాలన పద్ధతి లేని సంఘాలు:** ఈవిధానాన్ని బ్రదరన్ లాంటి సంఘాలు ఆచరిస్తాయి.ఎలాటి పరిపాలనను బైబిలు నిర్దేశించదు గాని దేవుడు స్పష్టం చేస్తున్న దేమిటంటే తన దృష్టిలో అందరూ సమానమే(1 పేతురు 2:5), ప్రతి ఒక్కరూ నేరుగా

దేవుడు యొద్దకు వెళ్లాలి. దేవునిలో సంబంధాన్ని కలిగి ఉండుటకు మరొక మధ్యవర్తి అవసరం లేదు (1 పేతురు 2:9). నేను బాపిస్టును గనుక మాదే మంచి పరిపాలన విధానం అనుకుంటాను. ఇది ఆదిమ సంఘం పరిపాలన విధానానికి దగ్గరగా వున్న విధానం, అయితే సంఘంలో తమకు నచ్చిన విధానాన్ని అవలంభించే అవకాశం అందరికి ఉంది.

**కాపరి పాత్ర:** సంఘము కుటుంబంలాంటిది, కాపరి గుంపుకు తండ్రిలాంటివాడు (1 తిమో 3:4-5). అంటే, ప్రతి ఒక్కరిని అతడు ప్రేమతోను గౌరవంతోను చూడాలి. జరుగుచున్న వాటన్నింటిని పర్యవేక్షించి, బాధ్యత గురించి దేవునికి లెక్క యొప్పజెప్పాల్సి వుంది (హెబ్రీ 13:17). యేసే మన మాదిరి తనను అనుసరించిన వారితో యేసు ఏ విధంగా వ్యవహరించాడో మనకు అప్పగించిన మందను ఆ విధంగానే చూడాలి. ఆయన జీవితాన్ని అధ్యయనం చేసి అనుకరించేందుకు ప్రయత్నించాలి. అన్నింటిలోను ఆయనే పరిపూర్ణ మాదిరి.

**సంఘానికి డబ్బులిచ్చుట:** పాత నిబంధనలో యూదులు దశమ భాగాన్ని నివ్వాలి (ఆదాయంలో పదోవవంతు) అయితే క్రొత్త నిబంధనలో ఎంత ఇవ్వాలని చెప్పలేదు (1 కొరింథీ 16:1-2). దేవుడు వారిని నడిపించిన కొద్ది ప్రతి ఒక్కరూ ఇవ్వాలి అని పౌలు చెబుతున్నాడు (2 కొరింథీ 9:6-7). మనం ఇచ్చే డబ్బుకంటే ఇచ్చేటప్పుడు మన వైఖరి ముఖ్యమైనదని యేసు స్పష్టం చేశాడు (మార్కు-12:41-44). నేను వ్యక్తిగతంగా దశమభాగం ఆరంభ కానుకగా వాడతాను. సామర్థ్యంగల వారు ఎక్కువగా ఇవ్వాలి. అయితే ధర్మశాస్త్ర ప్రకారం చేస్తున్నట్లు ఇవ్వకూడదు. దేవుడిచ్చిన దానికి కృతజ్ఞతతో, ప్రేమపూర్వకంగా ఇవ్వాలి. కొందరు దశమభాగాన్ని ఇవ్వలేరు. అది ఫర్వాలేదు. దేవునికి వనరులు తెలుసు. ఇచ్చేవారి హృదయాలు కూడా తెలుసు.

**కాపరులకు ఆర్థిక సహాయం:** కాపరి సహాయార్థం సంఘం సమకూర్చాలని దేవుడు ఆశిస్తున్నాడు. తాను జీవనోపాధి కొరకు సమయాన్ని వాడుకోకుండా పూర్తి కాలం సేవ చేయుటకు ఇది ఉపయోగపడుతుంది (1 తిమో 5:17-18, ద్వితి 25:4; 24:15). కొన్ని సంఘాలు చాలా చిన్నవి, మరికొన్ని పెద్దవి గనుక కాపరిని పోషించలేవు. అయితే ప్రజలయొద్ద డబ్బు వుండి కూడా ఇవ్వకపోతే అది తప్పు. కాపరులు లోభులై ఉండకూడదు (1 పేతురు 5:1-4), డబ్బును ప్రేమించకూడదు (1 తిమో 3:3, 6:10) అయితే కుటుంబ అవసరాలకై డబ్బు అవసరత ఉంది.

సంఘంలో ప్రజలు ఎలాంటి ఆర్థిక స్థాయిలో ఉన్నారో కాపరిగూడా అదే స్థాయిలో జీవించాలి. కొన్ని సంఘాలు కాపరి పేదరికంలో జీవించాలి, విశ్వాసంతో జీవించాలి అని భావిస్తాయి. అయితే దేవుడు ఆ విధానాన్ని హర్షించడు. సంఘంలో వున్న సభ్యులు ఎలాంటి ప్రమాణాన్ని అవలంభిస్తున్నారో కాపరి కూడా అలాంటి ప్రమాణంలోనే జీవించాలి. దీనిని సభ్యులకు బోధించడం కాపరికి కష్టమే, తాను పూర్తికాలం సేవ చేయుటకు ఇవ్వమని చెప్పడం కష్టమేగాని వారికున్న డబ్బుపట్ల మంచి గృహ నిర్వాకులై ఉండాలని మన ప్రజలకు బోధించాలి, ఇందులో కాపరి, అతని కుటుంబ సంక్షేమం కూడా ఇమిడి వుంది.

**బాప్తిస్మం యొక్క ప్రాధాన్యత:** పెద్దవారి బాప్తిస్మము నీటిలో ముంచడం-యేసుతో చనిపోయి, ఆయనలో తిరిగి జన్మించుటకు సాదృశ్యంగా ఉంది (రోమా 6:1-4, కొలొ 2:10-12). ఇది రక్షణ నుండి ఏమి తీయదు, రక్షణకేది కలపదు. ఇందులో మ్యాజిక్, మర్మమేమిలేదు. బహిరంగ సాక్ష్యానికి సాదృశ్యంగా ఉంది. ఒక వ్యక్తి హృదయంలో జరిగిన దానికి స్వార్థం కోసం చనిపోయి దేవుని కొరకు జీవించే జీవనశైలికి గుర్తు. విశ్వాసానికి అతిముఖ్యమైన సాక్ష్యం ఇది. రక్షణ పొందాక, జీవితంలో ఒక్కసారే బాప్తిస్మం తీసుకోవాలి. బాప్తిస్మమిచ్చే యోహాను ముంచుట ద్వారా బాప్తిస్మ మిచ్చెను. యేసు బాప్తిస్మము పొందినప్పుడు, నీటిలో ముంచబడెను (మత్తయి 3:6-16), ఆది సంఘము ముంచడం సాంప్రదాయాన్నే పాటించెను (అపొ.కా 8:36).

ఆది సంఘంలో యూదుడెవరైన బాప్తిస్మం పొందితే ఆ కుటుంబంలో నుండి వారిని వెలివేసేవారు. యేసును అనుసరించడం అవమానకరమైన విషయం అని భావించి కుటుంబీకులు ఆ వ్యక్తిని తిరస్కరించేవారు. చనిపోయిన వారితో ఒకనిగా లెక్కించేవారు. వారి వస్తువులకు సమాధి కార్యక్రమాన్ని నిర్వహించేవారు. వారితో ఎవ్వరు మాట్లాడేవారు కాదు, సంబంధాన్ని కలిగి వుండేవారు కాదు. బాప్తిస్మం తీసుకునే వ్యక్తి జీవితంలో అదొక ప్రాముక్యమైన విశ్వాసపు అడుగు. ఇలాంటి సమర్పణ చేసుకున్నవారిని దేవుడు ఘనపరిచి ఆధ్యాత్మికంగా వారిని దీవిస్తాడు.

**ప్రభుభోజనం యొక్క ప్రాముఖ్యత:** బాప్తిస్మంతో పాటు ప్రభువు బల్లలో పాలు పొందుట కూడ ప్రాముఖ్యమైనదే. బాప్తిస్మం జీవితంలో ఒక్కసారే జరిగితే ప్రభువు బల్లలో పాలు పొందుట అనేకసార్లు జరుగును. కొన్ని సంఘాలు వారానికోసారి, మరికొందరు నెలకోసారి ఇలాగు జరుపుకుంటారు. ఎప్పుడెప్పుడు పాలు పొందాలి అని బైబిలు చెప్పలేదు. ఆదిమ

సంఘం వారు కలుసుకున్నప్పుడల్లా ప్రభువు బల్లలో పాలు పొందారు గాని అది అందరికి సహవాస భోజనంలో ఒక భాగంగా జరిగిందనిపిస్తుంది అది అనుసరించాల్సిన మాదిరి కాదు. ఆయన నలగగొట్టబడిన శరీరానికి, రక్షణ కొరకు చిందించబడిన రక్తానికి జ్ఞాపకార్థంగా ప్రభుబల్ల ఉంది. రొట్టెను పానీయాన్ని ఏ విధంగా స్వీకరిస్తామో అదే విధంగా రక్షణను కూడా స్వీకరించాము మరొకరు దానికొసం వెల చెల్లించారు గాని మనకు మనమే స్వీకరించాలి. ఇది కూడా అంతరంగంలో జరిగిన దానికి బాహ్యమైన దృశ్యమే. రొట్టెను, పానీయాన్ని ఏది మార్చదు, ఇది చేయుట ద్వారా ప్రత్యేకమైన కృపేమి దొరకదు. రక్షింపబడిన ప్రతివారు బల్లలో పాలు పొందవచ్చును. దీనిని పాటించినప్పుడు పొందిన ఆయన సమకూర్పునుబట్టి దేవుని ఆరాధించుటకు ఆయనను జ్ఞాపకం చేసుకొనుటకు ఇది సహాయం చేస్తుంది. అయితే ఇందులో పాలు పొందేటప్పుడు తమ జీవితంలో పాపం లేదని నిర్ధారణకు రావాలి (1 కొరింథీ 11:23-32)

**దేవుడేమి ఆశిస్తున్నాడు:** ఒక ఇంటిలో తండ్రి లేక ఒక స్కూల్‌లో ప్రిన్సిపాల్ వలె సంఘంలో వున్న ప్రజలను నడిపించి, పర్యవేక్షించాలని కాపరులనుండి దేవుడు ఆశిస్తున్నాడు. మనం ఎక్కడికి వెళ్తున్నామో ఎరిగి, ఇతరులను మనతో ఎలా తీసుకొనిపోవాలో తెలుసుకోవాలని ఆశిస్తున్నారు. మన సంఘాలు బోధన, ఆరాధన, ప్రార్థన, సహవాసం మరియు సౌవార్తీకరణ లక్షణాలను కలిగి ఉండాలని కోరుతున్నారు.

**దీనిని గురించి ఆలోచించుము.**

- నాయకత్వంలో నీ బలాలు ఏ రంగంలో వున్నవి? నీవు ఏ విధంగా మంచి నాయకుడివి?
- నాయకత్వంలో నీ బలహీనతలు ఏ రంగంలో వున్నవి? నాయకునిగా నీవు ఏ విధంగా అభివృద్ధి చెందాలనుకుంటున్నావు?
- నీ కుటుంబాన్ని నడిపించాలని దేవుడు కోరుతున్నాడు? వారిపట్ల నీ లక్ష్యం ఏమిటి? నీ సంఘాన్ని నీవు ఎక్కడికి నడిపించాలని దేవుడు కోరుచున్నాడు? వారి కొరకు నీ లక్ష్యం ఏమిటి?
- నీ సంఘంలో ఏ ఏ విషయాల్లో బలమైనది? దేంట్లో ఏ ఏ విషయాల్లో బలహీనమైనది?
- బోధన, ఆరాధన మరియు ప్రార్థన, సహవాసం, సౌవార్తీకరణ-

ప్రస్తుతం దేని విషయంలో దృష్టి పెట్టమని దేవుడు కోరుతున్నాడు? హెబ్రీ 13:17 చదువుము–

ఆయన ఇచ్చే వాటిని ఏ విధంగా వాడింది ప్రతి ఒక్కరూ దేవునికి లెక్క యొప్ప జెప్పాల్సి వుందని బైబిలు చెబుతుంది (లూకా 16:2; రోమా 14:12). దీనికి మన రక్షణకు ఎలాంటి సంబంధం లేదు. ఎందుకనగా అది భద్రంగా వుంది (రోమా 8:1 యోహాను 10).

జీవితంలో మనం ఆయనపట్ల ఎంత నమ్మకంగా వున్నామో దానిని బట్టి దేవుడు మనలను దీవించి ప్రతిఫలాన్నిస్తాడు (1కొరింథీ 3:10–15). కఠిన పరిస్థితిలో నీవు నమ్మకంగా వున్న సమయాలను నీవు గుర్తించగలవా? కాపరిగా పనిచేయడం నీకు ఆనందాన్నిస్తుందా? లేదా ఎప్పుడు భారమనిపిస్తుంది?

ఆయన కోరిన విధంగా నడిపించుటకు సహాయం చేయుమని దేవుని ప్రార్థించి అడుగుము: ఆయన కోరిన మార్గంలో నడిపించమని అడుగుము. కాపరిగా వుండే ఆధిక్యత కొరకు ఆయనకు వందనాలు చెల్లించుము.

# 4. తన గొఱ్ఱెలను సంరక్షించమని దేవుడు మన నుండి ఆశిస్తున్నాడు

**ఈ అధ్యాయంలో ముఖ్యమైన ఆలోచన:** సంఘంలో వున్న ప్రజలు వాస్తవానికి దేవుని గొఱ్ఱెలని ప్రతికాపరి గుర్తించాలని దేవుడు ఆశిస్తున్నాడు. తప్పుడు బోధ నుండి, అబద్ధ బోధకుల నుండి, సాతాను మరియు దయ్యాల నుండి, పాపం నుండి కాపరి వారిని సంరక్షిస్తూ ఉండాలి.

ఉత్తర ఆఫ్రికాలోని కోతులను పట్టేవారు తెలివైన విధానాన్ని వాడుతారు. కొన్ని సొరకాయ బుర్రలో నుండి బాదం పలుకులతో నింపి గట్టిగా ఒక చెట్టు కొమ్మకు కడతారు. ప్రతి కొమ్మకు కోతి పంజా పట్టేంత రంధ్రం ఉంటుంది. ఆకలిలో ఉన్న కోతులు ఈ కాయల పలుకులను చూసి వాటిని తీసుకొని తినుటకు ప్రయత్నించినప్పుడు , పంజాను లోపలికి చొప్పించ గలుగుతుంది గాని బయటికి లాగేసుకోలేదు ఆ విధంగా తన్నుకులాడుతూ ఉంటుంది, అది బంధించబడుతుంది.

ఈనాడు అనేకమంది క్రైస్తవులకు జరిగేది ఇదే. పాపం చేయుటకు శోధన, అబద్ధ బోధలు, అబద్ధ బోధకులు సాతాను వారిని బంధించి ఓడించాలని పన్నాగం పన్నుతూ ఉంటాడు. వాటికవే సంరక్షించుకోలేవు, గనుక గొఱ్ఱెలకు సంరక్షణ అవసరం. ఎగురులేవు, పోరాడలేవు, దాగుకోలేవు, లేదా వేగంగా పరుగెత్త లేవు. తన గొఱ్ఱెలను హెచ్చరించి సంరక్షించేలా దేవుడు కాపరులను వాడుకుంటాడు. మన నుండి ఆయన ఆశించే విధుల్లో అదొకటి.

**ఎ. గొఱ్ఱెల కాపరిగా కాపరి:** కాపరులను గుర్తించుటకు దేవుడు వాడే కొన్ని పేర్లను గత అధ్యాయంలో మనం చూశాము. ఇక్కడ మరోపేరును చూద్దాం–'కాపరి' అనే ఆ మాటకు అర్థం గొఱ్ఱెల కాపరి. మనం చేసే పనులను ఈ మాట చక్కగా వర్ణిస్తుంది. యేసుకాలంలో ప్రజలు గొఱ్ఱెల కాపరులు చేసే పనిని గుర్తించి బాగా ఎరుగుదురు. పాత నిబంధనలో కూడా ఈ ఆలోచన సర్వసాధారణ విషయం.

మనం గొఱ్ఱెలాంటి వారమని దేవుడు చెబుతున్నాడు (యెషయా 53:6) మరియు ఆయన మన కాపరి (కీర్తనలు 23). ఆయన మంచి కాపరి (యోహాను 10:11,14), ప్రధాన కాపరి (1 పేతురు 5:4), గొప్ప కాపరి (హెబ్రీ 13:20; మీ కా 5:4). మన గొఱ్ఱెల కాపరిగా ఆయనకు మన గురించి తెలుసు (యోహాను 10:14,27), ఆయన

మనలను పిలుస్తాడు (యోహాను 10:3), సమకూర్చుతాడు (యోహాను 10:16; యెషయా 40:11), నడిపిస్తాడు (యోహాను 10:3-4; కీర్తనలు 23:3), పోషిస్తాడు (1 యోహాను 10:9; కీర్తనలు 23:1-2), ప్రేమిస్తాడు (యెష 40:111), సంరక్షిస్తాడు (1 యోహాను 10:4; యిర్మీయా 31:101, యెహె 34:10; జెకర్యా 9:16), మనకోసం చనిపోయాడు (యోహాను 10:11, 15; అపొ.కా 20:28; మత్తయి 26:36; జెకర్యా 13:7) మరియు మనకు నిత్యజీవాన్నిస్తాడు (యెహాను 10:28). గొఱ్ఱెలు నిస్సహాయ జంతువులు, మనలను గొఱ్ఱెలు అని పిలవడం సరైన వర్ణనే, దాఢికి గురైనప్పుడు వాటికవే సంరక్షించుకోలేవు. వాటంతట అవే ఆహారాన్ని, నీటిని సమకూర్చుకోలేవు. సహాయం లేకపోతే ఆకలితో అలమటిస్తాయి. గొఱ్ఱెలు కాపరి లేకుండా అవి మనుగడ సాగించలేవు అలాగే మన గొఱ్ఱెల కాపరియైన దేవుడు లేకుండా మనం కూడా బ్రతుకలేము (యెషయా 53:6).

**బి. గొఱ్ఱెలు దేవునికి చెందినవి:** దేవుడు తన గొఱ్ఱెలను చిన్న చిన్న గుంపులుగా విభజించి వాటి సంరక్షణ బాధ్యతను మనకు అప్పగించాడు. మనం గొఱ్ఱెల కాపరులము అయితే, వాస్తవంగా ఆయనకు చెందిన గొఱ్ఱెలకు సహాయ కాపరులము. ఆ గొఱ్ఱెలు మనవి కావు. ఆయనకు ప్రతినిధులముగా ఉండే ఆధిక్యతను మనకు అనుగ్రహించాడు......“మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి” (1 పేతురు 5:2) అని పేతురు మనకు చెబుతున్నాడు.

నీ సంఘంలోని ప్రజలు నీకు తాత్కాలికంగా అరువు ఇవ్వబడినవారని గుర్తుంచుకొనుము. నీవు ఆయనకు ప్రతినిధిగా, ఆయన వాటిని ఎలా చూసుకుంటాడో ఆ విధంగా చూసుకోవాలి. ఎందుకంటే మనం ఆయనకు లెక్కయొప్ప చెప్పాల్సి వుంది(హెబ్రీ 13:17), కాపరిగా నాకు ఇష్టమైన లేఖన భాగాలలో ఒకటి మత్తయి 16:18-ఇక్కడ యేసు ఈ విధంగా చెప్పుచున్నాడు- “నేను నా సంఘమును కట్టుదును” ఇది “ఆయన సంఘము, నాదికాదు” ఇది జెర్రీ సంఘము అని ఎవరైన అంటే అది నాకు నచ్చదు. వారు ఎందుకలా అంటున్నారో నేను అర్థం చేసుకోగలను, కేవలం గుర్తింపు కోసం అలా అంటున్నారు. అయితే కచ్చితంగా అది నా సంఘం కాదు, దానిని నిర్మించలేదు. ఆయన మాత్రమే కట్టగలడు. ఆయన మాత్రమే సంరక్షించగలడు, పాతాళ ద్వారాలకు వ్యతిరేకంగా-అలాగు చేస్తానని ఆయన వాగ్దానం చేశాడు కూడాను.

ఆయన ప్రధానకాపరి మనం సహాయకాపరులం గనుక ఆయన గొఱ్ఱెలతో ఎలా వ్యవహరిస్తాడో మనం కూడా అలాగే వ్యవహరించాలి. ఎలా కాపరిగా వ్యవహరించాలో

ఆయనే మన మాదిరి. ఆయన మనతో ఎలా వ్యవహరిస్తున్నాడో అలాగే మన ప్రజలతో వ్యవహరించాలి. ఆయన మనలను ప్రేమిస్తాడు, దానిని చూపిస్తాడు. ఆయన మనలను క్షమించి, పునరుద్ధరిస్తాడు, ఆయన మనలను సంరక్షించి ఆదరిస్తాడు. మనం దారి తప్పినప్పుడు మృదువుగా సవాలు చేస్తాడు. ఆయన తన గొఱ్ఱెలను నడిపించిన మాదిరిని మనం కూడా నడిపించాలని మన నుండి ఆశిస్తున్నాడు.

**సి: గొఱ్ఱెల కాపరి తన గొఱ్ఱెలను కాపాడుతాడు:** గత అధ్యాయంలో పాస్టర్ తన గొఱ్ఱెలను నడిపిస్తాడనే విషయాన్ని గురించి ముందే మాట్లాడాను, ఇప్పుడు, మరో విషయాన్ని అనగా దేవుడు ఆశించేది, తన గొఱ్ఱెలను సంరక్షించుట గురించి మాట్లాడుదాం. గొఱ్ఱెలు తమను తాము సంరక్షించుకోలేవు గనుక కాపరి ముఖ్యమైన పాత్ర సంరక్షణ. అపొ. కా 20:28-29లో పౌలు చెప్పిన-యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు, మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" అనే మాటలకర్థం. అదే కాపలాదారుడు రాత్రిపూట పట్టణమును కాపాడును. ప్రిన్సిపాల్ తన స్కూల్ పొరపాటుల నుండి, అపజయాల నుండి కాపాడుతాడు. అపాయముల నుండి తండ్రి తన కుమారుని కాపాడుతాడు. ఆరోగ్యకరంగా ఎదుగకుండా సంఘాన్ని పాడుచేసే వాటినుండి కాపరి కాపాడుతాడు.

అపాయాన్ని గొఱ్ఱెలు పసిగట్టలేవు, కాబట్టి కాపరే జాగరూకూడై ఉండాలి. గొప్ప అపాయాన్ని కలిగించేలా సింహాలు మందలో జొరబడవచ్చును. సంఘం విషయంలో సాతానుడు కూడా అలాగే చేస్తాడు (1 పేతురు 5:8). సాతాను, అపవిత్రాత్మలనుండి మనం మన సంఘాలను కాపాడాలి. అలాగే అబద్ధ బోధకుల నుండి, పాపం నుండి ప్రజలను కాపాడాలి.

**అబద్ధ బోధనుండి సంరక్షణ:** అబద్ధ బోధనుండి కాపాడుకొనుటకు శ్రేష్ఠమైన మార్గం. సత్యాన్ని ఎరిగి అనుసరించడమే. ఏది అబద్ధబోధ నేను పట్టిక రూపంలో చెప్పను. ఎందుకంటే అది అవివేకం. మనం దేవుని సత్యాన్ని బాగా ఎరిగితే, దానికి భిన్నమైన దానిని తప్పుడు బోధగా కొట్టి పారేయవచ్చును. నకిలీ డబ్బు నోట్లను గుర్తు పట్టేవారికి ప్రభుత్వం శిక్షణ ఇచ్చేటప్పుడు, ఎన్ని రకాలు నకిలీనోట్లు వున్నాయో వాటిని చూపదు. అసలైన నోట్లు ఎలాగుంటాయో చూపిస్తారు వాటికి భిన్నంగా వున్నవి నకిలీలు అని తేల్చేస్తారు. దేవుని వాక్యాన్ని ఎంత బాగా తెలుసుకుంటే, అంత శ్రేష్ఠంగా అబద్ధ బోధను గుర్తించగలుగుతాము, మనందరికి ఏవైతే అత్యవసరమైన ప్రాథమిక సత్యాలు దేవుని

వాక్యంలో వున్నాయో వాటిలో కొన్నింటిని మీతో పంచుకోవాలనుకుంటున్నాను. వాటిని నా సంఘానికి నేను వ్రాసిన 'విశ్వాస ప్రకటన' నుండి తీసుకోబడినవి. మా సంఘము వేటిని నమ్ముతుందో వేటి కొరకు పాటుపడుతుందో వాటిని ఆ ప్రకటన తెలియజేస్తుంది. అది మా ప్రమాణము. దానికి భిన్నమైనది అబద్ధం, అపాయకరమైనవి.

**లేఖనాలు:** లేఖనాలన్నియు దేవుని ప్రేరేపించే ఇవ్వబడినవని మేము విశ్వసిస్తాము దీనిని బట్టి బైబిలు అంతయు సత్యమైనది, కచ్చితమైనది అని మేము గ్రహిస్తాము. ఆదిమ లిఖిత ప్రతులు దేవునిచే ప్రేరేపించబడినవి, ఆయన ప్రజలకు ఆయన మాటలు. ఆయనచే ప్రత్యక్షపరచబడిన కచ్చితమైన, నమ్మకమైన నమోదులవి–కొన్ని శతాబ్ధాలుగా, అనేక భాషలో అనువదించబడుటకు ఆయన దానిని సంరక్షించి, నడిపించాడు. (2 తిమో 3:16–17; 2 పేతురు 1:21; కొరి 2:13; మార్కు 12:26; 36; మార్కు 13:11; అపో.కా 1:16; 2:4).

**త్రిత్వము:** దైవత్వము నిత్యత్వంలో ముగ్గురు వ్యక్తులుగా ఉన్నారు. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ; ఈ ముగ్గురు ఒక్కరే, ఒకే స్వభావం, గుణలక్షణాలు మరియు పరిపూర్ణతలను కలిగి వుండి, ఒకేరీతిగా ఘనతను, విధేయతకు, నమ్మకత్వానికి పాత్రులు (మార్కు 12:20, యోహాను 1:1–4; మత్తయి 28:19–20; అపో.కా 5:3–4; 2 కొరింథీ 13:14; హెబ్రీ 1:13; ప్రకటన 1:4–6).

**తండ్రియైన దేవుడు**: దేవుడే సర్వసృష్టికి కర్తయని మేము విశ్వసిస్తాము. దేవుడే తన వాక్కుచే వెంటనే భూమ్యాకాశాలను కలుగుగాక అని పలుకగానే కలిగేలా చేశాడు. లేఖనాలలో బయలుపరిచబడిన రీతిగా సృష్టి జరిగిందని మేము నమ్ముతాము (ఆది 1:1; యోహాను 1:1–31). ఆరు రోజుల్లో రోజుకు 24 గంటలలో, సృష్టి జరిగిందని నమ్ముతాము.

**క్రీస్తు:** ప్రభువైన యేసుక్రీస్తు, దేవుని నిత్య కుమారుడు, దైవత్వంలో రెండవ వ్యక్తి, తండ్రితో, పరిశుద్ధాత్మలో ఉన్నవాడు, నరావతారిగా వచ్చాడు, దేవునిగా ఉండుటకు మానకుండానే ఆయన పరిశుద్ధాత్మచే గర్భమున ధరించబడి కన్యమరియకు జన్మించాడు. ఆ విధంగా దేవునిగా, మానవునిగా నిరంతరం కొనసాగుతూనే ఉన్నాడు. రెండు స్వభావాలు వున్నప్పటికీ ఒకే వ్యక్తిత్వం గలవాడు, (దైవిక, మానవ) (యోహాను 1:1; లూకా 1:35, ఫిలిప్పీ 2:5–8; మత్తయి 1:23).

యేసుక్రీస్తు నిజమైన దైవ మానవుడు అని మేము నమ్ముతాము (యోహాను 10:30) పరిపూర్ణమైన, సంపూర్ణమైన దైవిక స్వభావాన్ని. పరిపూర్ణమైన, సంపూర్ణమైన పాపరహితమైన మానవ స్వభావంలో పక్వం చేయబడ్డాడు(యోహాను 1:14; 18; 1:4, 8:58: ఫిలి 2:6–7; 2 కొరింథీ 5:21; 1 పేతురు 2:22). ఆయన శరీర వ్యక్తిత్వంలో పునరుత్థానాన్ని నమ్ముతాము. (1 కొరింథీ 15:3; 4,20, 21; రోమా 3:21–20; 4:25) పాపుల విమోచన కొరకు ప్రత్యామ్నాయ మరణం ద్వారా క్రీస్తు విమోచకుడని, ఆ సిలువ మరణం ద్వారా అని తన కాలాలలోని పాపులందరికి అపరిమితమైన ప్రాయశ్చిత్తాన్ని కలిగించడాన్ని నమ్ముతాము. అయితే ఆ ప్రాయశ్చిత్తం ఎవరైతే యేసుక్రీస్తును తమ స్వంతర రక్షకునిగా అంగీకరిస్తారో వారికే వర్తిస్తుంది (రోమా 3:25; హెబ్రీ 10:4, 5, 11–14, 1 పేతురు 2:22,24; యెషయా 53:5–6; యోహాను 3:16–18; యోహాను 2:2, 1 తిమో 4:10). వారి ప్రధాన యాజకునిగా, న్యాయవాదిగా పరలోకంలో దేవుని కుడి పార్శ్వమున కూర్చొని వుండి, విజ్ఞాపన చేయుటకు క్రీస్తు ఆరోహణమయ్యాడని మేము విశ్వసిస్తాము. న్యాయమూర్తిగా, క్రీస్తు న్యాయపీఠము యెదుట, విశ్వాసులకు బహుమానాలను ఇస్తాడని మేము విశ్వసిస్తాము,. అవిశ్వాసులను ధవళ సింహాసనము యెదుట అవిశ్వాసులకు తీర్పుతీర్చుతాడు (హెబ్రీ 7:25; 1:3; 4:14–18; 1 యోహాను 2:1; యోహాను 7:25; 1:3; 4:14–18; 1యోహాను 2:1; యోహాను 5:22).

క్రీస్తు భూమి మీదికి రాబోవుచున్నాడని మేము నమ్ముతాము. లేఖనాలలో రెండు విశిష్ఠమైన దశలు బయలుపరచబడ్డాయి. పరిశుద్ధులు, ఎత్తబడుట, క్రీస్తు రెండవరాకడ, ఈ రెండు దశల మధ్య (7) ఏడు సంవత్సరాల కాలవ్యధి ఉంటుంది(1 థెస్స 4:13–18; 1కొరింథీ 15:51–52). పరిశుద్ధుల కొరకు క్రీస్తు తిరిగి వస్తాడు (ఎత్తబడుట), తప్పకుండా, అక్షరాల, శరీరరీతిగా, వ్యక్తిగతంగా. శ్రమలకాలం ముందు, వెయ్యేండ్ల పాలన ముందు. ఇది ఎప్పుడైన జరుగవచ్చునని, విశ్వాసికి, ఆ గడియకు మధ్య ఎలాంటి ప్రవచించబడిన సంఘటన నిలువజాలదు (యోహాను 14:2–3; 1 కొరింథీ 5:5–9; తీతు 2:13; యాకోబు 5:8–9; ప్రకటన 3:10; 22:17–22; 1 థెస్స 5:9).

**పరిశుద్ధాత్మ:** పరిశుద్ధాత్మ దైవిక, నిత్యవ్యక్తి అనియు, ఆయన కేవలం ఒక ప్రభావం కాదని విశ్వసిస్తాము, ఆలోచనాశక్తి, ఉద్వేగాలు, తనదంటూ ఒక చిత్తాన్ని కలిగి వున్నాడు (అపొ.కా 5:3–4; మత్తయి 28:29:1, 1 కొరింథీ 13:14; హెబ్రీ 1:14; యోహాను

15: 26; 16:13-14; 1 కొరింథీ 12:11; ఎఫెసీ 4:30). వ్యాధిగ్రస్తుల కొరకు, పీడించబడుచున్న వారి కొరకు ఆయన స్వంత చిత్త ప్రకారం, విశ్వాసపూరిత ప్రార్ధనలను విని జవాబిస్తాడని మేము నమ్ముతాము (యోహాను 15:7; 1 యోహాను 5:14; యాకోబు 5:14-16). ప్రస్తుత పరిచర్య లోకంలో పాపాన్ని నియంత్రించడం, పాపం, నీతిగలుగు, లోకంలో ఒప్పింపజేయడం, క్రీస్తు శరీరమైన సంఘంలో విశ్వాసులను చేర్చడం అని మేము విశ్వాసిస్తాము. శాశ్వతంగా పరిశుద్ధాత్మ విశ్వాసిలో నివాసం చేస్తారు మరియు విమోచన దినం వరకు ముద్రిస్తాడు. ప్రతి ఒక్కరికి ఆయన కృపావరాలను ఇస్తాడు, ఆయనకు సమర్పించుకున్న వారిని నింపుతారు(యోహాను 3:8; 14:16; 15:26, 27, 16:7-15, 1 కొరింథీ 6:19; 12:13; ఎఫెసీ 4:30; 5:18; 1 కొరింథీ 12:4-11, రోమా 8:9).

**పాపము: దేవదూతలు సాతాను**-ప్రధానదూతయైన లూసీఫర్, గర్వాంధుడై, పాపానికి కర్తయై, దేవునికి ఆయన ప్రజలకు విరోధిగా మారడాన్ని మేము విశ్వాసిస్తాము (యెష 14:12-17; యెష 14:12-17; యెహె 28:11-19; 1 తిమో 3:6; ఎఫెసీ 2:2), **మానవుని పతనం:** ఆదాములో మానవులంతా పాపం చేశారు. మనిషి పాపంలోనే పుట్టాడు. స్వభావరిత్యా, ఆచరణలో మనిషి పాపి. ఆ విధంగా, ఆదాము మొదటి పాపం "జన్మపాపము". మానవాళి అంత జన్మపాప దోషాన్ని కలిగి ఉండి మానవులు అయిన సంపూర్ణంగా న్యాయమైన శిక్షకు పాత్రులు, తనకు తానే రక్షించుకోలేని దురవస్థలో వున్నారు (రోమా 15:12-21; కీర్తనలు 51:5; ఎఫెసీ 2:1-31). కన్యగర్భన జన్మించుటను బట్టి యేసుక్రీస్తే పాపరహితుడని మేము విశ్వసిస్తాము, కాబట్టి మానవుడు ఎలాంటి దైవిక తృష్ణను కలిగి లేడు గాని, అత్యవసరతను, సంపూర్ణంగాను పాపశిక్షకు, దోషానికి పాత్రుడు.

**రక్షణ:** కృపద్వారా అనుగ్రహించబడిన దేవుని కృపావరం రక్షణ అని, మానవుని నిత్య రక్షణకు ఒకే ఒక ఆధారం కృప అని నమ్ముతాము. సంస్కారాలు, సత్క్రియలు లేదా మానవ సాధన లేవీ మనిషిని రక్షించజాలవు (ఎఫెసీ 2:8-9; తీతు 3:5; 1 పేతురు 1:18-19; రోమా 6:23; అ.కా. 4:12; గలతీ 4:3-4). రక్షణ మానుష్యులందరికి అనుగ్రహింపబడింది గాని ఎవరైతే పశ్చాత్తాపపడి యేసుక్రీస్తు వైపు రక్షకుడని గుర్తించి మరలు తారో వారికే చెందుతుంది(ఎఫెసీ 1:17; హెబ్రీ 9:22; 1 యోహాను 1:2 యోహాను 3:5-7, రోమా 3:10-19; 3:26; యెష 53-5-6; 1పేతురు 1:23).

మారు మనస్సు పొందిన వెంటనే పాపి దేవునిచే తక్షణమే నీతిమంతునిగా తీర్చబడతాడని, ఆక్షణమందే నిత్య జీవాన్ని పొందుతాడని నమ్ముతాము (రోమా 3:24-30; 4:5; 5:1; 8:30). శాశ్వతంగా తిరిగి జన్మించిన వారు ఈలోక ప్రభావం నుండి వేరు చేయబడుటే పరిశుద్ధీకరణ పరిశుద్ధీకరణ అనగా, దేవుని సేవించుటకు లోకం నుండి వేరు చేయబడుట -హెబ్రీ 1:10:14; 2 కొరింథీ 3:18; ఫిలి 3:21). మానవుని విశ్వసనీయత మీద గాక దేవుని విశ్వసనీయత మిదే విశ్వాసి నిత్యభద్రత ఆధారపడి వుందని దేవుని వాక్యపు బోధను మేము నమ్ముతాము. క్రైస్తవ స్వతంత్రం శరీరాశలను తీర్చుకునేందు ఇవ్వబడిన లైసెన్స్కాదని దేవుని వాక్యం స్పష్టం చేస్తుందని మేము నమ్ముతాము (రోమా 1:6; 13:14; యోహాను 10:28; గలతీ 5:13; తీతు 2:11-14).

**సంఘము:** అన్ని జాతులు, వర్గాలు, దేశాల ప్రజల సమ్మేళనమే నూతన నిబంధన సంఘమని మేము నమ్ముతాము. వారు తిరిగి జన్మించిన వారు మరియు తిరిగి లేచి, ఆరోహణుడైన కుమారునితో ఐక్యత పొందిన వారు, పరిశుద్ధాత్మని ద్వారా మనమంత క్రీస్తు శరీరరమైన ఒకే శరీరంలో బాప్తిస్మము పొందామని నమ్ముతాము. (కొలొస్స 3:11; 1 కొరింథీ 12:13; అపో.కా. 13:1). క్రీస్తు శరీరమునకు దృశ్యమైనదే స్థానిక సంఘం కాబట్టి అన్ని జాతులు, వర్గాల వారికి అందుబాటులో వుండాలని మేము విశ్వాసిస్తాము. ఈ యుగానికి సంబంధించిన దేవుని కార్యక్రమాన్ని స్థానిక సంఘం నెరవేర్చాలని విశ్వాసిస్తాము. ఆ సంఘం సత్యముకు స్తంభమును ఆధారమునై యున్నది (ఎఫెసీ 3:16).

క్రీస్తు భూమి మీద సంఘాన్ని ఏర్పాటు చేసినప్పుడు నాలుగు భిన్నమైన ఉద్దేశాలతో చేశాడు:

1. క్రీస్తు శరీరమైన సంఘము, తండ్రియైన దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించి దేవునికి నిరంతరం స్తుతి యాగము చెల్లించాలనేది మొదటి ఉద్దేశము (యోహాను 4:23; హెబ్రీ 13:15).

2. సంఘం ద్వారా క్రీస్తు కల్వరిలో పూర్తి చేసిన రక్షణ కార్యాన్ని విశ్వాసం ద్వారా లోకానికి రక్షణను చాటించేందుకు ( యోహాను 3:16; మత్త 28:19-20).

3. పరిచర్యను కొనసాగించుటకు పరిశుద్ధులు పూర్తిగా కార్యోనుకులై, కట్టబడుట (ఎఫెసీ 4:11-13) మరియు కృపా సహితమైన పరిశుద్ధ జీవనాన్ని కొనసాగించుట ద్వారా, సంఘము నశించిన, మరణావస్థలో వున్న లోకానికి వెలుగుగాను, ఉప్పుగాను, మనం నివాసం చేసే క్రీస్తు సజీవ సాక్ష్యులుగా ఒకరినొకరికి, బయటి వారికి ఉండుటకు (మత్తయి 5:13-16; తీతు 2:10-14; ఎఫెసీ 5:1-17).

4. ప్రేమ పూర్వకమైన, శ్రద్ధచూపే, అన్యోన్యమైన, త్యాగపూరిత సహవాసం మరియు విశ్వాసుల మధ్య మద్దతు ఒకరినొకరిని బలపరచుకొనుట అత్యవసరమని, క్రీస్తు కేంద్రంగా విశ్వాసి ఒకరినొకరు సమీపంగా ఉండాల్సిన అవసరతను కలిగి ఉండుట (మత్తయి 18:20; యోహాను 13:34; అపో.కా 2:42; హెబ్రీ 10:25; 1 యోహాను 1:3).

**లేఖనాధారమైన సంస్కారాలు రెండు:** బాప్తిస్మము ప్రభు సంస్కారం. లేఖనాను సారమైన బాప్తిస్మము విశ్వాసిని నీటిలో ముంచి లేపడం, క్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానానికి సాదృశ్యంగా ఉంది (అపొ.కా 2:41-42; 10:17-18; రోమా 6:3-4). మేము శిశువుల, చిన్న పిల్లల ప్రతిష్ఠయందు విశ్వాసముంచుతూ తద్వారా తమకు తాము తమ పిల్లలతోపాటు ప్రతిష్ఠ చేసుకుంటాము. ప్రభువు మరణ పునరుత్థానాలను జ్ఞాపకం చేసుకొనుటకే ప్రభువు భోజన సంస్కారమని, ఆయన వచ్చు పర్యతం ఆచరించాలని, ఆత్మ పరీక్ష అనంతరమే అందులో పాల్గొనాలని మేము విశ్వసిస్తాము. (1 కొరింథీ 11:24-32). స్థానిక సంఘం ప్రభువు భోజన సంస్కారాన్ని క్రమంగా ఆచరించాలని విశ్వసిస్తాము.

స్థానిక సంఘం స్వతంత్ర, స్వీయపరిపాలన, స్వయం పోషక, స్వీయ ప్రచురితమైనది (అపొ.కా 13:1-3; 1 కొరింథీ 16:1-2; మత్తయి 18:15-17; 28:18:20). ప్రతి క్రైస్తవుడు లేఖనాలచే నియంత్రించబడతాడు-స్థానిక సంఘానికి నిరంతరం సహకారం అందించుటకు (మత్తయి 16:16-18; 1 కొరింథీ 12:12-17; 2:42-47; 1 తిమోతి 3:15-16). ఏదైతే రక్షకుని నామానికి అవమానం తెస్తుందో వాటన్నింటి నుండి ప్రతి విశ్వాసి వేరు చేయబడతాడని మేము విశ్వాసిస్తాము. రాజ్యం, సంఘం వేరు వేరని విశ్వాసిస్తాము. (2 తిమో 3:1-5; రోమా 12:1-2; 14:13; 1 యోహాను 2:15-17; 2 యోహాను 9-11, మత్తయి 22:21). మానవ సమాజం హితము గురించే పౌర పరిపాలన వ్యవస్థను దేవుడే ఏర్పాటు చేశాడని మేము నమ్ముతాము ప్రభుత్వ అధికారాల నిమిత్తం ప్రార్థించి, గౌరవించి, లోబడాలి; ఏవైతే ప్రభువైన యేసు చిత్తానికి వ్యతిరేకమైనవో వాటికి తప్ప, మన మనస్సాక్షి ప్రభువైయున్న రాజులకు రాజుగా భూమి మీదికి రాబోవు చున్నవాడు (రోమా 13:17; 2 సమూ 23:2; నిర్గమ 18:21-22; అపొ.కా 4:19-20; 5:20, 23:5; మత్తయి 22:21 దానియేలు 3:17-18).

**సంఘ నాయకత్వం**

**కాపరులు-బోధకులు-**(ఎఫెసీ 4:11)-స్థానిక సంఘంలో నాయకత్వ బాధ్యతను నిర్వర్తించుటకు ఒక వ్యక్తి లేక చిన్నగుంపు. కాపరి అధ్యక్షుడు. పెద్దల బోర్డు మీద అధ్యక్షునిగా వ్యవహరిస్తారు.

**పెద్దలు**–(1 తిమోతి 3:7–9; 1 పేతురు 5:1–4)–ఆధ్యాత్మిక నాయకత్వం విషయంలో కూడ మనుష్యులు పనిచేస్తారు. అధికారాన్ని పంచుకొనుచు, కాపరితో కలిసి సంఘ జీవనం పట్ల బాధ్యతను తీసుకుంటారు, వారి స్థానం కాపరి ఆధీనంలో ఉంటుంది. అయితే సంఘం కొరకు సమాన బాధ్యతలను తీసుకుంటారు.

**డీకన్స్**–(1 తిమోతి 3:8–13; అపొ.కా 6:1–8)–సంఘం యొక్క భౌతికావసరాలు తీర్చే బాధ్యత గల వారు వీరు. పెద్దల బోర్డు ఆదీనంలో వీరు పనిచేస్తారు.

**సౌవార్తీకరణ మరియు మిషన్స్**–ప్రతి క్రీస్తు అనుచరుల యొక్క బాధ్యత మరియు ఆధిక్యత ప్రభువైన యేసుక్రీస్తు ప్రతిసంఘం యొక్క అన్ని జాతుల వారిని శిష్యులుగా చేయుట. నశించిన వారిని క్రీస్తు కొరకు సంపాదించుటకే ప్రతి దేవుని బిడ్డ యొక్క విధి (ఆది 12:1–3; నిర్గమ 19:5–6; యెషయా 6:1–8, మత్తయి 9:37–38, 10:5; 13:18–30; 37–43; 16:19; 22:9–10; 24:14; 28:18–20; లూకా10:1–18; 24:46–53; యోహాను 14:11–12; 15:1:8; 8:26–40; 10:42–48; 13:2–3; 1 తిమో 1:13–15, ఎఫెసీ 3:1–11; 1థెస్స 1:8; 11తిమోతి, 4:5; హెబ్రీ 2:1–3; 11:39; 11:39–12:2; 1 పేతురు 2:4–10; ప్రకటన 22:17).

**అబద్ధ బోధకుల నుండి సంరక్షణ:** క్రైస్తవులకు సంఘానికి గలుగబోయే గొప్ప అపాయం హింసల రూపంలో బయటినుండి వచ్చేది కాదని, సంఘంలోపలి నుండీ అబద్ధ బోధ నుండి వస్తుందని బైబిలు హెచ్చరిస్తుంది. అబద్ధబోధకులు వారు దేవుని యొద్ద నుండి వచ్చినామని పలుకుదురు. వారు దైవభక్తి గలవారమని మాయమాటలు చెప్పి నమ్మ బల్కుతారు. అయితే వారు గొఱ్ఱె తోలు ధరించిన తోడేళ్ళు, అలాంటి వారికి వ్యతిరేకంగా బైబిలు కఠినమైన హెచ్చరిక చేసింది (2పేతురు 2:1–3; మత్తయి 7:15–20; 1 యోహా 4:1–3).

వారి స్నేహపూర్వకమైన పలకరింపునుబట్టి, చక్కటి మాటలను బట్టి మోస పోకూడదు. వారి విశ్వాసము, క్రియలు దేవుని వాక్యాను సారంగా ఉన్నాయోలేవో తెలుసుకొనుము. నీలో వున్న దైవ ఆత్మ వారిని బట్టి నిన్ను హెచ్చరిస్తూ వుండే, దేవుని మాటను విని నీ ప్రజలను వారి నుండి సంరక్షించుము. ఎవరినీ వారు మభ్య పెట్ట నీయకుండా చూడుము. దేవుని వాక్యం నుండి సత్యాన్ని బోధించుము. వారు నేర్చుకొనుటకు ఇష్టపడకపోతే, మార్చుకోకపోతే, వారిని విడిచిపెట్టుము.

**సాతాను మరియు దయ్యాల నుండి సంరక్షణ:** 'మనం సాతాను తంత్రములను ఎరుగని వారము కాము" అని పౌలు చెబుతున్నాడు (2కొరింథీ 2:5–11) అయితే నేను నా సంఘాన్ని, కుటుంబాన్ని సాతాను నుండి, అపవిత్రాత్మల నుండి ఎలా సంరక్షంచుకోవాలో ఎరుగక యుంటిని–(నేను కాపరిగా యుండుటకు ఆరంభించినప్పటి నుండి) అప్పటి నుండి ఆధ్యాత్మిక పోరాటంలో వున్న వారికి ఎలా సలహాలివ్వాలో నేర్చుకొన్నాను. సాతాను మరియు అతని సైన్యంచే దాడి చేయబడిన వారికి ఎలాగు సాయపడాలో నేర్చుకొనుటకు దేవుడు నన్ను నడిపిస్తూ ఉండెను. నేను వ్రాసిన మొదటి పుస్తకం – **ఆధ్యాత్మక పోరాటం** అనేది ఈ విషయాన్ని స్పష్టంగా వివరిస్తుంది. నీయొద్ద ఆ పుస్తకం లేకపోతే ఒక దానిని సంపాదించుకొనుము. అది తెలుగులో కూడా అనువదించబడి ప్రచురించబడింది.

సాతాను, అపవిత్రాత్మలు కాపరుల మీద వారి కుటుంబాల మీద ఎక్కువగా దాడి చేస్తాయి. అవి పాస్టర్లను ఓడించగలిగితే, మొత్తం సంఘమంతయు ప్రభావితం చేయబడి దేవుని పనికి అనేక విధాలుగా హాని చేయగలుగుతాయి. తన రాజ్యము విస్తరించాలి అలాగే సంఘాన్ని ఆపాల్సి వుందని సాతానుకు తెలుసు. అవి బయటి నుండి లోపలి నుండి మనమీద దాడిచేస్తాయి. సాతాను మీద, అతని శక్తుల మీద ఏవిధంగా జయం సాధించాలో ఎరుగుట పాస్టర్లకు అత్యవరం. ప్రజలు నుండి మరియు కాపరుల నుండి దేవుడు ఆశించేది అదే.

**సాతాను, అపవిత్రాత్మల ఆరంభం:** కాపరిగా ఉండుట ఎంతో ఆధిక్యత మరియు ఘనత. అయితే అది అంత తేలికైన పనికాదు. కఠినమైనది. ఎందుకంటే, మనలను నాశనం చేయాలని కంకణం కట్టుకున్న శత్రువు మనకున్నాడు. ఆ శత్రువే సాతాను, అతని అపవిత్రాత్మలు, వారు వాస్తవంగా పరిపూర్ణముగా దేవదూతలుగా సృజింపబడ్డారు (యెహె 28:12–15). గాని వారు దేవుని సేవించుటకు ఇష్టపడలేదు. (2 థెస్స 2:4). సాతాను పాపము గర్వము (స్వార్థం)–(యెష14:12; యెహె 28:15–17, యెష 14:12; యెషె 28:15–17, క్రిందకి త్రోసివేసెను, (లూకా 10:18) మూడొంతుల దూతలు సాతాను వెంబడించుటకు ఇష్టపడ్డారు ప్రకటన 12:4. ఇప్పుడు వారి యొక్క ముఖ్య ఉద్దేశం, దేవునికి బదులు వారు ప్రజల ఆరాధనను, శ్రద్ధను పొందాలని, దేవునికి వ్యతిరేకంగా పనిచేయడమే. ఆయన సత్యం వ్యాప్తి చెందకుండునట్లు దేవుని ప్రజలను నాశనం చేయాలనే విశేషంగా వారి కోరికయై వుంది. (2 కొరింథీ 4:4; 1థెస్స 2:18; మత్తయి 13:19). సాతాను అతని అపవిత్రాత్మలు మనకంటె శక్తివంతమైనవి ఎఫెసీ 6:12; 1:21; ప్రకటన 9:3, 10; యోబు 1:6, 19). అయితే వాటికంటే దేవుడు మరెంతో శక్తిగలవాడు (కొలొ 1:16; 2:10, 15)

**సాతాను మరియు అపవిత్రాత్మల పని:** మనం చీకటిలోనికి వెలుగును తెస్తాము గనుక క్రైస్తవులను వ్యతిరేకించడమే సాతాను అతని అపవిత్రాత్మల పని (1యోహాను1:5; 3:19; 8:12; 12:35, 46). అతడు యేసుపై నేరుగా దాడి చేయలేడు గనుక, పరోక్షంగా అతని బిడ్డలమైన మనమీద దాడి చేస్తాడు. దేవుని ఎదుట మనలను నిందిస్తాడు (యోబు 1:6–21; 2 కొరింథీ 2:11; ప్రకటన 12:9–10; జెకర్యా 3:1–2) అయితే యేసు మన పక్షంగా వాదించి మనలను నిరాపరాధులుగా నిరూపిస్తాడు (1 యోహాను 2:1).

దేవుని సేవించనీయకుండా మనలను సాతానుడు శాయశక్తుల నిరోధిస్తాడు. (2 కొరింథీ 4:4; 1 థెస్స 2:18; 2 కొరింథీ 1:7; జెకర్యా 3:1 మత్తయి 13:19). అతడు సంఘంలోకి అబద్ధబోధ(1 తిమో 4:1–2; 2 థెస్స 2:9); అబద్ధ బోధకులు (1 తిమో 4:1–3; 1 యోహా 4:1–2 పేతురు 2:1–2) మరియు అబద్ధ క్రైస్తవుల ద్వారా చొరబడతాడు.

శోధనలన్నియు సాతాను, అపవిత్రాత్మల ద్వారా రాకపోయినా, మనచే పాపం చేయించుటకు చేయవలసినదంతా సాతాను చేస్తాడు (2 కొరింథీ 2:11; 1 తిమోతి 3:7; 2 తిమో 2:26), యేసును శోధించినప్పుడు చేసినట్లే. మన పాప స్వభావాన్ని వాడుతాడు (యాకోబు 1:14–15), లోకవ్యవస్థను (1 యోహాను 2:15–16) లేదా అపవిత్రాత్మల ద్వారా నేరుగా దాడి చేస్తాడు (1 కొరింథీ 7:5). కోపాన్ని తెప్పించి వాడగలడు (ఎఫెసీ 4:27); గర్వాన్ని (1 తిమో 3:6; 1 దిన 21:1; 1 తిమో 3:6), అవినీతి 1 కొరింథీ 7:5), అబద్దాలను (అపొ కా 5:1–3). దేవుని వాక్యాన్ని దేవుని మంచితనాన్ని సందేహించుట (ఆది 3:1–5), లూకా 4:9–12), మోసం చేయుటకు అద్భుతాలు (మార్కు 4:8–9); 2 కొరింథీ 11:13–15; 2 థెస్స 2:3, 9–11), వేషధారణ (1 యోహా 8:44; అపొ.కా 17:22), ఆత్మసమృద్ధి (1 దిన 12:1–7), చింత, భయం (1 పేతురు 5:7–9; హెబ్రీ 2:14; కీర్తనలు 23:4), అవిశ్వాసం (లూకా 22:31–32; 1 పేతురు 5:6–10), శారీరక వేదనలు (యోబు 1:6–22; యోహాను 8:44; 1 కొరింథీ 5:5, 1 తిమోతి 1:20) మరియు ఏ రకమైన పాపం (1 థెస్స 3:5; మత్తయి 4:3; 1 కొరింథీ 10:19–21; 2 కొరింథీ 11:3, 13–15; 1 యోహాను 3:18).

దేవుని సంపూర్ణ చిత్తాన్ని వ్యతిరేకించడం మరియు నిస్పృహాకు గురి చేయడం ద్వారా విశ్వాసులకు వ్యతిరేకంగా అపవిత్రాత్మలు పనిచేస్తాయి. (అపొ.కా 16:16–18), దేవుని వెంబడించే మార్గంలో అడ్డంకులను సృష్టించడం ద్వారా (1 థెస్స 2:18;

రోమా 15:22). ఇతర విశ్వాసులను పెడత్రోవ పట్టించేలా విశ్వాసులను ప్రభావితం చేయుట ద్వారా (మత్తయి 16:22–23), అసూయ, గర్వము మరియు అనైక్యతలను కలిగించుట ద్వారా (యాకోబు 3:13–16). దేవుని నుండి వేరై, ఆయన కొరకు జీవించకుండా చేయుట ద్వారా (1 తిమో 4:1). వారు శారీరక ఇబ్బందులను తేగలరు (2 కొరింథీ 12:7) మన స్వంత శక్తి సామర్ధ్యలతో పని చేసేలా చేయవచ్చును (2 తిమో 3:5). యేసురాకడ దగ్గరపడుతున్న కొద్దీ ఈ క్రియలన్నియు తీవ్రమగును (1తిమోతి 4:1).

**దేవుడు గొప్పవాడు:** సాతాను, అతని శక్తులకంటె దేవుడు గొప్పవాడు (యోహాను 4:4), కాబట్టి వారికి మనం భయపడాల్సిన అవసరం లేదు(లూకా 10:17–19). మనం దీనత్వంలో దేవుని బలం మీద ఆధారపడాలి, మన బలం మీదకాక, (యాకోబు 4:6–7; 5:16). నీ జీవితంలో సాతానుడు వాడే పాపాలను శోధనలను బట్టి జాగ్రత్తగా ఉంటాయి, (కీర్తనలు 32:5, 139:23–24). ఏదైనా పాపం ఉంటే ఒప్పుకొనుము (1 యోహా 1:9). దేవుని క్షమాపణను అంగీకరించి, ఆయన సహాయంతో పాపం నుండి వైదొలగుము (ఆమోసు 3:3; యెజె 20:43). నీ జీవితంలో సాతానుడు ఏదైనా ప్రవేశాన్ని కలిగి వుంటే ప్రార్థనతో దానిని మూసివేయుము(అపొ.కా. 19:18–19; మత్తయి 3:7–9) ప్రతి ఉదయం దేవుని సర్వాంగ కవచముచే నిన్ను కప్పుకొనుము (ఎఫెసీ 6:10–18). లేఖనాలను చదువుము, అధ్యయనం చేయుము (కీర్త 1:1–3). వాక్యం అద్దంలాంటిది. (యాకోబు 1:22–25), దీపంలాంటిది (కీర్తనలు 19:105), పవిత్రపరచేది (ఎఫెసీ 5:25–26), ఖడ్గములాంటిది (హెబ్రీ 4:12), మరియు ఆహారము (1 పేతురు 2:2; మత్తయి 4:4), వీటన్నింటిని వాడుకొనుము, నిరంతరం స్తుతులు, ప్రార్థనల జీవితాన్ని అలవరచుకొనుము (1 థెస్స 5:17). ఇతర విశ్వాసులతో అన్యోన్య సహవాసాన్ని కలిగి వుండుము (హెబ్రీ 13:5), దేవుని అనుసరించుటకు పూర్తిగా సమర్పించుకొనుము (ఎఫెసీ 6:16).

తన ప్రజలకు వెలుగును, జీవాన్నిచ్చుటే దేవుని సంకల్పము, సాతానుడు దానికి బదులు మరణాన్ని చీకటిని తెస్తాడు, అపవిత్రాత్మలు వ్యక్తి మనస్సులోకి ఆలోచనలను, హృదయంలోకి ఉద్వేగాలను పెట్టగలవు. ఆవ్యక్తి ఇవన్నియు తనవే అన్నట్లుగా భావిస్తాడు, ఆవిధంగా ప్రవర్తిస్తారు. అవి అంధకారం, భయం, కోపం దౌర్జన్యం, పగ, కామం, నా శనకరమైన ఆలోచనలు, ఉద్వేగాలు. వాటిని బట్టి ఒక వ్యక్తి ఇతరులకు హాని చేస్తాడు.

కొన్నిసార్లు హత్య చేస్తాడు. ఆత్మహత్య చేసుకుంటాడు. వారు బాధనే ప్రేమిస్తారు, సాధ్యమైనంతవరకు శ్రమను, వేదనను కలిగించాలనే కోరుతారు. వారు యేసును దూషించి, ఆయన దైవత్వాన్ని సందేహించునట్లు, ఆయన ప్రేమను రక్షణను ప్రశ్నించేలా దేవుని గూర్చి ప్రతికూల ఆలోచనలు పెడతాడు.

**విశ్వాసులు అపవిత్రాత్మలచే పట్టి పీడించబడగలరా?:** రక్షణ కొరకు మనం దేవుని యొద్దకు వచ్చినపుడు మన పాపాలన్నియు పోయాయి, దేవునితో నిత్యం గడుపుతాము అయితే అంత మాత్రాన అపవిత్రాత్మలచే మనం పట్టి పీడించబడమని అర్థం కాదు, అపవిత్రాత్మలచే పీడించబడే విషయంలో, విశ్వాసులు, అవిశ్వాసులని ఎలాంటి తేడా లేదు అని బైబిలు స్పష్టం చేస్తుంది, వాస్తవానికి అపవిత్రాత్మలచే పీడించబడే అనేక మంది విశ్వాసులను గురించి బైబిలు పేర్కొంటుంది. పౌలు శరీరంలో వున్న ముల్లు ఒక అపవిత్రాత్మే (2 కొరంథీ 12:7), సౌలు రాజు ఒక విశ్వాసే (1 సమూ 11:6) అయినను స్పష్టంగా వారు కూడా అపవిత్రాత్మలచే పీడించబడ్డారు(1 సమూ 16:14:23), ప్రజా సంఖ్యను లెక్కించుటకు దావీదు సాతానుచే ప్రేరేపించబడెను (1 దిన 21:1 2 సమూ 24:1). అననీయా సప్పీరాలు విశ్వాసులే (అపొ.కా 4:32-35) అయితే వారు సాతానుచే నింపబడ్డారు (అపొ.కా 5:3) మరియు సిలువకు చేరువకాకుండా యేసును నిరోధించుటకు పేతురు సాతాను ప్రతినిధిగా పనిచేసెను (మత్తయి 16:23), వారి జీవితంలో సాతానుకు స్థానం ఇవ్వకూడదని విశ్వాసులను పౌలు హెచ్చరించెను (ఎఫెసీ 4:26-27). అలాంటిది సాధ్యమేనని చూపెడుతూ విడుదలను "పిల్లల రొట్టె" అని యేసు తానే సంబోధించెను (మత్తయి 15:22-28) అనగా, విడుదల తన బిడ్డల కోసమే. క్రైస్తవుడు మరో ఆత్మను పొందగలడు (2 కొరింథీ 1102-4) మరియు విశ్వాసులు గూడా అపవిత్రాత్మలచే పీడించబడిన ఉదాహారణలు కూడా వున్నాయి. (లూకా 13:10-16; 1 కొరింథీ 5:4,5). క్రైస్తవులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని హెచ్చరించబడ్డారు (1 పేతురు 5:8-9; ఎఫెసీ 6:10-18).

విశ్వాసి ప్రభువైన యేసుకు చెందినవాడు రక్షింపబడకముందు చేసినట్లు సాతాను అతనిని సొంతం చేసుకోలేదు (1 యోహాను 4:4) అయితే ఇంకా వాడు ఆ వ్యక్తిపై దాడి చేయగలడు. మనం శరీరంతో వున్నంతకాలం మనలో పాప స్వభావం వుంటుంది. రక్షింపబడకముందు ఎలాంటి పాపం చేయగల సామార్థ్యం ఉందో ఇప్పటికి అలాగే వుంటుంది. రక్షణ మనలో నూతన ఆధ్యాత్మిక స్వభావాన్ని సృష్టిస్తుంది. అయితే పాపం

చేయాలనే సామార్థ్యం ఇంకా మనలో ఉంటుంది. ఈ పాప స్వభావం, ఈ సామార్థ్యాన్ని వాడుతూ అపవిత్రాత్మలు పనిచేస్తాయి. మన నూతన స్వభావం గొప్పది అయినా మన పాప స్వభావాన్ని బట్టి పనిచేయుటకు ఎంచుకునే స్వేచ్ఛా చిత్తం మన నుండి తీసివేయడం లేదు. రోమా 7వ అధ్యాయంలో పౌలు ఈ విషయాన్ని చక్కగా వర్ణించారు.

అపవిత్రాత్మల బారి నుండి పడకుండా వుండగల్గిన హక్కును, వనరులను క్రైస్తవుడు కలిగి వున్నాడు, అయితే నీ ఆస్తిలోకి ఇతరులు ఆక్రమించే ప్రయత్నం చేయవచ్చును గాని అట్టి వారిని దూరం ఉంచే హక్కు, వనరులు నీకు వుంటాయి. అయితే ఎలాగు చేయాలో నీవు నేర్చుకుంటే చాలు.

**అపవిత్రాత్మలచే పీడింపబడేలా చేసేవి ఏవి :** ఎందుకు కొందరు అధికంగా అ పవిత్రాత్మలచే పీడింప బడతారు? ఒకని మీద అపవిత్రాత్మలు అధిక ప్రభావాన్ని ఎందుకు చూప గల్గుతారు? అపవిత్రాత్మల పీడనకు గురి చేసేవి అనేక అంశాలు వున్నాయి.

**1. జీవితంలో పాపం:** దేవుని నుండి ఒక వ్యక్తి వేరుగా ఉండే ఆ కోరికను అపవిత్రాత్మ వాడుకొని అతని జీవితంలో ప్రకాశిస్తాడు, వారి పిల్లలో సహితం. ప్రతి విగ్రహం వెనుక అపవిత్రాత్మ ఉందని బైబిలు చెబుతుంది. విగ్రహారాధన చేసినప్పుడు, విగ్రహం వెనకనున్న అపవిత్రాత్మకే ఆరాధన చెందుతుంది. ఆ విధంగా ఆ వ్యక్తిమీద నియంత్రణ సాధిస్తుంది.

**2. కుటుంబంలో పాపం:** ఒకసారి అపవిత్రాత్మలకు మార్గం తెలిస్తే అది ఆ వ్యక్తి కుటుంబాన్నింతటిని ప్రభావితం చేస్తుంది. వారి పిల్లల మీద సహితం ప్రభావాన్ని చూపుతుంది. అదే అపవిత్రాత్మ తరతరాలుగా ఆ కుటుంబంలో పనిచేస్తూనే ఉంటుంది. ఆవిధంగా, తల్లిలేదా తండ్రి ఏ పాపంతో పోరాడుతున్నారో అదే పాపాలతో బిడ్డలు పోరాడుతుంటారు.

**3. మనం నివసించే స్థలం లేదా ఆరాధన:** ఒక స్థలం దేవునికి కాక ఇతర శక్తులకు ప్రతిష్ఠ చేస్తే, అపవిత్రాత్మలు ఆ స్థలాన్ని తమది అని ప్రత్యేకరీతిలో అక్కడ వున్న వారిలో ఎవరైతే వారిని సేవించారో వారి మీద దాడి చేస్తారు. భారతదేశమంతా అధికారానికి, కీడుకు ప్రతిష్ఠించబడింది. కాబట్టి, సాతాను, అతని అపవిత్రాత్మలు ప్రత్యేకంగా వాటిని తమదిగా భావిస్తాయి. దేవునికి చెందని శక్తులకు నీవు నివాసం చేస్తున్న భూమి లేదా, నీ సంఘం వున్న భూమిగాని ప్రతిష్ఠితం చేయబడితే అక్కడ వున్నందుకు అపవిత్రాత్మలు దాడి చేస్తాయి. అవి రోగాలను, పేదరికాన్ని, విభేదాలను, తికమకలను, కోపాన్ని సాధ్యమైన ఏ పాపాన్నైనా కలుగజేస్తాయి.

**4. శాపాలు:** నీవు క్రైస్తవుడైనందుకు నిన్ను నీ సంఘాన్ని ఎవరైనా ఇష్టపడకపోతే కీడును జరిగేలా కోరుకుంటే, అపవిత్రాత్మలు ప్రార్థనలా వాటిని తీసుకొని నీకు వ్యతిరేకంగా పనిచేయుటకు శక్తినిస్తాయి.

సువార్త ఏమంటే అలాంటి ప్రవేశాలను దేవుడు తప్పక మూయగలడు. అంతేగాక అపవిత్రాత్మల చెర నుండి విడిపించగలడు. యేసులో మనకు జయమున్నది.

**అపవిత్రాత్మలను వెళ్లగొట్టడంలో యేసే మన మాదిరి:** తన పరిచర్య ఆరంభంలో, ఆయన అనేకమైన అపవిత్రాత్మలను వెళ్లగొట్టాడు (మత్తయి 4:23-24; మార్కు 1:39, 34). గదరేనిలో ఇద్దరి నుండి అపవిత్రాత్మలను వెళ్లగొట్టాడు (మత్తయి 8:28-34); మార్కు 5:17; లూకా 8:20). కనానీయురాలి కుమార్తెలో నుండి అపవిత్రాత్మను వెళ్లగొట్టాడు (మత్తయి 15:21; మార్కు 7:20). అలాగే దయ్యం పట్టిన వ్యక్తిని స్వస్థపరచెను(మార్కు 1:21-28; లూకా 4:31-36). మూర్ఛవ్యాధిగల వాడిని స్వస్థపరచెను (మత్తయి 17:14-20) మేరీ మగ్దలేనేలో నుండి ఏడు దయ్యములను వెళ్లగొట్టెను, ఇతర స్త్రీలలో నుండి కూడా వెళ్లగొట్టెను (లూకా 8:2; మార్కు 16:9).

**యేసు దయ్యాలను ఎలా వెళ్లగొట్టాడు?** వాటిని వెళ్లగొట్టకముందు ఆయన వాటిని గద్దించెను - వాటి శక్తిని దూరం చేశాడు (మత్తయి 17:18, లూకా 19:42) ఆ తరువాత వాటిని వెళ్లగొట్టెను (మార్కు 1:39) ఆయన నోటిమాటతో వెళ్లగొట్టెను (మత్తయి 8:16: మార్కు 1:39). ఏదో ఆచారకర్మకాండను చేసి కాదు. ఆయన దయ్యాలను అసలు మాట్లాడనీయలేదు (మార్కు 1:34, లూకా 4:41). ఒక సేన విషయం తప్ప ఏం జరుగుతుందో ఇతరులు ఎరుగునట్లుగా (మార్కు 5:9). ఆయనేమై ఉన్నాడు చెప్పేందుకు ఆయన అవకాశం ఇవ్వలేదు (మార్కు 1:25), లూకా 4:35, మార్కు 3:11-12). ఊరకుండుము, వానిని విడిచిపొమ్మని ఆయన వానితో చెప్పెను (లూకా 4:35; మార్కు 1:25). ఇలా అనేక సమయాల్లో వెళ్లిపొమ్మని చెప్పెను (మత్తయి 8:32). ఆయన కొన్నిసార్లు దయ్యం పట్టిన వ్యక్తిని దూరం నుండి దయ్యాల నుండి విడుదల కలుగజేశాడు (మత్తయి 15:2-28, మార్కు 7:24-30). వారిని వెళ్లగొట్టిన తరువాత ఎన్నటికి తిరిగిరావద్దని ఆజ్ఞాపించాడు (మార్కు 9:25).

**శిష్యులు చేసినట్లు:** యేసు శిష్యులు కూడా దయ్యాలను వెళ్లగొట్టినట్లు అనేక ఉదాహరణలు వున్నవి. యేసు వారికి శక్తినిచ్చి, వాడుకొండని ఆజ్ఞాపించాడు (మత్తయి 10:1, లూకా 10:12, మార్కు 6:7, 16:17). వారి పరిచర్యలో భాగంగా వారు దయ్యాలను వెళ్లగొట్టారు

(మార్కు 9:38, లూకా 10:17). పౌలు దయ్యాలను వెళ్లగొట్టాడు (అపో. కా 1616-18, 19:12). అలాగే ఫిలిప్పు కూడా దయ్యాలను వెళ్లగొట్టాడు (అపో.కా.8-7). వారి స్వశక్తితో దయ్యాలను వెళ్లగొట్టేందుకు ప్రయత్నించినప్పుడు, (దేవుని మీద ఆధార పడకుండా) వారు విఫలం చెందారు (మార్కు 9:18), 28-29).

**అపొస్తులులు దయ్యాలను ఎలాగు వెళ్లగొట్టారు:** పౌలు కూడ మాటద్వారా విడుదల కలుగుజేశాడు "యేసు నామంలో బయటికి రమ్మని ఆజ్ఞాపిస్తున్నాను" అని చెప్పాడు (అపో.కా. 16:16-18). పౌలు తన అధికార ప్రతినిధి అని దేవుడు చూపిస్తుండగా, పౌలు వస్త్రపు చెంగును ముట్టిన వారు విడుదల పొందిన సంఘటన గలదు (అపో.కా. 19:12). అది ఒక ప్రత్యేకమైన సంభవం అయితే అది అనుసరించదగిన విధానం కాదు. విలుమ (అవిశ్వాసి) నుండి పౌలు దయ్యాలను ఓడించెను, (దేవుని వాక్యానికి అడ్డంకిగా ఉండకుండనట్లు అతనికి అంధత్వానికి కలుగజేసెను (అపో.కా. 13:6-12)

**నేడు మనం చేయాల్సింది కూడా అలాగే:** ఒక వ్యక్తిపై దాడి జరుగుచున్నప్పుడు ఎదురు దాడికి దిగడమే సరైన స్పందన. సాతాను శక్తులచే ఆవరింపబడినప్పుడు దేవుడు మనలను చేయమని అడుగుతుంది కూడా అదే' మనం అపొస్తులులు ఉదాహరణను అనుసరించాలి. వారు యేసు మాదిరిని అనుసరించి, ఆయన శక్తితో చేసిరి (మత్తయి 10:1,8, మార్కు 3:15, 18.7, లూకా 9:1) మనకు కూడా శత్రువు మీద అధికారం ఇవ్వబడింది (లూకా 10:19, మత్తయి 10:1, జెకర్యా 3:15). దయ్యాలను బంధించుటకు, పీడుతులైన విశ్వాసులును విడిపించుటకు మనకు అధికారం, శక్తి ఇవ్వబడింది (మత్తయి 16:18-19), యేసు నామం యొక్క శక్తితోనే దీని చేయాలి (మత్తయి 8:22, లూకా 9:49). ఎందుకనగా దయ్యాలు లోబడేది ఈ ఒక్క యేసు నామానికే. ఆయన పూర్తి పేరును పలుకుము -"ప్రభువైన యేసు క్రీస్తు". అంతేగాక మనం నింపబడి, వాడుబడుటకు శుభ్రమైన పాత్రలముగా ముందు ఉండాలి (ప్రకటన 12:10-11).

**విడుదల కొరకు ప్రార్థన** నీకు విరోధంగా దయ్యపు క్రియలు జరుగుచూ వుంటే ఈక్రింది ప్రార్థన చేయవచ్చును. విడుదల చేసేది మాటలు కావు. యేసునందు నీ నమ్మకం, ఆయన శక్తి యందు విశ్వాసం. నీకు నీకుటుంబానికి లేదా సంఘంలో మరెవరికైనా చేసే మంచి ప్రార్థనకు నమూనా ఇది. నీ స్వంత మాటల్లో ఈ విషయాలను పలుకవచ్చును, ఆలోచనే లెక్కించదగినది.

"ప్రియమైన యేసూ, యేసు నామంలో నీవు మాకిచ్చిన రక్షణకై వందనాలు. నీవు సాతాను అతని దయ్యపు శక్తులకంటె శక్తిమంతుడవని మే మెరుగుదుము. వాటిపై జయం నీకు అధికార, శక్తి వుందని మాకు తెలుసు యేసు నామంలో నాకు లేదా నా కుటుంబానికి లేదా నా సంఘానికి ఏదైనా అపవిత్రాత్మ చర్యలుంటే నేను నిషేధిస్తున్నాను. నాకు వ్యతిరేకంగా పనిచేయవచ్చునని ఏ కారణం చేతనైనా భావిస్తే నేను ఆ ద్వారాన్ని మూసి వేస్తున్నాను. నాకు విరోధంగా అపవిత్రాత్మలు పనిచేయుటకు వీలు కలిగించే ఏదైనా పాపాన్ని నేను చేస్తే దానిని నేను యేసురక్తం క్రిందికి తెస్తున్నాను. యేసు నామంలో వ్యతిరేకంగా పనిచేయకుండా నిషేధిస్తున్నాను. వెళ్లిపొమ్మని ఆజ్ఞాపిస్తున్నాను. నా కుటుంబంలో వంశపారంపర్యంగా ఏదైనా అపవిత్రాత్మ శక్తులు పనిచేస్తూ వుంటే దానిని నేను విరగొడుతున్నాను దేవుని కుటుంబంలో నేన నూతన సృష్టిని, నా పేరు లేదా నేను కుటుంబం పేరున ఏదైనా సాతాను దాఢిని ఖండిస్తున్నాను. యేసు నామంలో నా ఇల్లు, చర్చ్ వున్న స్థలాన్ని ప్రతిష్ఠించుకున్నాను. ఈ స్థలాలను నింపి, వాడుకొనమని ఆయన సన్నిధిని కోరుతున్నాను. ఈ స్థలాల ద్వారా అపవిత్రాత్మలు ఏదైనా దాడి చేయుటకు పూనుకుంటే యేసు నామంలో మాను కోవాలని ఆజ్ఞాపిస్తున్నాను. నాకు విరోధంగా ఎవరైనా నన్నుగాని, నా కుటుంబాన్నిగాని, నా సంఘాన్నిగాని శపిస్తే ఆ శాపాన్ని నేను విరుగగొడుతున్నాను. యేసు నా శాపాలన్నింటిని సిలువపై భరించాడు. ఆయన శక్తి, శత్రువు యొక్క సర్వశక్తిని మించినది. కాబట్టి యేసు నామంలో, నాకు నాకుటుంబానికి నా సంఘానికి వ్యతిరేకంగా ఏ దయ్యపు పని జరుగకుండా నిషేధిస్తున్నాను. నన్ను, నా కుటుంబమును, నా సంఘాన్ని దేవునికే ప్రతిష్ఠించుచున్నాను. నీ పరిశుద్ధాత్మచే నన్ను నింపుము. నీ దూతలచే నన్ను ఆవరింపజేయుము. నీ మహిమార్థం నన్ను వాడుకొనుము. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్".

నా మొదటి పుస్తకం, ఆధ్యాత్మికపోరాటంలో ఈ విషయమై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఆ పుస్తకం అందుబాటులో వుంది. ప్రచురణకర్తను అడిగి తెప్పించుకోగలరు.

**పాపం నుండి సంరక్షణ–మన ప్రజల మధ్య పాపాన్ని నిరోధించడం:** బైబిలును బోధించుట ద్వారా, మన మాదిరి జీవితం ద్వారా మన ప్రజలను పరిశుద్ధాత్మలో నడిపించాలి. మనం పాపానికి వ్యతిరేకంగా హెచ్చరించి యేసు శక్తితో ఏ విధంగా విజయం సాధించవచ్చునో చూపించాలి.

**పాపం చేసే విశ్వాసులను దేవుడు క్రమశిక్షణలో పెడతాడు:** క్రైస్తవులముగా పాపాన్ని బట్టి తీర్పు మనకు ఉండబోదని మనకు తెలుసు (రోమా 8:1). అపరాధ రుసుము, అవమాన భారాన్ని, దోషభారాన్ని యేసు భరించాడు గనుక మనం ఎప్పటికీ విడుదల పొందాము (రోమా 6:18,22). మనకు ఇక ఎప్పటికీ తీర్పు ఉండదు (యోహాను 3:18-19) 5:24; 4:7-8; 5:1, గలతీ 3:13). అయితే మనం పాపంలో జీవిస్తే, క్రమశిక్షణ చర్య తప్పదు. వారు నేర్చుకొని ఎదిగేలా అవిధేయుడైన బిడ్డను తల్లిదండ్రులు ఎలాగు క్రమశిక్షణలో పెడతారు(హెబ్రీ 12:3-11). మనం ఆయన వారమని ఆయన మనలను ప్రేమిస్తున్నాడనుటకు ఇదే ఋజువు. పాపంలో మనం జీవించుటకు అనుమానించినంతగా ఆయన మనలను ప్రేమిస్తున్నాడు. మన రక్షణను పోగొట్టుకొనము గాని పాపాన్ని విడిచి, ఆయనవైపు మనం తిరగలేనపుడు, మన జీవితంలో శ్రమలను కష్టాలను అనుమతినిస్తాడు.

**పాపంలో నివశించుచున్న విశ్వాసులను క్రమశిక్షణలో పెట్టాలి:** అదనంగా, ఒకడు పాపం చేసి, పశ్చాత్తాపపడకుంటే, తన ప్రజలు ఒకనికొకరు క్రమశిక్షణలో పెట్టుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు. మత్తయి 19:15-20లో దీనికి సంబంధించిన దశలు ఉన్నాయి. కాపరిగా ఇలా చేయడం అంత సంతోషించదగిన అంశం కాదు, నాకైతే కాపరిగా నాకు అంతగా నచ్చని పని ఇదే. అయితే పాపంలో వున్న వ్యక్తి మేలు దృష్ట్యా, దేవునికి మనం విధేయులగుట దృష్ట్యా ఇది ఎంతో ముఖ్యమైనది. మొదట వారి జీవితంలో పాపం ఉందనే విషయాన్ని మనం స్పష్టంగా ఎరగాలి (1 తిమోతి 5:19). ఆ తరువాత వారు పశ్చాత్తాపపడునట్లుగా ప్రార్థించాలి. మనకు జ్ఞానం దయ చేయుమని దేవుని అడగాలి. మనం అలాంటి పాపంలో ఇరుక్కొని పోకుండా కాపాడమని ప్రార్థించాలి (గలతీ 6:1; మత్తయి 5:23-24). పాపంలో వున్న వ్యక్తి ఇంకా పశ్చాత్తాపపడకపోతే వ్యక్తిగతంగా వారితో మాట్లాడి, పాపం యొక్క అపాయాన్ని గురించి వివరించాలి (మత్తయి 18:15). ఇంకా ఆ వ్యక్తి పశ్చాత్తాపపడకపోతే, కొంత మంది సంఘ పెద్దలతో ఆ వ్యక్తిని కలుసుకొని పాపం వలన వచ్చే తీవ్రతను గురించి చెప్పాలి (మత్త 18:16 1 కొరింథీ 6:1-6). ఇంకా వినకపోతే పరిస్థితి సంఘానికి వివరించాలి(మత్తయి 18:17); తిమోతి 5:20). ఆ వ్యక్తి కోసం ప్రార్థించి, పశ్చాత్తాపపడేలా ప్రోత్సాహించి, అలాంటి పాపంలో వారు పడిపోకుండులాగున అలా చేయాలి. ఇంకా ఆ వ్యక్తిలో మార్పు రాకపోతే, బహిరంగంగా ఆ వ్యక్తిని అవిశ్వాసిగా ప్రకటించాలి. ఆ వ్యక్తి పశ్చాత్తాపపడి తిరిగి వచ్చేంత వరకు

(మత్తయి 18:17; 1 కొరింథీ 5:3–13). ఒకరి రక్షణను మనం తీసివేయలేముగాని పాపం యొక్క తీవ్రతను చూపించే విధానం ఇది, పాపం దేవుని నుండి, ఇతరుల నుండి వేరు చేస్తుంది. వారి గురించి ప్రార్థిస్తూనే ఉండుము, వారి జీవితంలో దేవుడు పనిచేయనిమ్ము, ఆయన చిత్త ప్రకారం ఆయన వారిని క్రమశిక్షణలో పెడుతుండగా, వారు పశ్చాత్తాపపడునట్లు వత్తిడి తెస్తాడు.

**ప్రార్థన ద్వారా సంరక్షణ–ఎలా ప్రార్థించాలి:** ప్రార్థన శక్తివంతమైనది (యోహాను 14:13–14; 15:7, 16; మార్కు 11:24, 11:22–24, లూకా 11:9–10, 1 యోహాను 5:1, యిర్మీయా 33:3). ప్రార్థన జీవితంలో ఆరు భాగాలుండాలి, అన్నీ సమానంగా అభివృద్ధి చెందాలి

**1. ఒప్పుకోలు:** (1 యోహాను 1:9, కీర్తనలు 66:18:51:1) ఒప్పుకొనుట అనగా దేవునితో సమ్మతించుట. దేవుడు దేనిని పాపమన్నాడో దానిని మనం కూడా పాపంలాగే భావించాలి. పొరపాటునో, ఇతరుల గ్రహపాటనో అనుకోవద్దు. నీవు నీపాపాలను ఒప్పుకొన్న తరువాత నీవు దేవుని క్షమాపణను అంగీకరించుము (దానియేలు 9:9:19, కీర్తన 130:4,86:5,78:30, 99:8, 103:3, ఆమోసు 7:2). దేవుడు మాత్రమే పాపాలను క్షమించగలడు (మార్కు 2:7, 11:25, లూకా 23:24, 5:24, మత్తయి 6:14, కొలో 3:13). దేవుడు పాపాన్ని ఉపేక్షించడు, గాని క్షమిస్తాడు. ఎందుకనగా సిలువలో యేసు రక్తంతో రుసుము చెల్లించబడింది (హెబ్రీ 9:22, ఎఫెసీ 4:32, 1:7, 1 పేతురు 2:24, 3:18, లూకా 24:46–47, లూకా 1:14, యోహాను 19:30), క్షమాపణ అందరికి అందుబాటులో ఉంది (యెషయా 53:6, కొలొ 2:13, రోమా 8:1). నీవు నీ పాపాలను ఒప్పుకుంటే దేవుడు క్షమిస్తాడు. అనగా దానిని తుడిచి వేస్తాడు (యెషయా 43:25, 1:18, 44:22, అపొ.కా 3:19, కొలొ 2:14, కీర్తనలు 32). తన వెనుక పారవేస్తాడు, తాను చూడలేని స్థలం – (యెషయా 38:17, యిర్మీయా 31:34), మళ్లీ కనబడకుండా చేస్తాడు (యిర్మీయా 50:20), మంచు విడిపోవునట్లుగా, కనబడకుండా చేస్తాడు (యెషయా 44:22, యోహాను 20:31, మత్తయి 27:51) సముద్ర అగాధంలో పడవేస్తాడు (లూకా 7:19) నిత్యత్వంలో కనబడకుండా చేస్తాడు (ప్రకటన 21:1).

**2. స్తుతి:** (కీర్తనలు 34:–1–3, 48:1, హెబ్రీ 13:15) ఆయన ఎవరో, ఏమై ఉన్నాడో దానిని బట్టి దేవుని మహిమ పరచుట. ఆయన చేసిన మేలులకు కృతజ్ఞతలు తెలుపుట స్తుతికాదు. నిత్యత్వంలో మనం ప్రభువును స్తుతిస్తుంటాము. అది ఇప్పటి నుండే ఆరంభం కావాలి మన స్తుతులనుబట్టి దేవుడు సంతోషిస్తాడు (కీర్తన 22:3, హెబ్రీ 13:5)

స్తుతిలో శక్తి వుందని బైబిలు చెబుతుంది (కీర్తన 22:3). పాట ద్వారా లేదా మాట ద్వారా స్తుతి చెల్లించవచ్చును. బలమైన స్తుతి జీవితాన్ని నీవు అభివృద్ధి చేసుకునేలా కృషి చేయుము (ఫిలి 4:4, హెబ్రీ 13:5). ఈ క్రింది భాగాలను చదివి స్తుతి ప్రార్థనలుగా మల్చుకొనుము - (నిర్గమ 15:2, ద్వితి 10:2; 32:3-4, 43; 1 సమూ 2:1-2; 2 సమూ 22:4, 50, 1 దిన 16:9, 25, 31; 29:10-12; 2 దిన 5:12-14, 20:21-22, 27, కీర్తనలు 8:1-2; 9:1-3, 31:21; 44:8, 40:16, 47:1-3; 68:3-4; 72:18-19; 86:12-13; 104, 33; 108:3; 117:1-2; 119:108, 175; 138:1-4; 142:7, 149:1, 3, 6-9; 150:1-6; యెషయా 25:1, 38:18-19; 60:18; దానియేలు 2:20-23; యిర్మీయా 20:13; హబుక్కూ 3:17:19; జెకర్యా 9:9; లూకా 1:46-47; లూకా 10:21; యెహాను 4:23, 24; ఎఫె 1:3; యూదా 25, ప్రకటన 4:10-11; 5:5, 12-13; 15-3-4.

**3. కృతజ్ఞతలు చెల్లించుట :** (కీర్తనలు 116:12, ఫిలి 4:61 థెస్స 5:18) నీ జీవితంలో ఆయన చేసిన దానికి చేయబోవు, చేయుచున్న దానికి ఇతరుల జీవితంలో జరిగించుచున్న వాటికి. కృతజ్ఞతలు చెల్లించుట. మనం ఏదైనా చేస్తే దానికి కృతజ్ఞతలు తెలపాలని మనం ఆశిస్తాము, అలాగే దేవుడు కూడా. నీవు కృతజ్ఞతలు చెల్లించుటలో నిర్ధిష్టంగా ఉండుము. సమస్తం ఆయన నుండి, మన మంచికై వస్తాయని గుర్తుంచుకొనుము (రోమా 8:28). కాబట్టి అన్నింటిని బట్టి వందనాలు చెల్లించాలి!

**4. విజ్ఞాపన :** (కీర్తనలు 28:9, యాకోబు 5:14-20, 1 తిమోతి 2:1-4, 1 సమూ 12:23). విజ్ఞాపన అనగా ఇతరులు నిమిత్తం ప్రార్థించుట. ప్రార్థన మనవుల పట్టికను ఏర్పరచుకొనుట మంచిది. ప్రార్థించే అంశాలను జ్ఞాపకం పెట్టుకొనుటకు, జవాబులను వ్రాసి పెట్టుకొనుటకు అది సహాయకారిగా ఉండును. జవాబులకై దేవునికి వందనాలు చెల్లించుము. ప్రతి ప్రార్థనకై దేవుడు జవాబిస్తాడని గుర్తుంచుకొనుము. జవాబు ఏదైనా కావొచ్చును. అవును చేస్తాను (ఇప్పుడే) లేదా వేచి వుండుము (తరువాత చేస్తాను) లేదా కాదు (ఎన్నడు చేయను). ప్రతి ప్రార్థనకు ఈ మూడింటిలో ఏదో ఒక జవాబు దొరుకును. దేవునికి సమస్తము సాధ్యమే గాని, మనలను సమస్య నుండి బయటపడేసేందుకు తప్పక ఇది చేయాలనే పట్టుపడితే ఆయన దానిని చేయాలని నియమము లేదు (దానియేలు 3:17). కాబట్టి నీవు ఇతరులకొరకు ప్రార్థన చేసినప్పుడు, దేవుడు నిన్ను ఏవిధంగా

ప్రార్థన చేయమంటున్నాడో దానిని శ్రద్ధగా కనిపెట్టుము. వెంటనే పరిష్కారానికి వచ్చి అది నెరవేరాలని పట్టుపట్టకూడదు. దేవునికి మరో పరిష్కారం ఉండొచ్చు (మనకున్న దానికంటే శ్రేష్ఠమైనది). పరిష్కారాన్ని దేవునికి తెలుపొద్దు, సమస్యనే తెలియజేయాలి, దేవుని పరిష్కారాన్ని చూపించనీయాలి. ఆయనే పరిష్కారాన్ని చూపించేలా అనుమతిస్తే తరుచుగా ప్రార్థనలకు జవాబు దొరకుతుంది. అడ్డును తొలగించకుండా దానిని భరించే కృపనిస్తాడు (2 కొరింథీ 12:7:10). ఇతరుల కొరకైన నీ ప్రార్థనలలో ఈ విషయాన్ని కూడా చేర్చుము.

**5. మనవులు:** విన్నపాలు (యాకోబు 4:2, హెబ్రీ 4:15–16, యోహాను 15:7) నీ కొరకు దేవునికి మనవి చేయడం ఇది న్యాయమైనది. మన కొరకే ఎల్లప్పుడు మనం ప్రార్థించకోవచ్చు లేదా మనకొరకు ప్రార్థించుకొనుటకు అర్హులము కాము అనుకోవద్దు. విజ్ఞాపన ప్రార్థనలో చెప్పబడిన వాటిలో చాలా మట్టుకు ఇక్కడ కూడా వర్తిస్తాయి. మనం వేటి కొరకు అడగాలో బైబిలు చెబుతుంది. అర్థం చేసుకునే హృదయం కొరకు (1రాజులు 3:7, 9), ఇతర విశ్వాసుల సహవాసం కొరకు (ఫిలె 4–6), క్షమాపణ కొరకు (కీర్తనలు 25:11, 18, 20), నడిపింపు కొరకు (కీర్తనలు 25:4–5; 27:71), పరిశుద్ధత కొరకు (1 థెస్స 5:23), ప్రేమ కొరకు (ఫిలి 1:9–11), దయ కొరకు (కీర్తనలు 6:1–6), శక్తి కొరకు (ఎఫెసీ 3:16), ఆధ్యాత్మక ఎదుగుదల కొరకు (1:17–19), దేవుని చిత్తాన్ని ఎరిగి చేయుట కొరకు (కొలొ 4–12) నీ కొరకు నీవు ప్రార్థించుకోవాలని అనుకుంటుండగా వాగ్దానాలను పొందుకొనుము – దేవుడు మననలను మరువ జాలనని వాగ్దానం చేస్తున్నాడు (యెషయా 49:15), విడిచిపెట్టనని (యెహోషువా 1:5), ఏమి చేయాలో చెబుతానంటున్నాడు (1 సమూ 16:3), సహాయం చేస్తాడు (యెష 41:10), మనలను బలపరుస్తాడు (యెషయా 41:10).

గుర్తుంచుకోండి, సమస్యనే దేవునికి తెలియజేప్పాలి గాని పరిష్కారాన్ని కాదు, ఇది ఎప్పటికి మంచిది. దేవుని తన పరిష్కారాన్ని చూపించనీయాలి. మనం ఆశించిన దానికూడా భిన్నంగా జవాబులుండుట వలన తరచుగా మనం వాటిని కోల్పోతాము. ఆయన దేవుడు, ఆయన ఎలా కోరుకుంటే అలాగు జవాబివ్వవచ్చును. అంతిమ ఫలితాన్ని గురించి ఆలోచించుము. దేవుడు మహిమపరచబడాలి. నీవు ఎదగాలి. దాని కొరకే ప్రార్థించుము – ఈ పరిస్థితుల్లో ఏది ఏమైనా దేవుని నామం మహిమపరచబడాలి.

**6. వినుము:** (1 సమూ 3:10, హెబ్రీ, 1:1-2, 3:15, కీర్తనలు 62:5, 46:10) మంచి సంభాషణ రెండు వైపులా నుండి వుంటుంది. దేవుడు మాట్లాడేది వినుటకు కాసేపు కనిపెట్టుము. నీ రోజంతా ఇలాగే చేయాలి. ఇది చాలా ముఖ్యమైనది. నీవు దేవునికి సమాచారాన్ని అందించావు. లేదా ఆయన నీకు సమాచారాన్ని అందిస్తున్నాడా ? నీవు మనస్సులో ఊర కుండుము, ఆయనే నీలో నీకు అవసరమైన ఆలోచనలను భావాలను పెట్టనిమ్ము. ఆయన నడిపింపుకు సున్నితంగా ఉండుము. ఇతర సమాచారాలు వలె, ఒక వ్యక్తిని ఎంత ఎక్కువగా ఎరిగి ఉంటే అంత చక్కగా సంభాషించగలవు. క్రొత్త వారితో అన్యోన్యంగా వ్యవహారించలేము, గాని ఒక వ్యక్తితో ఎంత ఎక్కువ సమయం గడిపితే ఆ వ్యక్తి చెప్పేది అంత చక్కగా వినగలము, దేవుని విషయంలో కూడా ఇది సత్యము. ఇది కళ, మనలో ఇది అభివృద్ధి చెందుటకు కొంత సమయం పడుతుంది. నీవు దానికై కృషి చేయకపోతే అలవరచుకోలేవు.

**తన ప్రజల కొరకు మనం ప్రార్థించాలని దేవుడు ఆశిస్తాడు:** వారు ఆయన గొర్రెలు వాటిని గురించి, వారి అవసరాలను గురించి మనతో మాట్లాడాలని కోరుతున్నాను. క్రైస్తవులందరి నిమిత్తం ప్రార్థించాలని ఆయన ఆజ్ఞాపించాడు (ఎఫెసీ 6:18). ప్రజల జీవితాలలోని ప్రత్యేక అవసరాల కోసమేగాక, వారు ఆధ్యాత్మికంగా ఎదుగుట కొరకు ప్రార్థిస్తాము. వారి సంరక్షణ కొరకు కూడా ప్రార్థించాలి. యోబు తన బిడ్డల నిమిత్తం ప్రార్థించినట్లు వారి చుట్టు కంచె లేదా రక్షణ గోడ నిమిత్తం ప్రార్థించాలి (యోబు 1:10; 1 పేతురు 1:5; కీర్తనలు 5:12; 34:7), ప్రతిదినం నా కుటుంబం, ప్రజల కొరకు ప్రార్థించుటకు మొదలు పెడతాను, పాపం నుండి, శత్రువు దాడి నుండి దినమెల్లా కాపాడమని దేవుని అడుగుతాను, ఆయన ఆత్మతో వారిని నింపమని, వారిలో ఆత్మఫలాన్ని పుట్టించమని అడుగుతాను (గలతీ 5:22-23). రాబోయే రోజు కొరకు సర్వాంగ కవచం వారికి ధరింపజేయుమని కూడా అడుగుతాను (ఎఫెసీ 6:10-18).

ఈ అవసరాల నిమిత్తం ప్రాత:కాలాన ఒక నిమిషం సమయాన్ని కేటాయించి ప్రార్థించాలి. అంతేగాక వారు మన మనస్సులోకి వచ్చిన ప్రతిసారి వారి నిమిత్తం ప్రార్థించాలి. ప్రజల నిమిత్తం సందులో నిలిచి ప్రార్థించగలగడం ఒక బాధ్యత, ఆధిక్యత (యెహె 22:30). వారి పాపాన్ని బట్టి మొత్తం జాతిని నాశనం చేయుటకు దేవుడు పునుకున్నపుడు అనేకసార్లు మోషే ప్రజల నిమిత్తం ప్రార్థించాడు, వారి పక్షాన దేవునికి

విజ్ఞాపన చేశారు. మోషే వారి నిమిత్తం దేవునికి ప్రార్థించినప్పుడు దేవుడు వారిని శిక్షించకుండా వదలివేసెను (కీర్తనలు 106:23). ప్రార్థన చాలా శక్తివంతమైన ప్రభావవంతమైన ఆయుధము (మత్తయి 7:7, 11; యోహాను 14:13-14; యిర్మీయా 33:3, యాకోబు 5:16-18).

దేని గురించి ప్రార్థించాలో వ్రాసిపెట్టుకోవడం మంచి ఆలోచన. దేవుడు నా మనస్సులో పలాన వారి నిమిత్తం ప్రార్థించమనే ఆలోచన పెట్టినప్పుడు నేను మరచిపోకుండా వ్రాసి పెట్టుకోవాల్సి వుంది. ఎప్పుడైన ప్రజలు ప్రార్థించమని నా దగ్గరకు వచ్చినప్పుడు వెంటనే వారి కొరకు ప్రార్థిస్తాను అది మౌనంగా చేసినా, క్లుప్త ప్రార్థనైనసరే. ఇతరుల కొరకు పౌలు చేసిన ప్రార్థనలను మేము వ్రాశాము, వాటిని మనం వాడుకోవచ్చును, మన ప్రార్థనలు (కొలొ 1:9-14, ఎఫెసీ 1:15-23. కొందరు ప్రార్థించే వరాన్ని కలిగి ఎలాంటి అలసటకు గురి కాకుండా దీర్ఘంగా ప్రార్థించగలరు. ఈవిధమైన వరం గలిగిన వారిని బట్టి దేవునికి వందనాలు (ఎఫెసీ 6:18; కొలొ 4:12-13), నేను అలా చేయలేను. నేను ప్రార్థించుటకు మొదలు పెట్టినప్పుడు నా మనస్సు పరిపరి విధముగా ఆలోచించుట మొదలు పెడుతుంది. ఏదో ఆలోచన మదిలో మెదిలి ప్రార్థించనీయకుండా చేస్తుంది. నేను దృష్టిని నిలుపుటకై పోరాడాల్సి వస్తుంది. దాని కొరకు దేవుని సహాయాన్ని కోరుతాను. నేను ప్రార్థినప్పుడెల్లా నేను చేయాల్సిన ఇతర పనులను గురించి ఆలోచిస్తాను, వాటిని వ్రాసి పెట్టుకొనుటకు పెన్నులేదా పెన్సిల్‌ను దగ్గర పెట్టుకుంటాను.ఆ విధంగా వాటిని గురించి నేను ఆలోచించాల్సిన పని ఉండదు. తరువాత వాటిని గురించి ప్రార్థించగలను, నిశ్చలంగా కూర్చొని ఉన్నప్పటికంటె.

**మనం కేవలం విశ్వాసుల కొరకేగాక ప్రజలందరి నిమిత్తం ప్రార్థించాలి:** మనం సుఖంగా బ్రతకడం నిమిత్తం ప్రభుత్వం అధికారాలు నిమిత్తం ప్రార్థించాలి అని పౌలు ఆజ్ఞాపిస్తున్నాడు (1 తిమోతి 2:1-4). యేసు క్రీస్తును రక్షకునిగా ఎరుగని వారి రక్షణ నిమిత్తం మనం ప్రార్థించాలి. మనం ప్రార్థించాల్సిన అంశాలు ఎన్నో వున్నవి. ఈ అవసరాలను దేవుని దృష్టికి తీసుకుని రావడం ఒక ఆధిక్యత. అంతేగాక గొప్ప బాధ్యత కూడాను. మన నుండి దేవుడు ఆశించేది ఇదే.

**వాక్యాన్ని బోధించుట ద్వారా సంరక్షణ:** మన ప్రజలకు దేవుని వాక్యపు సత్యాన్ని బోధించుట ద్వారా మనం తప్పుడు బోధను అరికట్ట వచ్చును. సత్యాన్ని నమ్మేవారిని

సరిచేయవచ్చును. రాబోయే అధ్యాయంలో బైబిలును ఎలాగు అధ్యయనం చేయాలో, దేవుని ప్రజలకు ఏవిధంగా బోధించాలో చూద్దాం. కాపరులందరి నుండి దేవుడు ఆశించే వాటిలో ఈ రెండు ముఖ్యమైనవి.

***దీనిని గురించి ఆలోచించుము:***

నీవు కాయుచున్న గొఱ్ఱెలు నీవనే భావన నీకెప్పుడైనా కలిగిందా? వారు యేసు గొఱ్ఱెలని గుర్తించుకొనుము. ఆయన కొరకు వాటిని కాయుటకు నీకు అనుమతినిచ్చాడు.

సత్యాన్ని బోధింపని వ్యక్తి ఎప్పుడైనా నీ సంఘానికి వచ్చాడా? అలాంటి వ్యక్తిని నీవు ఏ విధంగా ఎదుర్కొన్నావు? మరోసారి ఆ వ్యక్తి ఎదురైతే ఏ విధంగా భిన్నంగా ఎదుర్కొంటావు? నీకు, నీ కుటుంబానికి నీ పరిచర్యకు విరుద్ధంగా శత్రువు తంత్రాలను ఏవిధంగా గ్రహించగలవు?

సాతాను నిన్ను, నీ పరిచర్యను వ్యతిరేకిస్తే నిన్ను ఓడించుటకు, నిరుత్సాహ పరచుటకు ఎలాంటి వాటిని వాడుతాడు? వీటి మీద జయం పొందుటకు నీవు ఏమి చేస్తావు ?

నిన్ను ఓడించుటకు, జయానికి దూరం చేసే పాపం ఏదైనా నీలో వుందా? నిన్ను గురించి ప్రార్థించమని మరో పాస్టర్లను కోరుము, ఆ పాస్టరుతో నిత్యం కలుసుకొని విషయాన్ని చర్చించుము. నీ ప్రార్థన జీవితం ఎలాగుంది? దానిని మెరుగుపరచుకొనుటకు ఏఏ మార్పులు చేసుకొమ్మని దేవుడు కోరుతున్నాడు? ఈ విషయాన్ని దేవునికి లోబడుటకు నేడు నీవేమి చేయగలవు.

# 5. మనకు మనం పోషించుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు

**ఈ అధ్యాయంలో ముఖ్యమైన ఆలోచన:** పాస్టరు దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయాలి, నేర్చుకోవాలి మరియు వారి వ్యక్తిగత జీవితాలకు అన్వయించుకోవాలి అని దేవుడు ఆశిస్తున్నాడు.

శిశువు పుట్టగానే, ఊపిరి తరువాత కావాలసింది పోషణ. వారు ఎదుగునట్లు తరచుగా పోషణ ఇవ్వాల్సి వుంది, వారికి బలమైన ఆకలి ఉంటుంది, ఆధ్యాత్మికంగా మన స్థితి కూడా అంతే. దేవుని వలన పుట్టి వారికి దేవుని వాక్యం పట్ల అధికమైన ఆకలి వుంటుంది. బైబిలు పట్ల వారికి ప్రేమ, బైబిలు అంటే విపరీతమైన ఇష్టం వారికి కలుగుతుంది. బైబిలును చదవాలనే కోరిక కేవలం మేధాపరమైన అభిలాషే కాదు గాని ప్రాణాన్ని, ఆత్మను పోషించుకోవాలనే తపన. ఆరంభం నుండి మనం గ్రహించిన దేమిటంటే, అవసరమైన పోషణ దేవుని వాక్యంలో లభ్యమవుతుంది (1 కొరింథీ 3:1-3; 1 పేతురు 2:2-3).

**ఎ. మనలను మనం ఎందుకు పోషించుకోవాలి:** తన గొఱ్ఱెలను సంరక్షించుటకు అదనంగా, తన గొఱ్ఱెలను పోషించాల్సిన బాధ్యత వారికి ఉంది బహుశా ఇది గొప్ప బాధ్యత కావొచ్చును. ఈ పనికొరకు అధిక సమయాన్ని గడపాల్సి వుంది. గొఱ్ఱెలు తరచుగా పోషింపబడవలెను. అలాగే మనం కాపరిగా వున్న జనులు కూడా పోషింపబడాలి. దేవుడు తన గొఱ్ఱెలను పోషించాలని ఆశిస్తున్నాడు. అయితే మొదట ఆయన వాక్యంచే మనం పోషింపబడాలి. తప్పుడు బోధనుండి మన ప్రజలను సంరక్షించునట్లు మనం వాక్యాన్ని ఎరిగి ఉండాలి. వారు తప్పును తెలుసుకొని, సత్యాన్ని నేర్చుకొనునట్లు వారికి బోధించ వలెను. వాక్యంతో వారు ఆధ్యాత్మికంగా ఎదుగునట్లు 6వ అధ్యాయంలో మన ప్రజలను ఎలా పోషించాలో మనం నేర్చుకోబోతున్నాము అయితే మొదట మనకు మనం పోషించు కోవాల్సి వుంది.

**సత్యవాక్కును బోధించాలి :** సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగా నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము అది పౌలు తిమోతికి ఆజ్ఞాపిస్తున్నాడు-(2తిమో 2:15). పనివాడు తన పనితనం చేత యజమానుని సంతోషపరచునట్లు కాపరి

దేవుని సంతోషపరచుటకు సత్య వాక్యమును ఉపదేశించాలి. కోరిన విధంగా ఫలితాలు వచ్చేలా తన దగ్గర వున్న నిపుణతలను సరిగ్గా వాడుకోవాలి. కాపరులముగా బైబిలును ఎంతో నైపుణ్యతగావాడి కచ్చితంగా అన్వయింపజేయాలి. బైబిలును కూలాంకుషంగా నేర్చుకొని ఉండాలి. కంఠస్థం చేయాలి మరియు మన జీవితాలకు అన్వయించుకోవాలి. (కీర్తనలు 119:9-11).

**సిద్ధపడి ఉండాలి:** పౌలు తిమోతికి ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాడు-"దేవుని మొదట సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షత తోడు ఆయన రాజ్యము తోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా, వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణ దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము "(2 తిమో4:1-2). 'ప్రకటించుట' అనగా చాటించుట. రాజ్యాధికారంతో, రాజు యొక్క సందేశాన్ని చాటించుటకు రాజుచే పంపించబడిన రాయబారిని గురించి వాడబడిన గ్రీకు పదం ఇది. అదే మన దహించే అభిలాషయై ఉండాలి కూడాను (1 కొరింథీ 9:16). మనం ప్రకటించాల్సింది "వాక్యాన్ని" బైబిలులోని దేవుని సత్యాన్ని, మన అభిప్రాయాన్ని లేదా ఆలోచనను కాదు. పరిస్థితులేవైనా మనం వాక్యాన్ని ప్రకటించుటకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి (2 తిమో 2:15). కొన్నిసార్లు తేలికగా వాక్యాన్ని ప్రకటించే అవకాశం ఉంటుంది శ్రోతలు హృదయపూర్వకంగా వింటారు. మరికొన్నిసార్లు వెక్కిరింతలపాలౌతాము. వ్యక్తులకు లేదా  చిన్న, పెద్ద గుంపులకు దేవుని సత్యాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉండాలి.

తప్పును సరిదిద్దాలని పాపం వున్నప్పుడు ఖండించాలని, నిరుత్సాహానికిగురై విశ్వాసంలో సంఘర్షణ పడుతున్నవారికి ప్రోత్సహించాలని పౌలు కూడా తిమోతికి సెలవిస్తున్నాడు. ప్రజలు అంత వేగంగా స్పందించరు గనుక మనం గొప్ప సహనంతో వ్యవహారించాలి. మనతో యేసు ఎంతో ఓపికతో వ్యవహరించారు గనుక మనం కూడా ఇతరులలో ఆవిధంగానే వ్యవహరించాలి. విశ్వాసులతో, అవిశ్వాసులతో దేవుని సత్యాన్ని పంచుకుంటూనే ఉండాలి గాని విడిచి పెట్టకూడదు.

తరువాత పౌలు తిమోతికి ఈ విధంగా సూచిస్తున్నాడు. బైబిలును క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరము ఉంది కాబట్టి జాగ్రత్తగా నేర్చుకొని బోధించాలి. చిన్నపిల్లల

నేర్చుకొనునట్లు తేలికైన సత్యాలనేకాదు లోతైన మర్మాలను, దేవుని సత్యవాక్కు, ప్రజలకు బోధించాలి. సంపూర్ణ సువార్త వాక్యాన్ని బోధించాలి గాని అక్కడ కొన్ని భాగాలను కాదు.

మనం ఇతరులకు బోధించాలి అంటే ఆయన వాక్యాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు. మనం వాక్యాన్ని చదవాలి, అధ్యయనం చేయాలి, కొంత భాగాన్ని కంఠస్థం చేయాలి మరియు ఎప్పుడు ఎలా అన్వయించుకోవాలో ఎరిగి ఉండాలి. ఒక ఇంజినీరింగ్ కోర్సు లేదా సైన్స్ చదివినట్లు మేధస్సుతో నేర్చుకునేది కాదు, బైబిలు దేవుని ప్రత్యక్షపరచును గనుక మన హృదయాలలో కూడా సజీవంగా వాక్యం నిలవాలి.

**నా జీవితంలో దేవుని వాక్యం:** కాలేజిలో, సెమినరీలో బైబిలు పట్ల నాకు ఎంతో మక్కువ ఏర్పడింది. సజీవమైన దైవవాక్యంగా (2 తిమోతి 3:16). బైబిలు పట్ల నాకెంతో భక్తి భావన ఉంది. నా వ్యాపారానికి అదే ముఖ్య పరికరము. నేను ఎలా ఎదుగుతు వున్నానో అలాగే బైబిలు జ్ఞానము, బైబిలు వాడకంలో ఎంతో మెరుగు చూపుతున్నాను. నా జీవితాన్ని ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే, బైబిలు పట్ల నా అభిప్రాయంలో ఎంతో పైకి కనబడనంత మార్పు జరిగిందని గ్రహిస్తాను. ఇంత ముందుకంటె ఎక్కువగా బైబిలును నేను గౌరవిస్తాను. అంతేగాక దేవుని వాక్యం దేవుణ్ణి ప్రత్యక్షపరుస్తుంది గనుక దానిని నేను ప్రేమిస్తున్నాను ఆయన గురించి నేనెంత తెలుసుకుంటే అంత ఎక్కువగా నేను ఆయనను ప్రేమిస్తాను.

నా పరిచర్యను కొనసాగించుటకు అది కేవలం నాకు పనికొచ్చే పరికరమే కాదు, అది దేవుని చేరేందుకు జీవనరేఖగా, నా లంగరుగా జీవితంలో బండగా మారింది (కీర్తన 119:9-11)నేను నా వాక్యాన్ని కేవలం ఇష్టపడి, ప్రశంసించడమే కాకుండా, దాని అవసరం నాకెంతో ఉందని భావిస్తాను. బైబిలు గురించిన వాస్తవాలను నేను ఎంతగా నేర్చుకుంటే, ఈ జీవితంలో కనుగొనలేనంత లోతు ఉందని నేను గ్రహిస్తాను. నేను నా మనస్సుతోనే కాక హృదయంలోకూడా నేర్చుకుంటున్నాను. బైబిలు నాకెంతో ప్రశస్తమైనది గాను, విశేషమైనది గాను మరువరానిది.

2009లో నా మూడవ భారత పర్యటన ఎంతో కష్టతరమైనదిగా నాకు తోచింది. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా దేవుని వాక్యాన్ని లోతుగా ధ్యానించడం ఆరంభించాను. దేవుని ఆదరణ, వాగ్ధానాలు నన్ను ఆవరించాయి. దేవుని వాక్యమే నన్ను ముందుకు నడిపించింది. ఇంతకు ముందుకంటే దేవుని వాక్యపు సత్యాలు నాకెంతో అవసరమని

నేను కనుగొన్నాను. రాత్రి నిద్రపోవుటకు ప్రయత్నించేవేళ నా బైబిలును చేత పట్టాను. రాత్రంత బైబిలును తాకుతూనే ఉన్నాను. అలా బైబిలును తాకుతూ ఉండడం వలన నా విశ్వాసం బలపడి దేవుని మీద దృష్టిని నిలుపగల్గిగాను. ప్రతిరోజు ఉదయాన్నే ఒక అధ్యయం. రాత్రి ఒక అధ్యాయాన్ని చదువుట ఆరంభించాను. సందేశాన్నివ్వడానికి ఆలోచనల కొరకు లేదా నా బోధలో వాడుటకు అంశాల కొరకు అలా చేయడం వలన ఎంతో తాజాగా అనిపించింది. దేని మీద దృష్టిని నిలపాలో దానిమీదే నిలిపేలా సహాయపడింది. నా హృదయానికి ఆత్మకు ప్రాణానికి జీవపు మాటలను బైబిలు పలుకుతుంది. నా మనస్సుతోనేగాక నా హృదయం ఆత్మతో వినుటకు నేర్చుకుంటున్నాను. ఈ మధ్యకాలంలో నా భారతదేశ పర్యటనలో కూడా ఈవిధానం ఉపకరించింది.

నా మాట కాదు మరెవ్వరి మాటలు కాదు–కేవలం దేవుని మాటకే అధికారం గలదని నా ఆధ్యాత్మిక పోరాటం పరిచర్యలో నేను నేర్చుకున్న సత్యం (హెబ్రీ 4:12). మన వాక్యాన్ని వాడినప్పుడు సాతాను అపవిత్రాత్మలు దేవుని వాక్యానికి లోబడాల్సిందే. మనం విశ్వసించి, పలికినప్పుడు దేవుని వాక్యంలోని నిజమైన శక్తి విడుదలవు తుంది. ఈ రాజ్యంలో యేసు శోధనలను జయించిన విధం ఇదే. ఆత్మ ఖడ్గము అని దేనిని గురించి మాట్లాడుతున్నదో అది దేవుని వాక్యము మనం దాడి శత్రువు మీద చేసే ఆయుధం.

నేను ముందుకు సాగుతున్న కొద్ది బైబిలు నాకు అత్యంత ఆశ్చర్యకరంగా మారుతుంది. నేనెంతో తెలుసునని అనుకుంటానో అంత నాకేమి తెలియదని నాకర్థమవుతుంది. ఒకేసారి వాక్యం మనస్సుతోను, ఉద్వేగాలతోను, ఆత్మతోను మాట్లాడుతుంది. నేను ఎదుగుతున్న కొద్ది దేవుని వాగ్దానాలకు అంతగా హత్తుకొని వుంటాను ఈ జీవితం కొరకే కాదు, భవిష్యత్ కొరకు కూడాను. పఠించినప్పుడు అధ్యయనం చేసినప్పుడు ఎక్కువ భాగాన్ని ముగించుకోవాలని కాదుగాని కొన్ని వచనాలలో లోతుగా వెళ్లాలన్నదే నా అభిలాష (రాశికాదు గుణం ముఖ్యం). వేగంగా పఠించకూడదు, మెల్లగా చదువు, ధ్యానించు పదేపదే వళ్ళించు వాక్యం ద్వారా నీతో మాట్లాడమని దేవుని అడుగు, ఆయన చెప్పేది వినుము. లోతుగా వెళ్లుము నెమ్మదిగా ధ్యానించుము.

క్రైస్తవులు "గ్రంథం గల ప్రజలు"గా గుర్తింపును కలిగి వున్నారు. ఆ మాట నాకెంతో ఇష్టం. అయితే ఆగ్రంథం నా మనస్సులో ఉండిపోవుట నాకిష్టం లేదు. నా హృదయంలోకి రావాలి, నీకు కూడా ఇలాంటి ఆశే ఉందని నేను నమ్ముచున్నాను.

**బి. దేనితో మనకు మనం పోషించుకోవాలి:** మనం ఇంతకు ముందే 2 తిమోతి 1:2లో చూసినట్లు, మనమంతా పోషింపబడాల్సింది దేవుని వాక్యంచే. ఇతర గ్రంథాలు సత్యాన్ని బోధించగలవు గాని అయితే దేవుని బైబిలుకు అవేని ప్రత్యమ్నాయాలు కావు. మరే గ్రంథాన్ని బైబిలుతో పోల్చలేము. భక్తి ధ్యాన గ్రంథాలు, సందేశ గ్రంథాలు, వ్యాఖ్యాన గ్రంథాలు మనకు సహాయకరంగా ఉండగలవు గాని అవేవియు దేవుని వాక్యానికి ప్రత్యమ్నాయాలు కావు. మన జీవితాలతో, హృదయాలలో దేవుని వాక్యం ప్రాముఖ్యమైనది, మనమందరం దేవుని వాక్యమైన బైబిలును అధ్యయనం చేసి నేర్చుకోవలసిన అవసరం ఉంది. అర్థం చెప్పుటకు మరొకరిని అడగాల్సిన విధంగా ఉండకూడదు.

"ఎజ్రా యెహోవా ధర్మశాస్త్రమును పరిశోధించి దాని చొప్పున నడుచుకొనుటకు ఇశ్రాయేలీయులకు దాని కట్టడలను విధులను నేర్చుకొనుటకును దృఢ నిశ్చయము చేసికొనెను" (ఎజ్రా 7:10). బైబిలును ధ్యానించి, అన్వయించుకొనుటకు మొదట దృఢ నిశ్చయము చేసికొనెను. అప్పుడు ఇతరులకు దాని బోధించగలడు. మన పరిచర్యలు ఏమి చేసినా మొదట ఆయన వాక్యాన్ని అధ్యయనం చేయుట ఎంతో ముఖ్యమని దేవుడు మన నుండి ఆశిస్తున్నాడు.

ఎదిగే ప్రతిది జీవించుటకు భుజించాల్సి వుంది. మొక్కలు, జంతువులు, మనుష్యులు, గొఱ్ఱెలు, తింటాయి, పందులు తింటాయి. అయినా అవి ఒకేరకమైన ఆహారాన్ని భుజించవు. వాటి స్వభావం వేరుగా ఉంటుంది గనుక వాటి ఆకలి తీరులు కూడా భిన్నంగా ఉంటాయి. రక్షణ పొందక ముందు మన ఆకలి పందుల ఆకలి వలె ఉండెను–ఏ చెత్తైనా ఫర్వాలేదు అనుకునే విధంగా ఉంటుంది. రక్షణ పొందాక మన ఆకలి తీరు మారుతుంది. ఏది ఆరోగ్యకరమో, ఏది సురక్షితమైనదో ఏది పోషకమైనదో దానిని తినాలనిపిస్తుంది. దేవుని వాక్యం కొరకైన ఆకలి ఉంటుంది. విశ్వాసులకే ఈ ఆకలి ఉంటుంది. బైబిలును పఠించాలి, నేర్చుకోవాలని అవిశ్వాసులకు ఈ కోరిక ఉండదు. కాపరులముగా మనం దేవుని వాక్యంచే పోషింపబడాలి, మనం విశ్వాసంలో ఎదుగుతూ, బోధించగల్గునట్లు ఆ విధంగా దేవునితో అన్యోన్యసంబంధాన్ని కలిగి ఉండేందుకు. మనకు ఆయన ఏమి బోధిస్తున్నాడో వాటిని ఇతరులకు బోధించాలని దేవుడు ఆశిస్తున్నాడు. వాఖ్యానాలను, సందేశాలను వాడుకునేందుకు సమయం సందర్భం వుంది. అయితే సాధ్యమైనంత వరకు మన సందేశాలను మనమే ఏర్పాటు చేసుకోవాలి. బైబిలు మన ఆధ్యాత్మిక ప్రాణాలకు, పోషకాహారం, మన విశ్వాసంలో దృఢంగా ఎదుగుటకు

సహాయపడుతుంది (1 పేతురు 2:2-3). దానికి ప్రత్యామ్నాయం లేదు. శిశువులకు మెత్తని ఆహారాన్నిస్తాము. వారు నమలవలసిన అవసరం లేకుండా, అయితే వారు పెద్దవతున్నా కొద్దీ ఘనాహారాన్ని ఇస్తాము, సరైన పోషకావసరాలను సమకూర్చునిమిత్తం ఆధ్యాత్మికంగా ఇది నిజమే. విశ్వాసంలో శిశువులుగా ఉన్నప్పుడు ఇతరుల నుండి మనం పోషణ అందుకుంటాము అయితే మనం పెద్దవారుగా ఎదుగుచున్నప్పుడు, విశ్వాసంలో ఎదుగుతున్నప్పుడు, దేవుని వాక్యాన్ని 'నమలి', జీర్ణించుకొనుటకు నేర్చుకోవాలి.

నీవు దేనిని మ్రింగుతావు, నీకు నీవు నమిలిన ఆహారాన్నా లేదా ఇంకొకరు నమిలి మ్రింగుటకు ఇచ్చేదానినా ? జవాబు స్పష్టమే; ఇతరులు నమిలిపెడితే మ్రింగడం తేలికే అయితే అది ఆరోగ్య దాయకం కాదు. ఇంకా చాలామంది కాపరులు దేవుని వాక్యంతో ఇలాగే వ్యవహరిస్తారు.

బైబిలును తమకు తామే అధ్యయనం చేసుకోకుండా ఇంకొరిచే తయారు చేయబడిన సందేశాలను కాపీ కొడుతుంటారు. నీ బైబిలు అధ్యయనాన్ని మరొకరు చేయాలని అనుకోకుము. నీకు నీవు నమిలి మ్రింగుము, బైబిలును నీకు నీవే అధ్యయనం చేసుకొనుము. అది కఠినమైన పనే, సమయాన్ని తీసుకుంటుంది, అయితే మిగతా పనులన్నింటికంటే, చేయాలని దేవుడు మన నుండి ఆశించేది ఇదే. ఆరోగ్యకరమైన పోషకాహారం లేకపోతే మన శరీరం బలహీనపడి, రోగగ్రస్తమవుతుంది. దేవుని వాక్యంలో సమయాన్ని క్రమంగా గడపకపోతే మనం ఆధ్యాత్మిక జీవితం బలహీనమవుతుంది, రోగగ్రస్తమవుతుంది.

**సి. ఎప్పుడు మనకు మనమే పోషించుకోవాలి:** వారానికి ఎన్నిసార్లు భుజిస్తావు? నీవు ఉపవాసముండకపోతే, బహుశా, ప్రతిరోజు. నీ ఆత్మను ఆధ్యాత్మిక ఆహారం వారానికి ఎన్నిసార్లు అవసరం పడుతుంది? అనుదినం ఆహారం కొరకు ఆకలి లేదంటే నీ ఆరోగ్యం సరిగ్గా లేదని అర్థం. ఆధ్యాత్మిక ఆహారం విషయంలో కూడా అంతే. ఆరోగ్యంగా వున్న క్రైస్తవునికి దేవుని వాక్యం కొరకైన ఆకలి అనుదినం ఉంటుంది (1 పేతురు 2:2-3). అనుదినం మనం పోషింపబడాల్సిన అవసరత ఉంది అత్యవసర పరిస్థితి ఎదురైతే దీనికి మినహాయింపు ఇవ్వొచ్చును గాని, అనుదినం ఆరంభంలో బైబిలుతో సమయం గడుపుట అతి ప్రాముఖ్యమైన భాగమై ఉండాలి. బలం పుంజుకొనుటకు మన శరీరాలను ఎలాగు పోషిస్తామో ఆ రోజుకు కాలసిన ఆధ్యాత్మిక బలానికై వాక్యంతో మన ఆత్మలను

పోషించుకోవలసిన అవసరం ఉంది. సాతానుడు మనలను పని వత్తిడిచే తీరిక లేకుండా చేసి, మన దృష్టిని మళ్లించి బైబిలు చదవకుండా ప్రార్థించకుండా చేయాలనుకుంటాడు. బైబిలును చదువకుండా, ప్రార్థించకుండా, ప్రజలకు మంచి చేయుటకు విరామం లేకుండా వుంటే సాతానుకు అది ఇష్టం, మన జోలికి రాడు. అయితే మాకు బలం శక్తి దేవుని వాక్యాన్ని పఠించి, ప్రార్థించుట నుండే కలుగుతుంది. అలా కాకపోతే మనం బలహీనుల మవుతాము, ప్రభావాన్ని కోల్పోతాము.

అనుదినం బైబిలును పఠించుటకు మనం శ్రద్ధతో సమయాన్ని కేటాయించాలి. అది అత్యవసరమైనది. ఇందులో కొంత భాగాన్ని సందేశాలను పాఠాలను తయారు చేసుకునేందుకు వాడుకోవచ్చును, ఎందుకంటే చివరి క్షణంలో హడావుడిగా సిద్ధపడేకంటె ముందే సిద్ధపడడం మంచిది. చాలామంది మన భార్యాలు అప్పటికప్పుడు సిద్ధపరచిన భోజనం కంటే) ముందు సిద్ధపరచబడిన భోజనం రుచికరంగా ఉంటుంది. మనం ప్రజలకు మనం వడ్డించే ఆధ్యాత్మిక ఆహారం విషయంలో కూడా ఇది సత్యము. వారానికి ముందే సందేశాలను సిద్ధం చేసుకొనుటకు ఆరంభించి రోజు కొంచెం కొంచెం సిద్ధపరచుకొనుము. అయితే నీ వ్యక్తిగత బైబిలు అధ్యయనం, కేవలం నీవు దేవుని మాటలు వినుటకు, ఆయనతో మాట్లాడేందుకు అని మరువకు. కేవలం సందేశాలను సిద్ధపరచుకొనుటకే కాదు. దేవుడు నీతో మొదుట మాట్లాడేలా చూసుకొనుము. నీవు ప్రజలకు ఇచ్చే సందేశం ముందు నీకు నీవు బోధించుకొని నీ జీవితంలో అన్వయించు కోవాలి (2 తిమోతి 2:6). ఇలా జరగాలంటే సందేశాన్ని ముందే సిద్ధపరచు కోవాలి. అప్పటికప్పుడు సిద్ధపరచుకుంటే అనుభవరాహిత్యం ఏర్పడుతుంది.

కాబట్టి దేవుని వాక్యంలో అనుదినం గడుపుము. దేవుని గురించి నేర్చుకొనుము, ఆయన నీతో మాట్లాడేలా చూసుకొనుము. ఆయన వాక్యపు సత్యాన్ని నీ జీవితానికి అన్వయించుకొన్నాకే ఇతరులకు బోధించేలా సందేశాలను సిద్ధపరచుకునేందుకు వ్యక్తిగత బైబిలు అధ్యయన సమయాన్ని వాడుకొనుము.

**డి. మనకు మనమే ఎలా పోషించుకోవాలి:** ఒకవేళ నీవు కూర్చొని నీ బైబిలును అధ్యయనం చేయాలనుకుంటే, నీవు బైబిలును తెరచి ఉన్న కొన్ని వచనాలు చదువుటకు ఉపక్రమించి, ఎలా మొదలుపెట్టాలో ఆలోచించుము. మరి కొంతమంది చదివి, ఈ రోజు నీవు చేయవలసిన పనులను గుర్తు చేసుకుంటావు. కాసేపటికి బైబిలును మూసి, నీ పనుల్లో మునిగి పోతావు. ఈ విధంగా చేయుట వలన నీకేమి ఫలితం ఉండదు, కేవలం ప్రయత్నం మాత్రం చేశావు.

బైబిలు అధ్యయనం ఎలా చేయాలో నీకు తెలియకపోతే నీకు ప్రయోజనం ఉండదు. బంగారు ముడిసరుకు కోసం ఒకడు గనుల మధ్య నడుచుకుంటూ పోతే, ఏమి దొరకక వట్టి చేతులలో తిరిగి వెళతాడు. అంతమాత్రాన బంగారం అక్కడ లేదని కాదు, వాటి కొరకు ఎలా వెదకాలో అతనికి తెలియనందు వలననే వట్టి చేతులతో తిరిగి వెళ్తున్నాడు. వేగంగా నడుచుకుంటూ వెళ్లకుండా, ఆగి లోతుగా త్రవ్వి వెదకాలి, అప్పుడు అధ్యయనం విషయంలో అది నిజం.

బైబిలు అధ్యయనం కృషి కావాలి. బంగారం దొరుకుతుంది. ఆ కృషి ఉద్దేశంలో, సత్ఫలితాలను ఇచ్చేదై ఉండాలి, లేనిదే ఆ ప్రయత్నం వ్యర్థమే. ఇప్పుడు నేను మీకు సహాయం చేయాలనుకున్నది అదే. బైబిలు అధ్యయనం నేను చూసినట్లుగా, మూడు మెట్లను కలిగి వుంది. పరిశీలన ("నీవేమి చూస్తున్నావు") వివరణ("దాని అర్థమేమి"), అన్వయము ("నేనెలా స్పందించాలి") మన శరీరాలకు ఆహారం ఏవిధంగా పోషణను ఇస్తుందో అలాగే బైబిలు మన ఆత్మలకు ఆధ్యాత్మిక పోషణనిస్తుంది (1 పేతురు 2:2. కీర్తనలు 119:103; హెబ్రీ 13-14). మొదట పరిశీలనను గూర్చి మాట్లాడుకుందాం.

మనం ఆహారాన్ని మ్రింగేముందు, పదార్థాలను చిన్న చిన్న ముక్కలుగా నమలాలి. వాస్తవానికి నీవు ఎంత బాగా నమిలితే, అంత ప్రయోజనం నీకు దక్కుతుంది. అక్కడే బైబిలు అధ్యయనంలో కృషి పాత్ర వుంది. చదువబడిన లేఖనభాగంలో ఏదైనా క్రొత్త విషయాన్ని లోతైన మార్మాన్ని కనుక్కోవాలంటే, ఎక్కడ, ఎలా కృషి చేయాలో నీకు తెలిసి ఉండాలి. నీవు ఇంతకు ముందెన్నడు చూడని దానిని చూడగలిగేలా నీకు నీవు తర్ఫీదు చేసుకోవాలి. డాక్టరు నిన్ను నిశితంగా పరిశీలించి, వాస్తవాలను సేకరించి, ప్రశ్నలను అడిగి, వాటిని అర్థం చేసుకున్నాకే చికిత్స ప్రారంభిస్తాడు. అలాగే డిటెక్టివ్ మొదట స్పష్టంగా కనబడని వాటికోసం వెదకాల్సి వుంది. సైంటిస్ట్ విషయంలో కూడా ఇదే వాస్తవం. వీరందరికి ఆఖరు అన్వయం పరిశీలనంత చక్కగా వుంటుంది. పరిశీలన ఎంత చక్కగా ఉంటే ముగింపు కూడా అంత కచ్చితంగా సహాయకరంగా వుంటుంది.

నీవు డాక్టర్ దగ్గరకు వెళ్లితే, ఆయన నిన్ను కూర్చొబెట్టి, నీవైపు చూస్తూ మందులు వ్రాసి ఆ చీటిని నీ చేతిలో పెడితే ఎలాగుంటుంది. ముందు క్షుణ్ణంగా పరీక్షలు చేసి ప్రశ్నలు అడిగి నిర్ధారణ చేశాక మందులు వ్రాసి ఇస్తే బాగుంటుంది కదా! అలాగే బైబిలు అధ్యయనం కూడాను మనం తరచుగా పరిశీలన మెట్టును దాటేసి అర్థం తెలుసుకొని

అధ్యయనానికి వెళ్ళిపోతాము. దీనివలన ఫలితాలు ఎక్కువగా ఉండవు అంతేగాక బైబిలోనుండి ఇంతకంటె మించినది దొరకదు అనే అభిప్రాయానికి వస్తాము. ఒక లేఖన భాగాన్ని చదివి వెంటనే అన్వయానికి రావొద్దు. వాస్తవానికి చెప్పబడిందేమిటో స్పష్టంగా చూడాలి! అలాంటప్పుడు మనం బైబిలును అధ్యయనం చేస్తుండగా మనం ఏవిధంగా పరిశీలించాలి, కొన్ని మెట్లను చూద్దాం.

**పరిశీలన:** నీ యెదుట భోజనం వడ్డించినప్పుడు మొట్టమొదట చేసేది ఒకసారి పరికించి చూడడం. దేవుని వాక్యాన్ని భుజించేటప్పుడు కూడా అలాగే చేయాలి. ఒకేసారి ఒక గ్రంథాన్ని లేదా లేఖన భాగాన్ని చదవాలి. చిన్న భాగమైతే అనేకసార్లు చదవాలి. కేవలం పదేపదే చదవాలి, అంతకు మించేమి చేయకూడదు. కొన్నిరోజులు అలా చేయాలి నీకిష్టమైన పాటను వింటున్నట్లు, ఎన్నిసార్లు విన్న ఎదో క్రొత్త అనుభూతిని పొందినట్లు. ఒక్కసారి చదివితే నీకేమి అర్థం కాదు!

నీవు చదువుతూ ఉండగా, పేపరు, పెన్ను దగ్గర పెట్టుకొనుము. కొన్నిసార్లు చదివాక, మనస్సులోకి ప్రశ్నలు తలెత్తుతాయి, నీకు అర్థం కాని పదాలు మొదలౌతాయి. వాటిని వెంటనే వ్రాసి పెట్టుకొనుము. ఎన్ని ప్రశ్నలుంటే అన్ని జవాబు ఇవ్వాలని లేదు. నీవు అలా చదువుతూ పోతే జవాబులు వాటికవే దొరుకుతాయి. అయితే నీవు ప్రశ్నించకపోతే జవాబు వచ్చినప్పుడు నీవు గమనించలేవు గనుక వాటిని పోగొట్టుకుంటావు. నీవు అడగని ప్రశ్నలకు సృజనాత్మకంగా ఓపికతో, ప్రయత్నించుము. ఒకవేళ ఈ సమయంలో యేసు ఇక్కడ వుంటే ఈ మాట వచనం గుర్తించినేనేమి అడుగుతాను? అని నీకు నీవే ప్రశ్నించుకొనుము. ఈ వచనాలను వ్రాసిన వ్యక్తి నా ప్రక్కనే కూర్చొని వుంటే తాను వ్రాసిన దాని గురించి నేనేమి అడుగుదును? సరైన ప్రశ్నలను అడుగుటను అభివృద్ధి చేసుకోవలసిన ప్రాముఖ్యతను గురించి నేను అధికంగా నొక్కి చెప్పను. జవాబిచ్చుటకు సుళువుగాను వుంటాయి. మరికొన్ని అసాధ్యమైనంతగా ఉంటాయి. నీకు చేతనైనన్ని ప్రశ్నలకు వ్రాసి పెట్టుకొనుము. ఈ మెట్టును వదిలి మరో మెట్టుకు వెళ్లిపోకూడదు అదేలాగుంటుందంటే నీ వ్యాధిని గురించి పూర్తిగా తెలుసుకోకుండానే మందులు వ్రాసిచ్చినట్లుగా ఉంటుంది.

లేఖన భాగాన్ని పూర్తిగా గమనించి, ప్రశ్నలను అడిగిన తరువాత, దానిని భాగాలుగా విభజించాలి. నీవు అధ్యయనం చేస్తున్నంత సేపు ఇంకేమైనా ప్రశ్నలు తలెత్తుతూ

వుంటే వాటిని కూడా వ్రాసిపెట్టుకొనుము. ప్రశ్నలను వ్రాసికొనుట మానొద్దు. బల్లపైన వున్న ఆహారంలోని కొంత భాగాన్ని నీ పల్లెములో పెట్టుకొనునట్లు, భుజించక ముందు పల్లెములో వున్న ఆహారాన్ని మరిన్ని భాగాలుగా విభజించినట్లు, పల్లెములో వున్న ఆహార న్నంతటిని ఒకే ముద్దగా నోట్లోకి పెట్టుకోము గదా! నీవు పఠించుచున్న లేఖన భాగం వివిధ భాగాలుగా విభజించి, వాటిని మరిన్ని ఉపవిభాగాలుగా విడగొట్టాలి. ఆ విధంగా టూకీగా ఒక ఆలోచనకు వస్తావు. అప్పుడు మొత్తం లేఖన భాగాన్ని అవగాహన చేసుకొనుటకు తేలికవుతుంది. వివిధ భాగాలకు గల సంబంధాన్ని గ్రహించి, అర్థం చేసుకొనుటకు సౌలభ్యంగా ఉంటుంది. వచనాల మధ్య వున్న అర్థాన్ని చదివేలా చేస్తుంది. ఆ విధంగా నీ పరిశీలన మెరుగౌతుంది. సందేశాలను ఎలా వ్రాయాలో ఇది చూపిస్తుంది. నీ మనస్సులోకి వచ్చిన ప్రతి ప్రశ్నను వ్రాసిపెట్టుకుంటూనే ఉంటావు అనుకోండి!

ఇప్పుడు నీ పల్లెములో వున్న ఆహారం చిన్న చిన్న ముద్దలుగా చేసి భుజించుటకు సిద్ధంగా వున్నారు. దానిని బాగానమిలేలా శ్రద్ధ తీసుకోవాలి, ఆదే తరువాత మెట్టు, వివరణ.

**వివరణ:** ఆహారాన్ని నమిలాక దానిని మ్రింగివేస్తారు. ఆ తరువాత అది జీర్ణమై పోతుంది. పరిశీలన వివరాలను సేకరిస్తుంది. వాస్తవాలను, ప్రశ్నలను లోతైన భావాలను వివరణ ఈ పరిశీలనకు అర్థాన్ని తీసుకొని వచ్చి వాటిని ఒక వరుసక్రమంలో పెడుతుంది. నీ ప్రశ్నలకు కొన్ని జవాబులను కూడా ఇస్తుంది. ఈ దశలో కూడా నిరంతరం ప్రశ్నిస్తూనే ఉండి వాటిని వ్రాసి పెట్టుకోవాలి. నీవు వివరిస్తూ ఉండగా ఈ ప్రశ్నలకు జవాబులను పొందుతావు. సాధ్యమైనన్ని ప్రశ్నలకు జవాబు పొందేలా చూసుకొనుము. నీవు ప్రశ్నించలేకపోతే ఇన్ని జవాబులను పొందేవాడివి కావు. అవి గమనించకుండా పోయేవి. నీ మనస్సులో వున్న ప్రశ్నల వలన నీవు వివరిస్తూ వున్నప్పుడు జవాబులను పొందగలవు. డాక్టర్ విషయంలో ఇది రోగనిర్ధారణ దశ. సైంటిస్టులు, డిటెక్టివుల విషయంలో కూడా ఇది నిజం.

బైబిలు అధ్యయనంలో మనం దీనిని ఎలా చేస్తాం? రచయిత స్థానంలో నిన్ను నీవు ఉంచుకొని, అతని మనస్సును చదువుటకు ప్రయత్నించడమే–అతని మనస్సులో ఏముంది? ఆయన ఎందుకిది వ్రాశాడు? అతని ఉద్దేశమేమి? లేఖన భాగాలను వ్రాసిన వ్యక్తి నీతోపాటు కూర్చొని వుంటే అతన్ని నీవేమి అడుగుతావు? బైబిలును సరిగ్గా అర్థం చేసుకొనుటకు మూలం ఇది.

అదనంగా ఎవరికి వ్రాయబడిందో వారు ఈ లేఖనభాగాన్ని ఎలా అర్థం చేసుకొని వుంటారు అని నీకు నీవే ప్రశ్నించు కొనుము. ఎఫెసీలో పౌలు పత్రికను ఒక పాస్టర్ నీకు చదివి వినిపిస్తున్నాడనుకో లేదా పాతనిబంధన కాలంలో ప్రవక్త మాట్లాడుచుండగా వింటున్నావనుకో. నీవు ఏమి అర్థం చేసుకుంటావు? దానిని నీవెలా చూస్తావు? అసలు పాఠకుల దృష్టితో లేఖన భాగాన్ని చూడుము ఎందుకనగా నిర్దిష్టంగా, నేరుగా వారి కొరకే అది వ్రాయబడింది. నేటికి అది మనకు అన్వయించ బడుతుంది గాని అది నేరుగా మనకు వ్రాయబడ లేదు. వారి చారిత్రక సందర్భంలో నుండి మనకు అది అందించబడుతుంది. మొట్టమొదట భుజించే దృశ్యానికి వద్దాం– నమిలిన తరువాత ఆహారం జీర్ణమవుతుంది. నోటిలో వున్న లాలాజలం ఆహారపదార్థాలను విడగొడుతుంది. అయితే జీర్ణవ్యవస్థ ఇతర శరీర భాగాలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా విడగొడుతుంది. ఎంజైములచే ఆహారపదార్థం జీర్ణం చేయబడుతుంది. కొన్ని పదార్థాలు త్వరతగతిన జీర్ణమౌతాయి (పిండిపదార్థాలవలె) మరికొన్ని నెమ్మదిగా (కొవ్వు పదార్థాల వలె) పదార్థాల రకాలను బట్టి జీర్ణవ్యవస్థ పనిచేస్తుంది. బైబిలు అధ్యయనం విషయం కూడా అంతే. సిద్ధాంతాలు వివరణ, చారిత్రక వివరణ ఒకేలా ఉండదు, ప్రవచనాల వివరణ, పద్యకావ్యాల వివరణ ఒకేలా ఉండదు. ఒక్కొక్క దానికి ప్రక్రియ ఉంటుంది. ఒక్కొక్క దానిని మనం చూద్దాం. **మొదటి చారిత్రక గ్రంథాల వివరణను చూద్దాం.**

బైబిలులోని చారిత్రక భాగాలు ప్రజలు, స్థలాలు, సంఘటనలు, గుంపులు లేదా కాలాలకు గురించిన సమాచారాన్ని ఇస్తాయి. ఆదికాండం నుండి రూతు గ్రంథం వరకు మత్తయి సువార్త నుండి అపొస్తలులు కార్యాల వరకు ముఖ్యంగా చారిత్రక భాగాలు. నేడు అనేక చారిత్రక గ్రంథాలు, నవలలు, ఆత్మకథలు ఉన్నాయి. చరిత్రను క్రొవ్వు పదార్థాలుగా చెప్పుకోవచ్చును. పాలు, ఐస్‌క్రీము, పెరుగు, వెన్న నెయ్యి లాంటి పాల ఉత్పత్తులాంటివి అన్నములో వుంటే అవి జీర్ణమగుటకు ఎక్కువ సమయం పడుతుంది. అలాగే బైబిలులోని చారిత్రక గ్రంథాలను అర్థం చేసుకొనుటకు కూడా ఎక్కువ సమయం పడుతుంది. ఎందుకంటే అందులో అనేక సాంప్రదాయాలు, చారిత్రక సంఘటనలు ఇమిడి వుంటాయి. క్రొవ్వు పదార్థాలు మన శరీరానికి కావలసిన శక్తిని నిల్వచేసి అవసర మైనప్పుడు అందిస్తాయి. చారిత్రక గ్రంథాలలోని పాఠాలు మనకు అవసరమైనప్పుడు వాటి మీద ఆధారపడి వాడుకునేందుకు మార్గదర్శకాన్ని ప్రోత్సాహాన్ని మాదిరిని, సూత్రాలను అందిస్తాయి. శిశువుకు అవసరమైన ప్రాథమిక పోషకాలు వాస్తవాలు ఇవి

ఆరోగ్యానికి ఎంతో అవసరం. నూతన క్రైస్తవులుగా ప్రాథమిక క్రైస్తవ కథలను నేర్చుకోవడం అత్యవసరం. క్రొవ్వు పదార్థాలు శరీర ఉష్ణోగ్రతలను క్రమబద్దీకరించి మంచి ఆరోగ్యాన్ని చేకూర్చుతాయి. క్రొవ్వుపదార్థాలు తరచుగా ఇతర ఆహారపదార్థాలతో కలిపి వడ్డించబడుతాయి. అలాగే చారిత్ర గ్రంథాలలో కూడా వాఙ్మయం కూడా కలసి ఉంటుంది. బోధించుట (మాంసకృతులు మరియు పద్యకావ్యం) పిండిపదార్థాలు విదేశాల నుండి నీవు ఒక ఉత్తరాన్ని పొందుకున్నావనుకో, దానిని నీవు సరిగ్గా అర్థం చేసుకోవాలంటే దానిని ఎవరు వ్రాశారో ఎప్పుడు, ఎక్కడి నుండి వ్రాశారో తెలుసుకోవాలి. ఒకవేళ అది కొద్దిరోజులు క్రితమే పొరుగుదేశం నుండి వ్రాయబడితే లేదా నీకు తెలియని బ్రిటన్ నుండి కొన్ని సంవత్సరాల క్రితం వ్రాయబడిందైతే అర్థం చేసుకొనుటలో తేడా వుంటుంది. ఆ ఉత్తరాన్ని కచ్చితమైన అర్థంతో వివరించుటకు ఈ విషయాలన్నింటిని తెలుసుకోవాలి. బైబిలులోని చారిత్రక సంఘటనాలను అర్థం చేసుకొనుటకు ఈ ప్రశ్నలను అడుగుము.

**ఎవరు** వ్రాశారు?

చరిత్రలో **ఎప్పుడు** ఇది జరిగింది?

ఆ స్థలం **ఎక్కడ** ఉంది?

**ఏమి** జరిగింది?

అప్పుడు జీవితం **ఎలాగు** ఉండెను?

అది **ఎలా** జరిగింది?

దాని వలన **ఎలాంటి** ప్రభావం కలిగింది?

అది **ఎందుకు** జరిగింది?

అది **ఎందుకు** మనకోసం నమోదు చేయబడింది?

వీటిలో కొన్ని ప్రశ్నలకు జవాబు నీకు తెలియకపోతే నీ బైబిలులోని ఇతర భాగాలలో నీవు చూడవచ్చును. బైబిలులో మరోచోట లేదా గ్రంథం వ్రాయబడక ముందే జవాబు వ్రాయబడొచ్చును. బైబిలుతో పాటు కన్‌కార్డెన్స్ లేదా వ్యాఖ్యానం ఉండే నీకు జవాబులు తేలికగా దొరుకుతాయి. ఇంటరనెట్ ఉంటే మరీ తేలిక. నీ కంటె బైబిలు బాగా తెలిసిన వ్యక్తిని అడిగి తెలుసుకోవచ్చును. ఎలాగైనా ముందు నీవే జవాబుకై ప్రయత్నించుము.

**బోధను వివరించుట:** బోధన లేదా సిద్ధాంతం ఒక వ్యక్తి నుండి మరో వ్యక్తికి ఆలోచనలను చేరవేయుటకు ఉపకరిస్తుంది. యేసు బోధనలు కూడా ఇందులో ఇమిడి వున్నవి. పౌలు పత్రికలు, పాత నిబంధన ప్రవక్తల బోధ మరియు లేఖనాలలోని ఇతర భాగాలు, అధ్యయన

గ్రంథాలు సందేశాలు, ఉపన్యాసాలు టీవీలో విద్యావిషయక కార్యక్రమాలు ఇతర గ్రంథాలు. వీటిని వాఙ్మయ గ్రంథాలలో చూస్తాము. సత్యాన్ని దేవుని నుండి మానవునికి నేరుగా చేరవేసేది ఆయన వాక్యం ద్వారానే.

బోధ విభాగాన్ని వివరించుట, చరిత్ర వివరణకు భిన్నంగా ఉంటుంది. ఎవరు, ఎప్పుడు, ఎక్కడ ఎందుకు, ఏమిటి, ఎలా అనే ప్రశ్నలకు జవాబు పొందడం చాలా ముఖ్యం. ఇవి నిర్దిష్టమైన భాగాన్ని అర్థం చేసుకొనుటకు దోహదం చేస్తాయి. అయితే ఇతర మెట్లను నిర్లక్ష్యం చేయదు.

మన భోజన సాదృశ్యాన్ని కొనసాగించుటకు బోధను మాంసకృత్తులు పదార్థాలతో పోల్చి చెప్పవచ్చును. మాంసం, చేపలు, చికెన్, గ్రుడ్లు, పప్పుదినుసులు, మాంసకృత్తులు, జాబితాలోనికి వస్తాయి. కణజాలం ఎదుగుదలకు మాంసకృత్తులు అత్యవసరం. అలాగే బైబిలు బోధను నేర్చుకోవడం కూడా ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఎంతో అత్యవసరం. అలాగే మాంసకృత్తులు శరీర మరమ్మత్తుకు దినచర్యల కొనసాగింపుకు కూడా అత్యవసరమే. మన క్రైస్తవ జీవితాన్ని కొనసాగించుటకు మరమ్మత్తు చేసుకొనుటకు బైబిలు బోధను గురించి నేర్చుకోవడం అవసరముంది. బైబిలు ఏమి బోధిస్తుందో నేర్చుకోవడం అవసరముంది. బైబిలు ఏమి బోధిస్తుందో నేర్చుకోవడం మన ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో అవసరం. ఎముకలు, కండరాలు బలంగా ఉండాలంటే మరియు శరీర నిర్మాణానికి, మన జీవితానికి, అంతర్గత నిర్మాణానికి ఎముకలు కండరాలు ఎదగాలంటే బైబిలు బోధ విభాగాన్ని నేర్చుకోవలసిన అవసరం ఉంది.

బోధ విభాగాన్ని వివరించుటకు అవసరమైన ముఖ్య మెట్లలో ఒకటి, ఆ విభాగంలోని ముఖ్య ఆలోచన ఏమిటో కనుగొనుటకు లేఖన భాగాన్ని విభజించినప్పుడు మన ఉద్దేశం కూడా ఇదే. శీర్షిక ముఖ్య ఆలోచనను సారాంశీకరించాలి. అన్ని రకాల బైబిలు విభాగాలకు ఇది సహాయకారి, ముఖ్యమైనది. అయితే బోధ విభాగానికి ఇది మరి అత్యవసరం. నీవు ఈ మధ్యకాలం వినిన మంచి బైబిలు అధ్యయన సందేశాన్ని గురించి ఆలోచించుము, లేదా నీకు బాగా నచ్చిన గ్రంథాన్ని గురించి, దీనిలోని సారాన్ని ఒకటి లేదా రెండు వచనాలను చెప్పగలిగిన దానిని. ఇప్పుడు నీకు అర్థంకాని ఒక విషయాన్ని గురించి ఆలోచించుము–ఒక ముఖ్య ఆలోచన అన్నది లేదు అనుకుంటే నీవు బోధించేటప్పుడు ఈ విషయాన్ని జ్ఞాపకం చేసుకొనుము. రాబోయే అధ్యాయంలో నీ సందేశాలను దీనిని ఎలా అన్వయించుకోవాలో చర్చించుదాము.

ఒక భాగాన్ని నీవు ప్రకటించాలని లేదా బోధించాలని నీవు ప్రణాళిక వేసుకుంటే, నీ ముఖ్య ఆలోచనను వ్రాసిపెట్టుకొనుము, ఏ సత్యాన్ని బోధించాలనుకుంటున్నా ఈ ముఖ్య ఆలోచనకే కట్టుబడి వుండుము అదనపు సమాచారాన్ని దానికి కలుపకుము. మంచి బోధకునికి, అంత బాగా బోధించని బోధకునికి గల తేడా ఇదే. మంచి బోధకుడు ఎల్లప్పుడు స్పష్టమైన ముఖ్య ఆలోచనను కలిగి ఉంటాడు. నీకు ముఖ్య ఆలోచన లేకపోతే, మిగతా భాగాన్ని సరిగ్గా వివరించలేవు. గుర్తుంచుకొనుము, సమస్తాన్ని వ్రాసిన తరువాత కొన్ని మనస్సును నేరుగా తెలుసుకునే ప్రార్థన ద్వారా ఆయనతో ఎల్లప్పుడు సంధానం కలిగి వుండుము. ముఖ్య ఆలోచనను కనుగొనేంత వరకు బైబిలు అధ్యయనాన్ని ముందుకు కొనసాగించకుము. అనుభవంలో ఇది తేలికవుతుంది. కాబట్టి చింతించాల్సిన అవసరం లేదు. అయితే కష్టపడాల్సి వుంది. ఇది మిగతా బైబిలు అధ్యయనానికి పునాది.

**పద్యకావ్యం వివరణ:** పిండిపదార్థాలను గురించి మన నేడు ఎంతో వింటున్నాము. క్రీడాకారులు ఆటకు ముందు వీటినే ఎక్కువగా భుజిస్తారు. మనందరికి వాటి అవసరం ఉంది. మన శరీరాలకు శక్తినిస్తాయి, అవి మంచి రుచిని కూడా అందించి మనం ఆస్వాదించేలా చేస్తాయి. ధాన్యాలు, వరి, పండ్లు, కూరగాయలు పిండిపదార్థాలను సమకూర్చుతాయి. తేలికపాటి పిండిపదార్థాలు త్వరగా జీర్ణమై శక్తినిస్తాయి. తక్షణ శక్తి వనరులు పిండిపదార్థాలు.

దేవుని వాక్యం, మన ఆధ్యాత్మిక ఆహారం కూడా అంతే. కొన్ని లేఖన భాగాలు పిండిపదార్థాలాంటివి త్వరగా జీర్ణమై ఆధ్యాత్మిక శక్తిని సమకూర్చుతాయి. అదే జీర్ణమై ఆధ్యాత్మిక శక్తిని సమకూర్చుతాయి. అదే పద్య కావ్యం. బైబిలులో త్వరగా అర్థం చేసుకొని అన్వయించుకొనటుకు పద్యకావ్యం ఎంతో ఉపయోగకరమైనది. ఇందులో ఉద్వేగాలు, జీవం, హృదయాంతరాలలోంచి పలుకుతాయి. మనకు అవసరమైన ఆధ్యాత్మిక శక్తిని తక్షణమే అందిస్తాయి. పద్యకావ్యంలో, యోబు, కీర్తనలు, సామెతలు, పరమ గీతంలాంటి గ్రంథాలు ఉన్నవి. పద్యం లేని గ్రంథమేది బైబిలులో లేదు. పాత నిబంధన ప్రవక్తలు వ్రాసిన దాంట్లో అధిక భాగం పద్యకావ్యమే. వీటికి కొరతే లేదు.

పద్య కావ్యాన్ని అర్థం చేసుకొనుటకు సాదృశ్యరూపకాన్ని వాడే విధంగా రూపొందించబడ్డాయి. ఇతర విభాగాలను అర్థం చేసుకొనుటకు కూడా ఈ ప్రక్రియ వాడబడినప్పటికీ పద్యకావ్యంలో ఇవి సర్వసాధారణం, ఇందువలన పఠనం ఎంతో ఆసక్తికరంగాను, ఆనందదాయకంగాను ఉంటుంది. జవాబు అవసరం లేని ప్రశ్నలు

అడుగుట ఇందులో భాగమే. జవాబును నొక్కి చెప్పుటకు ప్రకటనను ప్రశ్నమాపకంలో అడుగుట దీని ప్రత్యేకత. “వలె”, “దాని”లాంటి మాటలతో పోల్చి చెప్పడం జరుగుతుంది. అంతగా తెలియని దానిని తెలిసిన దానిని వాడి తెలుసుకుంటాం. ఒక విషయాన్ని తేటపరచుటకు కొంచెం ఎక్కువ చేసి చెప్పడం కూడా జరుగుతుంది. వస్తువులను వివరించుటకు సజీవమైన ప్రజలలో పోల్చి చెప్పడం జరుగుతుంది. అంతగా తెలిసిన దానిని తెలియని దానిని వాడి తెలుసుకుంటాం. ఒక విషయాన్ని తేటపరచుటకు కొంచెం ఎక్కువచేసి చెప్పడం కూడా జరుగుతుంది. వస్తువులను వివరించుటకు సజీవమైన ప్రజలలో పోల్చి చెప్పడం జరుగుతుంది. ప్రతిభాషలోను వివిధరూపాల్లో సాదృశ్య రూపకాన్ని వాడుట కద్దు. యూదులు బైబిలును ఏవిధంగా, విశేషంగా, పద్యభాగాన్ని అర్థం చేసుకున్నారో గ్రహించుట మనకెంతో సహాయకరంగా ఉంటుంది.

కొన్ని కీర్తనలు పద్యకావ్యం క్రిందకి వస్తాయి. వాటిలో ఎలాంటి పద్యశైలి ఉందో చూడాల్సిన అవసరం ఉంది. యూదుల పద్య కావ్యంలో యతిప్రాస ఎక్కువగా ఉంటుంది. ఆంగ్ల పద్యకావ్యంలో లాగా పదాల ప్రాసలుకావు. అలాంటివి అనువాదంలో మటు మాయమవుతాయి. దేవునికి ఇది తెలుసు కాబట్టి ఆయన పద్యకావ్యంలోని ప్రాసలు ఆయన ఆలోచనలు, తలంపులే. మొదటి పంక్తికి రెండవ పంక్తికి గల సంబంధమే ప్రాసను ప్రసాదిస్తుంది. పద్యకావ్యంలో మొదటి పంక్తే మళ్లీ తిరిగి రెండవ పంక్తిలో చెప్పబడిందో లేదు చూడుము, లేదా మొదటి పంక్తికి భిన్నంగా రెండవ పంక్తి ఉందో చూడుము. ఇలా చేయడం వలన బైబిలు పద్యకావ్యాన్ని అర్థం చేసుకొనుటకు సహాయకారిగా ఉంటుంది.

**ఉపమానాలను వివరించుట :** ఉపమానాలను మసాలాతో పోల్చవచ్చును. ఎందుకంటే వడ్డించే బోజనానికి, రుచిని, సువాసనను దీసుకొని వచ్చేది మసాలాలు. ఆధ్యాత్మిక సత్యాన్ని ఉపమానాలు వివరిస్తాయి. మసాలా దినుసులు–(ఉప్పు,కారం, అల్లం, వెల్లులి, కరివేపాకు, ఆవాలు, జిలకర్ర పుదీనా, కొత్తిమీర లాంటివి) ఆహార పదార్థాలకు రుచిని, ఘుమఘుమలను కలిగిస్తాయి. అయితే వాటి మోతాదులు తగినంతగా లేకపోతే, హానే తప్ప మేలు జరుగదు. అంతేగాక కేవలం వాటివల్లే మనం పోషించబడం, సరైన మోతాదులో వాడితే బహు చక్కగా పనికొస్తాయి. ఉపమానం ఒక సత్యాన్ని వివరించుటకు వాడే కథాలా తన సందేశంలో కాపరి వాడే వివరణ లేదా కథలాగా ఉపయోగపడుతుంది.

యేసు తరచుగా ఉపమానాలను వాడెను. పాత నిబంధనలో అనేక ఉపమానాలు గలవు. బైబిలు అధ్యయనాలలో నీవు అభివృద్ధి చేసుకున్న అనేక నైపుణ్యతలు ఉపమానాల వివరణలో కూడా దోహదబడతాయి. నీవు చరిత్ర గ్రంథాల వివరణకై వాడిన ప్రశ్నలు, (ఎవరు, ఎప్పుడు, ఎక్కడ, ఏమిటి, ఎలా ఎందుకు? ఇక్కడ కూడా వర్తిస్తాయి. ఉపమానాల కాలాల ప్రజల సాంప్రదాయాలను వారి జీవన వ్యవహారాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి.

**ప్రవచనాల వివరణ**: భోజనం తరువాత తీసుకునే స్వీటు లేదా పండ్లతో తయారైన డెస్సెర్ట్‌లాంటిది ప్రవచనం. ఇతర ఆహారపదార్థాల వర్గంలో ఇవి కూడా భాగమే. అయితే వాటిని వాడే విధానాన్ని బట్టి ప్రత్యేకమైన పాత్ర వాటికి ఉంది. ప్రవచనాలు చివరిగా అధ్యయనం చేసేవి, అవి ముందస్థు పరిస్థితిని సూచిస్తాయి. అయితే వాటికవే ముఖ్య భోజన పదార్థం కావు. వాటిని ఎక్కువగా వాడితే ఆరోగ్యం చెడిపోతుంది. ఇతర ముఖ్య ఆహారపదార్థాలకు ప్రత్యమ్నాయం కావు. ప్రవచన భాగాలు, డిస్సెర్ట్‌లాగా ఒక ప్రత్యేకమైనరీతిలో వడ్డించబడతాయి, అందుకే వాటిని భుజించుటలో కొన్ని ప్రత్యేకమైన సూత్రాలు అన్వయించబడతాయి, ప్రకటన గ్రంథం దానియేలు, యెహెజ్కెలు, మత్తయి 24-25 అధ్యయనాలు ప్రవచన భాగాలుగా భావిస్తాం, పాతనిబంధనలో ప్రవక్తల ద్వారా చెప్పబడిన భాగాలు, అవి చెప్పబడినప్పుడు ప్రవచనాలే అని మనస్సులో పెట్టుకోవాలి.

ప్రవచనాన్ని అక్షరస్థితిలో లేదా సాధారణ భావంతో వివరించాలి. వ్యాకరణం భాషకు సంబంధించిన నియమాలు వర్తిస్తాయి. ఇతర ప్రవచన భావంలో ఒక నిర్దిష్టమైన ప్రవచనాన్ని వివరించాలి. బైబిలు ముఖ్య బోధలో మరో సంఘటనను పేర్కొంటుంది. (ఉదా: ఒకే ప్రవచనంలో పాత నిబంధన ప్రవక్తలు యేసు మొదటి రెండవ రాకడలను గురించి తరచుగా మాట్లాడుతారు. ప్రవచన ఉద్దేశం ఒక్కటే యేసు మీద మీ దృష్టిని నిలిపి ఆయనకు మహిమ చెల్లించుటే. ఆత్మబలంలో నీవు పనిచేస్తే, అన్నింటి ద్వారా ఆయనే క్రీస్తును మహిమపరుస్తాడు.

గుర్తులను వివరించుట చాలా కష్టం. బైబిలు వ్రాయబడిన సమయాలలో గుర్తులు యూదులకు ఎంతో అర్థాన్ని ఇచ్చేది. అయితే నేటి పరిస్థితుల్లో అవి అంతగా భావాన్ని ఇవ్వవు. బైబిలు తనకు తానే వివరణ ఇచ్చుకోనిమ్ము. నీ ఇంగిత జ్ఞానాన్ని వాడుము. గుర్తులను వివరించేటప్పుడు రచయిత దానిని ఎలా చూశాడో చూడుము. బైబిలులో వివిధ చోట్ల వాడినప్పుడు గుర్తులు ఒకేలా వాడబడినవి. అర్థం నీకు సరిగ్గా తెలియకపోతే వివరించుట మానుకొనుము. నీ వివరణ ఇతర బైబిలు బోధతో సమ్మతించేలా చూడుము.

నీవు అధ్యయనం చేస్తున్న భాగాన్ని వివరించుటకు ఇలా చేశాక, నీ ప్రశ్నాపట్టికను చూసి ఎన్నిటికి జవాబు దొరికిందో, ఎన్నిటికి దొరకలేదో చూడుము. సాధ్యమైతే వాటికి కూడా జవాబిచ్చుటకు ప్రయత్నించుము. అయితే కొన్నింటికి జవాబివ్వడం సాధ్యం కాకపోవచ్చును. కొన్నింటికి పరలోకంలోనే జవాబు దొరుకుతుంది. అక్కడే వదిలి వేయుము. దేవుని గురించి ఆయన వాక్యం గురించి మనం పూర్తిగా గ్రహించిన విషయాలు కొన్ని ఎప్పుడూ ఉండే ఉంటాయి. మనకు తెలియని దానిని గుర్తిస్తే, దానికదే ఎంతో సహాయకరమైనది.

**అన్వయము:** బైబిలు అధ్యయనాలలో చివరి మెట్టు, మనం నేర్చుకున్న వాటిని అన్వయించుకొనుట. పరిశీలన, వివరణ అనంతరమే విజయవంతంగా అన్వయాన్ని చేయగలం. దేవుని సజీవమైన ఆహారాన్ని నమిలాక (పరిశీలన) జీర్ణం చేసుకున్నాక (వివరణ), వివిధ బాగాలకు వాడబడుటకై పంపబడుతుంది (అన్వయము). కొన్ని విటమినులు, ఖనిజలవణాలు, శక్తినిచ్చేవి కండరాలకు ఎముకలకు వెళ్తాయి. దేవుని వాక్యం విషయంలో కూడా అంతే బైబిలును అధ్యయనం చేయుటలో నేర్చుకొనుటలో ఉద్దేశం అవసరమైన చోట అన్వయించుకొనుటకే. బైబిలు సత్యాన్ని అన్వయించుకొనుట క్రమంగాను నిరంతరం కొనసాగే ప్రక్రియ. దానిలో నుండి నీవు ఎంత సారాన్ని పొందు తావనేది నీవు ఎంత బాగా నమిలి, జీర్ణించుకున్నవనే దాని మీద ఆధారపడి ఉంటుంది. ముద్దలు ముద్దలుగా ఆహారాన్ని మ్రింగేసి ఉపయోగం పొందాలనుకోకూడదు. దురదృష్టవశాత్తు అనేకులు ఒక భాగాన్ని చదివి వెంటనే దానిని అన్వయించుకొనుటకు ప్రయత్నిస్తారు. దాని వలన వారికి ఫలితం ఉండదు. ఎందుకంటే పరిశీలన, వివరణ అనే రెండు మెట్లను వారు నిర్లక్ష్యం చేశారు. మ్రింగిన తరువాత ఏమి జరుగుతుందో నీ చేతిలో ఉండదు. మిగతాది నీ శరీరం చూసుకుంటుంది. బైబిలు అన్వయం కూడా నీ చేతిలో ఉండదు. కేవలం దేవుని ఆత్మ మాత్రమే సత్యాన్ని మన జీవితానికి అన్వయించ గలుగుతాడు. దేవుడు మనకు ఏమి బోధిస్తున్నాడో దానికి లోబడుటకు మనం ఇష్టపడాలి.

అన్వయం ఎంత ముఖ్యమైన మెట్టు కూడాను మిగతా రెండు మెట్లు సారం ఇందులో ఉంది. దీనిలో నుండి ఆధ్యాత్మిక ఆరోగ్యం, బలం వస్తుంది. భోజనం చేయుటలో ఉద్దేశం పోషించబడుటే గదా! అన్వయంలో కూడా ప్రశ్నలు వుంటాయి. జవాబులుంటాయి. 'నేనెలా స్పందించాలి? "నేను నేర్చుకున్న సత్యాన్ని ఎలా వాడుకోవాలి? పరిశీలన వివరణ సమయంలో నీవు దేవుని వాక్యాన్ని అధ్యయనం చేశావు. అన్వయం సమయంలో దేవుని

వాక్యం నిన్ను అధ్యయనం చేస్తుంది! అన్వయ ప్రక్రియలో నీవు సూత్రాలకై సూచనలకై ఆజ్ఞలకై పాఠలకై చూస్తావు. నీ ప్రవర్తన మీద ప్రభావం చూపి, నిన్ను యేసులా మార్చేస్తుంది.

**అన్వయం ప్రశ్నలు :** భాగాన్ని జాగ్రత్తగా అన్వయించుకొనుము, వీటికై చూడుము–
*లోబడే* ***ఆజ్ఞ*** *– ఏదైనా ఉందా?*

*అనుసరించదగిన* ***మాదిరి***

*స్వీకరించవలసిన* ***సవాలు***

*దూరంగా ఉండాల్సిన* ***పాపం***

*నేర్చుకోవలసిన* ***బోధ***

*తీసుకోవలసిన* ***చర్య***

*ప్రార్థించవలసిన* ***అంశం***

*పొందవలసిన* ***వాగ్దానం***

*అధిగమించాల్సిన* ***కష్టం***

*కంఠస్థం చేయాల్సిన* ***లేఖనభాగం***

నీ బైబిలు అధ్యయనం పేపరుపై నీ అన్వయాన్ని వ్రాసి పెట్టుకొనుము–వేరే పేపరు పైన లేదా వచనాల ప్రక్కన వేరు వేరు రంగు పెన్నులతో వ్రాసిపెట్టుకుంటే నీకు సహాయకరంగా ఉంటుంది. దేవుడు నీ జీవితంలో పనిచేస్తుండగా ఏమి జరుగుతుందో నమోదు చేయుము. దీనివలన నీకు, ఇతరులకు ఎంత ప్రోత్సాహకరంగా ఉంటుంది. దేవుని యందలి నీ విశ్వాసం అధికమగును, దేవుని స్తుతించుటకు సహాయకరంగా ఉండును. చేయవలసిన లేదా ప్రార్థించాల్సిన అంశాల పట్టికను నీవు ఏర్పాటు చేసుకోవచ్చును. నీవు నేర్చుకున్న సత్యాలను ఎలా అన్వయించాలో తెలుసుకోవచ్చును. నీ బిడ్డలు ఆధ్యాత్మిక డైరీని వ్రాసే అభ్యాసం కలిగి వుంటే మరీ మంచిది.

**దేవుడు నీ నుండి ఏమి ఆశీస్తున్నాడు?** ప్రతి పాస్టరు దేవుని వాక్యాన్ని అధ్యయనం చేసి, నేర్చుకుని తన వ్యక్తిగత జీవితాలకు అన్వయించుకోవాలని ఆశిస్తున్నాడు.

**దీనిని గురించి ఆలోచించుము:**

దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయుటలో నమ్మకంగా ఉన్నావా? గత సంవత్సరం కంటే నీవు బైబిలును మెరుగ్గా ఎరిగి వున్నావా?

యాకోబు 3:1–ఇలా చెబుతుంది–"నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదమని, తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి'

దేవుడు బోధకులకు ఎందుకు కఠినమైన తీర్పు తీర్చుతాడు?
నీవు బోధించే దానిని అచరించుటలో ఎంత నమ్మకంగా ఉన్నావు?

2 తిమోతి 2:15 ఇలా చెబుతుంది–"దేవుని యెదుట యెగ్యునిగాను సిగ్గు పడనక్కరలేని పనివానిగాను, సత్య వాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నీవు దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము" దేవుని కొరకు నీవు ఏమి చేస్తున్నావు? సాధ్యమైనంత కృషి చేయుము. సత్యవాక్కును బైబిలును సరిగ్గా ఉపదేశించుటకు నీవు నేర్చుకొనుచున్నావా?

# 6. ఆయన గొఱ్ఱెలను మేపాలని దేవుడు మన నుండి ఆశిస్తున్నాడు

**ముఖ్య ఆలోచన:** దేవుని వాక్యాన్ని వారికి బోధించుట ద్వారా దేవుడు తన గొఱ్ఱెలను మేపాలని ప్రతి కాపరిని ఆశిస్తున్నాడు

కఠిక పేదరికంతో చనిపోయిన వ్యక్తి గురించిన కథను కొన్ని రోజుల క్రితం చదివాను. వాస్తవానికి, సరైన ఆహారం, వసతి లేక ఆ వ్యక్తి చనిపోయాడు. అతనికున్న ఆస్తల్లా అందులో వేలకొలది డాలర్లు గ్రుచ్చబడి వున్న ఒకే బైబిలు. ఆ బైబిలు అతని తల్లిదండ్రులు ఇచ్చినది. అయితే దానిని ఎన్నడు తెరవలేదు. ఒకవేళ బైబిలును అతడు తెరచివుంటే తన ఆకలికి, వసతికి కావలసినంత డబ్బు అతనికి లభ్యమయ్యేది అలాంటి దుర్గతి అతనికి పట్టేది కాదు. ఎంత తరచుగా క్రైస్తవులు అలాంటి వ్యక్తిలాగుంటారు? మన బైబిలు కవరు పేజీల మధ్యలో మనకు కావాలసినవన్నీ మూల్గుతూ వుంటే మనం ఆధ్యాత్మిక పేదరికంతో, కరువుతో అల్లాడిపోతున్నాము. మనం ఆ వనరులను కనుగొని వాడుకోవాలి. వారి కొరకు దేవుడు ఏమి దాచి వుంచాడో వారు కనుగొనునట్లు కాపరులుగా బైబిలును తెరచి చూపాల్సిన బాధ్యత మనది. వారికి కావలసిన వన్నీ బైబిలులో వున్నవి మరియు వారి జీవితాలకు అన్వయించుకొనునట్లు వారికి తెలియజేయవలసిన వారము మనమే.

**ఎ. గొఱ్ఱెలను ఎందుకు మేపాలి?:** కాపరులు గొఱ్ఱెలను కాయాలని ఇంతకు ముందే చూశాము. అంతేగాక వాటిని మేపాల్సి కూడ వుంది. బైబిలును అధ్యయనం చేయడం, బోధించడం మన గొప్ప బాధ్యత, దాని నిమిత్తం మనం అధిక సమయాన్ని కేటాయించాలి. గొఱ్ఱెలకు సరైన పాలల్లో తరచుగా మేత వేయాలి. అలాగే మనం కాపరిగా వున్న ప్రజలకు కూడా మేత వేయాలి. కాపరులు తన గొఱ్ఱెలను మేపాలని దేవుడు ఆశిస్తున్నాడు.

**కాపరి ఒక బోధకుడు:** తన ప్రజలను నడిపించే వారికి ఆయన ఇచ్చిన విశేష వరాల పట్టికను పౌలు ఎఫెసీ 4:11-13లో వ్రాశాడు. యేసుతో ఉన్న **అపొస్తులులను** సమకూర్చాడు. వారికి సర్వాధికారాన్ని ఇచ్చాడు. అపొస్తులత్వము క్రీ.శ 90లో చివరి అపొస్తులుడు చనిపోవడంతో అంతమైంది. ఆయన **ప్రవక్తలను** ఇచ్చాడు-దేవుని నుండి సమాచారాన్ని పొంది, ప్రజలకు అందించేవారు. నూతన నిబంధన వ్రాయబడినప్పుడు

ఈ కార్యాలయం కూడా మూయబడింది. నేడు అవిశ్వాసులకు పరిచర్య చేయుటకై, అలాగే విశ్వాసులకు పరిచర్య చేయు నిమిత్తం దేవుడు **కాపరులను** బోధకులను పంపుతాడు.

'కాపరి–బోధకుడు' ఒకే వ్యక్తి రెండు బాధ్యతలను నెరవేర్చుతాడు. కాపరులు బోధకులై వుండాలి. కాపరులు ('పాస్టర్' అనే మాటకు అర్థం) వారి గొఱ్ఱెలను మేపాలి. తన వాక్యాన్ని ప్రజలకు చేరవేసే వరాన్ని దేవుడు కాపరులకు ఇచ్చాడు. కొందరు బోధకులుగా వరాన్ని పొందారు. అదే వారి ముఖ్య వరము. అయితే కాపరులు బోధించ సమర్థులు. అన్ని విధాలుగా మన గొఱ్ఱెలను చూసుకునే అధికారాన్ని కాపరి అనే మాట సూచిస్తుంది. బోధకుడు అనే మాట దేవుని వాక్యాన్ని బోధించే నిర్ధిష్టమైన పనిని సూచిస్తుంది.

**వాక్యాన్ని బోధించే కోరికను పాస్టర్లు కలిగి వుంటారు:** పునరుత్థానం తరువాత యేసు పేతురుతో సముద్ర తీరాన మాట్లాడినప్పుడు ఇదే మాటను పేతురుతో మూడుసార్లు చెప్పెను: "నా గొఱ్ఱెలను మేపుము" (యోహాను 21:15–17). బోధించుట అనగా, ప్రజలు వారి మనస్సులో గ్రహించి, వారి జీవితాలలో అన్వయించుకోగలుగునట్లు సమాచారాన్ని అందించుట.

దేవుడు నాకు బోధించే వరాన్నిచ్చాడు. నేను ఇష్టపూర్వకంగా చేసేది ఇది. దేవుని వాక్యాన్ని అధ్యయనం చేసి నేర్చుకొనుట అంటే నాకెంతో ఇష్టం. ఇతరులకు బోధించేలా సందేశాలను ఏర్పాటు చేసుకొని, దేవుని వాక్యంలోని సత్యాలను ప్రజలకు అందించుట. బోధించే విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో సామార్థ్యం వుంటుంది. అయితే వారందరికి ఇతరులు దేవుని వాక్యాన్ని నేర్చుకునేలా సహాయపడాలనే కోరిక ఉంటుంది. పౌలు ఇదే కోరికను కలిగి వుండెను. ఆయన ఇలా అన్నాడు. –"అయ్యో, నేను సువార్తను ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ" (1 కొరింథీ 9:16). లేఖనాలు మనలను సిద్ధపరుస్తాయి(2 తిమో 3:16–17), ఈ జ్ఞానాన్ని మనం ఇతరులకు అందించాలి (2 తిమో 2:1–2). దేవుని కొరకు జీవించుటకు మన బలాన్ని, ఆధ్యాత్మిక పోషణను ఇచ్చేది ఇదే.

**క్రైస్తవులు దేవుని వాక్యాన్ని నేర్చుకోవాలనే కోరికను కలిగి వుంటారు:** ఆరోగ్యకరమైన వ్యక్తి ఆకలిని కలిగి వుంటాడు, అలాగే ఆరోగ్యకరంగా వున్న క్రైస్తవుడు కూడా దేవుని వాక్యం కొరకు ఆకలిని కలిగి వుంటాడు. (అపొ.కా. 17:11–12). కాబట్టి సాధ్యమైనంత వరకు వాక్యంచే వారిని మేపాల్సిన బాధ్యత మనది.

**బి. గొఱ్ఱెలను దేనితో మేపాలి?:** గొఱ్ఱెలకు ఏది ఆరోగ్యకరమైన పోషకాహారమో కాపరికి తెలుసు. ఏది పడితే దానిని పెడితే వాటి ఆరోగ్యం దెబ్బతింటుంది, ఉత్పత్తి ఆగిపోతుంది. మన విషయంలో కూడ ఇది నిజం. మనం కాపరిగా వున్న ప్రజల విషయంలో కూడా నిజము. బలంగా ఉండుటకు, ఎదుగుటకు వారికి దేవుని వాక్యం అవసరం ఉంది. రాజు రాయబారులం మనం. రాజు యొక్క సందేశాన్ని మనం విశదపరచాలి. రాజకీయాల మీదో, మన స్వంత ఆలోచన మీదో దృష్టిని పెట్టవద్దు (2 తిమో 3:16; 2 కొరింథీ 4:5). మనం దేవుని వాక్యాన్ని ప్రకటిస్తాము – దేవుడు ఏమి ఆజ్ఞాపిస్తే దానిని (2 తిమో 4:1–2) చేస్తాము.

ఎదిగే ప్రతి దానికి పోషణ అవసరము. ప్రతి జీవికి ఆహారం అవసరం. ప్రజలకు శరీరపోషణ కావాలి, క్రైస్తవుల ఆత్మలకు ఆధ్యాత్మిక ఆహారము కావాలి (1 పేతురు 2:2–3; 1 కొరింథీ 3:1–2). పౌలు నూతన సంఘాన్ని ఆరంభించినప్పుడు, వారికి బైబిలును బోధించుటే ముఖ్య బాధ్యతగా భావించాడు (అపో.కా 18:9–11). బైబిలులోని నాయకులు అందరు అదే మాదిరి అనుసరించారు (హెబ్రీ 13:7; ఎజ్రా 7:7–10).

మనకు నూతన జీవాన్ని తెచ్చేది దేవుని వాక్యమే (1 పేతురు 1:23). ఆత్మ ఖడ్గము దేవుని వాక్యమే (1ఎఫెసీ 6:17–18). మరే మాటల్లో లేని శక్తి దేవుని వాక్యంలో వుంది (హెబ్రీ 4:12). దేవునిచే ప్రేరేపించబడింది బైబిలు. దేవుని కొరకు జీవించుటకు, ఆయనను సేవించుటకు అవసరమైన వన్నీ అందులో వున్నవి (2 తిమో 3:16–17).

**సి. గొఱ్ఱెలను ఎప్పుడు మేపాలి?:** వాక్యాన్ని ప్రకటించుటకు సమయమందును, అసమయమందును, ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి అని పౌలు తిమోతికి చెబుతున్నాడు. ఎందుకంటే హృదయాలతో మాట్లాడి జీవితాలను మార్చుటకు దేవుడు తన వాక్యాన్ని వాడుకుంటాడు (2 తిమోతి 4:1–2). పాపం చేస్తున్నవారికి ఇది పాపమని చెప్పుటకు, బాధపడుతున్న వారిని ఆదరించుటకు, బలహీనులను బలపరచుటకు వాక్యాన్ని మనం వాడాలి. ఓపికతోను, ఖచ్చితంగాను వాక్యాన్ని ప్రకటించాలి. మన గొఱ్ఱెలకు జాగ్రత్తగా సూచనలివ్వాలి (2 తిమోతి 4:1–2).

ప్రజలకు సలహాలిచ్చేటప్పుడు, మన ప్రజలతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా సందేశాల ద్వారా మరియు మాదిరిని కనబరచుట ద్వారా మనం పరిచర్య చేయాలి. తన వాక్యంలో దేవుడు ఏమి చెబుతున్నాడో ప్రజలు తెలుసుకునేలా సహాయపడుటకు అవకాశాల కొరకు మనం ఎల్లప్పుడు మెలకువగా ఉండాలి (ద్వితియో 6:5–9).

**డి. గొఱ్ఱెలను ఎలా మేపాలి?:** బైబిలును వారి ప్రజలకు బోధించుటే అతి ప్రాముఖ్య మైనదని చాలామంది పాస్టర్లు అంగీకరిస్తారని నేను అనుకుంటాను. అయితే ఎలా బోధించాలో చాలామందికి తెలియదు. మన గొఱ్ఱెలను ఎలా మేపాలో దాని గురించి మాట్లాడుకుందాం.

**బైబిలును ఖచ్చితంగా బోధించుము:** నీవు చెప్పేది కచ్చితమైనది, సరైనదిగా ఉండేలా జాగ్రత్తపడుము (2 తిమో 2:15). దేవుడు చూస్తూ వున్నాడు. మంచి పని చేయుట ద్వారా మనం ఆయనను సంతోషపరచాలనుకుంటాం. ఆయన ఆమోదాన్ని కోరుతూ, ఒకరికొరకు పని చేసినప్పుడు వారి ఆమోదాన్ని పొందేలా కృషి చేయాలి.

**బైబిలును సంపూర్ణంగా బోధించుము:** బైబిలు అంతయు ప్రేరేపితమైనది మరియు తెలుసుకోదగినదే (2 తిమో 3:16-17). మనం భోజనంలో వైవిధ్యం ఉండాలని ఎలాగు కోరుకుంటామో అలాగే బైబిలును బోధించాలి. మనం ప్రజలకు బైబిలును బోధించినప్పుడు మొత్తం బైబిలును బోధించాలి గాని ఎంపిక చేయబడిన కొన్ని భాగాలనే కాదు. అందుకే బైబిలుగ్రంథం ప్రకారం, వచనం ప్రకారం బోధించుట మంచిది. ఆ విధంగా ఆ గ్రంథంలో వున్న సమస్తాన్ని బోధించగలం. కొన్నిసార్లు మనం విడిచిపెట్టిన లేదా దాటి వెళ్లిన సత్యాన్ని కూడా బోధించగలుగుతాము. కొన్ని అంశాల మీదే బోధించకుండా ఒక అంశంపై బైబిలులోని ఇతర గ్రంథాలు ఏమి చెబుతున్నాయో తెలుసుకునేందుకు ప్రయత్నించాలి. ఇది చాలా కష్టమేగాని నీకు, నీ ప్రజలకు మంచిదే.

**బైబిలును నమ్మకంగా బోధించుము:** బైబిలులో మనకు ప్రశస్థమైనవి, విశేషమైనవి, ఇవ్వబడినది. వాటిని మనకోసమే దాచిపెట్టుకోకుండా దేవుని సత్యాలను జాగ్రత్తగా ఇతరులకు చెప్పాలి (2 తిమోతి 2:12; మత్తయి 28:19-20). మనకు తెలిసిన విషయాలను ప్రజలకు చెప్పాలని దేవుడు మననుండి ఆశిస్తున్నాడు (1 తిమో 3:2; 2 తిమో 2:24).

**నేర్పుతో బైబిలును బోధించుము:** దేవుని సత్యాలను బోధించే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి(2 తిమో 4:1-2). మనం బైబిలును తెలుసుకొని, ఇతరులకు ఎలాగు బోధించాలో నేర్చుకోవాలి. పళ్లెములో కుప్పగా పెట్టిన దానికంటే. జాగ్రత్తగా సిద్ధపరచి, చక్కగా వడ్డించిన భోజనం ఎంతో రుచికరంగా ఉంటుంది. నేర్పుతో దేవుని వాక్యాన్ని ఇతరులకు అందించాలి. ఇప్పుడు సందేశాన్ని లేదా పాఠాన్ని ఏ విధంగా సిద్ధపరచుకోవాలో చూద్దాం.

**ఇ. సందేశాన్ని ఎలా సిద్ధపరచుకోవాలి:** ఒక భాగాన్ని అధ్యయనం చేశాక సందేశాన్ని ఏ విధంగా సిద్ధపరచుకోవాలో మీతో పంచుకోవాలనుకుంటున్నాను. ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని సిద్ధపరచి వడ్డించుటలో నా భార్య ఎంతో నేర్పరి. దానిని ఆమె ఎంతో ఆకర్షణీయం, నోరూరించేలా చేస్తుంది. చూడడానికి బాగా వుండి రుచికరంగాను ఉంటుంది. అందుకే ఆమె వంట మాకు ఎంతో ఇష్టం. బైబిలులో దేవుడు మన ఆత్మలకు అవసరమైన ఆరోగ్యకరమైన పోషకాహారాన్ని ఇచ్చాడు. మన ప్రజలకు ఇష్టమయ్యేలా, ఆస్వాదించేలా వడ్డించడమే కాపరులముగా మన పని.

**సందేశాల రకాలు:** మన ప్రజలకు అందించే ఆహారం, మనం ప్రకటించే సందేశాలు. సందేశాలు రెండు రకాలు; ఒక రకమేమిటంటే, ఒక శీర్షికను ఎంచుకొని, దానికి సంబంధించి బైబిలు ఏమి చెబుతుందో దాని బోధించడం. దీనినే శీర్షిక సందేశం అంటాము. ఉదా: ప్రార్థన ప్రాముఖ్యత గురించి మాట్లాడాలనుకుంటే, ప్రార్థన మీద బైబిలు ఏమి చెబుతుందో వివరిస్తాము. ఇందులో తప్పేమి లేదు. అయితే అంత మాత్రమే మనం చేసి ఊరుకుంటే, బైబిలులో దేవుడు చెప్పిన మిగతా విషయాలను పోగొట్టుకొంటాం. ఒక భాగాన్ని వచనం వెంబడి వచనాన్ని బోధించుట దేవుని వాక్యాన్ని సరిగ్గా బోధించే విధానం. బైబిలులోని ఒక గ్రంథాన్ని ఎన్నుకొని లేదా కొన్ని అధ్యాయాలను తీసుకొని వచనం వెంబడి వచనాన్ని వివరించుట ద్వారా నీవు అనేక సత్యాలను గ్రహిస్తావు. మొదటి పద్ధతిలోనైతే కొన్నింటిని మనం విడిచిపెట్టే వీలుంది. దీనినే పాఠ్యాంశ సందేశం అంటాము. నీవు వాడే లేఖనభాగం నుండి నీ ముఖ్య తలంపు వస్తుంది. అదే శీర్షిక సందేశాలలో ముఖ్య ఆలోచన నీవు అనుకొని ఆ తరువాత దానికి సమర్థించే లేఖన భాగాలను చూస్తావు.

**తెలుసుకొనుట, చేయుట:** ఒక భాగాన్ని బోధించుట మాత్రమే గాక దానిని నిర్దిష్టమైన రీతుల్లో ఎలా అన్వయించుకోవాలో ప్రజలకు చూపాలి. నేను ఒక భాగాన్ని బోధించుటలో సిద్ధహస్తుడను గాని వారి జీవితాలకు ఎలా అన్వయించబడుతుందో చెప్పుటలో బలహీనుడను, ఆ విషయంలో ఎంతో శ్రమపడాల్సి వస్తుంది. ఇతర బోధకులు ప్రజలను ప్రేరేపించుటలో సిద్ధహస్తులు, ప్రజలేమి చేయాలో చక్కగా చెప్పగలరు గాని వారు బైబిలును బోధించరు గనుక సరైన స్థిరమైన పునాదిని వేయలేరు.

నేను మాట్లాడే ప్రతిసారి ప్రజలకు నేను ఏమి తెలియజేయాలనుకుంటానో పకడ్బందీగా ప్రణాళిక వేసుకుంటాను. అంతేగాక వారికి తెలిసిన దానితో వారేమి చేయాలో

చెబుతాను. కేవలం వారి మనస్సులోకి బైబిలు సమాచారాన్ని చొప్పించడమేగాక, వారి జీవితాలలో అదొక భాగమయ్యేలా చేయడం నా అభిలాష. కాబట్టి ప్రతి సందేశం విషయంలో నేను రెండు ప్రశ్నలను అడుగుతాను. మొదటిది, ప్రజలు ఏమి తెలుసుకోవాలని నేను కోరుతున్నాను?రెండవది, ప్రజలు ఏమి చేయాలని కోరుతున్నాను? నీవు మాట్లాడే ముందు ఈ రెండింటిని గురించి ఆలోచించుము. దేవుని వాక్యాన్ని చక్కగా బోధించుటకు ఇవి ఉపకరిస్తాయి.

**నీ లక్ష్యాన్ని ఛేదించుట:** నా కుమారునికి విల్లును ఎక్కుపెట్టి బాణాన్ని సంధించుట అంటే ఎంతో ఇష్టం. ఒక లక్ష్యాన్ని ముందు పెట్టుకొని బాణాన్ని వదులుతాడు. లక్ష్యాన్ని ముందు పెట్టుకొని ఎగిరి గంతేస్తాడు. ప్రక్కనుండి దూసుకెళ్తే తిరిగి ప్రయత్నిస్తాడు. నేను మాట్లాడుతున్నప్పుడు కూడా నేను ఏ లక్ష్యంతో ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నానో దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతాను. నా మాటల ద్వారా నా లక్ష్యాన్ని ఎంత చక్కగా ఛేదించగల్గితే అంత చక్కగా ప్రజలు వాక్యంచేత పోషించబడతారు.

నా కుమారుడు వదిలే బాణాలు నేరుగా వెళ్లాలి లేకపోతే లక్ష్యాన్ని ఛేదించలేవు. బాణాలు వంకర తిరిగితే అవి వేరే దిశలో దూసుకెళ్తాయి, గమ్యాన్ని తప్పుతాయి. నేను మాట్లాడినప్పుడు కూడా అంతే. అవి ఒకే లక్ష్యం మీద దృష్టిని నిలపాలి. కొంతమంది బోధకులు ఒక అంశం నుండి వేరే అంశానికి వెళ్తూ మరో అంశంతో ముగిస్తారు. వేటికి పొందిక ఉండదు. వారు ప్రార్థన గురించి ఆరంభించి, ఆ తరువాత సౌవార్తీకరణ ప్రాముఖ్యతను గురించి మాట్లాడుతారు. ఆ తరువాత యేసు రెండవ రాకడను ప్రస్తావిస్తారు. ఆ తరువాత పరిశుద్ధాత్మను గురించి మాట్లాడుతూ లేదా ఇచ్చుటను గురించి మాట్లాడుతూ ముగిస్తారు. వారు శ్రోతలను ఆకట్టుకునేలా ఆసక్తికరమైన కథనాలతో మంచి ప్రసంగీకులు కావొచ్చును గాని చివరికి ప్రజలు సందిగ్ధావస్థలో, ఆధ్యాత్మిక ఆకలితో తిరిగి వెళ్తారు. నిర్ధిష్టంగా వారు నేర్చుకున్నది ఏదీ ఉండదు.

యేసు లేదా పౌలు ఎప్పుడు మాట్లాడిన వారికి ఒక ముఖ్య తలంపు ఉండేది, ఒకే ఒక తిన్నని బాణము, అందుకే వారు లక్ష్యాన్ని ఛేదించగలిగారు. ప్రజలు ఏమి నేర్చుకోవాలని నీవు అనుకుంటున్నావు? వారేమి చేయాలని అనుకుంటున్నావు? ముందే మాట్లాడి సిద్ధపరచుకొనుము.

నీవు లక్ష్యాన్ని కలిగి వుండకపోతే, దానిని ఛేదించలేవు! నేను భారతేదశంలో మాట్లాడుటకు ముందు, ఏ విషయం మీద మాట్లాడాలో ముందే ఏర్పాటు చేసుకుంటాను. శ్రోతల అవసరత ఏమిటో, ఆధ్యాత్మికంగా వారే స్థాయిలో ఉన్నారో ముందే తెలుసుకుంటాను. ఆ తరువాత జ్ఞానమిమ్మని దేవుని అడుగుతాను, నేను ఎవరితోనైతే మాట్లాడబోవుచున్నానో ఆ గుంపు అవసరతను తెలుసుకొని సిద్ధపడతాను. నా లక్ష్యమేమో నాకు తెలుసు. నా ఉద్దేశం నాకు తెలుసు, నేను కేవలం వట్టి మాటలను వాడను. సత్యాన్ని వారి మనస్సులో చొప్పించుటకు ప్రయత్నిస్తాను, అవి వారు యేసువలె మారుటకు సహాయపడగలవు.

**ప్రజలు ఎక్కడున్నారు అక్కడి నుండి ఎక్కడికి వెళ్లాల్సి వుందో అక్కడికి వారిని తీసుకొని వెళ్లుట:** నాకు గలిగిన లక్ష్యాన్ని ప్రజలతో పంచుకొన్నప్పుడు, వారు ఎక్కడ వున్నారో అక్కడి నుండి ఆరంభించాలి. వారికి ఏమి తెలుసునో అక్కడి నుండి ప్రారంభించి వారి జీవితంలో ఏమి జరుగుతుందో గమనించి నా మాటల ద్వారా వారిని నా మార్గంలోకి తీసుకొని వచ్చి లక్ష్యాన్ని చేరుకొనుటకు సహాయపడతాను. నన్ను వారు వెంబడించాలని నేను ఆశిస్తే, వారెక్కడ వున్నారో అక్కడి నుండి ఆరంభించాలి. నీ శ్రోతల గురించి నీవు తెలుసుకోవాలి. వారి జీవితాలు ఎలాంటివో, వారి గ్రహింపు ఎంతో, వారు ఎలాంటి సంఘర్షణ ఎదుర్కొంటున్నారో ఏఏ విషయాల్లో వారు జయాన్ని పొందుతున్నారో ఎరగాలి. విశ్వాసులతో మాట్లాడుట వేరు, క్రైస్తవేతరులతో మాట్లాడుట వేరు. పిల్లతో, పెద్దలతో, యువకులలో మాట్లాడేటప్పుడు ఆరంభ స్థాయిలు వేరువేరుగా ఉంటాయి. కౌన్సిలింగ్ విషయంలో, ముఖాముఖిగా వ్యక్తిగతంగాను మాట్లాడేటప్పుడు కూడా అలాగే ఉండాలి. ఎల్లప్పుడు వారెక్కడున్నారో అక్కడి నుండి ఆరంభించి వారు వెళ్లాల్సిన చోటికి వారిని నడిపించాలి.

**మొదట ప్రార్థించాలి:** మన సిద్ధపాటులో ప్రార్థన చాలా ముఖ్యమైన అంశం. అయినా, మనం ప్రార్థించుటకు మరచిపోతాం లేదా అశ్రద్ధ చేస్తాం. చేస్తానని వాగ్దానం చేసిన దేవుని సహాయాన్ని జ్ఞానాన్ని ఇమ్మని అడుగుట కంటే ప్రాముఖ్యమైనదేది లేదు (యాకోబు 1:5-7). మర్మాలను బయలుపరచమని, నడిపింపుకై సందేశాన్ని వాడుకొనుమని ప్రార్థించాలి. భక్తసింగ్‌గారు ప్రసంగించక ముందు ప్రార్థనలో ఎక్కువ సమయాన్ని గడిపేవాడు. మనందరికి కూడా ప్రార్థన ఎంతో ప్రాముఖ్యమైనది.

**లేఖనాన్ని అధ్యయనం చేయాలి:** ఒక భాగాన్ని వాడుకొని సందేశాన్ని సిద్ధపరచకముందు, ఆ భాగాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరత వుంది. దేవుడు చెప్పే దానిని నీవు తెలుసుకొనుటకు నిశ్చయత కొరకు బైబిలు అధ్యయనం ఎలా చేయాలో 5వ అధ్యాయంలో చెప్పాను. నీవు నేర్చుకున్న దానిని నీ ప్రజలతో ఎలా పంచుకోవాలో ఇప్పుడు చూద్దాం.

**సంక్షిప్త సందేశంతో ఆరంభించుము:** ప్రజలెక్కడున్నారో అక్కడి నుండి వారిని నీవు ఎక్కడికి తీసుకెళ్లాలనుకున్నావో అక్కడికి చేర్చుటకు శ్రేష్ఠమైన పద్ధతి సంక్షిప్త సందేశాన్ని ఏర్పాటు చేసుకొనుటయే. సందేశాన్ని ఏర్పాటు చేసుకునే ప్రతిసారి ఈ విధానాన్ని వాడాలి. మన సందేశానికి అది నమూనా. నీ శరీర అస్థిపంజరం లాంటిది. నేను ఈ గ్రంథాన్ని వ్రాయుటకు ఆరంభించక ముందు సంక్షిప్తంగా అంశాలను వ్రాసి పెట్టుకున్నాను. నేను చెప్పాల్సిన విషయాలను 9 అధ్యాయాలుగా విడగొట్టాను. ప్రతి అధ్యాయం ముఖ్య భాగాలుగా విభజింపబడింది. ఆ తరువాత చిన్న చిన్న విభాగాలుగా విడగొట్టబడింది. ఆ విధంగా సమాచారాన్ని క్రోడీకరించడం జరిగింది. నేను నా నడక ఒక చోట ఆరంభించి మరోచోట ముగిస్తాను. ఒక చోటు నుండి మరో చోటికి నేను  ఎలా వెళ్లగలను? ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ వెళ్లగలను కదా! అలాగే ప్రసంగించుట కూడా అంతే. ఒక అంశం నుండి మరో అంశానికి ఒక్కొక్క మెట్టు చొప్పున ముందుకు సాగుతాము. ఒకే మార్గంలో, ఒకే పరిమాణంలో అడుగులు వుంటాయి. అలాగే ప్రసంగాన్ని ఏర్పాటు చేసుకొనుట లేదా పాఠాన్ని సిద్ధపరచుకొనుట కూడా. అలాగే ప్రజలు ఎక్కడ వున్నారో అక్కడి నుండి ఒక్కొక్క అడుగు ముందుకు నడిపిస్తూ గమ్యానికి చేరవేయాలి.

**శీర్షిక సందేశాలను సంక్షిప్తపరచాలి:** నేను ఒక ఇంటిలోకి మారినప్పుడు ఇంటి సామాన్లులను ఒక చోటి నుండి మరో చోటికి మార్చుటకు నా దగ్గర కొన్ని పెట్టెలు వున్నవి. ఎంతో పెద్ద పెట్టెలు వున్నవి. వంట సామాన్లలను ఒక పెట్టెలో, బాత్ రూమ్ సామాగ్రిని మరోపెట్టెలో సరిపెట్టుకొని మరో ఇంటికి మార్చేవారం. ప్రతి పెట్టె మీద సంఖ్యను వేసి, ఏది ముందు తెరవాలో ఏది తరువాత తెరవాలో తెలుసుకునేవారము. ప్రతి పెట్టె లోపల చిన్న చిన్న పెట్టెలను, సంచులను పెట్టేవారము. ఏ పెట్టెలో ఎంత పరిమాణంలో పెట్టాల్లో అంతే పెట్టాలి. లేకపోతే పిగిలి పోయే ప్రమాదం ఉంది. అలా కాకుండా ఇష్టం వచ్చినట్లు సామానులను, వస్తువులను పెట్టెల్లో పడేసి మూటగడితే వెదకలేక ఇబ్బంది పడాల్సి వచ్చేది. అలాగే మన ఆలోచనలను మన మేథస్సు నుండి

మరో మేథస్సుకు చేరవేయాలంటే, ఆలోచనలను ఒక గ్రూపుగా చేసి, క్రమంగా కూర్చి, ఒక పాఠ్యాంశం నుండి మరో పాఠ్యాంశానికి శ్రోతలకు అర్థం అయ్యేలా, గుర్తుండి పోయేలా బోధించుట ద్వారా చేరవేయాలి.

ఒక మాదిరి ప్రసంగాన్ని చూద్దాం. తమ భార్యలకు సేవకుడును నాయకుడునైన భర్తల బాధ్యత అనే అంశ మీద నేను రూపొందించింది.

**సేవక నాయకత్వం**

**ముఖ్య ఆలోచన:** మన భార్యలకు సేవక నాయకుడు అంటే ఏమిటో బోధించుట - నేర్చుకొనుట.

**చేయుటకు:** దేవుని సహాయంతో యేసు మాదిరిలో అనుదినం భర్తలు ఎలా చేయాలో చూపించుట.

**పరిచయం:**

**1. సేవక ఆధిపత్యానికి కావలసినవి (ఎఫెసీ 5:25-31)**

ఎ. బాధ్యతను స్వీకరిస్తాడు

బి. క్రియాశీలకంగా చొరవచూపుతాడు

సి. సేవించుట ద్వారా నడిపిస్తాడు

డి. తీసుకోడు, ఇస్తాడు (25వ)

ఇ. భార్యను మహిమపరచాలనుకుంటాడు (25-28)

యఫ్. క్షమాపణను ఇతరులకు చేరవేస్తాడు (26వ)

జి. భేషరతుగా ప్రేమిస్తాడు (28వ)

హెచ్. గాయపరచబడిన ప్రేమిస్తాడు (28వ)

ఐ. భార్యను సంరక్షిస్తాడు (28-29వ)

జె. భార్య నిపుణతను గుర్తించి, ఆధారపడతాడు

కె. భార్యే ప్రథమ ప్రాధాన్యతగా భావిస్తాడు కూడాను (31వ)

**II. సేవక ఆధిపత్యానికి కారణాలు**

ఎ. దేవునికి విధేయత

బి. దేవుని నుండి దీవెన

**III. సేవక ఆధిపత్యానికి వనరులు**

ఎ. దేవునితో అన్యోన్య వ్యక్తిగత సంబంధం కలిగి వుండుట

బి. త్యాగ పూరిత ప్రేమను చూపుట

సి. ఆత్మ ఫలించే అంకిత భావనతో నింపబడుట

డి. యేసు మాదిరిని అనుసరించుట

ముగింపు

**పాఠ్యాంశ సందేశపు సంక్షిప్త వివరణ:** ఒక భాగాన్ని లేదా బైబిలులోని ఒక గ్రంథాన్ని గాని బోధించేటప్పుడు సంక్షిప్త వివరణ సమానంగా అవసరమే. రచయిత ఎక్కడ లేఖన భాగాన్ని ఆరంభించాడో అక్కడే మనం ఆరంభిస్తాం. రచయిత ఎలాగు అభివృద్ధి చేస్తాడో అలాగే మనం కూడాను. రచయిత ఎలాగు పెట్టెలను సర్దాడో అలాగే గమనించి ప్రజలకు వినిపించుటకు ఆ క్రమంలోనే తెరవాలి. ప్రతి అంశం శ్రోతలకు ఎలాగు అన్వయించబడుతుందో చూపాలి. అలా చేయకపోతే వారు నేర్చుకోలేరు, అన్వయించుకోలేరు. **మీలో వున్నవాడు గొప్పవాడు (మార్కు 5: 1-10).**

**ముఖ్య ఆలోచన:** యేసు సాతాను కంటే గొప్పవాడు గనుక అపవిత్రాత్మ పట్టిన వాడిని విడిపించగలడు-**ఎరుగుట**

**అభ్యాసము చేయుట:** సాతాను మీద, దయ్యాల మీద విజయానికై యేసునందు నమ్మికయుంచుము.

**పరిచయం:**

**1. యేసు ఆ వ్యక్తిని కలుసుకుంటాడు (1-5) నేపథ్యం**

ఎ. **స్థలం** (ఎక్కడ?) 1. గెరాసేను ప్రాంతం

బి. **ప్రజలు** (ఎవరు?) 2. యేసు మరియు వ్యక్తి

1. యేసు
2. మనుష్యుడు(మనుష్యులు)

ఎ. సాతాను - నాయకుడు

బి. దయ్యాలు - సహాయకులు

**సి. సమస్య (ఏమిటి?) 3-5 మనుష్యుడు దయ్యాలచే పట్టి పీడించబడుచున్నాడు**

1. అధికారము, మరణం
2. కోపము, విధ్వంసం

3. అదుపు తప్పి పోయారు

4. బాధ, స్వనాశనం

5. లైంగిక విచారము

6. దయ్యము పట్టిన వాని లక్షణాలు

**II. యేసు దయ్యాలను ఓడించాడు (6-13)**

**ఎ. ఆ వ్యక్తి యేసు నొద్దకు వస్తాడు**

**బి. దయ్యాలు ఆ వ్యక్తిని వదలి వెళ్లాయి (7-13)**

1. దయ్యాలకు యేసంటే భయం

2. దయ్యాలు యేసుకు లోబడాల్సిందే

**సి. పందులు చెరువులో పడి మునిగిపోయాయి (13వ)**

**III. యేసు ప్రజలను పలకరిస్తాడు (14-20) (చేయాల్సి వుంది)**

**ఎ. ప్రజలచే తిరస్కారం - 14-17**

**బి. దయ్యం వీడాక స్వాగతం పలికిన వ్యక్తి (18-20)**

**సి. నేడు మనచే స్వాగతం**

1. దేవుడు అధికారాన్ని ఇస్తాడు

2. దేవుడు శక్తినిస్తాడు

3. మనకు అధికారం, శక్తి వుంది.

**ముగింపు:**

**ప్రసంగ పరిచయం:** పాస్టర్ ప్రసంగించేటప్పుడు, చెప్పే మొదటి మాటలను అందరూ శ్రద్ధగా వింటారు గాని అనేకులు వారికి ఆసక్తి లేకపోతే వినుటకు శ్రద్ధ చూపరు. మనం చెప్పేది జనులు ఎందుకు వినాలో పరిచయ వాక్కులో చెబుతాం. వారికి ప్రసంగం పట్ల ఆసక్తిని రేకెత్తించి, శ్రద్ధగా వినేలా ఆకట్టుకుంటాం. ప్రతి అధ్యాయాన్ని నేను ఒక కథతో ఆరంభిస్తాను. తద్వారా అధ్యాయాన్ని ఆసక్తిగా పరిచయం చేయుటకు నేను ప్రయత్నిస్తాను. ప్రసంగానికి పరిచయం అలాంటిదే. నేను చెప్పబోయే దానిని వినుటకు ఆసక్తిని పరిచయ పలుకులు ద్వారా కల్గిస్తాను.

నా కుమారుడు బాణాన్ని వదిలినప్పుడు, దాని మొన పదునుగా ఉంటే లక్ష్యానికి గ్రుచ్చుకొని పోతుంది. బాణము యొక్క బరువు నేరుగా దూసు కెళ్లుటకు ఉపయోగ పడుతుంది. ప్రసంగ పరిచయం కూడా ఏ దిశలో నీ సందేశం ఉంటుందో నిర్దేశించి

ప్రజలను ఆకట్టుకుంటుంది. నీవు చెప్పే విషయం యొక్క ప్రాముఖ్యతను వారు గ్రహించేలా చేస్తుంది. ఆ విధంగా వారు చక్కగా వినగులుగతారు. నేను ఒక కథను లేదా నా జీవితంలో ఒక సంఘటన లేదా చరిత్రలో నుండి ఒక ఉదాహరణను లేదా ప్రకృతిని నుండి ఒక సాదృశ్యాన్ని లేదా వర్ధ మాన సంగతులను వాడతాను. శ్రోతలు ప్రసంగీకులకే చోటి నుండి ఆరంభించేలా పరిచయం చేస్తుంది. బాణము మొన ఎంత పదునుగా ఉంటే లక్ష్యానికి అంత చక్కగా గ్రుచ్చుకుంటుందో, ప్రసంగ పరిచయం కూడా పదునుగా ఉండి శ్రోతల హృదయాలను తాకేదై ఉండాలి.

**ప్రసంగం ముగింపు:** నీ ముఖ్య ఆలోచన క్లుప్త సారాంశమై ఉండాలి. నీ ప్రసంగ ముగింపు. వారు ఏమి నేర్చుకోవాలని నీవనుకున్నావో, వారు ఏమి చేయాలని నీవు అనుకున్నావో ఆ ఉద్దేశాన్ని మరొకసారి చెప్పాలి. అది వారి మనుస్సుల్లో తాజాగా ఉండాలి. పూర్తిగా అర్థమయ్యేదై ఉండాలి. ముగింపులో మరో క్రొత్త అర్థాన్ని పరిచయం చేయవద్దు, ఇంతకు ముందు చెప్పిన దాని పునర్విమర్శ చేయాలి అంతే.

**ఉదాహరణలు, వివరణలు:** యేసు బోధించినప్పుడు తాను చెప్పదలచుకున్నది స్పష్టంగా శ్రోతలకు అర్థమగుటకు కథలను వాడేవాడు. ఉపమానాలు వారున్న చోట్లు జరుగుచున్న అనుదిన సంఘటనలే అవి శ్రోతలకు విషయాన్ని అర్థమయ్యేలా చేసేవి. బోధ నేరుగా వెళ్లి లక్ష్యాన్ని ఛేదించేలా చేస్తాయి ఉపమానాలు. బాణము వెనుక భాగం లాంటివి ఉదాహరణలు, వివరణలు. జీవితంలో జరిగిన సంఘటనలు చరిత్రలోని ఉదాహరణలు, వివరణలు బాణము నేరుగా ముందుకు దూసుకొని పోయేలా సహాయం చేస్తాయి. జీవితంలో జరిగిన సంఘటలనలు, చరిత్రలోని ఉదాహరణలు, ప్రకృతి సాదృశ్యాలు ఏవైనా కావొచ్చును. నీవు చెప్పేది గ్రహించేలా ఒక పటాన్ని వారికి చూపించినట్లు ఇవి ఉపయోగపడతాయి. వారిని గురించి చెబుతున్నట్లు శ్రోతలు భావించకుండా వారి వ్యక్తిగత జీవితాలలోని సంఘటనలను పేరు పెట్టి వాడకూడదు. నీ భార్య, నీ పిల్లల గురించి చెప్పేటపుడు కూడా వారి అనుమతి పొందాల్సి వుంది. ఆ విధంగా ప్రజల వ్యక్తిత్వాలను గౌరవించాలి.

సత్యం ఏ విధంగా అన్వయించబడుతుందో చూపించుటకు కథలు, ఉదాహరణలు ఎంతో ఉపయోగపడతాయి. వారు ఏమి చేయాలో చూపించుటకు సహాయకరంగా ఉంటాయి. నేను బోధించి విషయాన్ని నొక్కి చెప్పుటకు నేను మ్యాజిక్ ట్రిక్‌లను వాడేందుకు ఇష్టపడతాను. శ్రోతలు విషయాన్ని గ్రహించి గుర్తుంచుకునేలా ఉపయోగపడతాయి.

ప్రతి ఒక్కరు మంచి కథను ఇష్టపడతారు. కాబట్టి చక్కటి కథలను అభ్యాసం చేసి సందర్భోచితంగా వాడాలి. అలా చేసే నీ ప్రసంగం చక్కగా అర్థం చేసుకోబడి గ్రహించబడుతుంది.

**నీ ప్రసంగాన్ని విలువ కట్టుట:** వంట చేసి వడ్డించాక అదేలా వుందో చెప్పితే వినాలని సహజంగా కోరుకుంటారు. అలాగే ప్రసంగం అయిపోయాక దానిని గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించి తప్పొప్పులను గ్రహించుట కూడా అవసరమే. వారు నీ ముఖ్య ఆలోచనను గుర్తుపెట్టుకొని నీవు ఏమి చేయమని కోరుకున్నావో ఆ విషయాన్ని చేయటకు సిద్ధపడితే నీ ప్రసంగం ఫలించినట్లే, ఏదైనా అర్థం చేసుకొనుటకు కఠినంగా ఉందో లేదో అడిగి తెలసుకొనుటకు నీ సంఘ నాయకుడు లేదా నీ కుటుంబ సభ్యులలో ఒకడు యథార్థంగా ప్రసంగంపై అభిప్రాయాన్ని వెళ్లబుచ్చుగలరు. నా భార్య మంచి సలహాలిస్తూ, నా ప్రసంగాన్ని మెరుగుపరచుకునేందుకు దోహదకారిగా ఉంది. మంచి వక్తగా మారుటకు ఎంతో కృషి, అభ్యాసం, అనుభవం, అవసరం. నీవు ఏమి చెప్పదలచుకున్నావో ముందే ప్రణాళిక వేసుకొని, చెప్పాక విలువకట్టి, లోటుపాట్లను సరిచేసుకొని ముందుకు సాగిపోవాలి.

**దేవుడేమి ఆశిస్తున్నాడు ?:** ప్రతి కాపరి తన గొఱ్ఱెలను వాక్యాన్ని బోధించుట ద్వారా మేపాలని దేవుడు ఆశిస్తున్నాడు.

**ఈ విషయమై ఆలోచించుము:**

"దేవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు సంపూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షణ చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16,17). బైబిలు జ్ఞానమును క్షుణ్ణంగా పొంది నిన్ను నీవు సన్నద్ధున్ని చేసుకొను చున్నావా? దేవుని వాక్యాన్ని వారికి బోధించుట ద్వారా నీ సంఘస్థులను సన్నద్ధులను చేస్తు న్నావా? "దేవుని యొదటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను ఆయన ప్రత్యక్షతతోడు, ఆయన రాజ్యము తోడు, నేను ఆనబెట్టి చెప్పినదేమనగా, వాక్యమును ప్రకటింపుము; సమయమందును, అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతంలో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము బుద్ధి చెప్పుము' '(2 తిమో 4:1-2). ఈ వచనాలలో ఇవ్వబడిన ఆజ్ఞల పట్టికను వ్రాసి పెట్టుకొనుము. దేవుని వాక్యాన్ని మనం ఏ విధంగా ప్రకటించాలో కూడా ఈ భాగం మనకు చెబుతుంది. వాటిని కూడా వ్రాసి పెట్టుకొనుము.

# 7. పరిచర్యకై ఇతరులకు శిక్షణ ఇవ్వాలి అని దేవుడు ఆశిస్తున్నాడు

**ఈ అధ్యాయంలో ముఖ్య ఆలోచన:** వారు క్రీస్తు కొరకు జీవించునట్లు వారికి వరాలు ఇవ్వబడిన ప్రకారం ఇతరులను సేవించుటకు ప్రతి కాపరి క్రైస్తవులకు శిక్షణ ఇవ్వాలి అని దేవుడు ఆశిస్తున్నాడు.

మోషే గొప్ప దైవజనుడు, ఇశ్రాయేలు చరిత్రలో గొప్ప నాయకులలో ఒకడు. దేవునిచే బహుగా వరాలు పొందిన వ్యక్తి మరియు ఐగుప్తులో శిక్షణ పొందినవాడు. అయితే తన ప్రభావాన్ని అదుపు చేసే ఒక బలహీనత అతనికి ఉండెను. అన్ని పనులు తానే చేసుకోవాలి అని అనుకునేవాడు. ఫలితంగా త్వరగా అలసిపోయాడు, ప్రభావాన్ని కోల్పోయాడు. చేయవలసిన ప్రాముఖ్యమైన పనిని మాని మిగతా విషయాల పట్ల శ్రద్ధ చూపి తీరిక లేకుండా ఉండెను. ఎక్కడ అతని అవసరం ఎక్కువగా ఉండెనో అక్కడ అతడు పనిచేయలేకపోయెను. అతడు అలిసిపోయాడు. ప్రజలు అతని పని తీరు పట్ల అసంతృప్తితో ఉండిరి. పని జరుగవలసినంతగా జరుగక ఉండెను. అయితే మోషే ఒక్కడే శ్రమిస్తూ ఉండెను. మోషే మామగారైన ఇత్రో పని విభజన చేసి ఇతరులకు పనిని అప్పగించమని అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని బోధించెను." నీ భారంలో కొంత వారు మోయునట్లు ఇతరులకు శిక్షణ ఇవ్వు నీవు చేయవలసిన దేదో దానినే నీవు చేయుము" అని చెప్పెను (నిర్గమ 18:17-23 చూడుము). మోషే ఈ తెలివైన సలహాను అనుసరించుట వలన ప్రతి ఒక్కరికి మేలు జరిగింది. ఇత్రో సూచన నేడు కూడా కాపరులకు అనుసరణీయమే. మన సంఘాలలో అన్ని పనులు కాపరులే చేయాలని దేవుడు ఆశించడు గాని వారుకూడా పరిచర్యలో సహాయపడునట్లు ఇతరులకు శిక్షణివ్వాలని దేవుడు ఆశిస్తున్నాడు.

**ఎ. ఇతరులకు శిక్షణ ఇమ్మనే ఆజ్ఞ-సేవకై దేవుని ప్రజలను సిద్ధపరుచుట:** ఇంతకు ముందే మనం ఎఫెసీ 4:11-13లో, దేవుని వాక్యంచే వారి గొఱ్ఱెలను కాపరి-బోధకుడు పోషించాలనే ఆజ్ఞను చూశాము. దీనికి కారాణాన్ని పౌలు ఈ విధంగా చెబుతున్నాడు. "పరిశుద్ధులు సంపూర్ణులగునట్ల క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును... నినుమించెను". మన బోధనల లక్ష్యం ప్రజలను సిద్ధపరచుట.

అనగా వారికి మనం శిక్షణ ఇవ్వాలి. సేవకు సన్నద్ధులను చేయాలి. శత్రువు స్వాధీనంలో వున్న సరిహద్దులోకి చొరబడి రాజుకొరకు యుద్ధాన్ని జయించగలిగేలా సైనికులను సిద్ధపరచుటకు వాడే మిలటరీ పదం అది. మన లక్ష్యం కుడా అదే. ఈ వచనం ప్రకారం, కాపరుల ముఖ్య ఉద్దేశం అదే. దేవుని సేవించేలా మన ప్రజలను మనం సిద్ధపరచాలి.

మనకు మనం అన్ని పనులు చేయాల్సిన అవసరం లేదు. వారు దేవునికి పరిచర్య చేసి, సేవించునట్లు వారికి శిక్షణ ఇస్తేచాలు. మన రాజు కొరకు శత్రువు స్వాధీనంలో వున్న సరిహద్దులను ఆక్రమించగలరు. తన గొఱ్ఱెలు పోషించబడేలా గొఱ్ఱెల కాపరి శ్రద్ధ చూపాలి. అలా చేసినప్పుడు అవి ఎక్కువ ఉన్నిని ఉత్పత్తి చేయగలవు, పునరుత్పత్తి కూడా అధికంగా ఉంటుంది. గొఱ్ఱెలు ఎందు నిమిత్తం పెంచబడుచున్నారో ఆ ఉద్దేశం నెరవేర్చబడేలా గొఱ్ఱెలు కాపరికి సహాయపడాలి. గొఱ్ఱెల కాపరే అన్నిపనులు చేస్తు ఉండి కేవలం చూడడానికి అవి అక్కడ లేవు గాని, కాపరి సహాయంతో వాటి పాత్రను అవి పోషించాలి. అలా చేయుట వలన గొప్ప సంతృప్తిని, ఆనందాన్ని గొఱ్ఱెల కాపరి అనుభవిస్తాడు. తాను శిక్షణ ఇచ్చిన విశ్వాసులు సేవలో పాల్గొన్నప్పుడు. కాపరి కూడా ఇలాంటి అనుభూతినే పొందుతాడు.

**ఇతరులకు బోధించగల నమ్మకమైన వారికి సత్యాన్ని బోధించుము** అని పౌలు తిమోతికి శ్రేష్ఠమైన సలహానిస్తున్నాడు, తిమోతికి పౌలు దగ్గర శిష్యరికం చేశాడు. పౌలు ఇలా చెబుతున్నాడు– "నీవు అనేక సాక్షుల యెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకును సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్ప గించుము' '. (2తిమోతి 2:2)– తిమోతికి ఈ సత్యాలను సామర్థ్యముగల నమ్మకమైన వారికి అప్పగించాల్సి వుంది. గ్రీకులో అప్పగించుట అనే మాటకు వాడబడిన మాటను బ్యాంకులో డబ్బును జమ చేయుటకు వాడుతారు. పౌలు తాను నేర్చుకున్న సత్యాన్ని తిమోతిలో జమ చేశాడు. ఇప్పుడు ఇతరులకు అప్పగించడం తిమోతి ఆధిక్యత మరియు బాధ్యత, అప్పుడు వారు అనేకులకు వాటిని బోధిస్తారు.

ఈ విధంగా వాక్యం విస్తరించి వర్ధిల్లుతుంది. పౌలు ఈ మాటలు చెప్పి 2000పైగా సంవత్సరాలు దాటింది! ఈ దేవుని వాక్యపు మాటలు భూదిగంతముల వరకు వ్యాప్తి చెంది తరతరాలకు అందించబడి, ఇప్పుడు నాకు, మీకు అందుబాటులోకి వచ్చాయి. ఈ జ్ఞానాన్ని ఎవరైన పొందితే, దానిని ఇతరులకు బోధించాల్సిన బాధ్యత అతనికి వుంది

(2తిమో2:2). కాపర్ల ముఖ్య బాధ్యత ఇది. అన్నింటికంటె మిన్నగా దేవుడు ఆశించేది ఇదే(యోహాను 21:15-17; 1తిమో 3:2; 2 తిమో 2:24). తాను ఇతరులకు దానిని బోధించకముందు దేవుని సత్యాలను నేర్చుకోవాలి అయితే మనకు తెలిసిన దానిని ఇతరులతో పంచుకోవాల్సివుంది.

నేను భారత దేశంలో పర్యటించినప్పుడు కాపరుల సదస్సులను ఏర్పాటు చేసి నేను నేర్చుకున్న సత్యాలను ఇతర కాపరులతో పంచుకుంటాను. ప్రతి క్రైస్తవునికి వ్యక్తిగతంగా నేను బోధించాలంటే అది సాధ్యమయ్యే పనికాదు. నేను కాపరులకు శిక్షణ ఇచ్చినట్లయితే, వారు ఇతర కాపరులకు, విశ్వాసులకు ఆ సంగతులను బోధించగలరు – ఆ విధంగా సత్యం వ్యాప్తిచెందుతుంది. దేవుడు తన పనిని మనం ఆ విధంగా చేయాలని కోరుతున్నాడు.

యేసు తన ప్రజలు ఇలాగు చేయాలని ఆజ్ఞాపించాడు. (మత్తయి 28:19-20) బృహత్తర ఆజ్ఞలో, ఆయన తన అనుచరులకు, ఆరంభించబోయే సంఘానికి పాస్టర్లుగా ఉండబోయేవారిని, సమస్త జనులను శిష్యులుగా చేయుడి అని ఆజ్ఞాపించాడు. ఈ వచనంలో ఇదే ముఖ్యమైన ఆజ్ఞ. వెళ్లుటద్వారా, బాప్తిస్మిమిచ్చుట ద్వారా, బోధించుటద్వారా ఈ ఆజ్ఞను మనం నేరవేర్చాలి. లక్ష్యాన్ని చేరుటకు మార్గాలు మూడు. మొదటిది శిష్యలను చేయుట. వారి జీవితాలలో దేవుని సేవించునట్లు, ఆయన సత్యాన్ని ఇతరులతో పంచుకొనునట్లు ప్రజలు ఆధ్యాత్మికంగా ఎదుగుటకు సహాయపడుటే మన బోధన యొక్క లక్ష్యం. మనం వెళ్లి ఇతరులకు రక్షణను గురించి చెప్పాలి. దేవుని సందేశానికి వారు స్పందించినప్పుడు, ఉచిత వరాన్ని స్వీకరించినప్పుడు వారికి బాప్తిస్మమివ్వాలి. వారు విశ్వాసులుగా మారినప్పుడు వారికి బోధించాలి, పోషించాలి, సన్నద్ధులను చేయాలి, వారు ఆరోగ్యంగా, ఎదుగు నిమిత్తం. ఈ విధంగా వారు పరిచర్య చేయగలరు, ఇతరులను సేవించగలరు.

సంఘంలో అవసరమైన పనులన్నింటిని చేయుమని దేవుని సంకల్పం కాదు కాని మన ప్రజలకు బోధించాలి, శిక్షణ ఇవ్వాలన్నదే ఆయన సంకల్పము. అప్పుడు వారు పరిచర్యలో పాలు పొంపులు పొంది, వారికి దేవుడిచ్చిన విశిష్ఠ కృపావరాలను వాడగలరు. ఆ విధంగా చేసినప్పుడు పరిచర్య ఎంతో జరుగుతుంది. ఇతరులు చేయగల పనిని నీవు చేయుటకు పూనుకుంటే నీవు మాత్రమే చేయగల ముఖ్యమైన పని కుంటు పడుతుంది.

నెహెమ్యా నాకు ఇష్టమైన బైబిలు నాయకులులో ఒకరు. నెమ్మదిగా చక్కగా పని చేసుకుపోయేవాడు. ఎంతో సిద్ధపాటుతో పకడ్బందీగా పనులు చేసేవాడు. మనకు కూడా ఇది ఎంతో ముఖ్యం. దేవుడు తనను ఏమి చేయమన్నాడో ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చినప్పుడు దానికి పరిపూర్ణమైన విధేయతను చూపేవాడు. ఎన్నో సంవత్సరాలుగా ఎవ్వరు చేయలేని పనిని, యెరూషలేము గోడలను తిరిగి నిర్మించాడు. అందరిని పనిలో నిమగ్నం చేశాడు. గనుక విజయవంతంగా ఆ పనిని ముగించగల్గిగాడు. తానే సర్వం చేయాలని అనుకోలేదు. పని విభజన చేసి, గ్రూపులుగా విభజించి అప్పగించాడు. వారి వారి గృహాల ముందర గోడలను మరమ్మత్తు చేసే బాధ్యతను వారికే అప్పగించాడు. ఆ విధంగా వేరే చోటుకు వారు వెళ్ళాల్సిన అవసరం లేదు. ఒక వేళ ఎవరైనా దాఢి చేస్తే వారి గృహాలలో నుండే ఎదుర్కొనవచ్చును. కాపలా కాయడం కూడా తేలికే. వారి కుటుంబ సభ్యుల సంక్షేమం నిమిత్తం వారు ఇంకా జాగ్రత్తగా పని చేస్తారు. వారి పేర్లను గోడల మీద చెక్కడం ద్వారా వారి కృషిని గుర్తించాడు. భారాన్ని అందరికి సమానంగా పంచి ఇచ్చాడు. ఆ విధంగా శిక్షణ ఇచ్చాడు. ఆ పనిని నిర్వర్తించాల్సిన విధానం అదే. నెహెమ్యా అలాగే చేసి విజయం సాధించాడు (నెహమ్యా 3:1-32).

**బి. ఇతరులకు శిక్షణ ఇచ్చుటకు కారణాలు-వారు ఆధ్యాత్మికంగా ఎదుగు నిమిత్తం మనం ఇతరులకు శిక్షణ ఇస్తాము:** కొందరు సంఘ కాపరే అన్ని పనులను చేయాలని ఆశిస్తారు. వారికి అవసరమైన సహాయం చేయాలని ఆశిస్తారు. వారికి వారే సహాయం చేసుకునే పనులను కూడా సంఘ కాపరే చేయాలని, అంతకు మించిన పని మరేమి ఉండదని వారు భావిస్తారు. అలాగు కాపరి చేయకపోతే ఫిర్యాదు చేస్తారు, సంఘాన్ని సహితం వీడి వెళ్ళిపోతారు. వేరే మార్గం లేదన్నట్లుగా కాపరి తరతరాలుగా వారు కోరినట్లే నడుచుకుంటాడు. అయితే అది మంచి కోరినట్లే నడుచుకుంటాడు. అయితే అది మంచి పద్ధతి కాదు. దేవుడు మనలను ఏమి చేయుమని ఆశిస్తున్నాడో దానినే చేయాలి.

నేను అతి ప్రియంగా ప్రేమించే ఆరుగురు పిల్లలు నాకు ఉన్నారు. నా జీవితంలో వారు ఎంతో ఆనందానుభూతులను తెచ్చారు. వారు ప్రభువు కొరకు జీవించేలా ఎదిగిన బిడ్డలు, వారు వారి కుటుంబాలతో దేవుని సేవిస్తున్నారు. అయితే చిన్నప్పటి నుండి నేను నా భార్య వారికి శిక్షణ ఇవ్వాల్సి వచ్చింది. అనేకసార్లు వారే చేసే దానికి వద్దు ఇది చేయొద్దు, మీరు చేయాల్సినది ఇది అని కచ్చితంగా చెప్పాల్సి వచ్చింది. వారు పనులను వారే చేసుకునేలా నేర్పించాక అన్ని పనులను మనమే చేస్తే ఏమి జరుగుతుంది?

సోమరితనంతో అందరూ తమనే సేవించాలనే అహంభావంతో జీవించుటకు నేర్చుకుంటారు. మన బిడ్డలు అలాగుండుట మన కిష్టం కాదు గదా! అలాగే మన పరలోక తండ్రి కూడ తన బిడ్డలు అలాగు ఎదగాలని కోరుకోడు!

**వారికివ్వబడిన వరాలు వాడబడునట్లు మనం ఇతరులకు శిక్షణ ఇస్తాం:** ఇంతకు ముందే చూసినట్లు, మనలో ప్రతి ఒక్కరికి దేవుడు కృపావరాలను ఇచ్చాడు. అయితే ఏ ఇద్దరు ఒకేలా ఉండరు (1 కొరింథీ 12:12-27). క్రీస్తు శరీరము, మన శరీరం వలె, అనేక అవయవాల సముదాయం; అన్ని కలిపి సమన్వయంతో పని చేయాలి. మనకు తల ఎంత ముఖ్యమో చేతులు, కాళ్లు కూడా అంత ముఖ్యం. ప్రతి అవయవము మనకు అవసరమే వాటికవే ప్రాముఖ్యమైనవే. సంఘంలో కూడ అంతే. అందరు ప్రాముఖ్యమైనవారే.

కాపరులుగా సమస్తం మనమే చేయాలనుకుని ప్రయత్నిస్తే, దేవుడు మననుండి ఆశించిన దానికంటె అధికంగా, మరొకరు తేలికగా చేయగల పనిని కూడా మనమే చేస్తాం. మోషే అన్ని పనులను తానే చేయాలని ప్రయత్నించి, ఇతరులు తమ వరాలను వాడుకునే అవకాశం పొందకుండా చేశాడు. వారు వారికివ్వబడిన వరాలను వాడుకునేలా మనం ప్రజలకు శిక్షణ ఇచ్చి సన్నద్ధులను చేయాలి. ఇది అంత తేలికైన పని కాదు. ఎందుకంటె కొందరు ఎదుగుటకు, సేవ చేయుటకు ఇష్టపడరు. ఇతరులకు శిక్షణ ఇచ్చే దానికంటె మనకు మనమే ఆ పని చేయుట తేలకనిపిస్తుంది కొన్నిసార్లు. వారు మనవలె చక్కగా ఆ పని చేయరేమో అనిపిస్తుంది. అయితే మన బిడ్డలను ఎలాగు పెంచుతామో వారు తమకు తోచిన విధంగా సాధ్యమైనంత మట్టుకు చేసేలా నేర్పించాలి. ఆ విధంగా వారు నేర్చుకుని అనుభవాన్ని గడించి చక్కగా చేయగలుగుతారు. వారు ఇతరులకు శిక్షణ ఇవ్వగలరు. పౌలు నూతన సంఘాన్ని ఆరంభించినప్పుడు, వారికి శిక్షణ ఇచ్చుటకు, బోధించుటకు కొంతకాలం అక్కడే ఉండిపోతాడు. ఎవరైనా వరాలు పొందిన, పరిపక్వత గల విశ్వాసి దొరికినప్పుడు, నాయకత్వాన్ని అతనికి అప్పగించి మరోచోటికి వెళ్ళేవాడు (అపో.కా. 14:21-23). ఆయన స్థాపించిన సంఘాలలో ఎప్పుడు సంబంధాలను కలిగి వారికి కావలసిన సలహాలను, సూచనలను పత్రికారూపంలో అందించేవాడు. దేవుడు మనం అనుసరించాల్సిన మాదిరి ఇదే అని మననుండి ఆశిస్తున్నాడు. ఇతరులకు మన శిక్షణ ఇచ్చి, ఆయన సేవలో వారి వరాలను వాడే అవకాశాన్ని వారికి కల్పించినప్పుడు మనం ఆ మాదిరిని అనుసరించిన వారమౌతాము.

**వారి విశ్వాసం విస్తరించబడునట్లు మనం ఇతరులకు శిక్షణ ఇస్తాం:** ఇతరులకు తమకివ్వబడిన వరాలను వాడి, సేవలో ముందుకు సాగుతున్న ఇప్పుడు వారి విశ్వాసం సవాలు చేయబడి విస్తరిస్తుంది. దేవుని యందు నమ్మకం ఉంచి ఆయనకు లోబడుచున్న కొలది వారి విశ్వాసం అధికమగుతూ ఉంటుంది. చిన్న బిడ్డలు మెల్లమెల్లగా నడక నేర్చుకొనునట్లు, సేవను ఆరంభించినప్పుడు మెల్లగా ప్రారంభించి, మెట్టు మెట్టుగా సేవను విస్తరించగలుగుతారు. ఆరంభంలో తడబడవచ్చును. పొరపాట్లు జరుగవచ్చును గాని ఆ తరువాత పరిపక్వత చెంది అనుభవంతో చక్కగా సేవ చేయగల్గుతారు. వారికి శిక్షణ ఇచ్చి, సన్నద్ధులను చేసే విధానంలో భాగంగా, నేర్చుకున్న వాటిని ఆచరణలో పెట్టేలా అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది. ఎఫెసీ 4:11–13లోని మాటలకు ఒకసారి చూద్దాం. ప్రతి సంఘం ఎదుగునట్లు కాపరులు దేవుని ప్రజలకు బోధించాలి (12వ) అంతేగాక వారు కూడా ఎదుగునట్లు సేవలో ముందుకు సాగునట్లు బోధించాల్సి వుంది (13వ). విశ్వాసులలో ఏకత్వం పొందుతారు. మరియు యేసును గూర్చిన జ్ఞానములో ఎదుగుతారు. యేసువలె మారుటకు బోధన ఉపయోగపడుతుంది. వారు యేసును గురించి ఎంత ఎక్కువగా నేర్చుకుంటే ఆయనతో అంత అన్యోన్య సహవాసంలోకి ఎదుగుతారు. ఈ జీవితంలో ఎవ్వరము కూడా పరిపూర్ణులం కాము గాని ఎదుగుతూ ఉంటాం, పరిపక్వత చెందుతాం. ఆలోచనలో క్రియలో యేసువలె మారుతూ ఉంటాం. అలా జరగాలంటే శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి అనుదినం వారి జీవితాలలో దేవుని సేవించేలా ప్రోత్సహించాలి.

**మన వరాలను వాడుటపై దృష్టి నిలువునట్లు ఇతరులకు మనం శిక్షణ ఇస్తాం:** ఆదిమ సంఘంలో అపొస్తలులు పరిచర్య చేయుటలో నిమగ్నమైయ్యారు.(అవసరంలో వున్నవారికి, విధవరాండ్రకు ఆహారాన్ని పంచడం, బట్టలు ఇవ్వడం). అయితే శ్రేష్ఠమైన వాటిని (బైబిలును అధ్యయనం చేసి బోధించుట, ప్రార్థించుట) చేయకుండ. కాబట్టి పరిచారకులు అని పిలువబడిన ఏడుగురిని వారు ఎంపిక చేసి వారికి విధవరాండ్రకు సహాయపడే పనిని అప్పగించిరి (అపొ.కా. 6:1–4). అలా పరిచర్య చక్కగా జరిగింది. స్తెఫను, ఫిలిప్పు అను వారు అందులో భాగమే. వీరు తమకివ్వబడిన వరాలను వాడుతూ ఎదుగుతూ ఉండగా దేవుడు వారిని మరింతగా వాడుకున్నాడు (అపొ.కా. 6:5–6).

**మనం దీర్ఘకాల సేవలో నిమగ్నమగునట్లు ఇతరులకు శిక్షణ ఇస్తాం:** చిన్నప్పటి నుండి నేను పరుగెత్తుతూ క్రమంగా వ్యాయామం చేస్తూ ఉంటాను. అది నాకెంతో ఇష్టం. అయితే ఈ వయస్సులో ముందులా పరిగెత్త లేను గాని నేటికి ఆ వ్యాయామాన్ని మరువలేదు. జీవితంలో ఇది సత్యమని నేను నేర్చుకున్నాను. నేను నా పదవీ విరమణ సంవత్సరానికి దగ్గర పడుచున్నప్పుడు వెనక్కి చూస్తే, జీవితం ఒక పరుగు పందెం, కాబట్టి నిలుకడగా పరుగెత్తాలి, వేగంగా పరుగెత్తి అలసిపోయి మధ్యలో పందెం నుండి వెదొలగేదికాదు. పరిచర్య గుణాత్మకమైనది, రాశి పరంగా కొలచేది కాదు. పరిచర్యను విలువ కడుతూ, అందరూ గమనిస్తున్న సమయంలో నిలకడగా ఉండగలగడం చాలా కష్టం. సంఘం వాడే కొలబద్ధకు దేవుడు వాడే కొలబద్దకు తేడా ఉందని గమనించుము. రానున్న రోజుల్లో ప్రభావవంతంగా సేవ చేయాలనుకుంటే సరైన సమయంలో విశ్రాంతిని తీసుకుంటూ నీకు నచ్చిన పనిని చేస్తూ ఆనందిస్తూ, కాపరి బాధ్యతలను నిర్వహిస్తూ ఉండాలి. ప్రతి నిమిషాన్ని పరిచర్య కొరకే వాడాలి అని ఆతృతపడుటలో లాభం లేదు. దేవుడు అలాంటిది నీనుండి ఆశించడు. మనం ఎలాగు ప్రభావం చూపగలమో ఆయనకు తెలుసు.

రాజ్యం కొరకు ఎంతో చేయవలసి ఉండగా, పావురాలను పెంచే అలావాటు నీ కెందుకని అపొస్తులుడైన యోహాను అడిగినప్పుడు, తన విల్లును చూపిస్తూ ఇది సరిగా పనిచేయాలంటే ఎల్లప్పుడు దీని దారం గట్టిగా ఉండాలి. వదలుగా ఉండే అది పని చేయదు అని చెప్పాడు. గతంలో తిమింగలాన్ని పొడిచి చంపే వ్యక్తి బోటు షికారు చేసి అలసి పోకుండా అతనికి తగినంత విశ్రాంతిని ఇచ్చేవారు. తనకు అప్పగించిన ముఖ్యమైన పనికోసం తగిన విశ్రాంతి అతనికి కావాల్సి వుంది. అలాగే ప్రతి క్రైస్తవుడు చురుకుగా ఉండి ముఖ్యమైన పని కొరకు సిద్ధంగా ఉండేలా తగినంత సిద్ధపాటు, విశ్రాంతి అవసరం.

అంతమాత్రానా మనం సోమరులుగా ఉండాలని కాదు. మన పరుగును తుద ముట్టించేలా నిలకడగా పరుగెత్తాలే గాని త్వరపడి అలసిపోయి వైదొలగ కూడదని అర్థం. దేవుడు మనకిచ్చిన సమయం, శక్తి, అవకాశాల విషయంలో మంచి గృహ నిర్వాహకులమై ఉండాలి. శ్రేష్ఠమైనవి చేయుటకై మంచి పనులను మనం చేయకుండ విశ్రాంతిని తీసుకోవాలని యేసు సహితం చెప్పెను. తాను చేయవలసినది చేయుటకు మూడు సంవత్సరాలపై చిలుకు మాసాల సమయమే ఉన్నప్పటికి యేసు తగినంత విశ్రాంతిని తీసుకొని పనిచేశాడు (లూకా 5:16). దేవుని కొరకు జీవించేవారు క్షణం తీరిక లేకుండా పనిచేస్తూ, పనిచేస్తూ, ఉత్పత్తి చేస్తే నిత్యత్వంలో లెక్కించబడతామన్నట్లుగా వ్యవహారిస్తారు.

ఎవరైనా పని వత్తిడి తీరిక లేకుండా ఉండవచ్చును, కొన్నిసార్లు అలాంటి పరిస్థితిని తప్పించుకోలేము. అయితే దేవుడు కోరుకునే విలక్షణమైన జీవన శైలి అది కాదు. ఆయన మనందరికి రోజుకు 24గంటలనే ఇచ్చాడు, గనుక 25గంటల పనిని ఇవ్వడు. ఇవ్వబడిన దానికంటె అధికంగా నీవు చేస్తూ వుంటే ఆయన నీకు చేయుమని చెప్పని పనిని చేస్తున్నావన్నమాట. మనకిచ్చిన సమయాన్ని ఆటలు, పాటలు, విశ్రాంతి, వినోదం మున్నగు వాటిని కూడా వాడాలి (ప్రసంగి 3:1–8). మనకోసమే మనలను ఆనందింప జేయుటకే, దేవుడు రంగు రంగుల పూలతో, పక్షుల కిల కిల రావాలతో, సువాసనలతో, వివిధ రుచుల ఫలాలతో అందమైన సృష్టిని చేశాడు. జీవితంలో శ్రేష్ఠమైన వాటిని ఆస్వాదించుటకు నీవు సమయాన్ని తీసుకుంటున్నావా?

నేను ఇప్పుడు పదవీవిరమణ వయస్సుకు దగ్గరపడుతున్నాను. అయితే పరిచర్య చేయకుండా మానుకోవాలనుకొనుట లేదు. ఆరోగ్యం వయస్సుతో పాటు కొంచెం సన్నగిల్ల వచ్చును గాని నేను ఏ పనైతే చేయగలనో, పరిచర్యలో ముందుకు సాగాలనుకుంటున్నాను. పూర్తిగా అలాంటి సేవా కార్యక్రమాలకు చరమగీతం పలకడం నాకు ఇష్టం లేదు. రాబోయే రోజుల్లో నేను అధిక ఉత్పత్తి చేసే పనినే చేస్తాను అనే నిరీక్షణ నాకు ఉంది. అలా నిలకడగా కొనసాగుటకు నా పందెంలో నెమ్మదిగా పరుగెత్తాల్సి వుంది.

నాకు బాగా నచ్చిన కథలో ఒకటి. నా జీవన వేదాంతానికి రూపం ఇచ్చింది, తాబేలు, కుందేలు కథ. కుందేలు అనుకుంది వేగంగా పరుగెత్తడంలో నాకు నేనే సాటి అని. సవాలును ఎవరు ఎదుర్కొనుటకు ముందుకు రాలేదు గాని తాబేలు పందెం కోసం సిద్ధపడింది. పందెం మొదలుకాగానే కుందేలు వేగంగా పరుగెత్తి వెనక్కి చూసింది. తాబేలు జాడే కనబడలేదు. కాసేపు విశ్రాంతి తీసుకుందామనుకొని కుందేలు ఆటలు ఆడటం మొదలు పెట్టింది. మెల్లగా తాబేలు కుందేలున్నచోటికి చేరింది. అప్పుడు కుందేలు పరుగెత్తడం మొదలుపెట్టి కనబడనంత దూరం చేరుకుంది. అక్కడ కుందేలు అలసిపోయి నిద్రపోయింది. తాబేలు మెల్లగా పందెం లైను దాటేందుకు సిద్ధమైనప్పుడు కుందేలుకు మెలకువ వచ్చింది. వెంటనే పరుగెత్తకొని వచ్చింది. ఇంతకు ముందే తాబేలు గెలుపు గుర్తును దాటేసింది, విజేతగా నిలిచింది. అందుకే నిలకడగా, నెమ్మదిగా సాగే పరుగే గెలుస్తుందనే నానుడి పుట్టింది. నిలకడగా పరుగెత్తాలి (హెబ్రీ 12:1). నీవు అలసిపోయి పందెం నుండి తప్పుకొనే పరిస్థితి రాకుండా నిలకడగా, నెమ్మదిగా, పరుగెత్తుము. యేసు పని వత్తిడిని నుండి విరామం తీసుకొని, విశ్రాంతిని పొందాడు. త్వరపడి అలసిపోయి, పని నుండి నిష్క్రమించలేదు.

**ఇతరులతో స్నేహాన్ని అభివృద్ధి చేసుకొనుటకై మనం ఇతరులకు శిక్షణ ఇస్తాం :** బయటి ప్రాంతంలో నేను నా భార్య ప్రయాణం చేసినప్పుడు మా మార్గంలో దేవుడు ఎల్లప్పుడు ఇతర క్రైస్తవులను ఉంచుతాడు. మేము ఎన్నడు కలవని వారిని మేము కలుసుంటాం. స్నేహం చేస్తాం. ఈ మధ్యకాలంలో మేము ప్యూరిటోరికోను వెళ్ళినప్పుడు, దేవుడు మా పర్యటనంతటిలో క్రొత్త క్రొత్త స్నేహితులను కలుసుకునే ఏర్పాటు చేశాడు. నేను భారతదేశంలో పర్యటించినప్పుడు కావలసిన మద్ధతు, సహాయ సహకారాలను అందించుటకు ఎంతో మందిని దేవుడు సిద్ధంగా ఉంచాడు. నేను నా స్వస్థలం నుండి ఎంత దూరం వెళ్తే యేసుక్రీస్తునందు సహోదరుల, సహోదరీల సహవాసాన్ని అంతగా ప్రశంసిస్తాను.

నేను పర్యటించినప్పుడు కూడా, పరలోకంలో నా వాస్తవ ఇంటినుండి ఎంత దూరంలో ఉన్నాను. ఇక్కడ కూడా ఇతర విశ్వాసులలతో సహవాసం ఎంతో ముఖ్యం. నాకు తెలిసిన విశ్వాసులతో వున్న అన్యోన్య సంబంధం ఎంతో ప్రశస్తమైనది. నా జీవన పయనంలో ఎంతో అన్యోన్యమైన సంపద. నేను ఎదుగుతున్న కొద్ది క్రైస్తవ సహవాసం యొక్క విలువ అంతగా పెరుగుతుంది. నా జీవిత కాలంలో తెలిసినవారు, అక్కడ కూడ నాకు తారాసిల్లుతారు (అపొ.కా. 2:42).

సంవత్సరాలుగా నేను నేర్చుకుంటున్నది ఏమిటంటే నాకు సమీపంగా ప్రజలను ఎలాగు రప్పించాలి, వారిని గురించి లోతుగా ఎలా తెలుసుకోవాలి. నేను నా జీవితంలో సాధించాలనుకున్న దానికి వారో సంపదగా కాక లేదా అడ్డుబండలుగా కాక, నాతోటి పట్టణానికి వెళ్తున్న ప్రయాణికులుగా నేను చూస్తాను. వారి స్నేహాన్ని ఆస్వాదిస్తాను, వారి ప్రోత్సహం నాకు అవసరం. వారి నుండి నేను నేర్చుకుంటున్నాను. నమ్మకమైన సహచరులతో కూడిన కఠినమైన ప్రయాణం తేలికవుతుంది. అందుకే ఈ జీవితంలో ఒకరినొకరు తోడుగా ఉండుటకు దేవుడు స్నేహితులనిస్తాడు.

నీవు ఒక క్రైస్తవున్ని కలుసుకుంటే ఎంతటి అన్యోన్య సంబంధం ఏర్పడుతుందో నీవు గమనించావా? వారు ఏ సంస్కృతి నుండి వచ్చినా, ఏ దేశస్థులైనా ఫర్వాలేదు, ఏ వర్ణము, వర్గము వారైనా ఫర్వాలేదు, క్రైస్తవులందరూ ఒకే విలువలను, ప్రాధాన్యతలను కలిగి ఉంటారు. వారిలో వున్న యేసు, నాలో వున్న యేసుతో సంధానం చేయబడతారు. మనమంత ఒకే తండ్రి బిడ్డలం. సహోదర సహోదరీలం. ఒకే శత్రువుతో పోరాడుతాం. నిత్యాత్వంలో మనం ఒకేచోట గడుపుతాం, కాబట్టి ఇక్కడ మనం ఉండగానే ఒకరిని బట్టి ఒకరం ఎందుకు ఆనందిచంచకూడదు?

యేసుకు కూడా మానవ సహవాసం అవసరం ఉండెను. జన సమూహం నుండి దూరంగా తన శిష్యులతో ఏకాంతంగా గడిపేవాడు. వారి అవసరం ఆయన కెంతో ఉండెను. దురదృష్టవశాత్తు, గెత్సెమనే తోటలో, ఆయన బంధింపబడక ముందు. ఆయనతో వారు ఉండలేక పోయారు, ఆయనకే శిష్యుల సహవాసం అవసరమైతే మనకు కూడా ఇతర మనుష్యుల సహవాసం అవసరం ఉంటుంది గదా! నేను నా జీవితంలో పురోభివృద్ధి సాధించిన కొద్దీ, ఇతర విశ్వాసుల అవసరతను నేను గుర్తించాను. వారిని దేవుడు నా జీవితంలో పెట్టుట ఎంతో దీవెనకరము (హెబ్రీ 10:25). నేను ఇతరులకు పరిచర్యలో శిక్షణ ఇచ్చినప్పుడు, వారితో నేను అన్యోన్య సంబంధాన్ని కలిగి ఉంటాను. వారు పరిచర్యలో సహాయపడుచూ ఉండగా నేను విడుదల పొంది వారి స్నేహాన్ని, సహవాసాన్ని ఆనందించగల్గుతాను.

**రాజ్యము విస్తరించునట్లు మనం ఇతరులకు శిక్షణ ఇస్తాం.** ఆయన వారిని పిలిచినట్లు, వరాలనిచ్చినట్లు ఇతరులకు, దేవునికి సేవ చేసే విధంగా శిక్షణ ఇచ్చినప్పుడు, భూమి మీద దేవుని రాజ్యం విస్తరిస్తుంది. నీవు ఎదుగుతావు, వారు ఎదుగుతారు సంఘం ఎదుగుతుంది. వాస్తవానికి నీ మొదటి ప్రాధాన్యతగా ఇతరులు శిక్షణ ఇచ్చినప్పుడు నీవు అధికంగా సాధించగల్గుతావు.

సువార్త సాక్ష్యంలేని చోట ఒక నూతన సంఘాన్ని ప్రారంభించుటకు దేవుడు నిన్ను పిలుస్తున్నాడని నీవు భావిస్తే, ప్రజలను సంపాదించుటకు, వారికి శిక్షణ ఇచ్చుటకు, సంఘాన్ని స్థాపించుటకు నీవు ఒక్కడివే అన్ని పనులను చేయలేవు. అలా చేస్తే నీకేమి జరుగుతుంది? నీవు త్వరలోనే అలసిపోతావు, చేయవలసిన పనులను చేయలేవు. నీ కుటుంబం, నీ సంఘం ఇబ్బందిపడుతుంది. సౌవార్తీకరించుటకు, ఆతిథ్యమించుటకు, బోధించుటకు, కార్యక్రమాలను నడిపించుటకు వారి వరాలను వాడే విధంగా నీ ప్రజలకు శిక్షణ ఇస్తే, వారు ఎదిగేలా సహాయపడగలవు, నూతన సంఘం కూడా స్థాపించబడుతుంది.

నీ ప్రజలతో నీవు స్థాపించాలనున్న ప్రతి సంఘంలోని వారిలో యేసు కొరకు ఇతరులను సంపాదించి నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని నూరి పోయుము. యేసును ఎరుగని వారిని ఎలాగు చేరుకోవాలో బోధన ద్వారా, మాదిరిని కనబరచుట ద్వారా, దాని ప్రాధాన్యతను వివరించుము. కప్పలు కడుపునిండా తిన్నప్పుడు సోమరులై నిద్రపోతాయి. కీటకాలు వాటి యొద్దకే రావాలనుకుంటాయి. బల్లులు అలాకాక కీటకాలపై

అన్వేషిస్తూ ఎప్పుడు అటు ఇటూ తిరుగుతూ ఉంటాయి. కొన్ని సంఘాలు కప్పల్లాంటివి, వారి దగ్గరకే జనులు వచ్చి యేసును గురించి అడిగి తెలుసు కోవాలనుకుంటారు. మరి కొన్ని సంఘాలు బల్లులాంటివి, ఎవరు కనబడితే వారికి యేసును పంచుకోవాలను కుంటాయి. నీవు కప్పల్లాంటి వాడివా? లేదా బల్లిలాంటి వాడివా? నీ సంఘం ఎలాంటిది? నీవు బల్లుల్లా వేటాడాలంటే ఎంతో శక్తి త్యాగం అవసరం ఉంది, అంతేగాక ఫలితాలు కూడా బాగా ఉంటాయి. తన చుట్టూ వున్న వారి అవసరాలకు యేసు ఎల్లప్పుడు సున్నితంగా స్పందించి, సహాయపడుటకు మార్గాలను వెదికేవాడు.

మా సంఘంలో యేసును గురించి ఇతరులతో చక్కగా పంచుకునే వరాలను కలిగి వున్నాం. చాలామందికి ఇది సాధ్యం అయ్యేపని కాదు, కఠినమైనదిగా ఉంటుంది గనుక దానికి దూరంగా ఉంటారు. ప్రతి ఒక్కరిని ఇతరులను చేరుటకు సంకోచించి వారికి సహితం శిక్షణ ఇవ్వాలని దేవుడు ఆశిస్తున్నాడు. న్యాయవాదులుగా గాక సాక్ష్యులుగా ఉండాలనే దేవుడు ఆశిస్తున్నాడని వారికి గుర్తు చేయుము. కోర్టులో న్యాయవాదులు తన నమ్మకాన్ని వాదించి, ఇతరులు తనతో సమ్మతించాలని ప్రయత్నిస్తారు. సాక్షి తనకు తెలిసినది చెబుతాడు, తాను అనుభవించింది పంచుకుంటాడు. దేవుడు మనలను సాక్ష్యులుగా ఉండమన్నాడేగాని లాయర్లుగా ఉండమనలేదు. సత్యం విషయంలో మనం ఎవరితో వాదించాల్సిన లేదా ఒప్పించాల్సిన అవసరం లేదు. దేవుడు అలా చేయుమని ఆశించుట లేదు. వారి జీవితంలో యేసు ఏమి చేశాడో దానిని ఇతరులు పంచుకోవాలి దేవుని రాజ్యాన్ని విస్తరించుటకు అదే (సౌవార్తీకరణకు) శ్రేష్ఠమైన విధానం.

సంఘం యేసుకు చెందినది అని ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. ఆయనే దానిని కడతాడు, ఏ శక్తి దానిని ఆపలేదు (మత్త 16:18). ఆ పనిలో భాగస్థులు అగుటకు మనకు ఆధిక్యతను ఇస్తున్నాడు, కట్టబడుటను చూడమన్నాడు. అయితే అది మన సంఘం కాదు, ఆయనదే.

**సి. ఇతరులను శిక్షణ ఇచ్చే విధానం:** సేవించుటకు ఇతరులకు బోధించి, శిక్షణ ఇవ్వాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడని మనం చూశాం. అది ఎందుకు ప్రాముఖ్యమైనదో కూడా చూశాం. మనం చేయవలసినది కూడా అదే అని మనకు తెలుసు. ఇప్పుడు శిక్షణ ఎలా ఇవ్వాలో చూద్దాం.

**శిక్షణ అంటే:** మా పిల్లలు చిన్నప్పుడు ఆటలు ఆడేందుకు ఇష్టపడేవారు. వారికి కోచ్‌గా ఉండి ఆటలను నేర్పించేవాడిని. రాబోయే క్రీడా పోటీలలో పాల్గొని చక్కగా రాణించేలా

శిక్షణ ఇవ్వడమే కోచ్‌గా నా విధి. సాధ్యమైనంతగా నేను వారికి శిక్షణ ఇచ్చి, నాకు వచ్చినంత మట్టుకు వారికి నేర్పించాను. అయితే వారితో పాటు మైదానంలోకి వెళ్లి ఆడలేను. ఆటల్లో పాల్గొని ఆడేది వారే. నేను శిక్షణ మాత్రమ ఇచ్చాను. అలాగే క్రైస్తవ జీవితాన్ని జీవించుటకు సాధ్యమైనంత వరకు ప్రజలకు శిక్షణ ఇచ్చే కోచ్‌లాంటి వాడు పాస్టర్. ప్రతి క్రైస్తవుడు దానికోసం సిద్ధపడాలి. దానినే శిష్యత్వం అంటారు. ప్రతి ఒక్కరిని సన్నద్ధులను చేస్తాము గాని పరిచర్యలో సహాయపడుటకు పిలువబడిన వారు ప్రత్యేకమైన శిక్షణ పొందాల్సి వుంది. దానినే ఉపదేశకత్వం అంటారు. దీనిని గురించే మనం ఈ అధ్యాయాలలో చర్చింబోతున్నాం.

**పాత నిబంధన ఉపదేశకులు:** బైబిలులో అనేకమైన ఉపదేశకుల, కోచ్‌ల గురించి మాదిరిలు గలవు. తరతరాలుగా దేవుని రాజ్యాన్ని పొంది, తరువాత తరానికి చేరవేసే సంఘటనల నమోదులెన్నో బైబిలులో గలవు. చాలా మట్టుకు వ్యక్తిగతంగా ఉపదేశించడం జరిగింది, గురు శిష్య విధానంలో పదేశానికి అతి గొప్ప ఉదాహరణ. దేవుడు మానవాళికి బోధకుడు, ఉపదేశకుడుగా ఉండుట, నేటికి ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఆయనే అంతిమ ఉపదేశకుడు, పరిపూర్ణ కోచ్ మరియు వృద్ధిదాత. అయితే, మానవ స్థాయిలో, పాత నిబంధనలో అనేక ఉపదేశకుల ఉదాహరణలు చూస్తాం. **మోషే శ్రేష్ఠమైన మాదిరి.** తన మొదటి నలభై సంవత్సరాల కాలంలో, ఐగుప్తులో సకల విద్యలను అభ్యసించాడు. రెండవ నలభై సంవత్సరాలు దేవుడు మోషేకు శిక్షణ ఇచ్చాడు, అరణ్యంలో గొఱ్ఱెలను కాయు సమయంలో ఇశ్రాయేలు జాతి వారికి నాయకత్వం వహించేలా ఆ అనుభవం మోషేకు నేర్పించింది. ఆ సమయంలో యిత్రోతో అన్యోన్య సంబంధాన్ని మోషే కలిగి ఉండెను. ఆ తరువాత అధికార వికేంద్రీకరణ గురించి యిత్రో మోషేకు ముఖ్యమైన పాఠాన్ని నేర్పించాడు. మోషే తన మామయైన యిత్రో సలహాను పాటించి పని విభజన చేసి, ఇతరులకు పనులను అప్పగించాడు. ఆ తరువాత మోషే ఇతరులకు శిక్షణ ఇచ్చాడు. ఆ తరువాత అహరోనుతో కలిపి పని చేశాడు, ఫరోరాజుతో ఏమి చెప్పాలో అహరోనుకు నేర్పించాడు. అహారోనుకు తడబడినప్పుడు మోషే ముందు నడిచాడు. తగిన శిష్యునిగా అహరోను వ్యవహారించలేదు. తనతో మోషే లేనప్పుడు ఇతరుల ప్రభావానికి గురైయ్యాడు (బంగారు దూడ). యెహోషువ – మోషే చేత శిక్షణ నొందాడు. నాయకత్వాన్ని పునికి పుచ్చుకొనేంత వరకు గురుశిష్య విధానంలో శిక్షణ పొందాడు. అనేక సంవత్సరాలు మోషేను గమనించాడు. యెహోషువ దైవ భక్తిగల తెలివైన నాయకునిగా ఎదిగాడు.

మోషే ఆశయాలకు అనుగుణంగా నడుచుకొన్న నాయకుడు యెహోషువ. కాలేబు మోషే శిష్యులలో మరొకడు. శత్రువులను ఓడించి వాగ్దాన భూమిని స్వతంత్రించుకోగలమనే విశ్వాసాన్ని వ్యక్తం చేశాడు.

**సమూయేలు:** మరో ఉదాహరణ సమూయేలు. ఏలీ ఆధ్వర్యంలో శిక్షణ పొందాడు యాజక ధర్మం నిర్వాహణ విషయంలో శిక్షణ పొందినప్పటికి, జీవితంలో ప్రవక్తగా, న్యాయాధిపతిగా ఉండుటకు కూడా శిక్షణ పొందాడు. నమ్మకమైన దైవ భక్తునిగా మారాడు. తరువాత సమూయేలు ఇతరులకు శిక్షణ ఇచ్చాడు. దేవుని అనుసరించమని సౌలును ప్రభావితం చేశాడు గాని సౌలు పాపం చేసినప్పుడు సౌలును మారుమనస్సుకు నడిపించుటలో విఫలం చెందాడు. సమూయేలు జీవితం దావీదు జీవితంతో ముడిపడి ఉండెను. సమూయేలు దావీదును రాజుగా అభిషేకించబడడమే కాకుండా సౌలు దావీదును చంపేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో దావీదుకు సమూయేలు సహాయపడ్డాడు. సమూయేలు సలహాలను దావీదు పాటించాడు. అంతకు ముందు గోల్యాతును ఎలా చంపాలో దావీదుకు సౌలు శిక్షణ ఇచ్చుటకు ప్రయత్నించాడు గాని దావీదు అతని సహాయాన్ని తిరస్కరించాడు. యెరూషలేములో, నెహెమ్యా లౌకిక గవర్నర్, ఎజ్రా ఆధ్యాత్మిక బోధకుడు, ఇద్దరు కలిసి పనిచేసి యూదాలో ఇతరులకు శిక్షణ ఇచ్చారు. ఇంకెన్నో ఉదాహరణలను ఇలా చూడగలం.

**ఉపదేశించుటకు యేసు మంచి ఉదాహరణ:** యేసుక్రీస్తు కంటె పరిపూర్ణమైన శిక్షకుడు మరొకడు లేడు. తనను అనుసరించమని ప్రజలను పిలిచి, అనుదినం వారితో జీవిస్తూ ప్రయాణిస్తూ మాట ద్వారా, క్రియ ద్వారా వారికి బోధిస్తూ ఉండెను. ఆయన జీవిత విధానం దీని చుట్టే తిరుగుచుండెను. ఆయన మాదిరి ప్రతి బోధకుడు పాటించాలి. సాధ్యమైనంత మందిని కలుసుకునేందుకు యేసు ప్రయత్నించలేదు లేదా సాధ్యమైనంత ఎక్కువ మందిని అనుచరులుగా చేయలేదు. ఆయన పరిచర్య ముఖ్యంగా, తన చుట్టూ ఉన్న అంకిత భావం గల కొందరిని కూర్చుకొని వారికి తగిన శిక్షణ ఇచ్చి వారిని ఇతరులకు శిక్షణ ఇచ్చేందుకు పంపించడం. మనకు దేవుని మాదిరి ఇది. మననుండి దేవుడు ఆశించేది కూడ ఇదే.

తనను అనుసరించిన వారికి ఎలాంటి శిక్షణ ఇచ్చాడో సువార్తలో అనేకమైన మాదిరి నమోదులు ఉన్నవి. ఆయన అనుచరగణంలో పండ్రెండు మందిని ఏర్పాటు చేసుకొని, వారితో ప్రత్యేకమైన అనుబంధాన్ని ఏర్పాటు చేసుకొని శిక్షణ ఇచ్చాడు. ఆ

పంద్రెండ్రు మందిలో నుండి మరో ముగ్గురిని; పేతురు, యోహాను, యాకోబులను, అంతరంగ వలయంగా ఏర్పాటు చేసుకున్నాడు. ఆయన శిక్షణ ఒక్కొక్కరికి భిన్నంగాను, యోహాను కిచ్చిన శిక్షణ మత్తయికి ఇచ్చిన శిక్షణకు భిన్నంగా, మార్తకు ఇచ్చిన శిక్షణ మరియకు ఇచ్చిన శిక్షణకు భిన్నంగా ఉండెను. అయితే వీరందరి శిక్షణ విషయంలో ఆయన స్పష్టమైన అవగాహనతో గైడ్‌గా, బోధకునిగా వ్యవహారించెను. తన శిష్యుల విషయంలో తగిన సమయాన్ని కేటాయించి శ్రద్ధ చూపెను. వారితో గడిపేందుకు జన సమూహం నుండి దూరంగా వెళ్లేవాడు. వారే ఆయన ప్రథమ ప్రాధాన్యత. శ్రేష్ఠమైన పనిని చేయకుండా మంచిపనులు చేస్తూ సమయాన్ని వృధా చేయలేదు. దేవునితో సమయాన్ని గడపకుండా పనుల వత్తిడితో నలిగిపోలేదు. ప్రార్థించుటకు జనాలకు దూరంగా వెళ్లేవాడు. ప్రాత:కాలాన్నే లేచి ప్రార్థించేవాడు, కొన్నిసార్లు రాత్రి ప్రొద్దు పోయాక ప్రార్థించేవాడు. ఎలాగైనా దేవునితో తన సంబంధం బలంగాను, ఆరోగ్యవంతంగాను ఉండెలా శ్రద్ధ చూపాడు.

యేసు తన శిష్యులకు ఎలాగు శిక్షణ ఇచ్చాడో వాటినుండి కొన్ని స్పష్టమైన పాఠాలను మనం నేర్చుకోవాలి. నేడు ఆయన అనుచరులు ఏ పరిస్థితి గుండా వెళ్తున్నారో వారు కూడా అదే పరిస్థితుల గుండా వెళ్లారు. మొదట వారు క్రీస్తుని నమ్మారు. సౌఖర్యంగా వున్నప్పుడు ఆయనను వెంబడించారు. ఆ తరువాత ఆయనతో పాటు ప్రయాణించుటకు సవాలు చేయబడి పూర్తికాలం ఆయన శిష్యులుగా ఉండిపోయారు. భవిష్యత్తులో వారి చేయవలసిన నిర్ధిష్టమైన సేవకై సిద్ధపరచుటకు కొందరిని ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చాడు. ఆరంభంనుండి యేసు ఓర్పుతో వారితో వ్యవహారించాడు. వారిలోని దురభిప్రాయాలను, తప్పుడు ఆలోచనలను దూరం చేసి సత్యం మీదే వారి జీవితాన్ని ఆధారం చేసుకునేలా చేశాడు. యేసుపట్ల వారికున్న భక్తే వారి అర్హత. యేసు ఈ లక్షణాన్ని గుర్తించి, ఓపికతో దానిమీదే కట్టాడు. ప్రతి ఒక్కరు వారి కృపావరాలను నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకునేలా సహాయపడ్డాడు. మనం ఇతరులకు శిక్షణ ఇస్తుండగా మనకు అది మంచి మాదిరి. ఆరంభ శిష్యులు మొరటు వారు, యథార్థ వంతులు, ఉత్సాహ వంతులు, మామూలు ప్రజలు. వారికి యేసు మాటల ద్వారా, చేతల ద్వారా యేసు బోధించాడు. ఆయన మాటలను వారు విన్నారు. ఆయన క్రియలను కండ్లార చూశారు. నేడు మనకు అదే మాదిరి. నేను మాటలతోనే గాక, నా చేతల ద్వారా కూడా ఇతరులకు శిక్షణ ఇస్తాను.

వారి శిక్షణ కాలంలో యేసు ఏ విధంగా ఇద్దరి ఇద్దరిని పంపించాడో చూడుము. వారి శిక్షణ పూర్తయ్యేదాక ఆగలేదు (లూకా 10:1–20). ఆరంభంలో పంపించలేదుగాని ప్రాథమిక సూత్రాలను బోధించాక, తాను భోధించిన సత్యాలను అన్వయించుకునేందుకు అనేక అవకాశాలను వారికి కల్పించాడు. నేను శిక్షణ ఇచ్చేవారితో కూడా ఇలాగే వ్యవ హారిస్తాను. వారు ఏమి నేర్చుకున్నారో ఆచరణలో పెట్టాలి. డాక్టర్లు, మెకానిక్‌లు, వ్యవసాయదారులు నేర్చుకునే విధానం ఇదే. వారు నేర్చుకొంటున్నవి వారు అభివృద్ధి చెందుతూ ఉండగా అన్వయించుకునేలా అవకాశాలను కల్పించాలి. మరిన్ని సంగతులను నేర్చుకునేలా ప్రేరేపించాలి. ఎవరైతే స్పందించరో, నేర్చుకునేందుకు ఇష్టపడరో అక్కడ తమ పాద దూళిని దులిపి వేరే చోటికి వెళ్లమని యేసు తన శిష్యులను ఆజ్ఞాపించెను. అక్కడి నుండి వచ్చి “విశ్రాంతి తీసుకొనుడి” అని యేసు తన శిష్యులకు పదే పదే చెప్పే వాడు. నా జీవితంలో, నా శిష్యుల జీవితంలో సమతుల్యత ఎంతో ప్రాముఖ్యమైనది. నా మనస్సులో తెలిసినదంత ఎంతో ప్రాముఖ్యమైనది. నా మనస్సులో తెలిసినది అన్వయించుకోవడం కష్టమే. ఎన్నో ముఖ్యమైన పనులు చేయవలసి వుండగా విశ్రాంతి తీసుకోవడం కష్టమే. యేసు తన మూడున్నర సంవత్సరాల భూలోక పరిచర్యలోనే తగినంత విశ్రాంతి తీసుకొని నెమ్మదిగా పనిచేస్తూ తన శిష్యులు కూడా ఆయన అనుసరించారు. ఆయన శిష్యులముగా మనం కూడా ఆయన మాదిరిని అనుసరించాలి గదా! నేను, నాతో పనిచేయువారు సమతుల్యతను పాటించి, పని, విశ్రాంతి రెండింటికి ప్రాధాన్యత నివ్వాలి.

దేవుడు ఎవరితో కలిసి పనిచేయమని చెప్పాడో వారిపట్ల యేసు సున్నితంగా వ్యవహారించెను. మత్తయిని సేవకు పిలవడం గమనార్హం. యూదులు సుంకపు గుత్తెదారిని ద్వేషించేవారు. జెలోతీయుడైన సీమోను ఉగ్రవాది. ఆయనంటే ఎవరికి ఇష్టం ఉండేది కాదు. శిష్యులో చాలామంది విద్యలేని మత్యకారులు (జాలరులు). యేసువారి హృదయాలను చూశాడు, వారి శిక్షణను గాని, సామాజిక స్థితిని గాని చూడలేదు. సేవ చేయుట ద్వారా శిష్యులకు శిక్షణ ఇచ్చాడు. తరువాత అధ్యాయంలో దానిని గురించి విపులంగా చూద్దాం. అయితే శిష్యులు తనకు సేవ చేయాలని ఆశించలేదు, ఆయన వారికి సేవ చేశాడు (యోహాను 13వ అధ్యా). ఆయన సేవకుని దృక్పథాన్ని కలిగి వుండెను. మనం ఆయనవలె ఉండాలంటే అలాంటి దృక్పథాన్నే కలిగి ఉండాలి.

**ఆరంభ సంఘ సేవకులు:** అపొ. కార్యాల గ్రంథంలో శిక్షణ ఇచ్చిన వారి ఉదాహరణలు ఎన్నో వున్నాయి. శిష్యులు తమ ప్రభువు మాదిరినే అనుసరించి ఇతరులకు శిక్షణ ఇచ్చారు. నాయకత్వపాత్రలు అభివృద్ధి చెందుచుండగా, ఆ విధంగా సంబంధాలను అభివృద్ధి చేసుకొనుటకు ఆధారపడిరి. ఆరంభ సంఘంలో పేతురు మరియు యోహానులు నాయకులుగా వ్యవహరించి మొత్తం సంఘాన్ని ఈ క్రొత్త నాయకులకు శిక్షణ ఇచ్చిరి. క్రొత్త నిబంధనలో పౌలు తాను శిక్షణ ఇచ్చిన వారికి తన పత్రికల ద్వారా ఉపదేశించాడు. తిమోతికి, తీతుకు, పౌలు వ్రాసిన పత్రికలు ఆయన విధానాన్ని మనకు స్పష్టం చేస్తాయి.

ఆరంభ సంఘంలో నిర్ధిష్టంగా, స్పష్టంగా శిక్షణ విధానం గురించి చెప్పబడింది. దేవుడు తన శిక్షణ విధానంలో పేతురును కొర్నేలికి బోధించుటకు పంపించాడు. దేవునితో సంబంధాన్ని గురించి వివరింపజేశాడు. ఆ విధంగా తనకు అది పూర్తిగా క్రొత్త విషయమైనప్పటికి అన్యునికి సువార్తను చేరవేయుటకు పేతురు స్పందించాడు.

**బర్నాబా-శిక్షణ ఇచ్చుటలో ఆరితేరిన వాడు:** పౌలుకు ఆరంభంలో విశ్వాసంలో నడిపించుటకు దేవునిచే ఎంపిక చేయబడిన వాడు బర్నాబా. మార్కుకు కూడా బర్నాబా గురువే. అలాగే మరెంతోమందికి. పౌలు సంఘ స్థాపకునిగా గొప్ప సేవ చేశాడు, మార్కు నమ్మకంగా గొప్ప సేవ చేశాడు, మార్కు సువార్తను వ్రాశాడు. పౌలుకు, మార్కుకు మరి కొంతమందికి శిక్షణ ఇచ్చుట ద్వారా బర్నబా క్రైస్తవ్యానికి ఎంతో సేవ చేశాడు.

**పౌలు:** పౌలు మార్కు, ఓనేసిమస్, ఫిలమోను, తిమోతి, తీతు మరెంతమందికో శిక్షణ ఇచ్చాడు. ఉదాహరణ తిమోతి పౌలుతో పర్యటించి అనేక సంగతులను నేర్చుకున్నాడు. తాను నేర్చుకున్న వాటిని ఎఫెసీ సంఘంలో ఆచరించి చూపాడు. తిమోతి, తీతు కూడా పౌలుతో పాటు ప్రయాణించి తాను స్వయంగా కాపరిగా పనిచేశాడు. ఈ విధంగా పౌలు పరిచర్యలో ఇలా గురువుగా ఉండి శిక్షణ ఇచ్చే పరిచర్య ఎంతో ప్రాముఖ్యమైనదిగా, సంతృప్తినిచ్చేదిగా ఉండెను. మన దగ్గర శిక్షణ పొందిన వారు మరి కొంతమందికి శిక్షణ ఇచ్చుట చూసినప్పుడు ఎంతో సంతోషం, సంతృప్తి కలుగుతుంది. తన ప్రభువు వలె పౌలు జీవితంలో కూడా ఇది ప్రాథమిక సూత్రాలలో ఒకటి. "మీరు మాకు బహుప్రియులై యుంటిరి గనుక మీ యందు విశేషాపేక్షగలవారమై దేవుని సువార్తను మాత్రముగాక మా ప్రాణములను కూడ మీకిచ్చుటకు సిద్ధపడియుంటిమి" (థెస్స 2:8) అని ఆయన వ్రాస్తున్నాడు. ఆనాటి నుండి నేటికి, ఒక తరము మరో తరానికి శిక్షణ

ఇచ్చుట వలన సువార్త మన వద్దకు వచ్చింది. నేడు మనం అదే మాదిరిన అనుసరించాల్సి వుంది. మనలో నివాసం చేసే పరిశుద్ధాత్మద్వారా, బైబిలు ద్వారా ప్రభువైన యేసు మనలను నడిపిస్తాడు. ఇతరులకు శిక్షణ ఇచ్చుటకు ఆయన చేత మనం ఆధిక్యత పొందాం. దీనికి మించి మరే ఉన్నతమైన పిలుపులేదు!

**మంచి గురువు లక్షణాలు-అంకితభావం:** చాలా ముఖ్యమైన లక్షణం. అనగా నీ జీవితాన్ని మరొకరితో పంచుకునేందుకు ఇష్టపడాలి (1 థెస్స 2:8). ఇది ఎంతో కఠినం కావచ్చును. దీనికి అధిక ప్రాధాన్యత నిచ్చి, వారిని పరిచర్యకై శిక్షణ ఇస్తుండగా. ఇతర పనులను ప్రక్కన పెట్టి, మరొకరి జీవితాన్ని కట్టాలి.

ఇతరులకు శిక్షణ ఇవ్వడం అంటే దానికి ఎంతో **ఓరిమి** అవసరమై వున్నది. శిష్యులు అనుకున్న విధంగా ఎదుగకపోతే గురువులు వారిని విడిచిపెట్టడం చాలా తేలిక. అయితే నిజమైన గురువు వారితో ఓరిమితో వ్యవహరిస్తాడు. ప్రోత్సహిస్తాడు, వారి సామార్థ్యాన్ని బట్టి ఎదుగనిస్తాడు. వారేమి చేయాలో చెబుతూ, క్రియల ద్వారా చూపిస్తూ, నేర్చుకున్న సత్యాలను జీవితంలో అన్వయించుకొనుటకు తగిన అవకాశాలను కల్పించడమే శిక్షణ. సరిగ్గా నేర్చుకోకపోతే నేర్చుకునేదాక వారిని ప్రోత్సహించాలి. వారు నేర్చుకోవలిసిన నిపుణత విషయంలో, మంచి శీలాన్ని పెంపొందించు కోవడంలోను ఇది ఉపకరిస్తుంది. దేవుడు మనతో పనిచేస్తున్న రీతిలో మనం వారితో వ్యవహరించాలి.

మంచి గురువు **యథార్థవంతుడు.** మనం మన లోపాలను ఎరిగిన వారమై వుండి, పరిపూర్ణులమని బుకాయించకూడదు. వారితో పంచుకోవలసిన అవసరంలేని గత వైఫల్యాలు లేదా ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంఘర్షణలు ఉండొచ్చును.

ఇద్దరు ఒకే దారిలో నడుస్తున్న ప్రయాణికుల వలె మనం వారితో కలిసిపోవాలి. వారు ఎదుర్కొంటున్న కష్టాలు ఇంతకు ముందు మనం కూడా ఎదుర్కొన్నామనే వాటిని వారితో పంచుకోవాలి. ప్రేమతో సత్యాన్ని వారితో పంచుకొనునప్పుడు మనం యథార్థంగా ఉండాలి (ఎఫెసీ 4:15). వారి జీవితంలో పాపం ఏదైనా వుండే దానిని బయటికి తెచ్చి ఒప్పుకొని విడిచి పెట్టేలా నడిపించాలి (గలతీ 6:1).

మనం శిక్షణ ఇచ్చేవారు మనవలె ఉండేలా ప్రయత్నించకూడదు. ఎందుకనగా, ఒక్కొక్కరం భిన్నంగా ఉంటాం. దేవుడు వారిని ఏ విధంగా ఉండమని సృజించాడో అలాగే ఎదిగేలా వారికి మనం సహాయం చేయాలి. మనలా ఉండరు. మన యొద్దలేని

కొన్ని వరాలు వారికి ఉంటాయి. మనలో వున్న వరాలు వారికి ఉండకపోవచ్చును. ఒక్కొక్కరి విశిష్ట వ్యక్తిత్వాన్ని కాపాడాలి. దేవుడు వారిని ఎలా ఉండాలని పిలిచాడో అలా ఉండేలా ప్రోత్సహించుము. వారిని కట్టుటకు, ప్రోత్సహించుటకు, మధ్యలో తెలుపుటకు సాధ్యమైనంత జేయుము. వారికి ఆధ్యాత్మిక తండ్రిగా ఉండుము. కొన్నిసార్లు నాయకత్వంలో నీకన్న ఉన్నత స్థాయికి వారు ఎదగ వచ్చును కూడా. బర్నాబా పౌలుకు శిక్షణ ఇచ్చాడు గాని ఆ తరువాత దేవుడు పౌలుకు విశేషమైన వరాన్ని ఇచ్చాడని గ్రహించి బర్నాబా పౌలుకు నాయకత్వాన్ని అప్పగించి తనకు చేతనైనంత సహాయాన్ని, మద్ధతును ఇచ్చాడు. బర్నబాను మించి పౌలు ఎదిగాడు. రెండవ అధ్యాయంలో చూసినట్లు మనం నిరంతరం ఎదుగుతూ ఉండాలి. మనం శిక్షణ ఇస్తున్న వారినుండి కూడా నేర్చుకొనుటకు ఇష్టపడాలి. ఎందుకంటే మనం పరిపక్వత నొందుటకు దేవుడు మనకు సహాయపడుటకు వారిని వాడుకుంటాడు. వాస్తవానికి తగిన సహాయంతో శిక్షణ పొందేందుకు గురువు యొద్దకు వెళ్లడం మంచిది. మనకంటె విశ్వాసంలో పరిపక్వత నొందిన వ్యక్తి సహాయం మనకు అవసరం పడుతుంది. ఉదాహరణకు పౌలు తిమోతి తీతులకు శిక్షణ ఇచ్చాడు. అయితే బర్నాబా యొద్ద పౌలు శిక్షణ పొందాడు. ఆ తరువాత కూడ బర్నాబాను పౌలు సంప్రదిస్తూ ఉండెనేమో అని నాకనిపిస్తుంది. పౌలు జీవితంలో స్నేహితునిలా, సహచరునిగా, ఉన్న లూకా పాత్రను తక్కువ అంచనా వేయలేము. మనకంటె చిన్నవారిని శిష్యులుగా చేసే పని మనందరికి ఉంది (పౌలుకు తిమోతికి వలె), మనలను కట్టడానికి విశ్వాసంలో పరిపక్వత చెందిన వ్యక్తి (పౌలుకు బర్నాబా వలె), అతడే ఒకే వయస్సుతో వున్న స్నేహితుడు, జీవితాన్ని పంచుకొని నేర్చుకునేందుకు అనువైన వ్యక్తి (పౌలుకు లూకా వలె) అవసరమై ఉన్నాడు. మోషేకు ఇత్రో గురువుగా ఉండెను. మోషేకు సహచరునిగా స్నేహితునిగా అహరోను ఉండెను. నీవు ఈ ముగ్గురిని కలిగి వున్నావా? తప్పక నీవు కలిగి ఉండాలి. ఈ సంబంధాలను కలిగి ఉండుటకు సాధ్యమైనంత కృషి చేయుము. దీనికి సమయాన్ని కేటాయించి పాటుపడుము. దేవుడు కోరుకునే వ్యక్తిగా కాపరిగా నీవు ఉండాలంటే ఇది నీకు చాలా ప్రాముఖ్యమైనది.

ఉపదేశకునిగా ఉండడం ఎంతో ప్రతిఫలమిచ్చేది మరియు సంతృప్తి నిచ్చే పని. పరిచర్య కొరకు మనుష్యులకు శిక్షణ ఇవ్వాలనే బలమైన కోరిక నాకుంది. దీని కొరకు దేవుడు భారాన్ని పెట్టాడు, ఆ పని చేయుటకు వరాన్ని ఇచ్చాడు. ఇతరుల జీవితాలలో దేవుడు చేస్తున్న కార్యాలను చూసినప్పుడు నేను ఎదిగాను, నేను దీవించబడ్డాను. ఇతరులకు

సహాయపడుట ఎంతో, ఎంతో శ్రేష్ఠమైన పని. దేవుడు ఇన్ని యేండ్లుగా, నాకు నేర్పించిన సత్యాలను దేవుడు వాడే విధానాన్ని చూస్తే ఆశ్చర్య మేస్తుంది. నేను చేసిన కొన్ని పొరపాట్లు నా శిష్యులు చేయకపోవచ్చును. పరిచర్య కొరకు నేర్చుకుంటున్న వారికి నేను శిక్షణ ఇచ్చేటప్పుడు దేవుడు నాకు ఇచ్చిన బోధించుట మరియు సలహాలిచ్చుట వరాలను కలిపి వాడుతాను. దేవుడు నాకు బోధించిన దానికై నేను దేవునికి వందనాలు మరియు ఇతరులకు వాటిని అందజేసే ఆధిక్యతకై భారతదేశంలోని పాస్టర్లకు పరిచర్య చేయుట నాకెంతో ఆనందదాయకం. అది నాకెంతో దీవెనకరము. ఈ ఆధిక్యత కొరకు నేను దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. యేసు యొక్క నమ్మకత్వం, అంకితభావాన్ని బట్టి నేనెంతో ప్రోత్సహించబడ్డాను. నేను పరలోకం వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరితో సమయాన్ని గడపాలని ఆశిస్తున్నాను. పరిచర్యలో ఇతరులతో సమయాన్ని గడపాలని నేను ఆశిస్తున్నాను. పరిచర్యలో ఇతరులతో సహాయపడు నిమిత్తం ఈ గ్రంథాన్ని వ్రాసే ఆధికత్యకై కూడా నేను దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. దేవుడు ఈ ప్రత్యేకమైన పనికై నీకు భారాన్ని పెట్టినట్లయితే, దానిని చేయుటకు కూడా ఆయన సహాయంచేసి దీవిస్తాడు.

**శిష్యులను ఎంచుకొనుట:** మంచి బోధకుడు లేదా నాయకుడు అయ్యే లక్షణాలు గల వాడిని నీవు చూస్తే, అతన్ని గురించి పూర్తి వివరాలను సేకరించుము. నాయకత్వానికి వారిని దేవుడు పిలుచుచుండగా వారు దేవుని అనుసరించేలా సవాలు చేయుము. వారు పాస్టర్లు కావొచ్చును, సువార్తికులు కావొచ్చును, సంఘంలో నాయకులు కావొచ్చును. వారి కొరకు ఏమి దాచబడిందో దేవునికే తెలుసు. నా సంఘంలో సేవ చేయుటకు లేదా వారి సంఘంలో పాస్టరులుగా పని చేయుటకు నేను మనుష్యులకు శిక్షణ ఇస్తాను.

యేసు పండ్రెండ్రు మందిని ఎంపిక చేయక ముందు వారి గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. వారి అంకిత భావం నిరూపించబడింది. ఒక సంవత్సరం పాటు ఆయనతో పర్యటించుటకు వారి జీవన వ్యాపారాలను విడిచిపెట్టారు. వారితో కలిసి జీవించుట ద్వారా వారిని గురించిన పూర్తి అవగాహన కలిగింది. నీవు శిక్షణ ఇచ్చేవారిని గురించి దేవునికి బాగా తెలుసు. వారి అంకిత భావం యథార్థమైనదని, చిరకాలం నిలుస్తుందని నిశ్చయంగా తెలుసుకొనుము. వారు నీతో పూర్తికాలం ఉండ వీలుకాకపోతే వారికి అనువైన సమయంలో శిక్షణ ఇమ్ము. నెమ్మదిగా వారికి బోధించి పరిచర్యలో కట్టుము. వారు ఒకవేళ పిలువబడితే, పరిచర్యపట్ల ఆసక్తి కలగి వుంటే సంబంధం అభివృద్ధి చెందుతుంది. దేవుడు మనపట్ల ఓరిమితో వ్యవహరించినట్లే వారితో కూడ ఓరిమితో వ్యవహరించుము!

తనతో పర్యటించుటకు యేసు పండ్రెండ్రు మందిని ఎంపిక చేసుకునే ముందు చాలా సమయం ప్రార్థనలో గడిపాడు. అలాగే నీవు కూడా దేవుని నడిపింపుకై ప్రార్థించుము. ఆయన చెప్పేది వినుము, నీవు ఎవరికి శిక్షణ ఇవ్వాలో ఆ వ్యక్తితో జ్ఞాన యుక్తంగా వ్యవహరించేలా సహాయం చేయుమని దేవుని అడుగుము. నీ శిష్యులను ఆయన రాజ్య వ్యాప్తిలో వాడుకొనుమని, వారిని దీవించమని వారి నిమిత్తం క్రమంగా ప్రార్థించుము.

**ఈ అధ్యాయంలో ముఖ్య ఆలోచన:** వారు యేసు కోసం జీవిస్తూ, వారికివ్వబడిన వరాలతో ఇతరులకు సేవ చేయు విధంగా క్రైస్తవులకు శిక్షణ ఇవ్వాలని ప్రతి పాస్టరు నుండి దేవుడు ఆశిస్తున్నాడు.

**దీనిని గురించి ఆలోచించుము:** పరిచర్య కొరకు ఇతరులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తున్నావా? ఆధ్యాత్మికంగా బలంగా ఎదిగేలా నీ ప్రజలకు శిక్షణ ఇస్తున్నావా? ఈ విషయంలో ముందుకు సాగుటకు నీవు చేయవలసిన కృషి ఏమైనా ఉందా? నీ ప్రయాణంలో నీకు సహాయపడుటకు గతంలో దేవుడు వాడుకున్న వారిని గురించి ఆలోచించుము. నీ బర్నాబా ఎవరు? వారి కొరకు ప్రార్థించుము. నీ జీవితంలో వారికి కృతజ్ఞతలు తెలపుము. (వ్యక్తిగతంగా లేదా ఈ మెయిల్ ద్వారా ఉత్తరం ద్వారా) నీవు శిక్షణ ఇచ్చుటకు దేవుడు నీ మార్గంలో ఉంచిన వ్యక్తి ఎవరు? నీ తిమోతి ఎవరు?

పరిచర్యలో నీ భారాన్ని, విజయాన్ని పంచుకునే వ్యక్తి ఎవరు? నీ లూకా ఎవరు? ఇప్పుడు చేస్తున్నంత వేగంతో పరిచర్య చేసుకుంటూ పోతే నీవు ఎంతకాలం పరిచర్య చేయగలవు? నీవు అలసిపోయవా, విశ్రాంతి అవసరమౌతుందా?

ఈ శిష్యత్వపు సంబంధాలను అభివృద్ధి చేసుకొనుటకు నీవు సమయాన్ని వాడుకుంటే నీవు చేయవలసిన ఇతర పనులకు సమయం ఉండదు, దేవుడు ఆశించే శ్రేష్ఠమైన పనులు చేయుటకు వీలుగలుగుటకు నీవు మానవలసిన మంచి కార్యాలేవి? ఈ విషయంలో నీకు ఖచ్చితమైన అవగాహన లేకపోతే దేవునికి ప్రార్థిస్తూ, ఆయన మాటలు వింటూ, ఆయన నడిపింపును అపేక్షిస్తూ కొంత సమయాన్ని గడుపుము. నీ నుండి ఏమి ఆశిస్తున్నాడో ఆయన చెప్పేది వినుటకు సమయం లేనంత పనిని ఆయన చేయుటకు నీకు ఇవ్వడు.

# 8. ఆయన గొఱ్ఱెలకు సేవ చేయాలని దేవుడు మన నుండి ఆశిస్తున్నాడు

**ఈ అధ్యాయంలో ముఖ్యమైన ఆలోచన:** దీనత్వంతో దేవుణ్ణి మరియు ఆయన ప్రజలను సేవిస్తూ నడిపించాలని దేవుడు ప్రతి కాపరి నుండి ఆశిస్తున్నాడు.

బానిసగా ఉండుట లేదా సేవకుడుగా ఉండుట చాలామందికి ఇష్టం ఉండదు. పెద్దయ్యాక నీవేమి కావాలనుకుంటున్నావు అని ఒక చిన్న వాడిని అడిగితే వాడు అదీ, ఇదీ అని అనేక విషయాలను చెబుతాడు గాని బానిస లేదా సేవకునిగా ఉండుట ఆ పట్టికలో ఉండదు. ఒక కాలేజీ విద్యార్థిని నీవు జీవితంలో ఏమి చేయాలనుకుంటున్నావు అని అడిగితే, సేవకునిగా దాసునిగా ఉండాలనుకుంటున్నాను అని చెప్పడు. ఇతరులచే సేవ చేయించుకొనను అని చెప్పడు. ఇతరులచే సేవ చేయించుకోవాలనుకోవడం సహజం. గౌరవాన్ని పొందాలనుకోవడం, ప్రముఖులతో ఒకనిగా ఉండాలనుకోవడం అందరీ మన్నలను పొందాలనుకోవడం సహజమైన కోరికే. అయితే దేవుడు పాస్టర్ల కొరకు ఉంచినది అదికాదు. పాస్టర్లు ఇతరులచే గౌరవించబడి అవసరాలలో సలహాల నిమిత్తం వారిని సంప్రదిస్తారు. అందుచే చాలామంది పాస్టర్లు కావాలనుకుంటే ఆయన కోరిన విధంగా ఉండాలంటే ఆయనకు దాసులుగాను, సేవకులుగాను ఉండాలి అని మననుండి ఆశిస్తున్నాడు. అయితే అది అంత తేలిక కాదు.

ఇంతవరకు ఈ గ్రంథంలో దేవుడు మనలను ఏమి చేయమని కోరుతున్నాడో చూశాము. ఆయన ఇచ్చే వరాలను వాడాలని ఆయన కోరుతున్నాడు.

నిరంతరం ఎదుగుతూ ఉండాలి, నడిపిస్తూ ఉండాలని, ఆయన ప్రజలను సంరక్షిస్తూ, పోషిస్తూ, ఉండాలని, పరిచర్యకై ఇతరులకు శిక్షణ ఇవ్వాలని కోరుతున్నాడు. ఈ అధ్యాయంలో ఆయన మనలను ఏమి చేయుమని కోరుతున్నాడో దానిని గురించి మనం ఈ అధ్యాయంలో మాట్లాడము గాని ఇంతకు ముందు పేర్కొనబడిన వాటిని ఎలా చేయాలో దాని గురించి మాట్లాడబోతున్నాం. దీనుడైన సేవకుని దృక్పథంతో వీటినన్నింటిని మనం చేయాల్సి వుంది.

**ఎ. పాస్టరు ఒక సేవకుడు:** పాస్టర్లను వర్ణించుటకు వాడబడిన అనేక పదాలను మనం చూశాం. మనం పాస్టర్లుగా పిలువ బడుచున్నాం. అనగా దేవుని ప్రజలను కాచేవాడు (సంరక్షిస్తూ, పోషిస్తూ), పెద్దలుగా, పర్యవేక్షకులుగా పిలువ బడ్డాము–పరిచర్య

కార్యక్రమాలను నిర్వహించే బాధ్యత గలవారు, ప్రజలను నడిపించువారు. ఇప్పుడు కాపరులకు వాడబడిన మరో పదాన్ని చూద్దాం–"మినిష్టర్" (సేవకుడు), పరిచారకుడు అనే మాటకు మూల అర్థం–ఇతరులను సేవించువాడు దాసుడు. కాపరిని వర్ణించుటకు 1 తిమో 4:6 2 తి 4:5లో పౌలు ఈ మాటను వాడుతాడు.

## కాపరులను వర్ణించుట నూతన నబంధనలో వాడబడిన పదాలు

| గ్రీకు పదం | పలికేవిధానం | అనువాదం | అక్షరార్థం | ముఖ్య ఆలోచన | ఎవరు చూసేది | లేఖనభాగాలు |
|---|---|---|---|---|---|---|
| ఎపిస్కోపస్ | ఎపిస్కోపల్ | పర్యవేక్షకుడు బిషప్ | సంరక్షకుడు | చర్య ప్రజాగుంపు పెద్దకు అన్యులు ఇచ్చే బిరుదు, విధానకర్త, కుటుంబానికి తండ్రి | ఇతరులు | 1 తిమో 3:1–7; తీతు 1:7–9; 1 పేతురులు 5:1–4 |
| ప్రెస్బ్యూట | ప్రెస్బైటరీ రోస్ | ఎల్డర్ | ఆజ్ఞాపించే అధికారి | చర్య, సమాజమందిరపు అధికారికి యూదులిచ్చే బిరుదు. అధికారం వ్యక్తిగత గౌరవం పరపక్వత | ఇతరులు | 1 పేతురు 5:1–4 1 తిమో 5:1, 17,19 తీతు 1:5–6 |
| పొయిమెన్ | పోయిమెన్ | కాపరి | గొఱ్ఱెల కాపరి | చర్య నడిపిస్తూ పోషిస్తూ సంరక్షిస్తూ, గొఱ్ఱెలను కాచేవాడు | దేవుడు | ఎఫెసీ 4:11; 1 పేతురు |
| డైయకోనస్ | డీకన్ | పరిచారకుడు సేవకుడు | భోజనపు బల్ల కనిపెట్టువాడు సేవకుడు | వైఖరీ దేవుని దీనత్వంతో సేవించే వైఖరీ | తనకుతాను | 1 తిమో 4:6; 2 తిమో 4:5 |

1 తిమోతి 4:6-11లో పౌలు తిమోతికి వివరంగా సూచనలనిస్తున్నాడు. యేసుకు మంచి సేవకునిగా ఉండాలని తిమోతికి చెబుతున్నాడు. అబద్ధ బోధనంతటిని తిరస్కరించి కేవలం దేవుని వాక్యంతోనే పోషింపబడమని చెబుతున్నాడు (7వ). దేవుని మరియు ఇతరులను ప్రభావబరితంగా సేవించుటకు క్రమశిక్షణ మరియు ఆత్మ నిగ్రహం ఎంతో అవసరమని పౌలు తిమోతికి జ్ఞాపకం చేస్తున్నాడు (7-8); (1 కొరింథీ 9:27). దేవుని వాక్యాన్ని బోధించమని పౌలు తిమోతికి ఆజ్ఞాపిస్తున్నాడు. సేవకుని దృక్పథంలో సాత్వీకంతో ఈ పని చేయాల్సి వుంది. విద్యార్థులముగా దేవుని సేవకులముగా తోటి ప్రజలను నడిపిస్తామే గాని మీరు ఇలా చేయాలి, ఇలా చేయుమని చెప్పి, అతీతముగా భావించకూడదు (12వ). దేవుడు మనకు వరాలను ఇచ్చేది వాడుట కొరకే అని, ఇతరులను సేవించుటకై తనకివ్వబడిన కృపావరాలను వాడమని పౌలు తిమోతికి సెలవిస్తున్నాడు (14వ). ఈ విషయంలో నమ్మకంగా ఉండి, కృషి సల్పుమని, మధ్యలో మానవద్దని, అంకిత భావంతో ముందుకు సాగాలని పౌలు తిమోతికి సవాలు చేస్తూ తన పత్రికను ముగిస్తున్నాడు (15-16వ). సేవకుడు అంటే ఏమిటి? ఏమి చేస్తాడు? అని పౌలు చెప్పుచున్నాడు.

**బి. సేవించుట ద్వారా కాపరులు నడిపిస్తారు:** నాయకుడు అంటే తాము చేయవలసిన పనిని చేయుటకు ఇతరులను నియమించేవాడు అని కొందరు భావిస్తారు. పాస్టర్లు నడిపించాల్సిన విధానం అది కాదు, అది యేసు నడిపించిన విధం కూడా కాదు. తన అనుభవాలతో వారికి సేవ చేయుట ద్వారా నడిపించాడు. తనకు తానే మంచి గొఱ్ఱెల కాపరిగా పిలుచుకున్నాడు (యోహాను 10:11-13). గొఱ్ఱెల కాపరి గొఱ్ఱెలకు సేవ చేస్తాడు. గొఱ్ఱెలు కాపరి అవసరాలను తీర్చవు. గొఱ్ఱెలకు ఏది శ్రేష్ఠమో అదే చేస్తాడు. గొఱ్ఱెలు ఆరోగ్యవంతంగా సురక్షితంగా ఉండి ఎదగాలనే కావలసినంత చేస్తాడు. యేసు మనలను సేవించేది అలాగే. మనలకు కాయుమని అప్పగించిన ఆయన గొఱ్ఱెల యెడల కూడా పాస్టరులముగా మనం కూడా అలాగే చేయాలి.

నైపుణ్యం లేదా శిక్షణ కంటె అధికంగా, గొఱ్ఱెల కాపరి గొఱ్ఱెలంటే ప్రేమ ఉండాలి. వాటన్నింటిని గురించి పేరు పేరున తెలుసుకోవాలి. వాటి అవసరాలను వాటికంటే గొఱ్ఱెల కాపరియే అధికంగా ఎరిగిన వాడై వుండాలి. ప్రేమతో వాటికి సేవ చేయుటకు ఇష్టపడకపోతే, మంచి కాపరి అనిపించుకోడు. ప్రేమలేని కాపరి తోడేలు గొఱ్ఱెల పై పడినప్పుడు వాటిని విడిచిపెట్టి పారిపోవును అని గొఱ్ఱెల కాపరి గురించి యేసు చెప్పెను

(యోహాను 10:12). మంచి గొఱ్ఱెల కాపరి తన గొఱ్ఱెల క్షేమమే తన క్షేమంగా భావిస్తాడు. యేసు మన నిమిత్తం సిలువపై బలి అయినప్పుడు ఇలాగే చేసెను.

తన విజయానికి, తన ప్రాధాన్యతకు గొఱ్ఱెలను కాపరి వాడుకుంటే, వాటికి ప్రాధాన్యత ఇవ్వలేదు అని అర్థం. వాటికి మనం సేవ చేయాలి అంతేగాని మనం గర్వించేందుకు, అహంభావాన్ని పెంచుకునేందుకు వాడకూడదు. గొఱ్ఱెలు ఎల్లప్పుడు గొఱ్ఱెల కాపరిని వెంబడించవు. అవి తిరుగబడతాయి, విమర్శిస్తాయి. చేయవలసిన పనిని చేయక అనేక సమస్యలను తెచ్చి పెడతాయి. దేవుని ప్రజలు కూడా అలాగే. వారు మనకు సేవ చేయరు. మనమే వారికి సేవ చేయాలి. గొఱ్ఱెలు కొంత ఆనందాన్ని సంతృప్తిని తమ కాపరికి ఇవ్వగలవు గాని గొఱ్ఱెల యజమానియైన దేవుడే మన అంతరంగంలో మనకు రావలసిన నిజమైన సమాధానాన్ని, అర్థాన్ని ఇవ్వగలడు. నిజానికి మనం సేవిస్తున్నది దేవుణ్ణే. ఆయన గొఱ్ఱెలకు సేవ చేస్తున్నాం. సేవ చేసినందుకు ఆయన మనలను అధికంగా ఆశీర్వదిస్తాడు. అలా చేయుటకు కృపనిస్తాడు.

తన గొఱ్ఱెలను నడిపించే నాయకుడు అంటే ఏమిటో యేసు స్పష్టంగా సెలవిచ్చాడు. "....మిలో ఎవడు గొప్పవాడై యుండగొరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకు అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను" (మత్తయి 20:27-28; మార్కు 10: 43-44). ఇక్కడ మనం చూసిన పదం పరిచారకుడు, ఇతరులకు సేవ చేసేవాడు, భోజనపు బల్ల యొద్ద కనిపెట్టుకొనే 'సేవకుడు' మన నుండి యేసు ఆశించేది అదే. తాను చెప్పుచున్న దానిని మరలి చెప్పుతూ బానిస అనే పదాన్ని వాడుతున్నాడు (గీకు భాషలో డౌలాస్ అంటారు). దాసునికి లేదా సేవకునికి పనిగంటలు ఉంటాయి. ఆస్తిపాస్తులు ఉంటాయి. జీతం ఉంటుంది. కొంత స్వాతంత్రం ఉంటుంది. అయితే బానిసకు ఎలాంటి పనిగంటలు, జీతభత్యాలుగాని, ఆస్తిపాస్తులు గాని ఉండవు. సమస్తం యజమానునికే చెందుతుంది. యజమాని కొరకే అంతా చేయాలి. తన గొఱ్ఱెలకు కాపరిగా ఉండుము అనే యేసు మాటకు అర్థం అది.

ఇలా సేవ తత్త్వము మన మనస్సులో ఆరంభమౌతుంది. మనం చేసేది కాదు, అది మన వైఖరీ. దేవుని సేవించాలనే కోరిక. యేసు పరిచారము చేయుటకే వచ్చెను గాని పరిచారము చేయించుకునేందుకే రాలేదు. ఆయనలా ఉండాల్సిన మనం ఆయన

పరిచర్యను చూసినట్లే చూడాల్సి వుంది (ఫిలి 2:5-11). యాకోబు, యోహానుల తల్లి తన కుమారులు ఆయన రాజ్యంలో ఉన్నత స్థానంలో ఉండేలా చూడమని యేసును అడిగినప్పుడు గొప్ప వాడుగా యుండగోరువాడు పరిచారకుడై ఉండాలి అని బదులిచ్చెను (మత్తయి 20:26-28; మార్కు 10:43-44).

సేవాతత్త్వం ఒక వైఖరీ; పరిచర్య వంక మనం చూసే విధానం. దేవుడు మన నుండి ఆశించే వాటిని ఏ దృక్పథంతో చేస్తున్నామనే దానికి అది అన్వయిస్తుంది. సమస్తం సేవకుని హృదయంతో చేయబడుతుంది. మనం యేసుక్రీస్తు దాసులమని సంపూర్ణముగా ఆయనకే చెందిన వారమని గుర్తు చేసుకుంటాం. ఆయన మనకేమి బాకీ లేదు. మనం ఆయన నుండి పొందేందుకు అర్హులం కాము. ఆయన గొఱ్ఱెలకు సేవ చేస్తూ, ఆయనను సేవించాలి. కలకత్తాలో బాధపడుచున్న వారిని సేవించుటకు, తన జీవితాన్ని ధారపోసిన మథర్ థెరిస్సాను చూడుము. ఒక తల్లి తన బిడ్డల బాగోగులకై ఎంత త్యాగం చేస్తుందో చూడుము. తన గొఱ్ఱెలను కాపాడుటకు తోడేళ్ళతో, ఎలుగుబంట్లతోను పోరాడే గొఱ్ఱెల కాపరిని గురించి ఆలోచించుము. నీ కొరకు, నా కొరకు సిలువ పైకి ఎక్కిన యేసును గురించి ఆలోచించుము. సేవాతత్వము అంటె అదీ (1 కొరింథీ 4:1).

సేవకుడు ప్రథముడుగా ఉండాల్సిన అవసరం లేదు. గౌరవించబడాల్సిన, గుర్తింపు పొందాల్సిన, పొగడ్తలతో ముంచేసి, బిరుదలతో సత్కరించబడాల్సిన అవసరం లేదు. పేరు ప్రఖ్యాతులు ఉన్నత పదువులు అతనికి అవసరం లేదు. యేసు తనపట్ల చేసిన దానిని బట్టి సేవకుడు దేవుని గొఱ్ఱెలను ప్రేమ పూర్వకంగా కాస్తాడు. యేసు మనలను సేవించినట్లు కాపరి సేవిస్తూ నడిపిస్తాడు.

**సి. ఒక మంచి నాయకుడు సేవ చేసే నాయకుడు:** దేవుని ప్రభావమంత నాయకునిగా ఉండాలంటే ప్రేమతో నీవు సేవ చేయాలి. మంచి సేవక నాయకునిగా ఉండుటకు నేను నేర్చుకున్న కొన్ని సూత్రాలను ఇక్కడ పేర్కొంటున్నాను. సేవక నాయకుని లక్షణాలన్నియు నాలో వున్నాయని నేను అనుకోవడం లేదు గాని దేవుని కృపను బట్టి కొద్ది సంవత్సరాల క్రితం కంటే నేను ఇప్పుడు మెరుగైన సేవక నాయకుణ్ణి.

**నీవు సేవ చేయుటకు ఎంత ఇష్టపడుచున్నావో అంతే నీవు నడిపించగలవు:** అమెరికా సైన్యం నిమిత్తం ఆఫీసర్లుగా శిక్షణ పొందినప్పుడు, వారికి మొట్టమొదట నేర్పించేది- ఆజ్ఞనకు లోబడాలని, ట్రైనింగ్ ఆఫీసరుకు కాదు. తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించుటకు వీలు లేదు. ఎంతో కఠినమైన, కష్టమైన పని ఆజ్ఞలకు లోబడుట. నేర్చుకొనుట ద్వారా

వారు ఇతరులను నడిపించేవారిగాను, ఆజ్ఞలను జారిచేసే వారిగా మారుతారు. నీవు ఇతరులను సేవించుటకు ఇష్టపడకపోతే, ఇతరులను నడిపించే మంచి పాస్టరుగా ఉండలేవు.

నీవు ఎంత ఎక్కువగా సేవిస్తే అంత గొప్ప వ్యక్తిగా మారుతావు: లోక దృష్టి కోణానికి ఇది భిన్నంగా ఉంటుంది. నీకు ఎంతమంది సేవ చేస్తూ వుంటే అంత గొప్పవాడవంటుంది లోకం. అయితే దేవుడు అందుకు భిన్నంగా, నీవు ఎంతమందికి సేవ చేస్తే అంత గొప్పవాడవు అంటున్నాడు–"మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరిన యెడల వాడు అందరికి దాసుడై యుండవలెను" (మార్కు 10:44). సిలువకు పోక ముందు తన శిష్యుల పాదాలను యేసు కడిగెను (యోహా 13 అధ్యా). సేవకునిగా మారుట యేసువలె మారుటకు ఉపయోగపడుతుంది. ఆయనలా మారుట ద్వారా మనం గొప్పవారిగా మారుతాము.

**ఒక నాయకుడు తనలో వున్న లోపాలను ఎరుగుతాడు:** పాస్టర్‌గా వుండి నీ అంతట నీవే మంచి కార్యాలను చేయగలను అనుకుంటే నీకు సహాయం చేయుట దేవునికే ఆధిక్యత అనుకుంటే మంచి నాయకునివి కాలేవు. నీవు మంచి వ్యాపారవేత్తగా లేక రాజకీయ వేత్తగా మారవచ్చును గాని దేవుడు కోరుకున్న విధంగా, దేవునికి అవసరమైన కాపరివి కాలేవు. దేవుని ప్రజలను నడిపించుటకు నేను అర్హుడను కాను అని నీవు అనుకుంటే ఆయన సహాయం లేకపోతే నేనేమి చేయలేనని నీవు అనుకుంటే, అప్పుడు నిన్ను వాడుకోగలడు. యేసుకు వేరుగా ఉండి మనమేమి చేయలేము అని మనం గ్రహించాలి (యోహాను 15:15).

**వయస్సును బట్టి పరిపక్వతరాదు గాని బాధ్యతను అంగీకరించుటను బట్టి వస్తుంది:** వయస్సులో పెద్దవారమౌతున్నంత మాత్రాన మనం భక్తిపరులము గాని, మంచి కాపరులముగాని కాము. నలభై సంవత్సరాలుగా కాపరిగా పని చేస్తున్నాను, నేను దేవుని మార్గంలో జీవించినప్పుడే ఎదగ గలిగాను. ఆయన బోధించినప్పుడు విన్నప్పుడు , ఆయన మల్చినప్పుడు ఒప్పుకున్నప్పుడు ఆయనను అనుసరించి సేవించినప్పుడే మనం ఎదగగలం. కేవలం వయస్సు పెరిగినంత మాత్రాన సరిపోదు. దేవునికి, ఆయన ప్రజలకు దీనత్వంతో చేసిన సేవ మనలను పెద్దవారిగా చేస్తుంది.

**విశ్వాసంలో దేవునితో తమకు గల సంబధంలో ప్రతి నాయకుడు ఎదుగుతూ ఉండాలి:** నాయకులుగా ఎదుగుట అవసరం లేదనే స్థాయికి ఎవ్వరు రాలేం. ఎప్పుడు ఎదుగుతూనే ఉంటాం. నేర్చుకునేందుకు ఇంకా ఎంతో ఉంటుంది. రెండవ అధ్యాయంలో చూసినట్లు ఎప్పుడు ఎదుగుతూనే ఉండాలి. ఎదుగుటకు అవసరం లేని స్థాయికి పాస్టర్‌గా నాయకునిగా నేర్చుకోవలసిందేమి లేదనే స్థితికి గాని రాకు. అది ఎన్నడు జరుగని పని. నీవు జీవించునంత కాలం దేవుని ప్రజలను నడిపించుట సహనంతో కూడిన పని. నిన్ను విస్తరించుటకు, నీవు విశ్వాసంలో ఎదుగుటకు దేవుడు పరిచర్యను వాడుకుంటాడు.

**దేవుని ప్రజలకు సేవ చేయడం అంటే వారు ఆశించేదంతా చేయుట కాదు:** ప్రజలు వారిని ఇష్టపడి, సంఘానికి వచ్చునట్లు వారేమి కోరితే అది చేయాలని కొంతమంది కాపరులు అనుకుంటారు. నా జీవితంలో దీనితో నేను పోరాడాను. ఎవరైన నన్ను విమర్శిస్తే నేను తట్టుకునేవాడిని కాను. ఆ తరువాత నేను నేర్చుకున్నదేమిటంటే, మొదట నేను సేవిస్తున్నది దేవుణ్ణి అని, ప్రజలను సంతోషపెట్టేందుకే సమస్తాన్ని నేను చేస్తూ వుంటే, నేను దేవుని సేవించుట లేదు, నన్ను నేనే సేవించుకుంటున్నాను. నేను ప్రజలను కూడా సేవించుట లేదు ఎందుకంటే వారికి శ్రేష్ఠమైనది చేయుట లేదు. నాకు నచ్చినది, తేలికైనది చేస్తున్నాను. నా ప్రజలకు సేవ చేయడం అంటే యేసు వారికి ఏమి చేస్తాడో, వారికి భవిష్యత్తులో ఏది ప్రయోజనకరమో, శ్రేష్ఠమైనదో దానిని చేయుట.

నేను చెప్పేది మీకు పిల్లలు ఉంటే అర్థం అవుతుంది. పిల్లలు అడిగినవన్ని తల్లిదండ్రులు కొనివ్వరు, చేయరు. వారికి ఏది శ్రేష్ఠమో దానినే చేస్తారు. అందుకు పిల్లలు అంగీకరించకపోయినా వారికి ఇష్టమున్నా లేకపోయినా సరే. ఆ విధంగా మన బిడ్డలకు శ్రేష్ఠమైనది ఇస్తాం. అలాగే మన ప్రజల విషయంలో కూడా. కొన్ని సార్లు ప్రజలకు సహాయపడు నిమిత్తం మనం చేసే పనులు వారికి నిజముగా సహాయపడవు. వారు మన మీదే ఆధారపడేలా చేయగలవు. వారు అడిగినవన్నీ ఇస్తూ, చేస్తూ, వారిని ఎదుగకుండా చేయగలం. వారంతా వారు చేసుకోగలిగినది మనం చేసిన ప్రతిసారి వారు మన మీద ఆధారపడే వారినిగా చేస్తున్నాం. మన సంఘంలోని ప్రజల విషయంలో ఇది నిజం. మన బిడ్డలను ఎలా పెంచామో దాని గురించిన లెక్కను దేవునికి ఒక రోజున యొప్పచెప్పాల్సి వుంది. మనతో వారు ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలనుకోవడం కంటే ఇది చాలా ప్రాముఖ్యమైనది.

కాపరులముగా మనము దేవుని యెదట నిలువబడి మన ప్రజలను ఎలా నడిపించామో లెక్క యొప్పజెప్పాల్సి వుంది (హెబ్రీ 13:17). దేవుని యెదట నిలువబడి

కొందరు తమ పనులు తామే చేసుకోగల్గినప్పటికి ఎందుకు నా సమయాన్ని వారికి వాడాల్సి వచ్చిందని దేవుడు అడిగే ప్రశ్నను ఎదుర్కొవలసి వస్తుంది. నా వలె వారుండాలని నేను అలా చేశానని నేను వివరణ ఇచ్చుకోవాలి. నేను దేవునితో అలా చెప్పలేనని తెలుసు. సరైనది చేయకుండా ఉండుటకు అది ఒకసాకు కాదు. నేను నా ప్రజలకు సేవ చేస్తున్నప్పుడు సరైనది, శ్రేష్ఠమైనది వారికి చేసినప్పుడే, వారు కొన్నిసార్లు సమ్మతించకపోయినా, వారికి పూర్తి సేవను అందిస్తున్నట్లు. వారు ఆయన గొర్రెలు ఆయన బిడ్డలు నాకు ఋణముగా ఇవ్వబడ్డారు. దేవుని ప్రజలకు సేవ చేయడం అంటె వారు ఆశించిన ప్రతిదానిని చేయడం కాదు. దేవుడు ఆశించిన సమస్తాన్ని చేయడం అని అర్థం.

**నిజమైన నాయకత్వానికి దీనత్వము అవసరం:** "నాశనమునకు ముందు గర్వము నడుచును. పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడుచును." మంచి సేవచేసే నాయకునిగా ఉండాలంటే దీనత్వం ఎంతో అవసరం. దానిని అలవరచుకొనుటకే నేను ఎక్కువ సమయాన్ని గడపాలని ఆశిస్తున్నాను.

**డి. కాపరి దీనుడై ఉండాలి:** పౌలు కాపరికి కావలసిన అర్హతలను గురించి పేర్కొన్నప్పుడు, అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షా విధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు (1 తిమోతి 3:6) అని వ్రాస్తున్నాడు. క్రైస్తవులందరికి గర్వం ఎంతో మోసకరమైన అపాయాన్ని కలిగిస్తుంది. విశేషంగా కాపరులకు ఒకనిలో గర్వాన్ని గుర్తించడం బహు తేలికే గాని దేవుని ఆత్మ మనలోనూ గర్వం ఉందని ఒప్పించకపోతే, మనలో వున్న గర్వాన్ని గుర్తించటం అసాధ్యం. గర్వాన్ని అర్థం చేసుకొనుటకు శ్రేష్ఠమైన పద్ధతి ఏమిటంటే, దానికి విరుద్ధమైన దానిని చూడాలి, గర్వానికి బదులు మన వైఖరీ సాత్వీకంతో కూడినదై ఉండాలి అని, దేవుడు చేసిన పనికి మనమే చేశామని గొప్పలు చెప్పుకోకూడదు. మన స్వంత అవసరాల మీద గాక ఇతరుల అవసరాల మీద దృష్టిని నిలపాలని ఆయన కోరుతున్నాడు. స్వార్థం, అహం, భావం పాపమే. నీవు నీ గురించి ఎక్కువగా ఆలోచిస్తావా? లేదా దేవుని గురించి ప్రజల అవసరాలను గురించి ఎక్కువగా ఆలోచిస్తావా? నీ వ్యక్తిగత అభిరుచులను గురించి ఎక్కువగా శ్రద్ధ చూపుతావా? లేదా దేవుని మరియు ఇతరుల అభిరుచులను గురించి శ్రద్ధ చూపుతావా? దేవుణ్ణి సంతోషపరచుటకు శ్రద్ధచూపుతావా? లేదా నిన్ను నీవే

సంతోషపరచుటకు శ్రద్ధ చూపుతావా? ఆయనను మరింత శ్రేష్ఠంగా సేవించుట సహాయ చేయమని ప్రార్థిస్తున్నావా? లేదా? నీవు కోరిన విధంగా జరుగుట సహాయపడమని ప్రార్థిస్తున్నావా?

**ఇ. దీనత్వాన్ని నేర్చుకోవడం అంత తేలిక కాదు:** నాకు దేవుడు అవసరం లేదు, దేవుడికే నా అవసరం ఉంది. నేను పరిచర్యను ఆరంభించినప్పుడు దేవుని కొరకు నా వరాలను, తలాంతలను వాడుకునే అవకాశం దొరికిందని ఎంతో ఉల్లాసించాను, నేను ఎంతో సాధించాలనుకున్నాను. "నేను దేవుని యొద్ద నుండి గొప్ప కార్యాలను ఆశించాను, దేవుని కొరకు గొప్ప కార్యాలను చేస్తున్నాను." ఈ కోరిక నెరవేర్చబడాలంటే ఆయన ప్రజల అవసరం ఉందని నాకు తెలుసు. దేవుని సహాయంతోనే అది సమకూర్చ బడుతుంది. నేను వయస్సులో ఎదుగుతున్న కొద్దీ, నేను చేయుటకు నా యొద్ద ఏమిలేదని స్పష్టంగా చూడగలుగుతున్నాను. ఇది జట్టు కృషి కాదు, అంతయూ ఆయన కృపే, దయయే. బేస్‌బాల్‌ను మైలు దూరం కొట్టగలను అని అనుకునే బాలుడి లాంటి వాడను. నిజానికి బాల్‌ను కొట్టేది తన వెనుక నిలిచి వున్న తండ్రి; తన కుమారుని చేతిని పట్టుకుని బ్యాట్‌ను బిగబట్టి బంతిని కొట్టేది తండ్రీ. నా పరలోకపు తండ్రి చేతులు నా చేతులను పట్టుకోకపోతే ప్రతిసారి ఒక మైలంత దూరంలో బంతిని తాకలేను. అప్పుడప్పుడు, నా స్వంత మార్గంలో పనులు చేయాలనుకున్నప్పుడు, నేను కోరిన విధంగా నేనెలా చేస్తానో చూచుటకు దేవుడు అనుమతిస్తాడు.

నిజంగా నా గురించి కాదు, అంతా ఆయన గురించే నేను నెమ్మదిగానైనా క్రమంగా ఆధ్యాత్మికంగా ఎదుగుతూ ఉండగా, దేవుడు అంతకంతకు నాకు దగ్గరౌతున్నాడపిస్తుంది. ఆయన పెద్దగా అవుతూ ఉంటే నేను చిన్నగా మారుతూ ఉంటాను అది అంత చెడ్డ భావనేమికాదు. "ఊరకుండి దేవుని దేవునిగా ఉండనిద్దాం." పరిచర్యలో నేననెంత సాధించగలనో నాకు తెలుసు. అయితే ఆయన కొరకు కొంత పనిని ఎంత బాగా చేయగలమో ఆ విషయంలో దేవుడు శ్రద్ధ కలిగివున్నాడు. చెడ్డ మాదిరి తప్ప సమర్పించుకొనుటకు నాలో ఏమి లేదని నన్ను ప్రోత్సహించు నిమిత్తం ఆయన ఏదో ఒకటి చేస్తాడు.

దేవుని దేవునిగా భావించినప్పుడు ఇక్కడ తన సామ్రాజ్యాన్ని నడిపించుటకు నా అవసరం ఆయనకు లేదని గుర్తించి ఆయన లేకుండా నేనేమి చేయలేనని

నిశ్చతాభిప్రాయానికి దీనత్వంతో వచ్చినప్పుడు నిజమైన సమాధానం మనం పొందుతాం. అది కేవలం మాటలే గాదు, నిజంగా నా జీవితంలో జరిగితే అప్పుడు నేను ఆయన చెప్పేది మరి ఎక్కువగా వినగల్గుతాను. నాకు సహాయం చేయుమని చాలా తక్కువగా అడుగుతాను మరియు ఆయన నన్నేమి చేయుమని కోరుతాడో దానిని చేయుటకు సహాయం చేయుమని అడుగుతాను.

నా గొప్ప ప్రణాళికలో కొన్ని ప్రక్కన పడి ఉన్నట్లు నేను చూస్తాను గాని నేను అనుకోని రీతిలో ఆయన అనేక జీవితాలను తాకేలా నన్ను వాడుకున్నాడని నేను కనుగొన్నాను. కార్యక్రమాలకు ముందు ప్రజలకు ప్రాధాన్యతనివ్వాలి. నా ప్రజలకు సేవ చేయుటకే నేను ఇక్కడ ఉన్నాను. నా కార్యక్రమాలను నెరవేర్చుటకు వారు ఇక్కడ లేరు. నేను ఎంతో సమాధానాన్ని, ఓపికను కలిగి వున్నాను. ఎందుకంటె, నేను ఆయన చిత్తంలో ఉన్నానని తెలుసుకుంటే, ఆయన కోరినప్పుడు, తాను కోరిన ఫలితాలను తేగలడు. దేవుడు సంఖ్యను బట్టి జయాన్ని కొలవడు. ప్రజలు, డబ్బులు, ఆస్తిపాస్తులు మున్నగునవికాదు గాని నాయకత్వాన్ని బట్టి కొలుస్తాడు. కాబట్టి ఆయన కోరినది చేయుటకు నేను ఎక్కు సమయాన్ని గడుపుతాను, నేను కోరినది ఆయన చేయాలని ప్రయత్నించను.

నీవు ఇప్పటికే ఈ విషయాన్ని నేర్చుకుంటున్నావని నాకు కచ్చితంగా తెలుసు. నేను చెప్పేది దానికి అదనంగా కలుపబడుతుంది. మనస్సులో ఈ విషయాన్ని ఉంచుకోవడం చాలా ప్రాముఖ్యమైనది. మనలో ఎవ్వరూ ఆయనకు అక్కర్లేదు, అయితే మనలో ప్రతి ఒక్కరికి ఆయన అవసరత ఉంది! (గలతీ 2:20; రోమా 12:1-2).

**దీనత్వం సహజంగా రాదు:** నా జీవితంలో నేను ఎదుర్కొనిన అతి పెద్ద పోరాటంలో ఒకటి, గర్వంతో నేను చేసిన పోరాటం. గర్వం కనబడకుండా ఉండవచ్చునుగాని అది ఎంతో అపాయకరమైనది! ఒక విషయంలో నేను గర్వాన్ని జయించాను అనుకుంటే మరో విషయంలో తలెత్తుతుంది. అంత మాత్రమే కాదు, నా జీవితంలో దానిని గుర్తించడం బహు కష్టం! ఇతరులలో గర్వాన్ని తేలికగా పసిగట్టవచ్చునుగాని మన స్వంత జీవితంలో మనం పూర్తిగా అంధులమే.

నేనేమై వున్నానో అందును బట్టి ఆశయించాలని చెప్పడం విన్నాను, నేను నమ్మిన దానిపట్ల ధైర్యంగా ఉండాలని, నేనేమై వున్నానో దానిని ఆస్వాదిస్తూ, సాధించిన దానిని బట్టి సంతృప్తి చెందాలని చెబుతాను. అయితే అలాగు చేయునప్పుడు గర్వంలో పడిపోకుండా చాలా జాగ్రత్తగా ఉండాలి. అయినా విపరీత ధోరణీ అవలంభిస్తే, నన్ను

నేను దీనునిగా భావిస్తే, ఇంకా అది గర్వమే. అహాన్ని, స్వార్థాన్ని జయించడం కష్టం. నిన్ను నీవే ఎక్కువ చేసి చూసుకోవడం ఇతరులకంటే నేను బాగున్నాను అనడంతో, ఇతరులకంటే నేను బాగాలేను అనడంలో వాస్తవంగా ఎలాంటి తేడాలేదు. ఈ రెండింటిలోను దృష్టి ఇంకా నామీదే వుంది. నేను ఇంకా ఈ పాఠాలను నేర్చుకోలేదని నీవు చెప్పగలవు! సాకర్ ఆటలో, ఆటను ఆడక ముందే టీమ్ అంతా సిద్ధపడడం ఆరంభిస్తుంది. ఆటలో గెలుపొందేలా వారు ప్రాక్టీసు చేస్తారు. సాతాను కూడా అలానే చేస్తాడు. ఏదో చెప్పబడుతుంది, మరోటి జరుగుతుంది. ఇది గర్వం అని నేను తెలుసుకునేలోపు అది నన్ను మళ్ళీ జయిస్తుంది. నేను ఒప్పుకొని దానినుండి దూరంగా పారిపోవునట్లు నాలో గర్వాన్ని చూపించమని దేవుని అడుగుతూ ఉండడమే నేను చేయగలిగినది. గర్వంతో నటించడం నా కిష్టం లేదు గాని ఆరంభంలో నేను దానిని కనుగొనలేక పోయాను. దానిని నుండి దూరంగా ఉండుటకు సహాయం చేయుమని అడిగాను. అది ఎంత మోసకరమైన రీతిలో కనబడుతుందో దాని విషయంలో అది నాకు చేసే నష్టాన్ని గురించి ఆరోగ్యకరమైన గౌరవాన్ని కలిగి వుండుట నేర్చుకున్నాను. ఒకవేళ అది నామీద దాడి చేస్తే అది గాక, చేసినప్పుడు ఏమి జరుగుతుందో దానిని బట్టి జాగ్రత్తగా ఉండాలి. తప్పక ఏదో ఒకనాడు ఎప్పుడో ఒకప్పుడు నీ మీద గర్వం దాడి చేసి నిన్ను జయిస్తుంది.

నేను గుర్తించక ముందే నాలో గర్వం ఉందని చూపించుటలో నా భార్య నాకెంతో సహాయం చేస్తుంది. నేను ఎప్పుడు సరైనది చేస్తానని, నిర్మాణాత్మక విమర్శలకు స్పందించడం, నేను ఇతరుల గురించి చెప్పే చిన్న చిన్న విషయాలు, నాకంటె భిన్నంగా సేవ చేసే ఇతరుల సేవకులతో పోల్చుకోవడం, వారిపట్ల నా వైఖరీ, వీటన్నింటిని గమనించి నాకంటె ముందే నాలోని గర్వాన్ని పసిగడుతుంది నా భార్య. నేను విఫలం చెందాను అనే భావన కలుగకుండా నా అపజయాలను ఒప్పుకోవడం బహు కష్టం. నేను తప్పు చేసినప్పుడు నన్ను నేను ప్రేమించుకుంటూ, ఇతరులు నన్ను ప్రేమించాలని అనుకోవడం అంత తేలిక కాదు. ఇవన్నియు గర్వం నుండే వస్తాయి. గర్వమే సర్వపాపాలకు మూలం; అహంకారం దైవభక్తికి విరుద్ధమైనది. ఈ దేహములో మనం జీవించినంతకాలము ఈ పోరాటాన్ని మనం ఎదుర్కొవలసి వుంటుంది. మనలో ఆయన ఓరిమి, దయకై దేవునికి వందనాలు (సామెతలు 11:1, దానియేలు 4:37; సామెతలు 16:18).

**నేను ఎంత అధికంగా ఎదిగితే అంతగా నేను నా నుండి దూరంగా ఉండగలగుతాను:** భారతదేశంలో పరిచర్య చేయుటకు వీలుగా ఉండు నిమిత్తం కొన్ని సంవత్సరాల క్రితం

హిందీ భాషను నేర్చుకొనుటకు ఆరంభించాను. అక్షరాలను నేర్చుకుంటే, కొన్ని సులభమైన పదాలను, మరికొంత సంభాషణను నేర్చుకుంటే నాకు హిందీ భాష వచ్చే స్తుందనుకున్నాను, అంత తేలిక కాదు, అవన్నియు నేర్చుకున్నాను గాని ఆ తరువాత నాకు ఏమిరాదని తెలుసుకున్నాను. నేను ఎంత హిందీ భాషను గురించి నేర్చుకుంటుంటే, అంతకంతకు అధికంగా నేర్చుకోవలసిందెంతో ఉందని గ్రహించాను. ఆధ్యాత్మికంగా నేను కొన్ని సంవత్సరాలుగా ఎదుగుతూ, దేవుడు ఎవరు? ఆయన ఏమి చేస్తాడు? అనే విషయాల్లో నా అవగాహన అంతగా మారిపోయింది. క్రీస్తువలె మారే లక్ష్యానికి నెనెంతో దగ్గరలో వున్నాను అనుకోవడం కాకుండా నేను ఎంతో ఎంతెంతో దూరంగా ఉన్నాను అని గ్రహించాను. నా జీవితంలో అనేక విషయాలు ఆయన పరిపూర్ణతకు తగినట్లు లేవని చూశాను. ఒక బలహీనతను ఎదుర్కొని మెరుగుపరచుకుంటే మరో ఐదు బలహీనతలు తలెత్తుతున్నాయి. నేను ఎంత అధికంగా ఎదుగుతూ వుంటే ఇంకా ఎంతగా ఎదగాలో చూడగల్గుతున్నాను. నా మనస్సులో, హృదయంలో దేవుడు ఎంత గొప్పగా మారితే, అంత దూరం ఆయనకు నాకు మధ్య పెరుగుతుంది.

పౌలు ఇలాంటి అనుభవం గుండా వెళ్లాడని తెలుసుకోవడం నాకెంతో ప్రోత్సాహాన్నిస్తుంది. తన పరిచర్య ఆరంభంలో, మిగతా అపొస్తలులు అందరికంటె తాను అల్పుడను అని చెప్పుకున్నాడు (1 కొరింథీ 15:9). ఆ తరువాత నేను మనష్యులందరికంటే కడపటివాడను అని చెప్పాడు (ఎఫెసీ 3:8). ముగింపులో, పాపులందరిలో నేను ప్రముఖుడను అని గుర్తించాడు (1 తిమోతి 1:15). నీవు ఎంత ఎక్కువగా ఎదిగితే నీవు ఇంకా ఎదగవలసి వుందని గుర్తిస్తావు. ఇది ఇలాగే పని చేస్తుంది.

ఉదాహరణకు బిడ్డలు పెంపకం విషయంలో సలహాలివ్వడంలో నేను దిట్ట. ఏ ప్రశ్న అడిగినా దానికి నా దగ్గర జవాబు సిద్ధంగా ఉండెను. నాకు బిడ్డలు కలిగినప్పుడు నాకు బాగా తెలుసు అనుకున్నది ఎంతో కాదు బహు స్వల్పం అని గ్రహించాను. ఎదుగుదల అనుభవం ఆధ్యాత్మికముగా ఈ విషయాన్ని గ్రహించుటకు సహాయపడినది; నాకు జవాబులన్నియు తెలియదు. వాస్తవానికి నా దగ్గర దేనికి జవాబు లేదు, గాని దేవుని దగ్గర వాటన్నింటికి జవాబు వుంది, కాబట్టి ఆయనయందు నమ్మిక యుంచితే చాలు అని తెలుసుకున్నాను.

నా జీవితంలో మిగిలిన కాలంలో కూడా దేవుని చిత్తం నిరంతరం నెరవేరుటకై ఎదురు చూస్తున్నాను. చేయవలసిన పని ఎంతో ఉన్నప్పటికీ, గత సంవత్సరాల కాలం జరిగిన వాటిని ఒకసారి నెమరువేసుకుని ఎక్కడ నన్ను మార్చాడో చూసినట్లయితే,

ఆయన అలాగే భవిష్యత్తులో కూడా చేస్తాడని నాకు తెలుసు. నా జీవితంలో ఇంకా మెరుగుపరచుకోవలసింది మిగిలే ఉంటుంది. కొన్ని విషయాలలో సమూలంగా మారాలి, కొన్నింటిలో గత సంవత్సరాలుగా కొద్ది కొద్దిగా మెరుగుదల కనిపిస్తుంది. ఒక శిల్పి శిల్పాన్ని చెక్కుతున్నట్లు ఉంటుంది ఇది. మొట్టమొదట శిల్పంలో భాగం కాని శిల యొక్క హెచ్చుతగ్గులుగా ఉంటుంది అతి కష్టం మీద చెక్కేస్తాడు. ఆ తరువాత దానికి రూపాన్నిచ్చి, చివరికి మృదువుగా ఉండేలా పాలీష్ చేస్తాడు. సుత్తె, చెకుముఖితో మిగతా భాగాలను కూడా చెక్కి సుందరమైన రూపాన్ని తీర్చిదిద్దుతాడు. ఆ విధంగా దేవుడు నీ జీవితంలో పని చేయడాన్ని చూస్తున్నావా? యేసులా లేని దానిని ఆయన తొలగిస్తాడు, ఎందుకంటే ఆయన సారూప్యంలోకి మనలను మార్చాలనుకుంటున్నాడు. దీనిని గురించి ఆలోచించుము, అప్పుడు ఆయన పనితనాన్ని చూస్తావు. ఆయన నిపుణుడైన శిల్పకారుడు, ఆయన కుమారుని సారూప్యంలోకి నిన్ను మార్చుటకే సంకల్పించాడు. కొన్నిసార్లు ఆయన పనితీరు నెమ్మదిగా, ఇబ్బందికరంగా ఉండవచ్చును గాని రూపుదిద్దుకున్నాక దాని అందమే వేరు (ఫిలి 1:6; రోమా 7:14-19).

**దేవుడు ఏమి ఆశిస్తున్నాడు?** దీనత్వంలో దేవుని మరియు ఆయన ప్రజలను సేవిస్తూ నడిపించాలని దేవుడు కాపరుల నుండి ఆశిస్తున్నాడు.

**దీనిని గురించి ఆలోచించుము:** నీ జీవితంనుండి దేవుడు సహాయాన్ని, కృపను దూరం చేస్తే ఎలాగుంటుంది? ఆయన సహాయం లేకుండా ఆయన కొరకు నీవు ఏమి సాధించగలవు? ఎంత తరచుగా ఆయన సహాయం లేకుండా ఏదో సాధించాలని ప్రయత్నిస్తావు? ఎక్కడ లేదా ఎప్పుడు గర్వం నీ జీవితంలో అతి పెద్ద సమస్యగా మారుతుంది? దానిని గురించి నీవేమి చేయగలవు? విమర్శలకు నీవు ఎలా స్పందిస్తావు? నీకు సవాలు విసిరే వారిపట్ల నీ వైఖరీ ఎలాగుంటుంది?

నీ జీవితంలో ఎక్కడ గర్వం ఉందో యథార్థంగా నీ జీవిత భాగస్వామిని గాని, నీ నిజ స్నేహితునిగాని అడుగుము. నీలోని గర్వాన్ని ఒప్పించి దానినుండి దూరంగా ఉండులాగున నీవు గర్వంతో స్పందించిన ప్రతిసారి నీతో చెప్పుమని వారిని కోరుము.

*గత సంవత్సరం ఏ విషయంలో నీవు ఆధ్యాత్మికంగా ఎదిగావు? ఎందుకు?*

*నీవు ఎదిగేలా సహాయపడుటకు నీకు దేవుడు ఏ విషయంలో పనిచేస్తున్నాడు.?*

*ఇప్పుడు నీ విశ్వాసం విషయంలో సవాలు చేయబడి, పరిపక్వత చెందుటకు ఏ విషయంలో దేవుడు పని చేస్తున్నాడు?.*

# 9. తమ కుటుంబాలకు మొదటిగా సేవ చేయాలని దేవుడు కాపరుల నుండి ఆశిస్తున్నాడు

**ఈ అధ్యాయంలో ముఖ్య తలంపు:** ప్రేమ పూర్వకమై నాయకత్వాన్ని అందించుటకు యేసు మాదిరిని అనుసరిస్తూ, తన పరిచర్యకు ముందు తన భార్యను, బిడ్డలను ఉంచే దైవభక్తి గల వానిగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు

కాపరులు యేసుక్రీస్తు ప్రతినిధులు మనం బోధించే దానికి మన జీవితాలు మాదిరికరంగా ఉండాలి. మనం ప్రజల మధ్య వున్నప్పుడు మన ఏమి మాట్లాడుచున్నామో, ఏమి చేస్తున్నామో, వాటి విషయంలో జాగ్రత్తగా ఉండేందుకు ప్రయత్నిస్తాం. అమెరికాలో కాపరి తన సంఘం విషయంలో తీరిక లేకుండా పనిచేస్తూ, తన భార్య పిల్లలను నిర్లక్ష్యం చేస్తూ ఉంటాడు. కాపరిగా వున్న తమ తండ్రి వారితో సమయం గడుపుటకు తీరిక లేకుండా ఉండుట వలన బిడ్డలు అసలు విశ్వాసం నుండే తొలిగిపోతున్నారు. అనేక మంది కాపరుల భార్యలు ఒంటరితనంతో, అసహనంతో బాధపడుతున్నారు. కాబట్టి వారి భర్తలు ఇతరులను ఉద్ధరించుటకు సమయాన్ని వెచ్చిస్తూ భార్యల విషయంలో నిర్లక్ష్య ధోరణిని అనుసరిస్తున్నారు. అయితే కాపరులు తమ కుటుంబాలను నిర్లక్ష్యం చేయాలని దేవుడు కోరుట లేదు, మన కుటుంబాలకే ప్రథమ ప్రాధాన్యత నివ్వాలని ఆయన మననుండి ఆశిస్తున్నాడు.

**ఎ. నీ భార్యే నీ మొట్టమొదటి గొఱ్ఱె:** కాపరిగా గొఱ్ఱెలను సంరక్షించాలి, నడిపించాలి పోషించాలి ఇది నీ బాధ్యత. మన గొఱ్ఱెలు మన సంఘంలోని ప్రజలే. అయితే నీ ముఖ్యమైన గొఱ్ఱె ఎవరో తెలుసా? అందరికంటె ముందే సంఘానికి వచ్చేది ఎవరో నీకు తెలుసా! ఎక్కువ డబ్బు ఇచ్చే వ్యకి లేదా అధికంగా ఫిర్యాదు చేసేవారు కాదు, నీ భార్యే. ఆమె నీ మొట్టమొదటి గొఱ్ఱె (1 తిమోతి 3:2, 4:5; తీతు 1:6, 2:6; ఎఫెసీ 5:22-23; 1 పేతురు 3:1-7; ఆది 2-23-24).

కాపరి దేవుని పనిలో తీరిక లేకుండా వుండి తమ కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసే శోధనలో తేలికగా పడిపోవచ్చును. ఇతరులకు మనం సహాయం చేసినప్పుడు వారు మనలను గౌరవిస్తారు, మర్యాదగా చూసుకుంటారు. అయితే ఇంటిలో అలా ఎల్లప్పుడు జరుగదు. మనతో వారు కలసి జీవిస్తున్నారు. మనమెలాంటివారమో మన భార్యలకు

తెలుసు. కొన్నిసార్లు కుటుంబాలలో మనం యేసు యొక్క మంచి మాదిరి కాదు. అయినా, మన సంఘ సభ్యులకంటె ఎక్కువగా మన భార్యలకు మన అవసరం ఎంతో ఉంది. నీ భార్యకు అందుబాటులో వున్నది నీవు ఒక్కడివే. నీ జీవితం వెంబడి వుండేది ఆమె. నీ సంఘం నుండి ఇతరులు రావొచ్చు, పోవచ్చునుగాని నీ కొరకు ఆమె ఎల్లప్పుడు ఉంటుంది. ఒకడు మంచి భర్త కాకపోతే, మంచి తండ్రి కాకపోతే వాడు మంచి కాపరికాడు(1 తిమోతి 3:4-5).

సంఘ నాయకులకు కావలసిన అర్హతలను గురించిన పట్టికలో పౌలు కాపరి తన కుటుంభాన్ని భాగుగా ఏలువాడై యుండాలని పేర్కొంటున్నాడు. “ఎవడైనను తన ఇంటి వారిని ఏల నేరకపోయిన యెడల అతడు దేవుని సంఘమును ఎలాగు పాలించును?” (1 తిమో 3:4-5). సంఘానికి నాయకత్వం వహించుటకంటె కుటుంబానికి నాయకత్వం వహించడం కష్టం. యేసువలె మనం మారుటకు బోధించుటకు శిక్షణ ఇచ్చుటకు మన ఇంటిలో సంబంధాలను, విశేషంగా భార్యతో, దేవుడు వాడుకుంటాడు. ప్రేమ, సహనం, త్యాగం లాంటి గుణాలను వివాహంలో నేర్చుకుంటాం.

మనం మన కుటుంబాలతో ఎలా వ్యవహారిస్తామో సంఘంతో కూడా అలాగే వ్యవహరిస్తాం. నీవు నీ కుటుంబంలో యజమానిగా నియంత్రించే వానిగా ఉంటే, భయంతో ఇతరులు చెప్పేదానికి సమ్మతి తెలిపేవాడివైతే సంఘంలో కూడా అలాగే చేస్తావు. సరైనది తెలిసికూడా కాని పరిస్థితులు వికటించినప్పుడు నీవు కోప్పడితే సంఘంతో కూడా అలాగే స్పందిస్తావు.

తన భర్త దేవుని సేవిస్తూ, ఇతరులకు సహాయపడుతూ ఉండగా భార్య ఫిర్యాదు చేయడం చాలా కష్టమే. వ్యాపారంలో తీరిక లేకుండా వుంటే ఆమె నీ బాధ్యతను గుర్తు చేయవచ్చునుగాని నీవు దేవుని సేవలో తీరిక లేకుండా వున్నావు గనుక ఆమె ఫిర్యాదు చేయలేదు. దీనినే అలుసుగా తీసుకొని దేవుడు ఆశించిన దానికంటె అధికంగా సమయాన్ని పరిచర్యలో గడుపుతూ కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తాం. భార్యనే మొట్టమొదటి గొర్రెగా భావించి, కుటుంబానికే మొదటి ప్రాధాన్యత నివ్వాలని దేవుడు ఆశిస్తున్నాడు.

నీ సంఘానికంటే ఎక్కువగా నీ భార్య అతి ప్రాముఖ్యమైన ప్రాధాన్యత అని నీవు నేర్చుకోవాలి. ఇతర భర్తలు తమ భార్యలకు మొదటి ప్రాధాన్యత నిచ్చేలా ఇది ఒక మాదిరిని కనబరుస్తుంది. తమ భార్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని యువకులకు బోధిస్తుంది

కూడాను. అమ్మాయిలు మరియు భార్యలు తమ కాబోయే భర్తల జీవితాలలో మొదటి ప్రాధాన్యతను ఆశించుటకు వీలు కలిగిస్తుంది. మన స్వంత బిడ్డలకు కూడా అది ప్రాముఖ్యమైన మాదిరి కూడాను.

**గుణవతియైన భార్య దొరుకుట ముత్యంకంటె కోరదగినది:** దేవుడు నన్ను చక్కని భార్యతో దీవించాడు. ఆమె లేకపోతే నే నీ స్థితిలో నేడు ఉండేవాడిని కాదు. మా దాంపత్య జీవితంలో ఏండ్లు గడుస్తున్న కొద్దీ ఆమె సుగుణాలను ప్రశంసిస్తూనే ఉన్నాను, ఆమెను బట్టి దేవునికి వందనాలు తెలుపుతూనే ఉన్నాను. నా జీవితంలో, నా పరిచర్యలో తెరవెనుక ఎంతో నమ్మకంగా నాకు తోడు నీడగా ఉంటూ వస్తుంది. నా ఆతృత కంటె ఎక్కువగా ఆమె నమ్మకమైన, లోతైన ప్రార్థన నా జీవితం దేవుని రాజ్యం కొరకు ఎంతో సాధిస్తుంది. నా అతి గొప్ప ప్రార్థన సహాయకురాలు ఆమె.

ఆమె ద్వారా దేవుని బేషరతు ప్రేమను నేను నేర్చుకున్నాను. ఎందుకంటె ఆమెలో ఆమె ద్వారా ఆ ప్రేమ ప్రదర్శింపబడుటను నేను చూశాను. దేవుడు అర్థం చేసుకొని క్షమిస్తాడని నేను గ్రహించాను ఎందుకంటే ఆ విషయాన్ని అనేకసార్లు చూపించింది. ఆమె జీవితంలో దేవుని నాయకత్వాన్ని ఋజువు చేసి చూపించింది. గనుక ఆయన నాయకత్వం మీద నేను నమ్మకం ఉంచగలను.

కొన్నిసార్లు కుటుంబం, భార్య లేకపోతే నేనెంతో పరిచర్యలో దేవుని కొరకు సాధించి ఉండేవాడిని అని అనుకుంటాను. వారు ఎంతో సమయాన్ని తీసుకుంటున్నారు అనుకుంటాను. నా భార్య, పిల్లలు లేకపోతే రాశిపరంగా ఎంతో పరిచర్య చేసేడి వాడిని గాని అది ఎంతో కాలం నిలిచి వుండేది కాదు. నాణ్యత లోపించి ఉండేది. నా భార్య లేకపోతే నెనెప్పుడో భ్రష్ఠడనైయ్యేవాడిని లేదా కుప్పకూలి పోయేవాడిని అని కచ్చితంగా చెప్పగలను.

ఆమె అవసరాలను తీర్చుటకు నెరవేర్చుకోవడం నా పరిచర్యనుండి తొలగిపోవడం కాదు నన్ను పరిపక్వతలోకి నడిపించుట ద్వారా నాకు పుష్టినిస్తుంది. ఆమె కొరకు నేను దేన్ని ఖర్చుపెట్టిన ఎన్నోరెట్లు  నేను తిరిగి పొందాను. నాకంటే మరొకరిని ముందు పెట్టడం అంత తేలికేమికాదు గాని వివాహంలో, పరిచర్యలో అది అత్యవసరమైనది.

నేను జీవితంలో ముఖ్య పాఠము మరియు నా జీవితంలో నేను అనుభవించిన అతి గొప్ప ఆధ్యాత్మిక మరియు ఉద్వేగపరమైన ఎదుగుదల నా వివాహం ద్వారానే.

పరిస్థితులు అంత సాఫీగా లేదా సంపూర్ణంగా లేవు, ఇప్పటికీ లేవు కూడాను. దీనత్వాన్ని, సేవను, క్షమాపణను అంగీకరించుట, ఇతరులను క్షమించుటను మనకు నేర్పించుటకు దేవుడు మన లోటుపాట్లను సంఘర్షణలను వాడుకుంటాడు. ఒక పుస్తకాన్ని నుండి వీటిని నేర్చుకోలేము గాని సేవకుని జీవితం నుండే నేర్చుకోగలం.

విరుద్ధ భావాలు గల ఇద్దరిని తీసుకొని వారిద్దరిని ఏకం చేసినప్పుడు సంఘర్షణ ఉంటుంది. స్త్రీ పురుషులు భిన్నంగా ఉంటారు. వారి వ్యక్తిత్వాలు కూడా తరచుగా వ్యతిరేకంగానే ఉంటాయి. ప్రతి ఒక్కరిలో వున్న క్రియాశీలకంగా వున్న పాప స్వభావాన్ని దానికి కలిపితే సంఘర్షణకు కచ్చితమైన ఫార్ములా సిద్ధమౌతుంది. జీవితంలో గొప్ప పాఠాలు ప్రేమ మరియు ఎదుగుదల నా పరిచర్య ద్వారానే సాధ్యమైనది. కుటుంబంలో పోల్చితే పరిచర్య తేలికే. మంచి భర్త, మంచి తండ్రిగా ఉండుటకంటె మంచి కాపరిగా ఉండుట తేలిక. ఇతరులను మన తేలికగా ప్రభావితం చేయగలం, నా నుండి వారు ఆశించేది తక్కువే, వారిని దూరంగా పెట్ట వచ్చును. అయితే నా భార్య విషయంలో అలా చేయలేను.

అనుదినం ప్రేమలో ఎంతో లోతుగా నిరంతరం ఎదుగుతూ ఉండడం చూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది. ఒకరిని బట్టి ఒకరం ఎంతగా ఆనందిస్తున్నామో, మేమిద్దరం ఎంతగా పెనవేసుకొని పోయామో, మేము కలిపి పంచుకునే మధురస్మృతులు, వీటన్నింటిని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఒకరిని బట్టి ఒకరికి ఎంతో వేదన కలిగినా, అంతకంటె అధికంగా ఆనందాన్ని కూడా అనుభవిస్తాం. నేను ఎదుగుతున్న కొద్దీ, జీవితంలో, పరిచర్యలో ముందుకు సాగుతున్నకొద్దీ, గుణవతియైన భార్య ముత్యము కంటె కోరదగినది అని నేను గ్రహించాను. అలాగే దీనిని చదువుచున్న స్త్రీల విషయంలో మంచి భర్త ముత్యముకంటె కోరదగినవాడు (సామెతలు 31:1012, 30–31; 1 పేతురు 3:7).

**బి. సంఘానికంటె ముందు బిడ్డలు వస్తారు:** ప్రాధాన్యత విషయంలో ముందు నీ భార్య ఆ తరువాత నీ బిడ్డలు వస్తారు. ప్రభువు పని నిమిత్తమైన సరే వారిని నిర్లక్ష్యం చేయకుము. అందరికంటె అధికంగా నీవు వారిని ప్రభావితం చేస్తావు. పరిచర్య కొరకు వారికి శిక్షణ ఇచ్చుటకు వారు నీ శిష్యులు. 7వ అధ్యాయంలో గురువును గూర్చి పేర్కొన్నాం.

ఉపదేశం చేయుటకు నీ బిడ్డలే నీ మొదటి ప్రాధాన్యత మరియు శ్రేష్ఠమైన అవకాశం. తండ్రియొక్క ప్రేమను శ్రద్ధను చూపి వారి అవసరాలను నీవే తీర్చాల్సి వుంది. పరలోక తండ్రి పట్ల వారి అభిప్రాయం భూలోక తండ్రివైన నిన్ను బట్టే వుంటుంది.

నీవు వారితో వ్యవహరించే తీరును బట్టి ఉంటుంది. వారు అంత ప్రధానం కాదు, ఇతర కార్యక్రమాలే ప్రాధాన్యమైనవనే భావన నీకుందని వారిని అనుకోనివ్వొద్దు. అలాంటి అభిప్రాయానికి వారే వస్తే, దేవుడు కూడా అలాంటి వాడు అనే అభిప్రాయానికి వస్తారు. వారితో నీవు వ్యవహరించే తీరునుబట్టి దేవుడెలాంటివాడో వారో అభిప్రాయాన్ని కలిగి వుండేందుకు అవకాశం వుంది. నీవు ఎన్ని పనులను చేయవలసి వచ్చినా, నీ బిడ్డల అవసరాలను తీర్చాలనే దేవుడు నీ నుండి ఆశిస్తున్నాడు.

**పరిచర్యలో నా కుటుంబమే నా ప్రథమ ప్రాధాన్యత:** నేను నా జీవితాన్ని ఒక్కసారి వెనక్కి చూసుకుంటున్నాను, యువకులైన మీకు చాలామందికి నాకున్న ధైర్యం లేదు. నా ఆరుమంది బిడ్డలు పెరిగి పెద్దవారైయ్యారు, వారిలో నలుగురు వారికి వారే పెండ్లి చేసుకున్నారు. వారి జీవితంమీద నా ప్రభావపు ముద్ర పడిపోయింది. వారే నా పరిచర్య సమాజం అని నన్ను ఒప్పించినందుకు నేను ఆయనకు వందనస్థుడను. ఎందరో వచ్చారు, వెళ్లారు గాని నా కుటుంబం నాతోనే ఉండిపోయింది. నా భార్య, నా బిడ్డల మీదికంటె అధిక ప్రభావాన్ని ఇంకెవ్వరి మీద చూపలేదు. చూపలేను కూడాను.

యేసు భూమిమీద ఉన్నప్పుడు మొట్టమొదటి ప్రాధాన్యతను ఇచ్చింది. తన శిష్యుల కుటుంబానికే. జనసమూహాలు కాదు, కార్యక్రమాలు ప్రణాళికలకు కాదు. ఆయన అనుచరులకు వారి అవసరాలకే ప్రథమ ప్రాధాన్యతనిచ్చాడు. వారితో సమాయాన్ని గడుపుటకు జనసమూహాలనుండి దూరంగా వెళ్లేవాడు లేదా వారిని పంపించి వేసేవాడు. నేడు మనం అనుసరించాల్సింది ఆయన మాదిరినే. నీ బిడ్డలలో నిన్ను నీవు కనబరచకోగలవు. మరెవ్వరిలో కాదు. మంచికో, చెడుకో, నీవు వారిని సంపూర్ణంగా ప్రభావితం చేయగలవు. బిడ్డలు మెత్తని మట్టిలాంటి వారు వారిని నీవు ఏ రూపంలోకైనా మార్చగలవు. నీవు వారితో ఉండలేనంత పని వత్తిడిని కలిగి వుంటే, వారిలో ప్రాధాన్యత లేని వారిమనే, తిరస్కరించబడ్డామనే భావన కలుగుతుంది. నీవు వారిని రూపొందిస్తున్నావు అందరికంటె అధికంగా రూపొందిస్తావు,

అమెరికాలో కాపరులు మిషనరీల బిడ్డలు అవిధేయులు, తిరుగుబాటు చేసేవారనే భావన ఉన్నది. అది ఎవరి లోపం? నీవు నీ కుటుంబాన్ని సరిగ్గా ఏలకపోతే ఆయన సంఘాన్ని ఎలా ఏలగలవని దేవుడు తానే సెలవిచ్చాడు. నీ సంఘాన్ని కంటె ఎక్కువగా నీ బిడ్డలకు నీ అవసరం ఉంది. దేవునిపట్ల నీ సేవ విషయంలో, ఇతరుల దృష్టిలో విజయం సాధించాను అనే అహంభావంలో మునిగి, అతి ప్రాముఖ్యమైన దానిని విడిచి

పెట్టడం ఎంతో ఘోరం. ఆయన కొరకు శిష్యులనుగా తయారు చేయుటకు దేవుడు మనకు బిడ్డలను ఇచ్చాడు. వారికంటె మరేది ముఖ్యం కాదు. ఇతర విషయాలకై మన బిడ్డలను నిర్లక్ష్యం చేయుమని ఆయన చెప్పడు. ఆయన దృష్టిలో మన బిడ్డలు ప్రశస్తమైనవారు. వారిని మన సంరక్షణ నిమిత్తం మనకు అప్పగించాడు. వారి కొరకు సమయాన్ని కేటాయించలేనంత పనిని ఆయన మనకు అప్పగించడు. బిడ్డలను నిర్లక్ష్యం చేయడం తప్పుడు ప్రాధాన్యత.

ఇప్పుడు నా బిడ్డలు పెద్దవారైయ్యారు, వారు ప్రభువును సేవిస్తూ, ఆయనను వెంబడించడం చూస్తే నాకెంతో ఆనందం కలుగుతుంది. "నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటె ఎక్కువైన సంతోషము లేదు" (3 యోహాను (4వ) వారిలో ప్రతి ఒక్కరు దేవునికి నమ్మకంగా ఉండుటకు హృదయ పూర్వకంగా సేవించుటకు నేర్చుకున్నారు. దానికి బాధ్యుడను నేనే అని భావించను గాని అందును బట్టి నేనెంతో సంతోషిస్తున్నాను. దేవునికి వారి మధ్య వున్న సంగతి అనేక అంశాలు వాటిలో ఇమిడి వున్నవి గనుక నేనే బాధ్యుడను అనుకోను. సమస్తం ఆయన కృపే. సాధ్యమైనంత వరకు వారిని ప్రేమించి, దేవుని గురించి నేర్పించాను అనే వాస్తవాన్ని బట్టి నేను నిశ్చితంగా వున్నాను. నేను కచ్చితంగా పరిపూర్ణుడను అనుకోను, నాకు సంఘ బాధ్యతలు వున్నవి, వాటికి సమయాన్ని శ్రద్ధను ఇవ్వాలి, అయినా నా బిడ్డలే నా మొదటి ప్రాధాన్యత అని నాకు తెలుసు, వారిని ప్రభువు కొరకు పెంచడంలో నెంతగానో ఆనందించాను. దేవునికే మహిమ కలుగుతుంది. అయితే నేను విచారించదగినట్లు వారు లేరు అనే విషయంలో నెనెల్లప్పుడు వందనస్థుడను. వారు చెప్పినట్లు మరణశయ్యామీద ఉన్న వారెవ్వరు పని చేయుటకు ఎక్కువ సమయాన్ని గడిపితే బాగుండును అనుకోరు, ఇప్పటికి, ఎప్పటికీ నీ కుటుంబమే నీ మొదటి ప్రాధాన్యతగా ఉండేలా శ్రద్ధ తీసుకొనుము (1 తిమోతి 3:4-5; తీతు 1:6; సామెతలు 22:6).

**సి. భర్తల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు:** అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు కెన్నడీ ఒకసారి ఇలా అన్నాడు-"నీ దేశం నీకేమి ఇచ్చిందని అడగక, నీవు నీ దేశం కోసం ఏమి చేయగలవో అని అడుగు." వివాహం విషయంలో ఇది మంచి సలహా. భర్తలారా, మీ భార్యలు మీకేమి చేయాలో అడగకండి; ఆమె కొరకు నీవు ఏమి చేయగలవో ఆలోచించుము".

**భర్తలు తమ భార్యలకు ప్రేమ పూర్వకమైన నాయకత్వాన్ని చూపించాలి:** భర్తలకు దేవుని ముఖ్య ఆజ్ఞ ఏమనగా, వారి భార్యలను భేషరతుగా ప్రేమించాలి (ఎఫెసీ 5:25, 33). అనగా, ఆమె ఏది చేసినా, ఏమి చెప్పినా, ఆమెను ప్రేమిస్తూనే ఉండాలి. యేసు మనపట్ల చూపించిన బేషరతు ప్రేమలా ఉండాలి. భర్తలు తమ కుటుంబాలకు యజమానులుగా ఉండాలి (ఆది 3:16 ; 1 తిమోతి 3:4-5; 1 కొరింథీ 11:3; ఎఫెసీ 5:23). అయితే నడిపింపు ప్రేమతో ఉండాలి. ఇలాంటి నాయకత్వం నియంతృత్వం కాదు. భర్తమాట మాత్రమే నడిచే స్వార్థపూరిత అజామాయిషీకాదు. ప్రేమ పూర్వకమైన నాయకత్వం అనగా, మన భార్యలకు ఏది మంచిదో, ఏది సరైనదో, అది ఎంత కష్టమైనదైన దానిని చేయుట. దేవుడు కోరిన విధంగా భార్యలుగా వారు ఉండుటకు స్త్రీలకు ప్రేమ, భద్రత అవసరముంది. కాబట్టి మన భార్యలను బేషరతుగా త్యాగపూరితంగా ప్రేమించాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు.

| | పురుషుడు | స్త్రీ |
|---|---|---|
| అవసరత | | ప్రేమ, భద్రత |
| విధి | త్యాగపూరిత ప్రేమ | |

**దేవుని దృష్టిలో ఇద్దరూ సమానమే:** పురుషుడు నాయకుడైనంత మాత్రాన స్త్రీ కంటే గొప్పవాడని కాదు. దేవుని దృష్టిలో ఇద్దరు సమానమే (గలతీ 3:28; "పాలివారు" 1 పేతురు 3:7). నీవు ఎవరి దగ్గర పని చేస్తున్నావో అతడు నీ యజమాని. అంత మాత్రానా ఆయన గొప్పవాడని కాదు దాని అర్థం. ఆయన బాధ్యత నీ బాధ్యత కంటె భిన్నమైంది. ఎవరో ఒకరు నాయకత్వం వహించాలి మిగతావారు అనుసరించాలి. అయితే దేవుని దృష్టిలో అందరు సమానులే. పురుషులు, స్త్రీలు అందరూ దేవునికి ముఖ్యమైన వారనే సంగతిని కొంతమందికి గ్రహించుట కష్టం. భర్తలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. నీ భార్య నీకు సమానమైన వ్యక్తి, ఆమె పోషించాల్సిన పాత్ర భిన్నంగా ఉన్నా, ఆమె నీ కంటె తక్కువదేమి కాదు. భార్యల మీద పెత్తనం చెలాయించడం వలన తమకు గౌరవం దక్కుతుందని అభిప్రాయంలో కొంతమంది భర్తలు ఉంటారు. అయితే దేవుని దృష్టిలో ఇలా చూడడం పద్ధతి కాదు. యేసు స్త్రీలను ఎంతో గౌరవించి, పురుషులతో సమానంగా చూశాడు. మనం మన భార్యలను గౌరవించినప్పుడు దేవుడు మనలను గౌరవిస్తాడు.

**భర్త ఎందుకు ప్రేమించే నాయకుడై వుండాలి?** భార్యలుగా, క్రైస్తవ మహిళలుగా వారు ఎదుర్కొనుటకు కావలసిన పునాదిని పదిలపరచుకునేలా మనం ప్రేమ పూర్వకమైన నాయకత్వాన్ని అందించాలి. వారు బలహీనమైన ఘటమని ఎంచి వారిని సన్మానించి, జ్ఞానము చొప్పున కాపురము చేయుడి అని పేతురు చెబుతున్నాడు (1 పేతురు 3:7). అనగా వారి సంరక్షణ బాధ్యత మనదే, వారి కాపరులము మనము. మనకు సహాయకారిగా ఉండు నిమిత్తం వారి సలహాలను స్వీకరించాలనే కఠిన నిర్ణయాన్ని మనం తీసుకోవాలి. మనం అలా చేయకపోతే మన ప్రార్థనలకు అభ్యంతరం కలుగును. మరో మాటల్లో, దేవుడు మనలను ఆశించిన రీతిగా ప్రేమించే నాయకులముగా ఉండకపోతే అది దేవునితో మన సంబంధం మీద ప్రభావం చూపి ఆధ్యాత్మికంగా మనలను ఎదగనీయదు. ప్రేమించే నాయకునిగా ఎలాగు ఉండగలం.? ప్రేమించే నాయకునిగా ఉండుట మనకు ఎంతో ముఖ్యం. ఎందుకనగా దేవుడు ఆశించేది అదే. దీనిని ఎలా సాధించగలమో చూద్దాం.

**ప్రేమపూర్వక నాయకత్వం అనగా క్రీస్తులాంటి చొరవ:** భార్యలను భర్తలు ప్రేమించాలి అని పౌలు చెబుతున్నాడు. "క్రీస్తు సంఘమును ప్రేమించినట్లు" (ఎఫెసీ 5:25). మనము ఆయన ప్రేమకు తగిన వారము కాకపోయిన యేసు తన ప్రేమద్వారా మనలను ప్రేమించాడు. అనేక రీతిల్లో తన ప్రేమను మనపట్ల చూపుటకు ఇంకా ఆయన చొరవ చూపుతూనే ఉన్నాడు. ఆయననుండి మనం దూరమైనప్పటికీ, మన కొరకైన ఆయన ప్రేమ నిస్వార్థమైనది, సాత్వీకంతో కూడినది మరియు త్యాగ పూరితమైనది (ఫిలిప్పీ 2:5-8).

**ప్రేమ పూర్వక నాయకత్వం అనగా ఆత్మ త్యాగము:** యేసు సంఘాన్ని ప్రేమించుట మాత్రమేగాక దాని కొరకు తన ప్రాణాన్ని పెట్టాడు (ఎఫెసీ 5:25). తన వధువైన సంఘం నిమిత్తం సమస్తాన్ని త్యాగం చేశాడు. భర్తలముగా మనం కొన్నిసార్లు స్వార్థంతోను, అహంభావంతోను వ్యవహరిస్తాం. మన గురించే ముందు ఆలోచించి, భార్యలు మనకు సేవ చేయాలని ఆశిస్తాం. మన అవసరాలను తీర్చే విధంగా ఆమె నడవకపోతే ఫిర్యాదు చేస్తాం. మన పట్ల యేసు ఈ విధంగా వ్యవహరించ లేదు. మనం కూడా భార్యల పట్ల అలాగు వ్యవహరించకూడదు. ఆయన మనలను ప్రేమించాడు. గనుక మనకోసం సమస్తాన్ని త్యాగం చేశాడు. వారి కొరకు మన సౌఖ్యాలను ఎలాగు త్యాగం చేశామో దానిని బట్టి వారి పట్ల మన ప్రేమను చూపించగలం. మనకోసము ఆయన సమస్తాన్ని త్యాగం చేశాడు మన భార్యలను ప్రేమించుటలో మనం అలాంటి మాదిరినే అనుసరించాలి.

పురుషులారా, మీ భార్యల కోసం చనిపోవుటకు మీరు సిద్ధంగా ఉన్నరా? నీ స్వంత అవసరాలకంటె ఆమె అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, నీకంటె ఆమెకు విలువనిస్తూ, అనుదినం చనిపోవుటకు సిద్ధంగా ఉన్నావా? మన యేసువలె మారాలంటే అలాగు ఉండాలని దేవుడు మన నుండి ఆశిస్తున్నాడు.

**ప్రేమ పూర్వకమైన నాయకత్వం అనగా సేవించుట ద్వారా నడిపించుట:** కాపరులు సేవకులుగా ఉండాలని 8వ అధ్యాయంలో మనం చూశాము (లూకా 22:25-20; మత్తయి 20:26-28). నీ భార్యే నీ మొట్టమొదటి గొఱ్ఱె అయితే నీవు సేవించాల్సిన మొదటి వ్యక్తి ఆమే. ప్రేమ పూర్వకంగా ఆమెకు సేవ చేయాలి. ఏదో చేయాలని కాదు. నీవు గౌరవం పొందుటకు కాదు గాని నీ భార్యకు గౌరవం దక్కేలా సేవ చేయాలి. సేవించుట అనగా ఏది సరైనదో, మనుష్యులు ఏమనుకున్నసరే దానిని చేయుట. యేసు మన కొరకు సిలువ మరణాన్ని భరించి మన పాపాలకు వెల చెల్లించుట ద్వారా తన గౌరవాన్ని పణంగా పెట్టాడు. మన భార్యలను సేవించుటకు సమస్తాన్ని త్యాగం చేయుటకే మనం పిలువబడ్డాం.

అనగా ఏఏ విషయాలలో మన సహాయము అవసరమో దానిని అందించుట, వారిలో మాట్లాడేందుకు, వారు చెప్పేది వినేందుకు సమయాన్ని కేటాయించాలి. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మనతో చెప్పుటకు జంక వద్దనే భరోసాను ఇవ్వాలి. ఎప్పుడు మన అవసరాలను, పరిచర్యను అవసరాలను తీర్చుటకే వారున్నారని భావించకుండా వారి స్వంత అవసరాలను కూడా మనం పరిగణలోకి తీసుకోవాలి.

మన ప్రేమను గౌరవాన్ని వారికి చూపించుట ద్వారా మనం వారిని సేవిస్తాం. బంధువులనుండి, సంఘంలోని ప్రజలనుండి, మన స్వంత బిడ్డలనుండి విమర్శలను ఎదర్కోకుండా కాపాడాలి. వారికి ఏఏ విషయాలు ఆనందాన్నిస్తాయో కనుగొని వాటిని వారికి సాధ్యమైనంత వరకు కల్పించుటకు కృషి చేయాలి. ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని వినోదాన్ని అందించేందుకు సమయాన్ని కెటాయించాలి. మరో మాటలో, యేసు మనలను ఏ విధంగా సేవిస్తున్నాడో ఆ విధంగా వారిని సేవించాలి. యేసు తన శిష్యుల పాదాలను కడిగిన తరువాత మీరు వెళ్లి అలాగు చేయుటకు వారితో చెప్పెను (యోహాను 13:14). మనం మన భార్యలను సేవించినప్పుడు వారి పాదాలను కడుగుతాము. ఇలా చేయడానికి చాలా సమయం పడుతుందనకుంటాం గాని, అలాగే చేయాలని దేవుడు మన నుండి

ఆశిస్తున్నాడు. దేవుడు మనందరికి రోజు 24 గంటలనే ఇచ్చాడు. అయితే చేయుటకు 25 గంటల పనిని ఇవ్వలేదు. మనకు చేయుటకు సమయం లేనంత పనిని ఆయన అప్పగించడు. సమస్య ఏమిటంటే, దేవుడు మననుండి ఆశించే వాటిని చేయకుండా మిగతా వాటిని చేయుటలో మనం తీరిక లేకుండా వుంటాం. మన భార్యలను సేవించుట ద్వారా ప్రేమ పూర్వకమైన నాయకత్వాన్ని అందించగలం.

**ప్రేమపూర్వకమైన నాయకత్వం అనగా భేషరతు ప్రేమను చూపించుట:** మనలను మనం బేషరతుగా ప్రేమించుకుంటాం. మనమేదైనా తప్పు చేస్తే కొంతసేపు బాధపడి ఆ తరువాత మరిచిపోతాం. మనమేమి చేసిన మనలను మనం అంగీకరిస్తాం. మన భార్యలను కూడా అలాగే ప్రేమించాలి (ఎఫెసీ 5:33). అంత మాత్రానా మన భార్యల లోటుపాట్లను పట్టించుకోకూడదని కాదు. మీ భార్యలను ఎల్లప్పుడు ఇష్టపడు అని దేవుడు ఆజ్ఞాపించలేదు. ఎందుకంటే కొన్నిసార్లు వారు చేసేది మనకు ఇష్టం ఉండదు. అయితే, ఎల్లప్పుడు వారిని ప్రేమించుడి అని చెబుతున్నాడు. మనం చేసేది ఎల్లప్పుడు ఆయన ఇష్టపడడు గాని ఆయన మనలను ఎప్పుడు ప్రేమిస్తూనే ఉన్నాడు. బేషరతుగా ప్రేమించుట అనగా ఇతర స్త్రీలతో గాని, మన తల్లితో గాని భార్యను పోల్చకూడదు. మనలను ఇతర పురుషులతో పోల్చి చెబితే ఇష్టముండదు గదా! ఇతర స్త్రీల రంగు, రూపుతో, వంట వార్పుతో పోల్చకూడదు. యేసు మనలను ప్రేమించిన విధంగా బేషరతుగా ఉన్నది ఉన్నట్లుగా ఆమెను ప్రేమించాలి. బేషరతుగా ప్రేమించుట అనగా మనవలె ఆమె ఆలోచించాలి, నడుచుకోవాలి అని ఆశించకూడదు. పురుషులకంటె స్త్రీలు భిన్నమైనవారు (బలహీనమైన ఘటాలు 1 పేతురు 3:7) వారి అవసరాలు, విశేషంగా ఉద్వేగపరమైనవి, భిన్నంగా ఉంటాయి. నీవు భావించినట్లే ఆమె కూడా భావించాలని ఆశించకూడదు. ఆమె స్వభావాన్ని ఎరిగి ప్రవర్తించాలి. ప్రేమ పూర్వకమైన నాయకత్వం అనగా ఆమె అభిప్రాయాన్ని మన్నించుట.

మీ భార్యల మాటను మన్నించండి అని పేతురు ఆజ్ఞాపిస్తున్నాడు (1 పేతురు 3:7) నీవు ఆమె మాటను మన్నిస్తున్నావని నీ భార్య చెప్పగలదా? నీవు వివాహం అయినప్పటికంటె ఎక్కువ లేదా తక్కువగా మన్నించుచున్నావా? ఆమె మాటను గౌరవించుటకు నీవేమి చేయాలని ఆమె కోరుతుంది? మన్నించుట అనగా ఆమె చెప్పే మాటకు కూడా విలువ నిచ్చుట, ఆమె అవసరాలకు కూడా మన అవసరాలకు విలువ

నిచ్చినట్లే ఇచ్చుట. అనుదినం ఆమె కొరకు ప్రార్థించుట, ఆమెను బాగా ప్రేమించేలా అర్థం చేసుకునేలా సహాయం చేయుమని ప్రార్థించాలి. ఆమె చెప్పేదానికి ఎలాంటి అడ్డంకి చెప్పకుండా వినాలి. ఆమెతో వ్యవహరించేటప్పుడు సున్నితంగా ఉండాలి. ఏదైనా పొరపాటును సవరించాల్సి వస్తే మృదువుగా చేయాలి. "సత్యాన్ని ప్రేమతో చెప్పాలి" (ఎఫెసీ 4:15). నిన్ను ఎవరైన సంస్కరించేటప్పుడు ఎలాంటి స్వరంతో మాట్లాడితే బాగుంటుందో అలాగే మందలించాలి. మన్నించుట అంటే నీ నిరాశలను ఆశాభంగాన్ని ఆమెమీద చూపకూడదు. ఆమె తాహతుకు మించినది చేయాలని ఆశింపకూడదు. మన్నించుట అంటే, ఆమె చేసిన దానికి వందనాలు చెప్పి, ప్రశంసల వర్షాన్ని కురిపించి ప్రోత్సాహించాలి. నీ వివాహం అందంగా తయారగుటకు, మీ ప్రేమ దృఢంగా లోతుగా ఎదుగుటకు సాధ్యమైనంత కృషి చేయుము.

**ప్రేమ పూర్వకమైన నాయకత్వం అనగా గౌరవించడం:** గౌరవంగా తమ భార్యలను చూసుకోవాలని భర్తలకు పేతురు చెబుతున్నాడు (1 పేతురు 3:7). ఇది మన్నించుటవలె వున్నా, దానికి మరో ఆలోచన కలుపబడింది, అదేమిటంటే ఆమెను గురించి గొప్పగా చెప్పుకోవడం. ఆమె జీవితం నీ చుట్టూ తిరుగుతుంది, ఆమె చుట్టూ కాదు. ఆమె మంచి భార్యగా ఉండుటకు ప్రయత్నిస్తుందా? ఆమె నిన్ను ప్రేమించి, నీ జీవితాన్ని ఆనందమయం చేయాలని ప్రయత్నిస్తుందా? నీ బిడ్డలకు ఆమె ఒక ప్రేమించే, మంచి తల్లిగా ఉంటుందా? నీ పరిచర్యలో ఆమె నీకు సహాయం చేస్తుందా? ఆమె నీ కొరకు నీతో ప్రార్థిస్తుందా? ఆమె లేకుంటే నీ జీవితం ఏ విధంగా ఉండేది? ఈ ప్రశ్నలకు నీవు జవాబివ్వగల్గితే ఆమె ఎలాంటిదో, ఆమె ఏమి చేస్తుందో తెలుసుకుని ప్రశంసించుటకు సహాయకరంగా ఉంటుంది.

జీవితంలో చేసే ప్రతి పనిని బట్టి నీవు ఆమెను గౌరవిస్తావా? అలాగైతే, ఆమె జీవితాన్ని బట్టి, నిన్ను ఇతరులను సేవించే విధానాన్ని బట్టి గౌరవిస్తున్నాను అని ఆమెతో చెప్పావా? ఎప్పుడైనా అలా చెప్పడమే గౌరవాన్ని చూపించడం.

ఆమె సమయాన్ని, భావాల్ని గౌరవిస్తావా? ఆమె బాధపడుతున్నప్పుడు, ఇబ్బందులలో పోరాడుతున్నప్పుడు సున్నితంగా వ్యవహరిస్తున్నావా? ఆమె సలహాలను సూచనలను స్వీకరిస్తున్నావా? ఏ భర్తయైతే భార్య సూచనలను సలహాలను స్వీకరించకుండా నిర్లక్ష్యం చేస్తాడో వాడు మూర్ఖుడు. ఎందుకంటె పురుషులలో లేని జ్ఞాన వివేచన స్త్రీలలో ఉంటుంది. ఆమెయందు నీవు నమ్మిక యుంచుతావా? గౌరవ ప్రధానంగా ఉండుటకు

ఇవన్ని మార్గాలు.

**అబ్రాహాము, శారాల మాదిరి:** ఆదికాండం 11:27–30లో మనం అబ్రాహాము వెళ్ళుటకు శారాలను మొదట కలిసినప్పుడు వారి సంబంధంలో ఏ తప్పు లేదనిపిస్తుంది. వాస్తవానికి సామానులు సర్ది, బయలుదేరమని శారాతో అబ్రాహాము చెప్పినప్పుడు తన గృహాన్ని విడిచి, తెలియని దేశానికి శారా ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు (ఆది 12:1–5). అబ్రాహాము శారా యజమానుడని పిలుచుచు అతనికి పూర్తిగా లోబడి యుండెను అని పేతురు చెబుతున్నప్పుడు ఈ విషయాన్ని మనస్సులో పెట్టుకొని ఉండవచ్చును (1 పేతురు 3:1–6). అయితే ఆ తరువాత సమస్యలు తలెత్తాయి.

వారు వాగ్ధాన దేశానికి రాగానే అక్కడ కరువు వచ్చింది. దేవునియందు నమ్మిక యుంచి నిలకడగా ఉండే బదులు అబ్రాహాము తన చేతుల్లోకి సమస్యను తీసుకొని ఒక ఆలోచన చేశాడు.  తమను పోషించుకునేందుకు ఐగుప్త దేశానికి వలస వెళ్లారు. అయితే శారా అరవైయేండ్లు వయస్సులో కూడా ఎంతో అందంగా ఉండెను. ఫరో రాజు గనుక ఆమెను చూస్తే, తనను చంపి శారాను తన రాణి వాసులలో ఒకతెగ చేసుకుంటాడని అబ్రాహాము భయపడ్డాడు. అందుకని శారా తన సహోదరి అని చెప్పాడు (ఆది 12:10–20). ఈ విషయంలో శారా ఏమనుకొనివుంటుంది? అబ్రాహాము శారాను కాపాడేందుకు త్యాగం చేయాల్సింది పోయి శారా అబ్రాహాం కొరకు త్యాగం చేసింది (ఎఫెసీ 5:22–23). ఆమె అతని గురించి శ్రద్ధ కనబరిచింది భార్యను పణంగా పెట్టి తన ప్రాణాన్ని కాపాడుకునేందుకు అబ్రాహాము ప్రయత్నించాడు. తన ప్రేమలో సంరక్షింపబడి, భద్రంగా ఉండాలనేది స్త్రీ కోరిక శారాకు అలాంటి యోగం లేదు. కాబట్టి అబ్రాహాముకు తనకు మధ్య గోడను కట్టింది. ఇంకా ఆమె సమస్తాన్ని నియంత్రించే దేవునికి లోబడి నమ్మకముంచాల్సింది.

వారి భర్తలకు వారు లోబడుచున్నప్పుడు వాస్తవానికి లోబడుచున్నది దేవునికే అని నేడు అనేకమంది స్త్రీలు గ్రహించరు. నేను శారా పాపాన్ని సమర్థించుట లేదు. భార్య అవసరానికి ప్రాధాన్యత నివ్వకపోతే, ఆమె సురక్షితంగా ఉంది, భద్రంగా ఉందనే భావనను కలిగించకపోతే ఏమి జరుగుతుందో నేను చెప్పాలనుకుంటున్నాను.

ఇది అబ్రాహాం విషయంలో ఒక్కసారే జరిగిందా? నేను అలా అనుకోను. ఇరవై సంవత్సరాల తరువాత దేవుడు పునఃపరీక్షపెట్టినప్పుడు మళ్లీ ఇలాగే జరిగింది. ఈసారి

గెరారు పారిపోయారు. అయితే ముందుసారిలాగే జరిగింది (ఆది 20:1-8). వాస్తవానికి అతని కుమారుడైన ఇస్సాకు తన భార్యయైన రెబెక్కా సంబంధంలో ఇదే మాదిరి కొనసాగింది (ఆది 27:5-13). యాకోబు (ఆది 30:1-3) జీవితంలో అదే మాదిరి అని నేను అనుకుంటాను. తన విషయంలో కూడ భార్య అవసరాన్ని ముందు పెట్టక, తన అవసరాన్నే ముందు పెట్టినప్పుడు, తనకంటే ఆమె ప్రశస్తమైనదని భావించినప్పుడు స్త్రీ సమస్యను తన చేతిలోకి తీసుకుంటుంది. శారా అలాగే చేసింది. దురదృష్టవశాత్తు తన కుమారుడైన ఇస్సాకు కూడా రిబ్కా తన సోదరి అని చెప్పి తన్నుతాను కాపాడుకున్నాడు.

సంరక్షణార్థం ఆమె సమస్యను తన చేతిల్లోకి తీసుకుంది (అబ్రాహాము వారిని ఐగుప్తునకు నడిపించినప్పుడు చేసినట్లు). హాగరుతో నీవు పొమ్ము, ఆమె వలన నాకు సంతానం కలుగవచ్చును అని శారా అబ్రాహాముతో అంది (ఆది 16:1-3). ఆ తరువాత హాగరును బట్టి శారా అసూయ చెంది, అబ్రాహాముతో హాగరును వెళ్లగొట్టమని చెప్పింది (ఆది 16:4-6). రాబోయే కుమారుని గురించి దేవుని ప్రవచనాన్ని బట్టి నవ్వేంతగా ఆమె కఠినురాలై జీవితం మీద విరక్తితో నిండిపోయింది (ఆది 18:9-10. ఇస్సాకు పుట్టగానే తన కుమారుని, తన భర్త తీర్చలేని అవసరాలను తీర్చేందుకు వాడుకుంది. ప్రాముఖ్యమైన దానిగా భావించడం; అవసరమైనదిగా, సంతృప్తి చెందనదిగా (ఆది 21:1-7), బలమైన స్త్రీకి లోబడి ఉండేలా ఇది బోధించింది ఈ విధానమే తన కుమారుడైన యాకోబుకు అందించాడు.

ఇశ్మాయేలును పంపి వేయమని కూడా శారా అబ్రాహాముతో చెప్పింది (ఆది 21:8-13). వీటన్నింటిని బట్టి దేవుడు అబ్రాహాము జీవితం పనిచేయుట ఆరంభించినప్పుడు, తన కుమారుని తీసుకొని బలిగా అర్పించమని దేవుడు చెప్పినప్పుడు ఆ విషయాన్ని తన భార్యయైన శారాతో అబ్రాహాము చెప్పలేదు. అబ్రాహాము తనకు ప్రాధాన్యత ఇచ్చుట నుండి ఆరంభమైన సంబంధంలోని విషయం ఎంత వరకు విస్తరించిందో చూడండి. దీనిని నుండి పురుషుడు ఎంతో నేర్చుకోవచ్చును. నీ భార్యను శారాతో పోల్చుకోగలను అని అనుకుంటున్నావా? నీవే ముందు వున్నావు నేను కాదని ఆమె భావిస్తుందా? సవరించుకొనుటకు ఆలస్యమైందని అనుకోకూడదు. నీవు ఆమె నమ్మకాన్ని, గౌరవాన్ని పొందేలా ఆమె అవసరాలకు ప్రాధన్యత నిమ్ము. మన వివాహాలకు పురుషున్నే బాధ్యునిగా దేవుడు ఎంచుతాడు. అబ్రాహాము నుండి నేర్చుకొనుము.

**యోసేపు మరియల మాదిరి:** సంబంధాన్ని అబ్రాహాము శారా సంబంధాల వలె ఉండవు.

యోసేపు మరియ సంబంధం అందుకు భిన్నంగా ఉంది. యోసేపు మరియకు ప్రాధాన్యతనిచ్చాడు. ఆమె గర్భవతియని తెలిసినప్పుడు వారు ఇంకా వివాహం చేసుకోలేదు. కేవలం ప్రధానం చేసుకున్నారు గనుక పరిత్యజించవచ్చును. ఆ విధంగా తన పరువును కాపాడుకొని ఉండొచ్చు. మరికొందరు అంటారు, ఆమెను రాళ్లతో కొట్టించి శపించ వచ్చును. మరియయే గర్భాన్ని బట్టి పూర్తి బాధ్యతలు, శిక్షను అనుభవించాల్సి వచ్చేది. మంచి యూదుడు అలాగే చేసేవాడు అంటే ద్రోహం చేసిందని యోసేపు ఎంతో మదనపడి ఉండొచ్చును. అయినా ఆమె మీద కోపగించుకోలేదు, పగ తీర్చుకోవాలనుకోలేదు. ధర్మశాస్త్రం ప్రకారం ఆమెను అతడు పెండ్లి చేసుకోజాలడు గాని ఆమెను నొప్పించకుండా విడనాడాలనుకున్నాడు. తన అహం, గౌరవం, ఆర్థికపరమైన ప్రయోజనాన్ని పణంగాపెట్టి ఆమెను కాపాడాలనే సంకల్పించాడు (మత్తయి 1:18-25). మరొకరి బిడ్డను మోస్తున్న స్త్రీని పెండ్లి చేసుకున్నాడని జీవితాంతం ప్రజలు అతని హేళన చేస్తుండడం భరించాల్సి వుంది. (యోహాను 8:41 రోమా సైనికుడొకడు మరియ గర్భం దాల్చడానికి కారకుడు అన్నట్లు సూచిస్తుంది). ఈ రకమైన ప్రేమ, త్యాగపూరిత సంరక్షణకు మరియ ఏ విధంగా స్పందించిందని నీవనుకుంటావు? తన కుమారుని పెంచుటకు దేవుడు యోసేపులాంటి వాడిని ఎంచుకున్నాడనుటలో ఆశ్చర్యం లేదు.

యోసేపు మరియకు, ఆమె అవసరాలకు మొదట ప్రాధాన్యత ఇచ్చినట్లు మనం చూస్తాము (లూకా 2:1-20). ఆమె గర్భవతియైనప్పటికి యోసేపుతో బెత్లేహేము వెళ్లుటకు సిద్ధపడింది, ఇందులో ఆశ్చర్యం లేదు. యోసేపు ద్వారా మరియద్వారా కాదు దేవుడు మధ్య రాత్రి వేళ జ్ఞానులతో రోజంతా గడిపాక, మధ్యరాత్రి వేళ, ఐగుప్తుకు వెళ్లమని చెప్పినప్పుడు వెంటనే లోబడిందనుటలో ఆశ్చర్యం లేదు. ఆ తరువాత నజరేతుకు తిరిగి రావడం జరిగింది (మత్తయి 2:13-23). బైబిలు అంతటిలో యోసేపు నీతిమంతుడని, నేడు భర్తలందరికి మంచి మాదిరని నాకు అనిపిస్తుంది. అబ్రాహాముతో పోల్చితే ఎంతో భిన్నంగా ఉంటారు. అదే విధంగా శారా కూడా మరియకు ఎంతో భిన్నంగా ఉంది.

నీవు ఎవరివలె ఉన్నావు? నీ భార్య మరియవలె ఉందా లేదా శారావలె ఉందా? ఆమె ఒకవేళ శారాలా వుంటే నీ యందు నమ్మకంతో భద్రంగా ఉన్నాననే భావన కలుగుటకు నీవు చేయాల్సిందేమిటి? ఒకవేళ ఆమె మరియవలె ఉంటే గొప్ప విషయమే! అయితే దీనికంతటికి కారణం నేనే అని చెప్పుకోకముందు ఒక నిముషము, నీ త్యాగపూరిత ప్రేమ, సంరక్షణను బట్టి ఆమె మరియవలె ఉందా లేదా నీవు ఎలా ఆమెతో వ్యవహరించిన

దేవునియందు నమ్మిక యుంచి ఆ విధంగా ప్రవర్తిస్తుందా? ఆలోచించాల్సిన ముఖ్యమైన సంగతులు ఇవి, ఇలాంటి వాటిని మనం సహజంగా తప్పించుకుంటాం. దేవుడు మనలను కోరిన విధంగా భర్తలుగా ఉండాలంటే, ఈ ప్రశ్నకు బదులివ్వాల్సిందే, వాటికోసం కృషి చేయాల్సిందే. నీ ప్రేమలో నీ భార్య భద్రంగా ఉన్నానని భావించుటకు నీవేమి చేయాల్సి వుంది? ఆమెపట్ల నీ ప్రేమను ఏవిధంగా చూపించగలవు? కఠినమైన పనినుండి, ఇంట, బయట విమర్శల నుండి, గౌరవించలేని బిడ్డలనుండి మోయలేని బాధ్యతలనుండి మరియు ఇతర విషయాల నుండి ఆమెను కాపాడుటకు నీవేమి చేయగలవు. మరియలాంటి భార్యను కలిగి వుండేందుకు ప్రతి ఒక్కరు ఇష్టపడతారు. అది సాధ్యమే అయితే ముందు మనం యోసేపులాంటివారము కావాలి! స్త్రీ కేవలం స్పందిస్తుంది. ఆమెను ప్రేమతోను, గౌరవంతోను చూసుకుంటే ఆమె నిన్ను కూడ అలాగే చూసుకుంటుంది. కోపాన్ని, తాపాన్ని చూపిస్తే ఆమె కూడా అలాగే స్పందిస్తుంది. యేసు మనలను మొదట ప్రేమించుటకు చొరువ చూపినట్లు మనం మన భార్యలను ప్రేమించుటకు ముందు చొరువ చూపాలి. మనం యేసు పట్ల ప్రేమ పూర్వకంగా స్పందించామో అలాగే భార్యలు కూడా ప్రేమ పూర్వకంగా స్పందించి ప్రేమపూర్వకమైన నాయకత్వం క్రింద భద్రంగా ఉంటారు. ఆయన మనలను ఏ విధంగా చూసుకుంటున్నాడో ఆ విధంగా మనం మన భార్యలను చూసుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు. అప్పుడు వారు ప్రేమతో స్పందిస్తారు. మనం దేవుని పట్ల స్పందించినట్లు గుర్తుంచుకోండి, “భార్య దొరికిన వానికి మేలు దొరికెను. అట్టి వాడు యెహోవా వలన అనుగ్రహము పొందినవాడు” (సామె 18:22), గుణవతియైన భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యము కంటె అమూల్యమైనది” (సామెతలు 31:-10). “నీ భార్య నీకేమి చేస్తుందని అడుగక నీవు నీ భార్య కొరకు ఏమి చేయగలవు అని అడుగుము.”

**డి. భార్యల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడు:** (పురుషులారా, నీవు ఈ భాగాన్ని చదివాక నీ భార్యలకు చదువమని వారికివ్వండి భర్తలనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో ఆ భాగాన్ని కూడా వారిని చదవమనండి. నీ కొరకు ప్రార్థించేందుకు మరియు నీవు ఏఏ విషయాలలో తప్పిపోతున్నావో వాటికి నిన్ను జవాబుదారిని చేయునట్లు అది ఉపయోగపడుతుంది).

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ మాటలు– "ఈ దేశము నీకేమి చేసిందని కాక దేశం కోసం నీవు ఏమి చేయగలవు అని అడుగుము"–భార్యలకు, భర్తలకు వర్తిస్తాయి. స్త్రీలారా, మీ భర్తలు మీకు ఏమి చేయాలో వాటిని గురించే ఆలోచించకండి, దానికి బదులు, భర్తల కొరకు మీరేమి చేయగలరో ఆలోచించండి. నీ భర్త నీకు సేవ చేయాల్సిందే. అదే విధంగా నీవు నీ భర్తకు సేవ చేయాల్సిందే. ఒకనినొకరు సేవ చేసుకోవాలి (ఎఫెసీ 5:21).

**భార్యలు తమ భర్తలకు లోబడాలి:** భర్త ప్రేమించే నాయకుడుగా ఉండాలని దేవుడు అజ్ఞాపించాడు. అదేవిధంగా, భర్తలకు, భార్యలు లోబడాలి అని కూడా అజ్ఞాపించాడు. (ఎఫెసీ 5:22–21; 1 పేతురు 3:1–5). లోబడుట అనగా అధికారానికి స్పందించుట అని అర్థం. స్త్రీ స్పందిస్తుంది ఆమెతో ప్రేమతో వ్యవహరిస్తే ప్రేమను చూపుతుంది. కఠినంగా వ్యవహారిస్తే, మొండితనంలో స్పందిస్తుంది. "స్త్రీలారా, ప్రభువుకు వలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి" (ఎఫెసీ 5:22) అని పౌలు వ్రాస్తున్నాడు. దేవుడు పురుషుని నాయకత్వం వహించుటకు సృజించాడు, ఆ పనినే చేయాలని ఆజ్ఞాపిస్తున్నాడు. అలా చేయాలంటే స్త్రీ పురుషునికి అనుమతినివ్వాలి. అందుకే ఆమె లోబడాలని ఆజ్ఞాపించబడింది. స్త్రీలకు ప్రేమ మరియు భద్రత అవసరం ఉంది. అందుకే త్యాగపూరిత తమ భార్యలను ప్రేమించమని భర్తలకు ఆజ్ఞాపించాడు. దాని వివరించుటకు ఈ క్రింది ఏర్పాటు చేయబడింది.

| | పురుషుడు | స్త్రీ |
|---|---|---|
| అవసరత | నాయకత్వం, సమకూర్చు | ప్రేమ, భద్రత |
| విధి | త్యాగపూరితప్రేమ | లోబడుట, గౌరవించుట |

దేవుడు ఆదామును సృజించినప్పుడు, అసంపూర్ణముగా ఉండెను. జంతువులకు తోడు ఉండెను గాని తనకు లేదని ఆదాము చూశాడు. అతనికి మరొకరి తోడు అవసరం ఉండెను. అందుకే దేవుడు సాటియైన సహాయకురాలిగా హవ్వను సృజించాడు (ఆది 2:18). సాటిమైన అనగా ఖాళీని పూరించేది అని అర్థం. స్త్రీ లేకుండా పురుషుడు అసంపూర్ణుడు. పురుషుడులో వున్న ఖాళీని స్త్రీ పూరిస్తుంది. స్త్రీలోని ఖాళీ పురుషుడు పూరిస్తాడు. ఇద్దరం కలిస్తేనే పరిపూర్ణత. భార్య విధి కేవలం ఇంటిని శుభ్రపరచి, భోజనం

సిద్ధపరచుటే కాదు. అంతకంటే విలువైన బాధ్యత ఆమెకుంది. అదేమనగా, పురుషులు హృదయంలో వున్న ఖాళీని పూరించుట.

దేవుడు పురుషుని, స్త్రీని భిన్నంగా సృజించెను చాలామంది పురుషులు హేతుబద్ధంగా ఆలోచించేవారు, జీవితంలో ఏదో సాధించాలనే పట్టుదల గలిగి వుంటారు. చాలామంది స్త్రీలు ఉద్వేగాల మీద ఆధారపడి, సంబంధాలకే ప్రాధాన్యతనిస్తారు. పురుషులు ఏదో సాధించాలని కృషిచేస్తూ కాలం గడుపుతారు గాని స్త్రీలు ఇతరులతో సమయం గడుపుతూ ఆనందిస్తారు. పురుషులకంటె స్త్రీలు అధికంగా మాట్లాడుతారు, ఎందుకంటే వారు సంబంధాలను భావాలను మాటల ద్వారా పెంపొందించుకుంటారు. వారి భావాలను ఇతరులకు తేలికగా వ్యక్తపరుస్తారు. పురుషులు ఇలా చేయరు. వారు ఎంతో హుందాతనాన్ని ప్రదర్శిస్తారు. పురుషులు నాయకత్వాన్ని సమకూర్చుటకు అందించుటకే సృజింపబడ్డారు. ఈ విషయంలో వారు బాగా రాణిస్తారు. ఇతరుల భావాలపట్ల అవసరాలపట్ల  స్త్రీలంతా సున్నితత్వాన్ని ప్రదర్శించరు. ఈ విషయంలో స్త్రీలు బాగా రాణిస్తారు. స్త్రీలు సహజమైన తల్లులు. దేవుడు వారికి భిన్నమైన పాత్రలను ఇచ్చినప్పటికీ ఆయన దృష్టిలో స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమే. కుటుంబాన్ని నడిపించుటకు పురుషుడు హేతుబద్ధంగా ఆలోచిస్తాడు. స్త్రీ చుట్టూ వున్న వారి అవసరాలను గుర్తించి వారికి సహాయం చేస్తుంది. పురుషులలో స్త్రీలలో వుండే మృదుత్వము మరియు ప్రేమ లోపిస్తుంది. అదే విధంగా స్త్రీలను సంరక్షించాలి, నడిపించాలనే కోరిక లోపిస్తుంది. దేవుడు  ఇద్దరిని వారి పాత్రలకు తగట్టు సృజించాడు. కాబట్టి పురుషుని ఖాళీని స్త్రీ పూరించాలని దేవుడు చెప్పినప్పుడు అతని జీవితంలోకి ఆ స్త్రీ తీసుకొని  వచ్చే ప్రేమ, ఉద్వేగాలను సున్నితంగా కోమలత్వాన్ని మరియు తల్లి నైపుణ్యాన్ని గూర్చి ఆయన మాట్లాడుచున్నాడు (తీతు 2:3-5). ఆమె ఆ ఖాళీలను పూరిస్తుంది. అయితే ఆమె నాయకురాలు కాదు. సంరక్షించే, నడిపించే బాధ్యత భర్తది. ఆమె ఖాళీ స్థలాలు అవి వాటిని అతడు నింపాలి. నడిపింపు ద్వారా అతడు ఆమె ఖాళీని పూరించునట్లు స్త్రీ తన భర్తకు లోబడి ఉండాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు.

ఈ లోబడుట బాహ్యమైనవి కాదుగాని లోబడే ఆత్మనుండి వస్తుంది (1 పేతురు 3:3-4). మొదట దేవునికి లోబడాలి, ఆ తరువాత తన భర్తకు లోబడాలి. 1 పేతురు 3:3-4లో పేతురు మాట్లాడే అంతర్ సౌందర్యం ఇది. భార్య భర్తకు లోబడి వుండాలి అని బైబిలు బోధిస్తుంది. గమనించుడి,  స్త్రీలందరు పురుషులందరికి లోబడి వుండాలని కాదు. ప్రేమపూర్వక వివాహ సంబంధంలో ఇది ఒక భాగం, భర్త నడిపిస్తాడు, భార్య

లోబడుతుంది. స్త్రీలు పురుషులందరికి లోబడాల్సిన అవసరం లేదు. కేవలం తమ భర్తలకే లోబడి వుండాలి.

**ఎందుకు భార్య లోబడే ఆత్మను కలిగి వుండాలి?** భర్త నాయకత్వం వహించుటకు భార్య అనుమతించినప్పుడు ఆమె గతంలోని దైవిక స్త్రీల మాదిరిని అనుసరిస్తుంది (1 పేతురు 3:5). నాయకునిగా ఉండి తన బాధ్యతను నెరవేర్చుకొనుటకు భర్తకు అవకాశాన్ని కల్గిస్తుంది (ఆది 3:16; ఎఫెసీ 5:23). దేవుడే భర్త ద్వారా ఆ కుటుంబాన్ని నడిపిస్తాడు గనుక స్త్రీ కూడా ప్రయోజనం పొందుతుంది. ఆయన కొరకు దైవిక మాదిరిని కనబరుస్తూ భర్త ఆధ్యాత్మికంగా ఎదుగుటకు స్త్రీ సహాయపడుతుంది (1 పేతురు 3:1).

ఇలాంటి దృక్పథంగల భార్య తన భర్త కోసం అనుదినం ప్రార్థిస్తుంది. ఆయన నాయకుడు గనుక నాకంటె మంచివాడు అని కాదు గాని, దేవుని అనుసరించాలనుకునే పురుషునికి ఇది ఎంతో భారంతో కూడిన బాధ్యత. దేవుని అనుసరించుట ఎంతో ముఖ్యము మరియు తన కుటుంబాన్ని తన ఇష్టప్రకారం కాక దేవుని ఇష్టప్రకారం నడపించాలి. దైవ భక్తిగల పురుషులు ఈ బాధ్యతను గ్రహిస్తారు. అడుగు జాడలలో భర్తను నడిపించమని దేవున్ని ప్రార్థించాలి. దైవభక్తి కలిగి వుండడం అంత తేలికేమి కాదు. చాలామంది పురుషులు వారి జీవితాలలో దైవభక్తిగలవారిగా మాదిరిని కనబరచరు. అందువలన అది కఠినంగా అనిపిస్తుంది. దేవుడు నీ భర్తను ఏ విధంగా ఉండాలనుకుంటున్నాడో ఆ విధంగా ఉండుటకు సహాయం చేయుమని ప్రార్థించుము. ఎందుకనగా దానివలన ఉభయులకు ప్రయోజనమే.

**ఒకవేళ భర్త భార్యను పాపం చేయుటకు నడిపిస్తే:** భర్త పాపం చేయుటకు భార్యను ప్రేరేపిస్తే అలాంటి సందర్భాలలో భార్య భర్తకు లోబడాల్సిన అవసరం లేదు. దేవుడు భర్తకు ప్రాతినిధ్యపు అధికారాన్నే ఇచ్చాడు, ఆమె జీవితంలో తన ప్రతినిధిగా ఉండాలనే నియమించాడు. ఏ మాత్రం దేవుని ప్రతినిధిగా ఉండక, దేవునికి వ్యతిరేకంగా మారినప్పుడు, ఆమె మీద ఇక ఏ మాత్రం అధికారాన్ని చెలాయించలేడు. దేవునికి అవిధేయత చూపేలా భర్త భార్యను ప్రోత్సహించే హక్కు లేదు. సైన్యంలో చేరిన సైనకుడు అధికారి ఆజ్ఞను శిరసావహించాల్సిందే, ఎందుకంటే సైన్యాధికారికి అధికారమిచ్చింది. ప్రభుత్వం గనుక అయితే సైన్యాధికారి తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయమని ఏ సైనికునికైనా ఆజ్ఞాపిస్తే, ఆ ఆజ్ఞనకు సైనికుడు లోబడాల్సిన అవసరం లేదు. దేవునికి విరుద్ధంగా అధికారాన్ని వాడే భర్త విషయంలో కూడా ఇది సత్యమే.

వష్తి నైతిక కారణాన్ని బట్టి తన భర్తకు విధేయత చూపలేదు (ఎస్తేరు 1 అధ్యా.) సహోదరిని అని చెప్పుమనిన అబ్రాహాము వెంట శారా వెళ్లింది, అలాగు చెప్పి దానికి తగిన పర్యవసానాలను అనుభవించింది. సప్పీరా తన భర్తతో పాటు నడిచి, చర్చికి ఇవ్వవలసిన సొమ్ము విషయంలో అబద్ధం చెప్పింది (అపో.కా 5:1-10). ఆమె కూడా పాపాన్ని బట్టి చనిపోయింది. భర్త చెప్పితే చేసిందని ఆమెకు మినహాయింపు ఇవ్వలేదు. అయితే ఆబీగయేలు పాపంలో తన భర్తకు మద్దతు తెలుపలేదు. దావీదు ఆమె నేర్పరితనాన్ని బట్టి అనేకమంది ప్రాణాలను కాపాడాడు (1సమూ 25). క్రైస్తవులముగా మనం ప్రభుత్వానికి లోబడాలి. అయితే బైబిలుకు వ్యతిరేకంగా చేయుమని ప్రభుత్వం ఆదేశిస్తే మనం మనుష్యులకు కాక దేవునికే లోబడాలి (అపో. కా 5:29).

ఒకవేళ నీ భర్త తప్పు చేస్తూ వుంటే, ప్రేమ పూర్వకంగా మందలించమని తోటి క్రైస్తవులకు చెప్పే హక్కు నీకుంది (ఎఫెసీ 4:15). అది పాపం కాకపోయినా, కేవలం అభిప్రాయ బేధమైనప్పటికీ, నీ అభిప్రాయాన్ని ప్రేమపూర్వకంగా తెలియపరచాలి. అంతేగాని నసపెట్టి సాధించవద్దు (సామెతలు 25:24). ఏ విషయంలో అవసరమో ఆ విషయంలో దేవుడు అతని ఒప్పింపనిమ్ము. నీ భావాలను, అవసరాలను నీ భర్తకు తెలియజెప్పాలి. లేకపోతే అతనికెలా తెలుస్తుంది?

**లోబడే ఆత్మ ఎలా కలిగి వుండాలి?** భార్య లోబడే ఆత్మను ఎలా కలిగి వుంటుంది? బైబిలులో ఈ విధంగా వ్రాయబడింది.

**లోబడే ఆత్మ అనగా, యేసుకు నీవు ఏ విధంగా స్పందిస్తావో ఆ విధంగా నీ భర్తకు స్పందించుట:** పౌలు ఈ విషయాన్నే ఎఫెసీ 5:22లో చెబుతున్నాడు–"స్త్రీలారా, ప్రభువుకు వలె మీరు స్వంత పురుషులకు లోబడి వుండుడి". యేసు నీతో వ్యవహరించినట్లు నీ భర్త నీతో వ్యవహారిస్తూ వుంటే పని తేలికవుతుంది. అతడు అంత పరిపూర్ణుడు కాడు అయినా, ప్రయత్నించేందుకు ప్రోత్సహించుము. అతని వ్యవహారంలో మెరుగుదల కనిపించక పోయినా నీవు ప్రభువువలె స్పందించాలి. గుర్తుంచుకొనుము. నీ జీవితం దేవుని చేతిలో వుంది. ఆయన చిత్తంలో భాగంగానిదేది సంభవించనీయకుము. నీవు నీ భర్తకు లోబడుట వలన నీవు లోబడమని చెప్పేవాడు, సమస్తాన్ని నియంత్రించే వాడైన దేవునికి లోబడుచున్నావు. స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా, ప్రేమపూర్వకంగా ఎలాంటి ఫిర్యాదు

లేకుండా సంపూర్ణంగా స్పందిస్తూ లోబడతావు. యోసేపుకు మరియ లోబడిన విధం అదే. దైవభక్తిగల భార్యలు తమ భర్తలకు స్పదించాల్సిన విధం అది.

**లోబడే ఆత్మ అనగా పవిత్రమైన జీవితాన్ని జీవించుట:** భార్యలు పాపంనుండి దూరమై పవిత్రమైన జీవితాన్ని జీవించాలి (1 పేతురు 3:2). నీ ఆలోచన, భావాలు క్రియలు యేసువలె ఉండుటకు ప్రయత్నించాలి. ఆత్మఫలం నీ జీవితంలో కనబడాలి (గలతీ 5:22-24). యేసుకు విధేయత చూపే జీవితాన్ని నీవు జీవిస్తూ వుంటే, యేసు కోరిన విధంగా నీ భర్త జీవించుటకు అది సుళువుగా మార్చుతుంది. నీ భర్త కొరకు నీవు మంచి మాదిరిని ఉంచుతావు ప్రభువులో ప్రోత్సహిస్తావు. యేసుకు లోబడుట అంటే, నీ భర్తకు లోబడుటే.

**లోబడే ఆత్మ గౌరవాన్ని, భక్తిని కనబరుస్తుంది:** భార్యలు దైవభక్తి గలిగి జీవించాలి అని పేతురు చెపుతున్నాడు(1పేతురు 3:2). అలాగే భార్యలు తమ భర్తలను గౌరవించాలి అని పౌలు చెపుతున్నాడు (ఎఫెసీ 5:33). ప్రతి భర్త భార్యచే గౌరవించబడాలని కోరుతాడు. స్త్రీలకు ప్రేమ ఎంత అవసరమో భర్తలకు గౌరవం అంత అవసరము. ఓ..భార్యలారా, నీ భర్త నిన్ను ప్రేమించకపోతే ఎలా బాధపడతావో ఒక్కసారి ఆలోచించుము. అలాగే నీ భర్త నీ గౌరవాన్ని పొందకపోతే బాధపడతాడు. పురుషులు తమలోని బాధను, వ్యధను వ్యక్తం చేయరు. పురుషులకు గౌరవం కావాలి. కుటుంబానికి నాయకత్వం వహిస్తూ, సమకూర్చుతూ మంచిపని చేస్తున్నాం అనే భావన వారికి కావాలి.

గమనించుడి, భర్తను ప్రేమించమని బైబిలు భార్యను ఆజ్ఞాపించుట లేదు. అది సహజంగానే పుడుతుంది, ఆజ్ఞాపించాల్సిన అవసరం లేదు. అయితే భర్తను గౌరవించడం చాలా కష్టం, కేవలం దేవుని సహాయంతోనే గౌరవించగలరు. నీ భర్త చేసిన దానిని మెచ్చుకుంటూ గౌరవాన్ని చూపుము, విమర్శిస్తూ కాదు. అతని గురించి ఇతరుల యెదుట గొప్పగా చెప్పుము. మంచి భర్తగా ఉండుటకు అతడు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రశంసించుము. అతడు చెప్పేది వినుము, అతని భావాలను అర్థం చేసుకొనుము. అతడు చెప్పేది అర్థం కాకపోతే అడిగి తెలసుకొనుము. నీ అవసరాల కంటె అతని అవసరాలకే ప్రాధాన్యతనిమ్ము. ఇతరులతో అతని పోల్చకుము. అతడు నిన్ను వేరే స్త్రీలతో పోల్చితే నీకిష్టం ఉండదు కదా! అతన్ని ప్రోత్సహించుటకు శాయశక్తుల ప్రయత్నించుము. ప్రతిరోజు దయగల మాటలనే పలుకుము. నీకు అతని మీద నమ్మకం ఉందని చెప్పుము. నీ భావాలు, నీ

బిడ్డల భావాలు అతనికి తెలుసులే అనుకోక వాటిని అతనితో పంచుకొనుము. గౌరవంగా ప్రేమతో చెప్పుము. అభిప్రాయ బేధం కలిగితే గౌరవంగా మృదువుగా చెప్పుము. తన కుటుంబాన్ని చంపుటకు కోపంతో వస్తున్న దావీదును అబీగయేలు సరిదిద్దింది ఎలాగు? జాగ్రత్తగా, నెమ్మదిగా అతని ఒప్పించి (1 సమూ 25 అధ్యా). నీవు నెమ్మదిగా మాట్లాడు గట్టిగా అరవొద్దు (సామె 18:21). దాగి వున్న కోపాన్ని నీ మాటల ద్వారా గుర్తుంచుటలో పురుషులు సిద్ధహస్తులు. నీ మాటల్లో పౌరుషపదజాలం ఉండకుండా చూసుకొనుము. నీవు మాట్లాడక ముందు ప్రార్థించి, ప్రభువులో సరి చేసుకొని మాట్లాడుము. గుర్తుంచుకొనుము, వాదించేటప్పుడు అందరూ ఓడిపోతారు. ఒక్క సాతానే గెలుస్తాడు.

**లోబడే ఆత్మ మృదువుగాను, నెమ్మదిగాను ఉంటుంది:** గట్టిగా మాట్లాడే స్త్రీని ఎవరు ఇష్టపడరు. ఆమె యేసువలె నడుచుకొనుట లేదని అందరికి తెలిసిపోతుంది. సాధువైన మృదువైన ఆత్మను కలిగి ఉండాలని దేవుడు చెబుతున్నాడు (1 పేతురు 3:4). నీ భర్తతో సమ్మతించినప్పుడు లేదా సరిదిద్దేటప్పుడు మృదువుగాను, సాధువుగాను వ్యవహారించుము. అతని బలహీనతలు మీదే దృష్టి పెట్టకుము. తనలో ఆ బలహీనత ఉందని అతనికి తెలుసు. వాటిని పదే పదే గుర్తు చేసేదానికన్న వాటి నుండి బయటపడే ప్రయత్నంలో సహాయపడుట మేలు. బయట అతని ఎలా చూసుకుంటావో ఇంట్లో కూడ అలాగే చూసుకోవాలి. అతని పొరపాట్లను అపజయాలను గురించి కాక అతడు చేసే మంచి పనులను గురించి ఆలోచించుము.

**లోబడే ఆత్మ భయపడదు:** సరైనది చెప్పుటకు లేదా చేయుటకు భయపడొద్దు. పడిపోతానని లేదా అవమానపరచబడతానేమోనని భయపడొద్దు. యేసు చెప్పినట్లు చేస్తూ ఆయనను అనుసరించినంత కాలం ఇతరులు నిన్నేమనుకుంటారో అని అనుకోవద్దు. నీ భర్త దేవుని సరిగ్గా అనుసరించకపోతే ఏం జరుగుతుందోనని భయపడుకుము. నీ జీవితం నీ కుటుంబం దేవుని నియంత్రణలో ఉంది, సమస్తం సమకూడి మేలుకరంగా జరుగును (రోమా 8:28).

నీ భర్త నీ అవసరాలను తీర్చకపోతే నా గతేంగాను అని భయపడుకుము. నీ అవసరాలను యేసుతో చెప్పుము. ఏ భర్త తన భార్య అవసరాల నన్నింటిని తీర్చలేడు. దేవుడు ఆ విషయంలో కచ్చితంగా ఉన్నాడు, భర్త సమకూర్చలేని వాటిని పొందుటకు

తన యొద్దకు రావాలని దేవుడు కోరుచున్నాడు. ప్రార్థించుము, బైబిలును చదువుము, ఆధ్యాత్మికంగా ఎదుగుము. ఏది ఏమైనా దైవభక్తి గలిగి జీవించుము. ఇతరుల పాపాలను నీవు పాపం చేయుటకు సాకుగా చేసుకొనకు. నీ తీరని అవసరాలను యేసునొద్దకు తెమ్ము, వాటిని తీర్చమని అడుగుము.

నీ భర్తకై దేవునికి వందనాలు చెల్లించుము. ఆయన కొరకు ప్రార్థించుము నీ కొరకు ప్రార్థించుము. నీ భర్త నీకేమి చేయగలడు అని ఆలోచించగలడో నీవు నీ భర్త కొరకు ఏమి చేయగలవో ఆలోచించుము. నీ భర్త అవసరాలకు ప్రాధాన్యతనిస్తే, నీ అవసరాలను నీ భర్త ప్రాధాన్యతనిస్తాడు అప్పుడు మీ వివాహం దేవుడు కోరినట్లు ఉండును. యేసుతో మనకున్న సంబంధం వలే మీ సంబంధం ఉంటుంది. అందుకనే ఆయన మన పెండ్లి కుమారుడని, మనము వధువు అని పిలుస్తున్నాడు.

**దేవుడేమి ఆశిస్తున్నాడు?**

యేసు మాదిరిని అనుసరిస్తూ ప్రేమ పూర్వకమైన నాయకత్వాన్ని సమకూర్చుతూ తన పరిచర్యకంటే భార్య, బిడ్డలకు ప్రాధాన్యతనిస్తూ దైవభక్తిగల భర్తలుగా ఉండాలని దేవుడు  కాపరుల నుండి ఆశిస్తున్నాడు.

**దీనిని గురించి ఆలోచించుము:**

నీ జీవిత భాగస్వామికి నీవు నిజంగా ఎంత విలువకడతావు? ఆమె నీకు ఎంత ముఖ్యమైనది? ఆమంటే నీ కిష్టమని ఎంత తరచుగా చెబుతావు? నీ భార్య అవసరాలను తీర్చుటకు నీవు నిజంగా దేనిని త్యాగం చేస్తావు? ఆమె కొరకు నీవు ఇంకా ఏమి చేయాలను కుంటున్నావు? నీ భార్యకై దేవునికి వందనాలు చెల్లిస్తూ, ప్రార్థనలో కొంత సమయాన్ని గడుపుము. ఆమె అవసరాలకై ప్రార్థించుము. సంఘం కంటే నీ భార్య, బిడ్డలే ముఖ్యమని నీవు భావిస్తావని వారు చెబుతారా? నీ సంఘంలోని వారు నీవు భార్య బిడ్డలకు ప్రాధాన్యతనిస్తావని తెలుసుకున్నారా?  మంచి భర్తగా మారుటకు నీకు సహాయ పడే దేనిని ఈ అధ్యాయంలో నీవు నేర్చుకున్నావు? నీవు నేర్చుకున్నది అభ్యాసం చేయుటకు ఆరంభించేందుకు నీవు నేడు ఏమి చేస్తావు?. వారి అవసరాలను, వారి బలహీనతలను, వారి భవిష్యత్తులను ప్రభువు నొద్దకు తెస్తూ నీ కుటుంబంలోని ప్రతి ఒక్కరికై ప్రార్థించుము.

**ముగింపు:** ఈ పుస్తకాన్ని వ్రాయుటకు నాకు దక్కిన అవకాశాన్ని మరియు ఆధిక్యతను బట్టి నెనెంతో కృతజ్ఞుడను. కాపరుల నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో. ఆయన చిత్తానికి మంచి సేవకునిగా మారుట ఎలాగో దానిని ఆలోచించుటకు ఇది సహాయపడాలి. ఈ గ్రంథాన్ని మెరుగుపరచుటకు ఏవైనా సూచనలు ఉంటే మీ నుండి వినుటకు ఇష్టపడు తున్నాను. కాపరిగా ఉండుటకు మీరు నేర్చుకున్న పాఠాలకు సంబంధించి ఏవైనా ప్రశ్నలుంటే లేదా ప్రార్థనావసరాలున్నా నాఈ మెయిల్ అడ్రస్–Jerry@schmoyer.net కు తెలియజేయండి. మీరు ఆయనను సేవిస్తూ ఉండగా దేవుడు మిమ్మును దీవించునుగాక! నేను భూమి మీద మిమ్ములను కలుసుకోకపోయినా పరలోకంలో చూస్తాను. అక్కడ మన జీవితాలలో దేవుని కృపలను గురించి కలిసి పంచుకుంటాం.